ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, మార్చి 18, 2002

11శా. స. VII స. వాల్యూం -- IV సంబరు -- 1

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 27

## MONDAY, THE 18th MARCH, 2002

**11 L.A. VII S. VOL-- IV No. - 1**

27 - PHALGUN , 1923 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**( ఏడవ సమావేశము : పందొమ్మిదవరోజు )**

**సోమవారము, మార్చి 18, 2002**

**సభ ఉ.గం. 8.30 ని. లకు సమావేశమైంది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. ప్రకటనలు

   1. రైల్వేయూజర్స్ కన్సల్టేటివ్ కమిటీలకు ఎన్నికైన సభ్యుల గురించి

   2. బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

7. 2002– 2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

   అభ్యర్థన నెం . XXIV(24) – ప్రజారోగ్యం

   అభ్యర్థన నెం . XXVI(26) – పట్టణాభివృద్ధి

   అభ్యర్థన నెం . XXVII(27) – పురపాలన

   అభ్యర్థన నెం . XXV(25) – గృహనిర్మాణం

   అభ్యర్థన నెం . XLIV(44) – పంచాయతీరాజ్

   అభ్యర్థన నెం . XLV(45) – గ్రామీణాభివృద్ధి

   (ప్రతిపాదించబడినవి)

8. స్పెషల్ మెన్షన్

9. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

   1. రాష్ట్రంలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి

   2. నేరస్థులుగా ఆరోపించబడిన వారిని క్యాబినెట్ మంత్రులుగా నియమించడం గురించి

10. సభాకార్యక్రమము

-----

## సభా కార్యక్రమము

(సభ సమావేశమవగానే కాంగ్రెస్, బి.జె.పి., సి.పి.ఎం. సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిల్చుని తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను పరిశీలించవలసిందిగా కోరారు)

డా. జి. చిన్నారెడ్డి : అధ్యక్షా, మేము ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : మేడమ్ స్పీకర్, ఇద్దరు పిల్లలను చంపేశారు. దాని మీద మేము ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. మొన్న కూడా జీరో అవర్‌లో రెయిజ్ చేయడం జరిగింది. 12 సంవత్సరాల అమ్మాయిని రేప్ చేయడం, ఆ తరువాత యాసిడ్ పోసి చంపడం జరిగింది. తమ్ముడు చూసాడని అతడ్ని కూడా చంపేశారు. ఓల్డ్ సిటీలో ఇది పెద్ద సమస్యగా తయారైంది.

కాబట్టి మీరు ఎడ్జర్నమెంట్ మోషన్‌ను అలౌ చేయాలి. 4 రోజులైనా ఇంత వరకూ వారిని అరెస్ట్ చేయలేదు. పోలీసు వారు ఒక్కొక్క రోజు ఒక్కొక్క విధంగా చెబుతున్నారు. వారు పేద వారు కాబట్టి, వారికి ఏ విధమైన ఆధారం లేదు కాబట్టి వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, వెహికిల్ టాక్స్‌ను చాలా విపరీతంగా పెంచేశారు. అందరూ ఉపయోగించే వెహికిల్ ట్యాక్స్‌ను విపరీతంగా పెంచేశారు. దాని మీద మేము ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్‌ను పరిశీలించండి.

డా. పి.శంకర రావు : అధ్యక్షా, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ దగ్గర ఎస్.సి./ఎస్.టి. రైతులకు అసైన్ చేసిన ల్యాండ్‌ను లాక్కుంటున్నారు. వారికి కంపెన్సేషన్ ఏమీ ఇవ్వడం లేదు.

MADAM SPEAKER: I have received three Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding acquisition of Ac.1000 of land which is under cultivation and possession of S.C. farmers since more than 50 years without paying any compensation to the S.C. farmers on the pretext that this is an assigned Government land for the proposed Shamshabad International Airport.

2. Adjournment Motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding not arresting the persons involved in a rape of 12 years old girl and killing her brother by pouring acid and hitting with stones in brutal manner on 13-3-2002 in the limits of Kulsumpura police station of old city and

3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding hike in motor vehice tax on three wheelers, jeeps and other vehicles causing inconvenience to the owners and public in general have been disallowed.

డా. కె.లక్ష్మణ్ : అధ్యక్షా, వారు చాలా పూర్ పీపుల్. కనీసం వారికి ఇంతవరకూ ఎక్స్ గ్రేషియా కూడా ఇవ్వలేదు.

MADAM SPEAKER: Please come in another form. I will allow.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, దానిని కనీసం షార్ట్ నోటీస్ క్వశ్చన్‌గా అయినా అలౌ చేయండి.

MADAM SPEAKER: There is some procedure. You come in another form. You come either under Rule 74 or Rule 304, I will allow.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : మేము అడిగిన దానిపై కనీసం స్టేట్‌మెంట్ అయినా ఇవ్వమని చెప్పండి.

SRI D.NAGENDER: Today our Hon'ble Minister for Home is celebrating his birthday. బర్త్ డే గిఫ్ట్‌గా అయినా స్టేట్‌మెంట్‌ను ఇవ్వమనండి.

మేడమ్ స్పీకర్ : ఈవాళ అయినా ఆయనను ప్రశాంతంగా వుండనివ్వండి. You come in another form. I will definitely allow.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః రెండూ ఒకటేసారి ఇవ్వమనండి. దీనికి సంబంధించిన స్టేట్మెంట్ను రేపైనా ఇవ్వమని చెప్పండి.

మేడమ్ స్పీకర్ ః కనీసం నన్ను చూడనివ్వండి. రూల్ 74 క్రింద కాని, రూల్ 304 క్రింద కాని రండి, ఐ విల్ అలౌ.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః స్టేట్మెంట్ ఇవ్వమని చెప్పండి

మేడమ్ స్పీకర్ ః రోజూ స్టేట్మెంట్స్ ఇచ్చేటట్లయితే what about the issues posted under Rule 74 and Rule 304? Let me look into it.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః ఇంతకు ముందు కూడా చాలా ఇస్యూస్పై స్టేట్మెంట్స్ ఇచ్చారు కదా?

MADAM SPEAKER: That is different from this. నేను స్టేట్మెంట్ ఇవ్వమని ఎట్లా చెబుతాను? There is some procedure.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః ఇంతకు ముందు కూడా చాలా ఇస్యూస్పై స్టేట్మెంట్స్ ఇచ్చారు కదా?

MADAM SPEAKER: Minister for Home, do you want to say something?

SRI T.DEVENDER GOUD: I will share the information with the Hon'ble Members.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## శ్రీకాకుళం జిల్లాలో రోడ్లను వెడల్పు చేయుట

ప్రశ్న నెం.177(3839)

శ్రీమతి పి.జె.అమృతకుమారి(పాలకొండ), డా. జి.కుతూహలమ్మ (వేపంజేరి)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) శ్రీకాకుళం జిల్లాలోని రోడ్లను వెడల్పు చేసేందుకు ఏదేని ప్రతిపాదన వుందా?

(ఆ) అయితే, పాలకొండ నియోజకవర్గంలోని రోడ్లను వెడల్పు చేయడానికి ఏమి చర్య తీసుకున్నారు, జాప్యానికి గల కారణాలు ఏమిటి?

**రోడ్లు, భవనాలు మరియు ఓడ రేవుల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు)**

(అ) అవునండి

(ఆ) పాలకొండ నియోజక వర్గంలోని కాలింగపట్నం, శ్రీకాకుళం, పార్వతీపురం పరిధిలలోనికి వచ్చే రోడ్డును వెడల్పు చేయడానికి ఎ.పి.ఇ.ఆర్.పి. కార్యక్రమం క్రింద మూడు ప్యాకేజీలలో చేపట్టడం జరిగింది. 8, 10 ప్యాకేజీలలోని పనులను కాంట్రాక్టరు నిలిపివేసారు. 9వ ప్యాకేజిలోని పని మార్చి 2002 నాటికి పూర్తి అవుతుంది. నోటీసును జారీ చేసిన తరువాత కాంట్రాక్టర్ పనులను తిరిగి ప్రారంభించారు. ఆ పని 2002 నాటికి పూర్తి కాగలదు.

శ్రీమతి పి.జె.అమృత కుమారి : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపై వున్న ఆక్రమణలను తొలగిస్తూ రోడ్లను వెడల్పు చేస్తున్న ప్రభుత్వం నా నియోజక వర్గానికి సంబంధించిన పాలకొండ పట్టణం నడి బొడ్డున వున్న ఆర్ అండ్ బి రోడ్డుపై వున్న ఆక్రమణలను తొలగించకపోవడం విచారకరం. అక్కడ 400 మీటర్ల పొడవున వున్న రోడ్లు ఆక్రమణలకు గురై, ఇర్రెగ్యులర్‌గా వుండి, 14 అడుగుల వెడల్పు మాత్రమే వుంది. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తోంటే, తప్పుకోవడానికి అవకాశం లేకుండా అక్కడ ప్రతి రోజూ ట్రాఫిక్ జామ్ అవుతూ, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. తరచుగా అక్కడ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. మంత్రిగారు మాట్లాడుతూ, 8 – 10 ప్యాకేజీలలో కాంట్రాక్టర్లు పనులను నిలిపివేసారని అన్నారు. ఏ కారణాల చేత నిలిపివేసారు, ఎన్ని అడుగల వెడల్పు చేయలని ప్రతిపాదన వుంది, ఎప్పుడు పనులను ప్రారంభిస్తారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

డా. జి.కుతూహలమ్మ : అధ్యక్షా, రాష్ట్రంలో ఎ.పి.ఇ.ఆర్.పి. కార్యక్రమం క్రింద ఎన్ని రోడ్లను చేపట్టారు, ఈ రోడ్లకు ఎన్ని కోట్ల రూపాయల నిధులను ఇచ్చారు, ఎప్పుడు ఏ సంవత్సరంలో ఇది ప్రారంభించారు? రోడ్ల ఎక్స్‌పాన్షన్ అంటున్నారు కాబట్టి కాణిపాకం వెళ్లే దారిలో పూతలపట్టు –నాయుడుపేట రోడ్డు వెడల్పు చేస్తున్నారు. ఎప్పుడు చేపట్టారు, ఎప్పటిలోగా ఈ కార్యక్రమం పూర్తవుతుంది? ఎందుకంటే, ఈ రోడ్డులో ప్రయాణం చేసేవాళ్లకు కుదుపుల వల్ల గుండె జబ్బు వస్తుంది, దుమ్ము వల్ల కంటి వ్యాధి వస్తుంది. అందువల్ల త్వరగా పనులను పూర్తి చేయాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.
ఉ.8.40

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: మొత్తం ఏపిఇఆర్‌పి క్రింద రోడ్లకుగాను 82 ప్యాకేజిలు, 1,246 కి.మీ. రు.371 కోట్లతోపనులు చేస్తున్నాము. వారు చెప్పింది త్వరలో పూర్తి చేస్తాము.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం): ఏపిఇఆర్‌పిలో రోడ్లు కొన్ని మాత్రం టైం బౌండ్ మీద జరుగుతున్నాయి. కొన్ని మాత్రం టైం బౌండ్‌గా కాంట్రాక్టర్లు చేయని సంధర్భాలు ఉన్నాయి. మాకు కళింగపట్టణం నుండి గార పోయే రోడ్డు చాలా రోజుల నుండి పూర్తి చేయలేదు. అటువంటి వారి మీద వీరు తీసుకుంటున్న చర్యలేమిటి? ఆ రోడ్డు ఎలా పూర్తి చేయాలని అనుకుంటున్నారు.

శ్రీ. కె. గణపతిరావు(ఉణుకూరు): ఏపిఇఆర్‌పి క్రింద కళింగపట్టణం నుండి పార్వతీపురం వరకూ రోడ్డు వైడెనింగ్ చేస్తూ హాట్ మిక్సింగ్ చేయడానికి ప్రభుత్వం శాంక్షన్ చేశారు. కానీ పాలకొండ, శ్రీకాకుళం మధ్యలో రోడ్డు పూర్తి కాలేదు. డిపార్ట్‌మెంట్‌కి కాంట్రాక్టర్స్ మీద ఏమి ప్రేమ ఉందో తెలియదు, కానీ డివిజన్ హెడ్‌క్వార్టర్స్‌కి, డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌కి మధ్యలో రోడ్డు నిర్మాణం ఆగిపోయింది. మంత్రిగారు వెంటనే చర్యలు తీసుకొని పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: నేను చెప్పాను. ఈకాంట్రాక్టర్ పేరు డిబార్ అయిన మాట వాస్తవము. లిక్విడేట్ డ్యామేజెస్ వేశాము. టర్మినేషన్ ఆర్డర్ ఇచ్చాము. పనులు మొదలు పెట్టారు. మళ్లీ క్యాన్సిల్ చేస్తే మళ్లీ ఎక్సెస్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఈయనతోనే పూర్తి చేయాలనే ఉద్ధేశ్యంతో పనులు జరుగుతున్నాయి. జూన్‌వరకూ పూర్తి చేస్తాము.

## చిత్తూరు జిల్లాలోని తరిగొండలో 10 పడకల పి.హెచ్.సి. నిర్మాణం

ప్రశ్న నెంః178 ( 4299)

సర్వశ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి(వాయల్పాడు), కె. ప్రభాకర రెడ్డి(తంబళ్లపల్లి), ఆర్. చెంగారెడ్డి(నగరి), శ్రీమతి జి.అరుణకుమారి(చంద్రగిరి), శ్రీ సి.కె.జయచంద్రారెడ్డి (చిత్తూరు) – గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. చిత్తూరు జిల్లా, గుర్రం కొండ మండలం, తరిగొండ గ్రామంలో 10 పడకల ఆసుపత్రిని నిర్మించడానికి బెంగుళూరులోని ఎస్ఎల్ఆర్ గోపాల్ చంద్ర ట్రస్టుకు అనుమతిని మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఆ భవన నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుంది
ఇ. ప్రభుత్వం అవసరమయిన పరికరాలను సమకూర్చి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తుందా?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి(డా. ఎస్. జనార్ధనరెడ్డి)**

అ. అవునండి
ఆ. భవన నిర్మాణం 1.10.1999 నాటికి పూర్తయింది.
ఇ. సిబ్బందిని మంజూరు చేసి పరికరాలను సమకూర్చే ప్రతిపాదనలు పరిశీలనలోఉన్నాయి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిః ఈ తరిగొండ గ్రామం చాలా ప్రసిద్ధి చెందింది. తిరుమలలో ఇప్పుడు కూడా వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆఖరి హారతి ఇస్తారు. తరిగొండ వెంకమాంబ ముత్యాల హారతి ఇస్తారు. ఇక్కడ లక్ష్మీనరసింహస్వామి మందిరం ఉంది. ఇదీ, మరియు కాణిపాకం ఈ రెండు చోట్ల కూడా వోత్ తీసుకున్నారంటే, బ్రిటిష్ కోర్టులో వీటిని యాక్సెప్ట్ చేశారు. తరిగొండ, ఉరవకొండ మండలం, వాయల్పాడు నియోజకవర్గంలో ఉంది. అక్కడ ఉద్యోగాలు లేక చాలా మంది బెంగుళూరు, ఇతర ప్రదేశాలకు వెళుతున్నారు. అక్కడ వెళ్లినవారు డబ్బులుబాగా సంపాదించినారు. ఈ ప్రభుత్వం జన్మభూమి కాదు. జన్మభూమి మీద ప్రేమతో అప్పుడు వారు దాదాపు రు.1 కోటి 25 లక్షలు ఒక గ్రామానికి గత పది సంవత్సరాలుగా ఖర్చు పెట్టడం జరిగింది. అక్కడ హిందువులు, ముస్లింలు అన్నదమ్ములుగా ఉంటారు. కె.

వెంకట్రామయ్యశెట్టిఅనేవారు లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి రు.50 లక్షలు, తేరుకు, షెడ్‌కూ రు.15 లక్షలు , హైస్కూల్‌కి రు.10 లక్షలు ఒకే వ్యక్తి ఖర్చు పెట్టారు. గోపాలకృష్ణయ్యశెట్టిఅనేవారు ఎస్ఎల్ఆర్ గోపాలచంద్ర ట్రస్ట్‌ను పెట్టి వెటర్నరీ ఆసుపత్రికి ఉచితంగా ల్యాండ్ ఇచ్చి రు.6 లక్షలుఖర్చు పెట్టారు.1992లో మొదలుపెట్టారు. కరెంటు ఛార్జీలు వారే కట్టుకుంటున్నారు. ఈ హాస్పిటల్ కోసం ప్రతి సంవత్సరం రు.10 లక్షల నుండి రు.15 లక్షలు గ్రామాభివృద్ధి కొరకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఆసుపత్రి, కంటి ఆసుపత్రి, జూనియర్ కాలేజ్, పాలిటెక్నిక్ కాలేజ్ పెడితే పూర్తి బిల్డింగ్ కట్టి ఇస్తామని 1993లో చెప్పారు.

అప్పుడున్న ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డిగారికి ఇచ్చాము. 1993లో రిప్రజెంటేషన్ ఇస్తే 1998లో ప్రభుత్వం శాంక్షన్ చేసింది. రు.25 లక్షలు పెట్టి కేవలం ఒక సంవత్సరంలో పూర్తి చేశారు. పూర్తి చేసినా ఇప్పటికి రెండు సంవత్సరాలు అయింది. ఇంతవరకూ ఆసుపత్రిని ప్రారంభించలేదు. ప్రభుత్వా నికి డబ్బు లేదు. వేరే వారు కట్టిస్తే, కనీసం డాక్టర్లు, ఇక్విప్‌మెంట్, స్టాఫ్ లేకపోవడం నిజంగా దురదృష్టకరం. ఈ విషయం అసెంబ్లీలోచెప్పాను. క్వశ్చన్ కూడా వేశాను. డిడిఆర్‌సిలో చెప్పాను. ముఖ్యమంత్రిగారిని పర్సనల్‌గా కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. దురదృష్టవశాత్తు డిడిఆర్‌సి సమావేశంలో జనార్ధనరెడ్డిగారిని, అంటే అప్పుడు వారు మినిస్టర్‌గా లేరు, అప్పుడు అడిగాను. ఇప్పుడు డిడిఆర్‌సి లేదు. ఆయనకు మినిస్టర్ పోర్ట్‌ఫోలియో వచ్చింది. దీనిని దయచేసి ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పమనండి. ఏ తేదినాటికి డాక్టర్‌ని పోస్ట్ చేస్తారో మంత్రిగారిని చెప్పమనండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః తరిగొండలో 1999 అక్టోబర్‌లో ఇది పూర్తయినది. ఒక డాక్టర్ డెప్యుటేషన్ మీద పని చేస్తున్నారు. మిగతా సిబ్బంది, ఎఎన్ఎమ్స్ పని చేస్తున్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని అంటున్నారు. 627 పిహెచ్‌సిలకు ఏపిఇఆర్‌పిలో చక్కని భవనాలు కట్టుకున్నాము. జన్మభూమి అంటే కాంగ్రెస్‌వారు భుజాలు తడుముకుంటారు. ప్రతి ఒక్కరికి జన్మభూమి ఉంది. ఆ కాన్సెప్ట్ ఉంది. వారు 98లోనే ఈ జన్మభూమిఅని అంటే మంచి కార్యక్రమమే చేశారు అందుకు ప్రభుత్వం తరఫున అభినంధిస్తున్నాను. అన్నారు వెంటనే డాక్టర్ పోస్ట్‌ను శాంక్షన్ చేసి, తగిన ఇక్విప్‌మెంట్‌ను, సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రారంభిస్తామని సభాపూర్వకంగా వారికి తమద్వారా తెలియచేస్తున్నాను.

( అంతరాయం )

MADAM SPEAKER: The Minister has given an assurance.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిః అక్కడ డాక్టర్ పని చేయడం లేదు. డెప్యుటేషన్ మీద డాక్టర్‌ని పోస్ట్ చేయమని చెప్పడం జరిగింది. డోనర్స్ ఎవరయితే ఉన్నారో వారు యాక్సెప్ట్ చేయలేదు. ఒకసారి టెంపరరీగా డాక్టర్ వస్తే ఈ ప్రభుత్వం రెగ్యులర్ డాక్టర్ పోస్ట్‌ని శాంక్షన్ చేయరని అలా అన్నారు. ఇంతవరకూ డాక్టర్, స్టాఫ్ ఎవరూ లేరు. కాబట్టి వెంటనే పోస్ట్‌ని శాంక్షన్ చేసి డాక్టర్‌ని పోస్ట్ చేయాలని కోరుతున్నాను. ఎప్పటిలోగా వేస్తారు?

DR.N.JANARDHAN REDDY: I will sanction the post. I will see that doctor will be immediatey posted there wthin a month or two. ఏప్రెల్ లోపల కొత్త పిహెచ్‌సిని శాంక్షన్ చేస్తాము. వెంటనే అక్కడ డాక్టర్‌ని, సిబ్బందిని సమకూర్చడం జరుగుతుంది.

MADAM SPEAKER: Already, the Minister has given an assurance.

శ్రీ ఆర్. చెంగారెడ్డిః చిత్తూరు జిల్లాలో, ఉరవకొండ మండలంలో, తరిగొండ గ్రామంలో 10 పడకల ఆసుపత్రి పూర్తి అయింది. త్వరలో మేము ప్రారంభిస్తామన్నారు. 1999లో పూర్తయిందని అన్నారు. ఎప్పుడు శాంక్షన్ అయింది. పూర్తి కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది. 1999లోపూర్తి చేసింది ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోకుండా ఉండడానికి గల

కారణాలు ఏమిటి? జిల్లాలో అదే విధంగా, నగిరి, రాళ్లకుదురులో చాలా ఆసుపత్రులు నిరుపయోగంగా ఉన్నాయి. వాటన్నింటిని ఎప్పుడు ప్రారంభిస్తారు. స్పష్టమయిన సమాధానాన్ని చెప్పవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః రాష్ట్ర వ్యాప్తంగా 627 పిఏసిలు కట్టించడం జరిగింది. వాటిలోపల ఆసుపత్రులను మార్చి పని ప్రారంభించడం జరుగుతుంది. ఎక్కడయినా అలా ఉన్న చోట్ల లోకల్‌గా ఉన్న మంత్రులను రిక్వెస్ట్ చేసేదేమంటే, వాటన్నింటిని ప్రారంభోత్సవం చేసి హాస్పిటల్ స్టాఫ్‌ని షిఫ్ట్ చేయడానికి అన్ని చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: Question No.179(4277) is postponed at the request of the Member.

## శ్రీకాకుళం, విజయనగరాలలో ఫైలేరియా వ్యాప్తి

ప్రశ్న నెంః 180(4262)

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి) – గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా?

అ. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో మరలా ఫైలేరియా వ్యాధి ప్రబలుతున్న విషయం వాస్తవమేనా?
ఆ. సదరు విషయమై ఒక సర్వేను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా
ఇ. అయితే, సదరు వ్యాధి నివారణకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి?

**శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిః**

అ. లేదండి
ఆ. జాతీయ ఫైలేరియా వ్యాధి నియంత్రణ కార్యక్రమ యూనిట్లు శ్రీకాకుళం, నరసన్నపేట, విజయనగరంలలో క్రమంగా సర్వేలను నిర్వహిస్తూ, మైక్రో ఫైలేరియా కేసులకు రోగులకు చికిత్స చేస్తున్నాయి
ఇ. సమాజంలోని మైక్రో ఫైలేరియా తీవ్రతను తగ్గించడానికి డిఇసితో ముమ్మరంగా మందులను ఇచ్చే కార్యక్రమాన్ని 1999 నుండి ఐదు సంవత్సరాల కాలానికి శ్రీకాకుళం జిల్లాలోని మొత్తం జనాభాకు అమలుచేస్తున్నది. డిఇసితో ముమ్మరంగా మందులను ఇచ్చే కార్యక్రమాన్ని 2002.2003 సంవత్సరంలో విజయనగరం జిల్లాలో కూడా చేపట్టడం జరుగుతుంది. వ్యాధి ప్రబలకుండా నివారించి, నియంత్రించడానికి సెక్టర్ నియంత్రణ కార్యకలాపాలను కూడా చేపట్టడం జరుగుతున్నది.

శ్రీ. కె. గణపతిరావుః మంత్రిగారు అంతరికి మెడిసిన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఈ బోధకాలు వ్యాప్తి ఎక్కువగా ఉంది. నా నియోజకవర్గంలో పెద్ద పెంకనలో 10,000 మంది ఉంటే 2,000 మందికి పాజిటివ్ వచ్చింది.టోటల్‌గా ఒకేసారి వీరికి ఈ డయేతల్ కాట్మోజైన్‌కానీ, పెట్రోజోన్‌కానీ, బెనాసివ్ ఫోర్ట్‌కాని ఇవ్వాలంటే మా దగ్గర మందులు లేవని వారు చెప్పడం జరిగింది. కాని మంత్రిగారు మందులు సప్లయి చేయడం జరుగుతుందని చెబుతున్నారు.
ఉ.8.50

అలాగే గ్రామంలో డ్రయినేజీ సమస్య ఉంది. మెడికల్ అండ్ హెల్త్ శాఖ వారు గానీ, పంచాయితీరాజ్ శాఖ వారు గానీ స్పందించి డ్రైనేజీ నిర్మాణానికి నిధులిచ్చి, గ్రామాలలో ఫైలేరియా వ్యాధి రాకుండా చూడాల్సిన బాధ్యత మంత్రిగారిపై ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జగన్మోహనరావు :–అధ్యక్షా, కమ్యూనిటి హెల్త్ సెంటర్లు, ఎర్స్ట్ వైల్ తాలుక ఆసుపత్రులలో రక్త పరీక్షలకు విభాగాలు నెలకొల్పుతామని ఆనాటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిణి గారు తెలిపారు. కానీ నేటి వరకు చర్యలు తీసుకోలేదు. శ్రీకాకుళం విజయనగరం జిల్లాలో ఈ వ్యాధి విస్తృతంగా ఉంది. మందులను విస్తృతంగా ఇస్తామని అన్నారు. 2002–03 వ సంవత్సరంలో విజయనగరంలో విస్తరింప జేస్తామని అన్నారు. ముఖ్యంగా వెక్టర్ నియంత్రణ కార్యకలాపాలను చేపట్టాలి. దోమల నివారణకు తీసుకొంటున్న చర్యలు ఏమిటి? మురికి కాల్వల పారిశుధ్య విషయంలో చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇబ్బందులేర్పడుతున్నాయి. మంత్రి గారు ఏ ఉద్ధేశ్యముతో చెప్పారో గానీ 2002 సంవత్సరానికి శ్రీకాకుళంలో చర్యలు తీసుకొంటూమని అన్నారు. అక్కడ ఏమేమి చర్యలు తీసుకొన్నారో కనిపించడం లేదు. దోమలను నిరోధిస్తే గానీ ఈ వ్యాధి కంట్రోల్ కాదు. ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకొంటున్నారో వివంగా చెపాలని కోరుతున్నాను. బొబ్బిలిలో ఒక కమ్యునిటీ సెంటర్‌ని ఇస్తారా? ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వర్తించడానికి సెంటర్‌ని ఏర్పాటు చేస్తారా? ఈ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణైన కేసుల్లో ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి చర్యలు తీసుకొంటారా? మందులు ఇస్తారా ? చెప్పాలి.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు ఏజన్సీ ప్రాంతములో వున్నాయి. ఈ ప్రాంతాల్లో ఫైలేరియా వ్యాధి ప్రబలుతోంది. ఈ రెండు జిల్లాల్లో ఈ వ్యాధి సోకిన వ్యక్తులు ఎంతమందని మీరు నిర్ధారించారు. ఫైలేరియా వ్యాధి నియంత్రణా యూనిట్లను పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? మందులను సక్రమంగా ఇస్తున్నట్లు చెప్పారు. ఆ విషయం సత్యదూరంగా ఉంది. మా జిల్లాలో ఫైలేరియాకి సంబంధించిన మందులు సకాలంలో అందజేయకపోవడం వల్ల, వ్యాధి సోకిన వారు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. ఎక్కువగా సెంటర్లను నెలకొల్పి మందులను ఇచ్చి అన్ని చ ర్యలు తీసుకోవాల్సినదిగా కోరుతున్నాను. వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు ఏమి తీసుకొంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ):– అధ్యక్షా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఈ ఫైలేరియా వ్యాధి మహమ్మారిగా విజృంభిస్తున్న మాట వాస్తవమా? చీపురుపల్లి, ఎచ్చెర్ల నియోజకవర్గంల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న మాట వాస్తవమా? ఈ వ్యాధి నివారించడానికి దృష్టి సారించకపోగా, ఈ రెండు జిల్లా కేంద్రాల్లో ఉన్న ఫైలేరియా కంట్రోల్ యూనిట్స్‌ని ఎత్తేసిన మాట వాస్తవమా? పారిశుధ్యం లోపించడం వల్ల, కాల్వలలో మురుగునీరు ఉండడం వల్ల, ఇళ్ల ముందు పెంట కుప్పలు వేయడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. కొన్ని నూతుల్లో నీటి వల్ల కూడా ఈ దోమలు వస్తున్నాయనే మాట ఉ–ంది అది వాస్తవమా? చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదం, బలిజపేట, బొడంగి, భోగాపురం, ఎచ్చెర్ల నియోజకవర్గంలోని బెజ్జపురం, మురపాక, లింగాలవలసి, పాతర్లపల్లి లో ఈ వ్యాధి ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. దీనికి సబంధించిన ఫొటోలు ఉన్నాయి. అవి పంపిస్తాను. వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకొంటారు? లింగబేధం లేకుండా అందరికి ఈ వ్యాధి వస్తోంది ఏమి చర్యలు తీసుకొంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :– అధ్యక్షా, గణపతిరావు గారు మాట్లాడుతూ, మందులు లేవని చెప్పారు. మందుల కొరత లేదని తెలియజేస్తున్నాను. డిఇసి 50 ఎమ్.జి. 100 ఎమ్.జి. శ్రీకాకుళం, విజయనగరం, ఈస్ట్ గొదావరి, మెదక్ జిల్లాల్లో సఫీషియంట్ క్వాంటిటీల్లో అందజేయడం జరిగింది. వెక్టర్ కంట్రోల్ గురించి క్లీనిక్స్ నడుపుతున్నాము. 8 పి.ఎమ్. నుండి 12 పి.ఎమ్. వరకు ఈ క్లీనిక్స్ పనిచేస్తాయి. వీక్లీ ఆంటీ లేబర్ మెజర్స్ తీసుకొంటున్నాము. స్ప్రేయింగ్ ఆపరేషన్స్ అన్ని చేపట్టడం జరుగుతోందని

తెలియజేస్తున్నాను. అచ్చన్నాయుడు గారు మందులు సకాలంలో అందడం లేదని చెప్పారు. నిన్ననే శ్రీకాకుళం జిల్లాలో వంద శాతంగా ఈ డి.ఇ.సి. మందుల్ని ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను.

చిత్తూరు జిల్లాలో ఉన్న సెంటర్ని విజయనగరానికి మార్చడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఎందుకంటే చిత్తూరులో ప్రివలెన్స్ తక్కువగా ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

బొబ్బిలి సెంటర్ విషయమై సభ్యులు అడిగారు. విజయనగరం సెంటర్ని ఈ బొబ్బిలి తదితర ప్రాంతాలన్నింటిని పర్యవేక్షించడానికి ఆదేశాలు ఇస్తాను.

## హత్నూర మండలంలో ఎత్తిపోతల నీటిపారుదల సదుపాయం

ప్రశ్న నెం.181( 4246 )

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్)– గౌరవనీయులైన చిన్న తరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తురా?

అ. మెదక్ జిల్లా, నర్సాపూర్ శాసనసభ నియోజకవర్గం హత్నూరు మండలంలో రైతుల ప్రయోజనం కోసం మండలం నుండి ప్రవహించే మంజీరా నదిపై ఎత్తిపోతల సాగునీటి సదుపాయాన్ని సమకూర్చేందుకు ఏవేని ప్రతిపాదనలు వున్నాయా ?
ఆ. లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి ?

**చిన్న తరహా సాగునీరు, భూగర్భ జల శాఖ మంత్రి ( శ్రీ కె.ఇ.ప్రభాకర్ )**

అ. హత్నూరు మండలంలో మంజీరా నదిపై రెండు ఎత్తిపోతల సాగునీటి పథకాలను ప్రతిపాదించడమయింది. వాటి వివరాలను దిగువ ఇవ్వడమయింది. నీటి కేటాయింపు లేనందున రెండు పథకాలను చేపట్టలేక పోయాం.

1. 92 కుటుంబాల లబ్ధి కోసం, ఖరీఫ్ కాలంలో 680 ఎకరాల విస్తీర్ణంమేర సాగునీటిని సమకూర్చడానికి పలపనూరు ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని ప్రతిపాదించడమయింది.
2. బోరపట్ల ఎత్తిపోతల సాగునీటి పథకం : 205 కుటుంబాలకు లబ్ధిని చేకూర్చడానవికి 1100 ఎకరాల ఆయకట్టును ఉద్దేశించడమయింది.

ఆ. మంజీరా నదిపై మెదక్ జిల్లాలో ఎత్తిపోతల పథకాల కోసం ఒక టి.ఎమ్.సి. నీటిని కేటాయించడమయింది. ఈ నీటిని ఇప్పటికే వినియోగించడం జరిగింది.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి :– అధ్యక్షా, మంత్రి గారి సమాధానములో రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. నీటి కేటాయింపు లేనందువల్ల ఈ స్కీమ్ అమలులోకి రావడం లేదని చెప్పారు. ప్రభుత్వం నుండే లేదని సమాధానం వస్తున్నది కాబట్టి దానికి గల కారణాలు అడగడం జరుగుతోంది.

మాది వెనుకబడిన ప్రాంతం. జీవనదైన మంజీరా ప్రవహిస్తున్నది. దాదాపు రెండు మండలాల్లో, 18 నుండి 20 గ్రామాల ప్రక్కనుండే ప్రవహిస్తున్నప్పటికీ ఒక్కనీటి బొట్టుని కూడా వినియోగించుకోలేకపోతున్నారు. భూగర్భ జలాలపై ఆధారపడి వ్యవసాయం చేసుకొనే పరిస్థితి అక్కడి రైతులకు ఉంది. వెనుకబడిన ప్రాంతానికి ఇటువంటి లిఫ్ట్ ఇరిగేషన్ పెడితే దాదాపు వెయ్యి ఎకరాల భూమి సాగులోకి రావచ్చు. కాబట్టి ఇది చేయాల్సినదిగా కోరుతున్నాను. హైడ్రాలిక్ క్లియరెన్స్ లేదని మంత్రి గారు చెపుతున్నారు. ఒక్క టి.ఎమ్.సి. అని సమాధానంలో చెప్పారు. రెండు టి.ఎమ్.సి.ల నీరు లిఫ్ట్ ఇరిగేషన్‌కి తీసుకోవచ్చు. క్లియరెన్స్ ఇచ్చారు కాబట్టి ఈ స్కీమ్ ఎప్పటిలోపు అమల్లోకి తెస్తారు? రైతులకు ఎప్పటి లోపు న్యాయం చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- ఇప్పటికీ ఈ మంజీరా నదిపై 17 ఎత్తిపోతల పథకాలు కేటాయించడం జరిగింది. దీనికి గాను ఒక టి.ఎమ్.సి. నీరు వినియోగరిచడం జరుగుతోంది. స్కీమ్ వైజ్‌గా 17 స్కీమ్‌లకు సరిపోతుంది. నీరు ఎక్కువగా లేకపోవడం వల్ల కేవలం ఒక టి.ఎమ్.సి. ఉన్నందువల్లే రెండు పథకాలను చేపట్టలేకపోతున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి :- అధ్యక్షా, నీరు లేదని వారు చెపుతున్నారు. హైదరాబాద్‌కి మంచి నీరు అందించే నిమిత్తం నాలుగు టి.ఎమ్.సి.ల నీటినే వినియోగించుకోవాలని ఉన్నప్పటికీ ఏ విధంగానైతే ఎక్కువ నీటిని వాడుకొంటున్నారో అదే విధంగా మాకు కూడా వాడుకోడానికి ఇచ్చి ఈ స్కీమ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఉ.9.00

శ్రీ పి . కిష్టా రెడ్డి (నారాయణఖేడ్):- అమ్మా, మంత్రి గారు సమాధానం చెబుతూ అంతా ఎగ్జాస్ట్ అయిపోయింది అన్నారు. ఇంతవరకూ మంజీరా నది మీద మెదక్ జిల్లాలో ఎన్ని లిఫ్ట్ ఇరిగేషన్‌లు తీసుకున్నారు? ఎన్ని ఫంక్షన్ అవుతున్నాయి, ఎన్ని వేల ఎకరాల భూమిని సాగు చేస్తున్నారని అడిగారు. హైదరాబాదుకు మంచి నీటి కొరకు ఎన్ని టిఎమ్‌సిలకు క్లియరెన్స్ వచ్చింది? 40 వేల ఎకరాలకు సాగు నీరు ఇస్తున్నట్లుగా ప్రభుత్వం జిఓ కూడా ఇవ్వడం జరిగింది. దానిని కూడా ఎప్పుడు ఇవ్వబోతున్నారు? ఈ విషయాలకు సమాధానం తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. విఠల్ రెడ్డి (రామాయంపేట):- మేడమ్ , ఇక్కడ మెదక్ జిల్లాలో ప్రవహించే మంజీరా నది మీద సింగూరు ఆనకట్ట కట్టినా, అది వరకు ఆనకట్టలు కట్టిన వాటికీ నీరు వదలడం లేదు. మా ప్రాంతంలో చిన్నఘనాపూర్ ఆనకట్ట కట్టడం జరిగింది. దానికి యివ్వవలసిన నీరు సక్రమంగా వదలడం లేదు. చిన్ననీటి పారుదల ప్రాజెక్ట్‌లు మా జిల్లాలో ఎన్ని ఉన్నాయో వాటికి సుమారు 22 సంవత్సరాలుగా ప్రారంభోత్సవం చేసిన, నిర్మాణం చేసిన ప్రాజెక్ట్‌లకు కూడా సరైన నిధులు సమీకరించక పోవడం వల్ల అవి పూర్తి కాలేదు.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :- మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు కిష్టా రెడ్డి గారు ఎన్ని ఎత్తిపోతల పథకాలు వున్నాయని అడిగారు. మంజీర నదిపైన 17 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. వాటిలో ఇప్పటికి ఒకటి మాత్రమే ఫంక్షన్ చేస్తున్నది. మిగతావి ఫంక్షన్ కావడం లేదు. డిఫంక్షన్ అయ్యాయి. అయితే రైతులు వాటిని కావాలని ముందుకు వచ్చినట్లయితే, దానికయ్యే ఖర్చులో వారు

సగం భరించే పక్షంలో ప్రభుత్వం సగం ఖర్చు భరాయించి మిగిలినవన్నీ కూడా ఫంక్షన్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

ఇక్కడ ఉన్న నీటి సామర్థ్యం కేవలం ఒక టిఎమ్‌సి నీరు మాత్రమే కేటాయించడం జరిగింది. ఇప్పటికే సింగూరు ప్రాజెక్ట్ మీద దాదాపు నీటి ఎలకేషన్ 29.3 టిఎమ్‌సి వుంటే అవి జంటనగరాలకు సాగునీటి సరఫరా పథకం కింద 6.96 టిఎంసిల నీరు, ఘనాపూర్ ఆనకట్ట కు 4 టిఎమ్‌సిల నీరు, నిజామ్ సాగర్‌కు 8 టిఎమ్‌సిల నీరు మిగతా వాటికి 10 టిఎమ్‌సిల నీరు ఇవ్వడం వల్ల అక్కడ నీరు లభ్యం కావడం సాధ్యం కాదని అధికారులు చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

## కృత్తివెన్ను వద్ద 33/11 కె.వి. సబ్‌స్టేషన్

ప్రశ్న నెం .182(4531)

సర్వశ్రీ కాగిత వెంకట రావు(మల్లీశ్వరం), సి.కృష్ణ యాదవ్ (హిమాయత్‌నగర్)- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ. కృష్ణా జిల్లా, మల్లేశ్వరం నియోజక వర్గంలోని కృత్తివెన్ను వద్ద 33/11 కెవి సబ్‌స్టేషను నిర్మాణానికి మంజూరు ఇచ్చే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

ఆ. అయితే, దానిని ఎప్పుడు మంజూరు చేసి, పూర్తి చేస్తారు?

**ఇంధనం శాఖ మంత్రి ( శ్రీ కె. సుబ్బారాయుడు ):-**

అ. ఆర్‌ఇసి నుండి రుణ సహాయం పొందడానికి కృష్ణా జిల్లా, మల్లేశ్వరం నియోజక వర్గంలోని కృత్తివెన్ను వద్ద 33/11 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి ట్రాన్స్‌కో ఒక పథకాన్ని రూపొందిస్తున్నది.

ఆ. 2002-03 సంవత్సరంలో ఆర్‌ఇసి నుండి నిధులు విడుదలయిన మంజూరు నిచ్చిన తరువాత కృత్తివెన్ను వద్ద 33/కెవి సబ్ స్టేషనును ఏర్పాటు చేసి పనులను చేపట్టడమవుతుంది.

శ్రీ కాగిత వెంకటరావు :- అధ్యక్షా, శాంక్షను ఇచ్చి తదుపరి నిర్మాణం చేస్తామని మంత్రి గారు అన్నారు. ఇప్పటికే మెటీరియల్ అంతా కూడా రెడీ చేసి ఉంచడం జరిగింది. వెంటనే శాంక్షను ఇచ్చి, పని చేయించినట్లయితే మా కృత్తి వెన్ను మండలం టేల్ ఎండ్ ఏరియా, అక్కడ ఇంటీరియర్ ప్లేస్‌కు ఎలక్ట్రికల్ ప్రాబ్లెమ్స్ వస్తున్నాయి. సబ్ స్టేషన్ వల్ల పూర్తిగా రెక్టిఫై చేసుకొనేందుకు అవకాశం వుంది. కనుక అక్కడ మెటీరియల్ అంతా రెడీగా వుంది కనుక వెంటనే మొదలు పెడితే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె.సుబ్బా రాయుడు :- అధ్యక్షా, 2002-03 లో పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

## విశాఖపట్టణం నగరపాలక సంస్థలో లెక్కలను ఆడిట్ చేయుట

ప్రశ్న నెం . 183 (4365)

డా. కె.హరిబాబు(విశాఖపట్నం), డా. కె.లక్ష్మణ్ (ముషీరాబాద్)- గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి గారు, దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ. విశాఖపట్టణం మునిసిపలు కార్పొరేషనుకు సంబంధించిన లెక్కలను అనేక సంవత్సరాలుగా ఆడిటు చేయని విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, లెక్కలను ఆడిటు చేయడానికి తీసుకొన్న చర్య ఏమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ ఎస్.ఎండి.ఫరూఖ్ ):-**

అ. అవునండీ. వ్యయ అంశానికి సంబంధించి ప్రీ ఆడిటు రెగ్యులర్‌గా చేయడమవుతున్నది. పోస్ట్ ఆడిట్ మాత్రమే పెండింగులో వుంది.
ఆ. 1991-92 సంవత్సరానికి విశాఖపట్టణం మునిసిపలు కార్పొరేషను లెక్కల ఆడిటును పూర్తి చేయడమయింది. ఆడిట్ నివేదిక అందింది.

1999-2000 సంవత్సరానికి సంబంధించిన లెక్కల ఆడిట్ పని జరుగుతున్నది . దీనిని 2002 ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయడమవుతుంది. 10-12-2001 తేదీ గల హైదరాబాద్‌లోని రాష్ట్ర ఆడిట్ డైరెక్టర్ గారి ఆర్‌ఇసి నెం 32743/757/ఎ2/2001, ప్రొసీడింగుల ప్రకారం 2000-01 సంవత్సరానికి లెక్కల ఆడిట్ చేసే పనిని చార్టడ్ అకౌంటెంట్లకు అప్పగించడ మయింది . ఈ పనిని త్వరలో చేపట్టడ మవుతుంది. 5 సంవత్సరాల లెక్కలు అంటే, 1992-93, 1997-98, 1998-99, 1999-2000, 2000-01 సంవత్సరాలకు లెక్కలను తయారు చేసి ఆడిటు కోసం పంపడమైంది . ఆడిట్ చేయవలసిందిగా కోరడమైంది. 1995-96 అకౌంట్లను తయారు చేయడ మవుతున్నది 1993-94,1994-95 అకౌంట్లను తయారు చేయడమవుతున్నది.

డా. కె.హరి బాబు :- అధ్యక్షా, నేను ఈ విషయాన్ని విశాఖ పట్టణంలో మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి అడిగినప్పటికీ కూడా ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్‌లలోను లెక్కలు ఆడిట్ జరగడం లేదన్నది యదార్థం . అనేక సంవత్సరాలుగా ఆడిటింగ్ పెండింగులో వుంది . ప్రజలను పన్నులు కట్టమంటే వారు ఏ విధమైన నమ్మకంతో పన్నులు కడతారు? వారు కట్టిన డబ్బులకు ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేసేందుకు సక్రమంగా వినియోగించడం జరుగుతోందన్న విధంగా వారికి మనం నమ్మకం కలిగించాల్సి వుంది. ఆ విధంగా చేసినపుడే ప్రజలు పన్నులు కట్టడానికి ముందుకు వస్తారు. అందుకు గాను లెక్కలు తయారు చేయాలి. అలా చేయక పోతే వారు ఏ విధంగా నమ్మకం కలిగి పన్నులు కట్టడానికి ముందుకు వస్తారు? మనం ఇంతకు ముందు కూడా మునిసిపాలిటీలకు ఆర్థిక పరిపుష్టిని కలుగజేయాలని చర్చించుకున్నాము.

మనం వారిలో ఒక నమ్మకాన్ని కలిగించేలా లెక్కలు అవీ తయారు చేసినట్లయితే ప్రజలు ముందుకు రావడానికి అవకాశం వుంటుంది . నేను ఒక ఉదహరణ చెపుతాను. తణుకు మునిసిపాలిటీలో ప్రజలు 99 శాతం పన్నులు కట్టడం జరిగింది. అక్కడ వారు కట్టిన పన్నుల డబ్బు సక్రమంగా ఖర్చు పెడుతున్నారని, ఏ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నదీ, పని ఎస్టిమేషన్ అంతా ఎవరు చేస్తున్నదీ ఆ విషయాలన్నిటినీ బోర్డులతో సహా అక్కడ వివరాలు పెట్టడం జరుగుతోంది . వాటిని గమనించిన ప్రజలు అక్కడ సక్రమంగా పనులు జరుగుతున్నాయని, 99 శాతం పన్నులు కట్టడం జరిగింది. ఆ విధంగా ఆ మునిసిపాలిటీ వారు పన్నులు వసూలు చేయడం జరిగింది.

మునిసిపాలిటీలలో, కార్పొరేషన్స్‌లో ఆడిట్ చేయాలి . ఆ వివరాలను వారికి తెలిసేలా ఏర్పాటు చేయాలి. ప్రజలు పన్నులు కట్టడానికి అప్పుడే అవకాశం వుంటుంది. ఎన్ని సంవత్సరాలుగా ఆడిట్ జరగడం లేదు, ఎప్పటి నుంచి ఆడిటింగ్ పెండింగులో వుంది – ఈ విషయాలను స్పష్టంగా తెలియజేయాలి . 10 సంవత్సరాలు, 20 సంవత్సరాలుగా లెక్కలు తయారు చేయనటువంటి పరిస్థితులు ఎందుకు వచ్చాయన్న విషయాలపై మనం దృష్టి పెట్టాలి. లెక్కలు తయారు చేయాలన్న ఆలోచన ఎందుకు రాలేదు? మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో ఆడిట్ జరగడం లేదు కానీ ఎక్స్‌పెండిచర్‌కు ప్రయారిటీ ఇస్తున్నామని అంటున్నారు. ఈ విధంగా ఎకౌంటబిలిటీ గురించి ఏ మాత్రం పరిజ్ఞానం ఉన్న వాళ్లు చెప్పరు. ఒకటి ఆడిట్ చేశాము, ఇంకోటి చేయలేదు అనడం చాలా విచిత్రం గా వుంది . ఆడిట్ చేయడం అంటే మనకు వచ్చిన ఆదాయాన్ని మనం పెట్టిన ఖర్చును చూసి, ఏ విధంగా ఖర్చు చేస్తున్నామన్న నివేదిక వస్తేనే ఆడిట్ జరుగుతుంది.

విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో 1991-92 సంవత్సరానికి ఆడిట్ పూర్తయింది, మేము రిసీవ్ చేసుకున్నాము అన్నారు. అదెలా జరిగిందని మంత్రి గారిని స్పష్టంగా తెలుపవలసిందిగా కోరుతున్నాము. 1991-92 ముందు కూడా ఆడిట్ సక్రమంగా జరగకుండా ఎన్ని సంవత్సరాలు పెండింగులో వుంది? 1992-93, 1997-98, 1998-99 యొక్క ఆడిట్ ఇచ్చాము అన్నారు. 1993-94,1994-95,1995-96 అసలు లెక్కలు తయారవలేదు. They are under preparation. అసలు పాత లెక్కలు కాకుండా తరువాతి సంవత్సరం ఆడిట్ ఏ విధంగా పూర్తి అవుతుంది? అది నాకు అర్థం కావడం లేదు.

మంత్రి గారు 1999-2000 సంవత్సరంలో లెక్కలు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి అన్నారు. వారు ఇచ్చిన సమాధానంలో ఫిబ్రవరి 2002 నాటికి పూర్తి చేస్తామన్నారు. ఈ రోజు 2002 మార్చి 18 వ తేదీ. ఆడిట్ పూర్తి అయిందా? పూర్తి కాకపోతే ఎప్పుడు చేస్తారు? అందుకు కారణాలు ఏమిటి? స్పష్టంగా చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.
ఉ.9.10

శ్రీ ఎన్.ఎండి.ఫరూఖ్: అధ్యక్షా, ఫిబ్రవరి అని చెప్పాను. ఇప్పుడే కమీషనర్‌గారితో మాట్లాడాను పోస్టు ఆడిట్ జరుగుతుంది మార్చి 31లోపల పూర్తి అవుతుందని తెలియచెప్పడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా చాలా మునిపాలిటీలలో ఆడిట్ జరగని మాట వాస్తవం . ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం 1999-2000, 2000-2001, 2001-2002లలో ఫ్రెష్‌గా ఆడిట్ చేయడం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో చార్టెడ్ ఎకౌంట్సుని పెట్టుకోమని చెప్పడం జరిగింది. కొంతవరకు జాప్యం జరిగిన మాట వాస్తవం . దీనివల్ల జమా,ఖర్చులు లేకపోవడంవల్ల కరెక్టు లెక్కలు లేకపోవడం కొంతవరకు వాస్తవం . రాష్ట్రం మొత్తానికి సంబంధించిన సమాచారం లేదు. విశాఖపట్టణం నగరపాలక సంస్థకు సంబంధించిన సమాచారం వుంది. గతంలో 1990-91 సంవత్సరం ఎకౌంట్సు చేప్పటడం జరిగింది నేను అనుకుంటున్నాను. ప్రీ ఆడిట్ జరిగింది, పోస్టు ఆడిట్ మాత్రం జరగలేదు చెప్పి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): అధ్యక్షా, అన్నీ మున్సిపాలిటీలలో చార్టెడ్ ఎకౌంటుటెంట్సుని పెట్టుకోవచ్చునని ప్రభుత్వం చెబుతున్నది. చార్టెడ్ ఎకౌంటుటెంట్సును పెట్టుకోవచ్చు అన్నప్పుడు ఎందుకు పూర్తి కాలేదని నోటీసు వాళ్లకి ఇచ్చారా? ఎకౌంట్సు పూర్తి కానట్లయితే ఫర్దర్‌గా మేము గ్రాంట్సు ఇవ్వమని, లేదా ఎకౌంట్సు పూర్తి కానప్పుడు అక్కడ ఉన్న కమీషనర్‌కు, కౌన్సిల్‌కు రెస్పాన్సుబులిటి ఫిక్సుచేసి టైమ్ బౌండు పెట్టారా? వీటిని కంట్రోల్ చేయడానికి ఏమైనా ప్రతిపాదన ఉన్నదా? దీనిని కరక్టుగా ఇన్‌స్ట్రక్షన్సుతోటి ఎప్పటివరకు సర్క్యులర్ ఇష్యూచేస్తారు? ఎప్పుడు కంట్రోల్‌లోకి తీసుకొనివస్తారు?

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్: అధ్యక్షా, 1999-2000, 2000-2001, 2001-2002, ఫ్రెష్ ఆడిట్ చేయడం జరుగుతుందని నేను ఇంతకు ముందే చెప్పడం జరిగింది. గతంలో ఆడిట్ జరగని మాట వాస్తవం . ఇప్పుడే కాదు గత 17, 18 సంవత్సరాల నుంచి ఆడిట్ జరగని మాట వాస్తవం . మున్సిపాలిటీలలో చార్టెడ్ ఎకౌంట్సుని పెట్టుకొని వాళ్ల పరిధిలో వాళ్లనే చేసుకోమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కమిషనర్సుకు కూడా నిర్దిష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎకౌంట్సు సబ్‌మిట్ చేయకపోతే రాబోయో గ్రాంట్సు ఆపు చేయడం జరుగుతుందని కమీషనర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## విజయవాడ నగర సమగ్రాభివృద్ధి

ప్రశ్న నెం .184(4348)

సర్వశ్రీ డి.ఉమామహేశ్వరరావు(నందిగామ), ఎన్.స్వామిదాస్(తిరువూరు), శీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం) - గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. విజయవాడ నగర సమగ్రాభివృద్ధి కోసం ఏదేని ప్రణాళికను తయారుచేస్తున్న మాట వస్తావమేనా?
ఆ. విజయవాడ నగరంలోని 80 శాతం జనాభాకు మాత్రమే రక్షిత త్రాగునీరు సరఫరా అవుతున్న విషయం వాస్తవమేనా?
ఇ. అయితే, ఆ ప్రణాళిక వివరాలు ఏమిట?

**శ్రీ ఎన్.ఎం డి.ఫరూఖ్ :**

అ. అవునండీ .
ఆ. అండ్ ఇ. అవునండీ.

శ్రీ డి.ఉమామహేశ్వరరావు:అధ్యక్షా, విజయవాడ సమగ్రాభివృద్ధి కోసం ప్రణాళిక ఎన్నికోట్ల రూపాయలతో తయారు చేశారు. ఎప్పుడు మొదలు పెడతారు? ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారు? 80 శాతం జనాభాకు మాత్రమే త్రాగునీరు సరఫరా అవుతుంది. మిగతా 20 శాతం జనాభా అంటే 2 లక్షల మంది జనాభాకు 8 జిఎండి రిజవాయర్సు ఎన్ని రోజుల లోపల పూర్తి చేస్తారు? రేపు సమ్మర్లో మిగిలిన జనాభాకు వెంటనే నీరు ఇచ్చే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా? ఇవాళ విజయవాడలో లా అండ్ అర్డరు సమస్య కన్నా ఫ్లైఓవర్సు ముఖ్యంగా బెంజి కంపెనీ, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్, మిల్క్ ఫ్యాక్టరీ, రామవరపు ప్రాంతాలలో నిర్మాణానికి ఆలోచన చేస్తున్నారా? నేషనల్ హై వే 5,9, రోడ్లలో బైపాస్ రోడ్డు నిర్మాణం లేకపోవడం మూలంగా నగర మీద ఎక్కువ ట్రాఫిక్ ఒత్తిడి వచ్చి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ రెండు నేషనల్ హైవేస్ కలిపి బైపాస్ రోడ్డు నిర్మాణం చేసినట్లయితే పట్టణం మీద ఎక్కువ ఒత్తిడి వుండదు కాబట్టి ఏమైన ఆలోచన చేస్తున్నారా? అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిస్టమ్ 20 శాతం ప్రాంతానికి మాత్రమే ఉన్నది. కాబట్టి మురుగు నీరు అంతా కాలువల ద్వారా రావడంవల్ల కృష్ణానది నీరు కాలుష్యం అవుతుంది కాబట్టి దానికి ఆలోచన చేస్తావున్నారా? ఏలూరు రోడ్డు, బందరు రోడ్డు వైడనింగ్‌లో బ్యూటిపికేషన్‌కు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా, మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్: అధ్యక్షా, ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రిగారు విజయవాడ నగరం సమగ్రాభివృద్ధి గురించి ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేసి దాదాపు 300 కోట్ల రూపాయలతో ప్యాకేజి ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్ అండ్ బి., మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వైద్య, ఆరోగ్యం , పరిశ్రమలు, అడవులు, పర్యావరణం, టూరిజం, నీటిపారుదల వీరితో సమావేశం

ఏర్పాటు చేసి విజయవాడ నగరాన్ని ఏ రకంగా తీర్చి దిద్ది అభివృద్ధిలోకి తీసుకొని రావలసిన అవసరాన్ని ఈ కార్యక్రమాల ద్వారా చేశారు. దానికి సంబంధించిన కన్సల్‌టెంటును ఏర్పాటు చేసి రెవెన్యూ ల్యాండ్స్ హుడాకు అప్పచెప్పి తద్వారా డెవలప్ చేయాలని ముఖ్యమంత్రిగారి అదేశాలు ఉన్నాయి. విజయవాడ పట్టణానికి 8 జిఎండి మంచినీటి గురించి అడిగారు. అది నిర్మాణంలో వున్నది. 7 ఒహెచ్‌ఆర్ ట్యాంకులు నిర్మిస్తున్నాము. ప్రస్తుతం 5 ఒఆర్‌హెచ్ ట్యాంక్స్ చేపట్టడం జరిగింది. 10 జిఎండి మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని ఫ్రెంచి వాటర్ క్లబ్ సహకారంతో చేపట్టడం జరుగుతుందని మీద్వారా తెలియచేస్తున్నాను.ఫ్లైఓవర్సు బ్రిడ్జిస్ గురించి అడిగారు. సమగ్రమైన పథకం ద్వారా ఇవి అన్నీ చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం .బుద్ధప్రసాద్(అవనిగడ్డ):అధ్యక్షా, కనకదుర్గమ్మ పాదాల చెంత ఈ ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా వుంది అక్కడ వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి, అదే విధంగా వాహనాల రద్దీ ఎక్కువ అయిన దృష్ట్యా రోడ్లు వెడల్పు చేయడానికి ఏదైనా ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా? ఆ ప్రాంతాలు ఏమిటో తెలియచేస్తారా? మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వై.నాగేశ్వరరావు(కంకిపాడు): అధ్యక్షా, విజయవాడలో ఏలూరు రోడ్డు, బందరు రోడ్డు వెడల్పు చేయడానికి ప్రతిపాదనలు ఉన్నట్టు పేపర్లో చూశాము. అందులో ఏ భవనం అయినా తొలగించినట్లయితే దానికి కాంపెన్‌జేషన్ కూడా ఇవ్వరని పేపర్లో వచ్చింది. ప్రయివేటు భవనాలు, ప్రభుత్వ భవనాలు పడగొడితే ఎంత నష్టం వస్తుంది? దానికి ప్రత్యామ్నాయంగా బందరు కాలవ కట్ట మీద, రయిస్ కాలువ కట్ట మీద రోడ్డు వేసినట్లయితే ఎంత ఖర్చు అవుతుంది? ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెట్టడం కాన్నా దీనిని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. కాంపెన్‌జేషన్ ఇవ్వకపోవడంవల్ల వెనుక ఉన్న స్థలాలలో బిల్డింగ్స్ కట్టడానికి అనుమతి ఇస్తామని చెప్పారు. విజయవాడ పట్టణంలో ఎక్కువ అంతస్థుల బిల్డింగ్స్ కట్టడంవల్ల అద్దెకు ఎవరు తీసుకోవడం లేదు. చాలా బిల్డింగ్స్ ఖాళీగా ఉన్నాయి. అది కూడా ప్రభుత్వం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఈ కాలువ గట్టుపైన రోడ్డు వేయడానికి ఎంత ఖర్చు అవుతుంది. భవనాలు పడగొడితే నష్టం వస్తుంది అది కూడా పరిశీలించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు): అధ్యక్షా, విజయవాడ నగర పాలక సంస్థ అభివృద్ధి లాగానే గుంటూరు నగర పాలక సంస్థ అభివృద్ధికి మీ దగ్గర ఏమైనా పథకం ఉందా? గుంటూరు ఒకటి, గుంటూరు రెండు పట్టణాలు కలుపుతూ నిర్మాణం చేసిన కంకరగుంట్ల రైల్వే గేటు బ్రిటీష్ కాలంలో నిర్మాణం చేసినటువంటిది. గుంటూరు పట్టణం పెరిగిన దృష్ట్యా కంకరగుంట్ల రైల్వే గేటు దగ్గర ఒక బ్రిడ్జి కడతారని ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు. దీని గురించ ప్రతిపాదన ఏమైనా ఉన్నదా? ప్రతిపాదన వుంటే ఎప్పుడు లోపల పూర్తి చేస్తారు.

ఉ.9.20

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: గుంటూరులో బర్నింగ్ ఇస్యూ ఒకటి ఉన్నది. నిబంధనలకు వ్యతిరేకంగా కట్టిన అక్రమ కట్టడాలను తొలగించవద్దని గుంటూరు పట్టణం మొత్తానికి కలిపి ఒక స్టే మంత్రిగారు మంజూరుచేశారు. అయినప్పటికీ నిన్న గుంటూరులో కట్టడాలను కూలగొట్టే విషయంలో కమిషనర్‌గారు గవర్నమెంట్ ఉత్తర్వులను అతిక్రమించి ప్రవర్తించారు. కమిషనర్‌గారు చేసింది కరెక్టా? మంత్రిగారు ఇచ్చిన స్టే దానికి వ్యతిరేకమా? చెప్పాల్సిన అవసరం ఉన్నది. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు.................

మేడమ్ స్పీకర్: ప్రశ్న ఏమిటె, మీరు అడిగేది ఏమిటి?

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూఖ్: గౌరవసభ్యులు బుద్ధప్రసాద్‌గారు కనకదుర్గమ్మ గుడివద్ద ఫ్లైఓవర్ నిర్మిస్తున్నారా అని అడగటం జరిగింది. రిజర్వాయర్ ఉంది కాబట్టి ఫ్లైఓవర్ నిర్మిస్తే ఎట్లా ఉంటుందో చూడాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో చొరవ తీసుకోవటం జరిగింది. ఈ విషయం డిస్కస్ చేశారు. అక్కడ రిజర్వాయర్ ఉంది కాబట్టి ఆ అంశాన్ని టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని వారు చెప్పటం జరిగింది. నాగేశ్వరరావుగారు, కన్నా లక్ష్మీనారాయణగారు మాట్లాడారు. నాగేశ్వరరావుగారు సలహా ఇచ్చారు. కాలువ గట్టున ఉన్న ఎన్‌క్రోచ్‌మెంట్‌లను తొలగించి రోడ్ల వెడల్పును పెంచాలని కోరారు. వీటి విషయంలో తరువాత నిర్ణయం తీసుకుంటాము. కంకరగుంట రోడ్డు కూడా శాంక్షన్ అయినది. హుడాలో ఉన్న ది. గౌరవసభ్యులు మరికొన్ని విషయాలు అడిగారు. వేరే ఫామ్‌లో వస్తే నేను మాట్లాడతాను.

## వనపర్తి నియోజకవర్గంలో 33/11 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణం

ప్రశ్న సంఖ్య.185 (4042)

సర్వశ్రీ డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి), కె. వెంకటరెడ్డి(నల్లగొండ), యూనిస్ సుల్తాన్ (ఖమ్మం)–గౌరవనీయులైన ఇంధన శాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి మండలంలోని గ్రామాలు అంటే మోజెర్ల, వద్దిగట్ల, అమ్మపల్లి, వెల్టూరు, బలీడ్‌పల్లి,కానంనూర్, గట్ల ఖానాపూర్ గ్రామాలు తీవ్ర లోనోల్టేజి సమస్యను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?
ఆ. 1999లో 33/11 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని ఎ.పి. ట్రాన్స్‌కో ప్రారంభించి మధ్యలో ఆ పనిని నిలిపివేసిన విషయం వాస్తవమేనా?
ఇ. అయితే, ఆ సబ్‌స్టేషన్‌ను పూర్తిచేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**ఇంధన శాఖా మంత్రి (శ్రీ కె. సుబ్బారాయుడు):**

అ. అవునండీ.
ఆ. మరియు ఇ. సబ్‌స్టేషన్ పని పూర్తి అయినందున అది 13-3-2002 తేదీనుండి పని ప్రారంభించింది.

డా. జి. చిన్నారెడ్డి: వనపర్తి నియోజకవర్గంలో పెద్దమందడి మండలంలోని గ్రామాలు అంటే మోజెర్ల, వద్దిగట్ల, అమ్మపల్లి, వెల్టూరు, బలీడ్‌పల్లి, కానంనూర్, గట్ల ఖానాపూర్ గ్రామాలు తీవ్ర లోనోల్టేజి సమస్య ఉందని అంగీకరించినందుకు నా ధన్యవాదాలు. 1999లోఈ సబ్‌స్టేషన్ పని మొదలుపెట్టిన తరువాత రెండున్నర సంవత్సరాలు ఆపివేయటానికిగల కారణాలు ఏమిటో దయచేసి తెలపాలి. కేవలం 5 రోజుల క్రితం ఈ సబ్‌స్టేషన్ కమిషన్ చేశామని చెబుతున్నారు. వాస్తవానికి పనులు ఇంకా జరుగుతున్నాయి. పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌పెట్టి ఛార్జ్ చేశారు. ప్రశ్నకు ఏదో సమాధానం చెప్పాలని చెబుతున్నారు తప్ప మరొకటి కాదు. మిగిలిన పనులు కూడా పూర్తిచేయాలి. వనపర్తి నియోజకవర్గంలోని దేవరకద్ర మండలంలోని లక్ష్మీపల్లి, బసవాయిపల్లి, హాజీలాపూర్, చౌదరిపల్లి, జీనుగురాల గ్రామాలలో లోఓల్టేజ్ సమస్య ఉందనే విషయం తమ దృష్టికి వచ్చిందా? వచ్చి ఉంటే 1999 ఎన్నికలకు ముందు బసవాయిపల్లిలో సబ్‌స్టేషన్ ఏర్పాటుచేస్తామని వాగ్దానం చేశారు. గ్రామస్తులు మీకు రెండు ఎకరాల స్థలం కూడా దానంగా ఇచ్చారు. దీనిని ఎప్పుడు మొదలుపెడతారు? ఎప్పుడు పూర్తిచేస్తారు?

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, సబ్‌స్టేషన్ పని ప్రస్తుతం పూర్తిచేయటం జరిగింది. ఇప్పుడు అక్కడ 410 లెవెల్లో ఓల్టేజ్ ఉన్నది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 33 సబ్‌స్టేషన్లు కడుతున్న విషయాన్ని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. గౌరవసభ్యులు చెప్పిన బసవాయిపల్లి సబ్‌స్టేషన్ విషయంలో కూడా తప్పనిసరిగా పరిశీలన చేసి అక్కడ ఉన్నటువంటి లో ఓల్టేజ్‌ను దృష్టిలో పెట్టుకుని దానిని కూడా ఏర్పాటుచేస్తామని తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: Question No186(.4290) is postponed at the request of the member.

## శృంగవరపుకోట నియోజకవర్గంలో చిలకలగడ్డ వద్ద మినీ రిజర్వాయర్

స్వల్ప వ్యవధి ప్రశ్న సంఖ్య.186-ఎ (4541-సి)

శ్రీమతి హైమావతీదేవి,శోభ (శృంగవరపుకోట) శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు, కుమారి అరుణతార(జుక్కల్) - గౌరవనీయులైన చిన్న తరహా నీటిపారుదల శాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా?

అ. విజయనగరం జిల్లాలోని శృంగవరపుకోట నియోజకవర్గంలో చిలకలగడ్డవద్ద మినీరిజర్వాయరు కోసం సర్వే జరుపుటకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసిందా?
ఆ. ప్రస్తుతం అది ఏ దశలో ఉన్నది?
ఇ. ఎప్పటిలోగా దానిని అమలుచేస్తారు?

**చిన్నతరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి హైమావతిదేవి, శోభ : అధ్యక్షా, మినిష్టర్‌గారు ప్రశ్నకు జవాబులో 'లేదండీ' అని చెప్పారు. క్రితం సంవత్సరం మే నెలలో రెండవ తేదీన 'నీరు, మీరు' కార్యక్రమం ఇనాగురేట్ చేయటానికి మినిష్టర్‌గారు ఎస్.కోట రావటం జరిగింది. వారు ఆనాడు స్వయంగా డిపార్ట్‌మెంటల్ ఇన్‌వెస్టిగేషన్‌కు ఆర్డర్ వేశామని చెప్పటం జరిగింది. ఇది ఎప్పుడు ఇన్‌వెస్టిగేట్ చేస్తారు? రిపోర్ట్‌ను ఎప్పుడు ఇస్తారు? ఆ ప్రాంతంలో ఉన్నవారు సన్నకారు, చిన్నకారు రైతులు. కాబట్టి దీనివల్ల సుమారు 3,000 ఎకరాలకు పైగా భూమి ఇరిగేట్ అవుతుంది. దీనిని ఎప్పు పూర్తిచేస్తారో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: మేడమ్ స్పీకర్, నేను విజయనగరం జిల్లా వెళ్లినప్పుడు అక్కడ ఉన్న అధికారులను ఇన్‌వెస్టిగేట్ చేయమని ఓరల్‌గా చెప్పటం జరిగిందనేది వాస్తవం. ప్రభుత్వపరంగా ఎటువంటి ఉత్తర్వులు జారీచేయలేదు. అందుకనే 'లేదండీ' అని సమాధానం చెప్పాను. ప్రస్తుతం ఉన్న 42 చెరువులను నింపటానికి , ఆ నీటి సామర్థ్యాన్ని ఏవిధంగా పెంచుకోవాలనే దానిగురించి పునఃపరిశీలన చేయటం జరుగుతుందని గౌరవసభ్యులకు చెబుతున్నాను. అంతేకాకుండా తాటిపూడి రిజర్వాయర్ అవసరాలకు భంగం కలుగకుండా ప్రస్తుతం ఉన్న ఆనక ట్టకు బదులుగా ఒక చిన్న రిజర్వాయర్ నిర్మించాలనే ఆలోచనను పునఃపరిశీలన చేయటం జరుగుతోందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ మతి   హైమావతీదేవి, శోభ :  తాటిపూడి రిజర్వాయర్‌నుండి వైజాగ్‌కు నీరు వెళుతుంది.  6% నీరు మాత్రమే వెళుతుందని అక్కడ ఉన్న ఇన్ఫర్మేషన్.  ఇది చాలా సంవత్సరాల క్రితం ఓపెన్ హెడ్ ఛానెల్‌గా ఉంది.  5 సంవత్సరాల క్రితం రూ.12 లక్షలు పెట్టి రిపెయిర్ చేయటం జరిగింది.  తాటిపూడి రిజర్వాయర్‌కు ఎటువంటి హాని ఉండదు.  6% నీరు మాత్రమే రావటం జరుగుతోంది.  మినిస్టర్‌గారూ, హైడ్రాలిక్ క్లియరెన్స్‌కు  కూడా  ఇబ్బందిలేదు.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:  తాటిపూడి రిజర్వాయర్ అవసరాలకు భంగం కలుగకుండా ఇప్పుడు ఉన్న ఆనకట్టలకు బదులు చిన్న రిజర్వాయర్‌ను నిర్మించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది.  అందువలన పునఃపరిశీలన చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## కడప జిల్లాలో పెన్నా నదిపై గండికోట ప్రాజెక్ట్ పనులు

స్వల్ప వ్యవధి ప్రశ్న సంఖ్య.186-బి (4547-డి)

సర్వశ్రీ డా. ఎం.వి. మైసూరారెడ్డి(కమలాపురం), జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి), కన్నా లక్ష్మీనారాయణ, డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల) - గౌరవనీయులైన పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా?

అ. కడప జిల్లాలో పెన్నా నదిపై గండికోట ప్రాజెక్ట్‌కు శంఖుస్థాపన చేసిన విషయం వాస్తవమేనా?
ఆ. అయినచో, ప్రస్తుతం ఆ పనుల పురోగతి ఏవిధంగా ఉన్నది?

**పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ కడియం శ్రీహరి):**

అ. అవునండీ.
ఆ. గండికోట రిజర్వాయరు, దాని కాలువ వ్యవస్థ నిర్మాణాన్ని చేపట్టడానికి ప్రభుత్వం 31-10-1997, 4-12-1997 తేదీలలో ఉత్తర్వులను జారీచేసింది.  గండికోట రిజర్వాయరు ప్రధాన కాలువలోని 0.00 కి.మీ. వద్ద హెడ్ రెగ్యులేటర్‌ను నిర్మించే పనిని ప్రారంభించడమయినది.  పునాదుల త్రవ్వకం, పునాదులకు కాంక్రీటు వేసే పని పూర్తయినది.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి:  స్పీకర్ మేడమ్, గండికోట ప్రాజెక్ట్ నిర్మాణం గురించి మంత్రిగారికి ఎందుకు తెలియలేదో నాకైతే అర్థంకావటంలేదు.  నా నియోజకవర్గం ప్రక్కనే ఇది ఉన్నది.  'గండికోట రహస్యం' సినిమా పేరు మాదిరిగా ఈ 'గండికోట ప్రాజెక్ట్' తయారైనది.  ఫౌండేషన్ వేశామని, కాంక్రీట్ చేశామని, కంప్లీట్ చేశామని మంత్రిగారు చెబుతున్నారు.  ఫౌండేషన్ వేసిన మాట మాత్రం వాస్తవం.  కాంక్రీట్ వేశారా?  కాంట్రాక్టర్ కూడా అక్కడనుండి పారిపోయాడు.  భూసేకరణ చేయలేదు, ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు, చేసిన పనులకు డబ్బు ఇవ్వలేదని  కాంట్రాక్టర్, హెడ్ రెగ్యులేటర్ పారిపోయారు.  1996 పార్లమెంట్

ఎన్నికలప్పుడు ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు రూ.3,630 కోట్లు అవుతుంది. రూ.18 కోట్లు ఖర్చుపెట్టాలి. అందులో రూ.5 కోట్లు ఖర్చుపెట్టారు, రూ.13 కోట్లు ఖర్చుపెట్టలేదు. ఇది వాస్తవం కాదా? ఈ ప్రాజెక్ట్ గాలేరు-నగరి ప్రాజెక్ట్‌లో అంతర్భాగం.

ఉ.9.30

ఎప్పుడో 1994లో ఈ ప్రాజక్ట్ మంజూరయింది. టెండర్స్ పిలవడం, కొన్ని పనులు అప్పుడెప్పుడం జరిగింది. ఎందుకో క్యాన్సిల్ చేశారు. పూర్తిగా చేపట్టకుండా దశల వారీగా పూర్తి చేస్తామని చెప్పి 1996లోమళ్లీ ప్రారంభించారు. ఫేజ్ వన్ క్రింద కడప జిల్లాకు నీరిచ్చేవిధంగా గాలేరు-నగరి సుజల స్రవంతిలో అంతర్భాగంగా ఉండేటట్లు చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. కాని నాకు తెలిసి ఇది క్రిష్ణా జలాలకు సంబంధం ఉంది కాబట్టి పెన్నా జలాల మీద ఈ ప్రాజక్ట్‌ను నిర్మాణం చేయడానికి పర్మిషన్ తీసుకుంటామని చెప్పారు. అయితే మూడు లక్షల ఎకరాలకు పైగా నీరు అందించే ఈ ప్రాజక్టును ఫేజ్ వన్ క్రింద కడప జిల్లాకు నీరందించే విధంగా కాక ఒక చిన్న ఊట చెరువులాగా 30, 35 వేల ఎకరాలకు మాత్రమే నీరందించేవిధంగా ప్రతిపాదనలు పంపించిన విషయం వాస్తవమేనా, లేక ఒరిజనల్ గండికోటరిజర్వాయర్ ప్రాజక్టులో అంతర్భాగంగా ఫస్ట్ ఫేజ్‌ను టేకప్ చేస్తున్నారా లేక ఏమైనా మార్పులు చేర్పులు చేశారా? మరి ఎందుకు ఈ ప్రాజెక్టు పనులు నత్తనడక నడుస్తున్నాయి? ఈ ప్రాజక్టుకు ఈ బడ్జెట్‌లో కేవలం రు. 13 కోట్లు పెట్టినట్లు డిమాండ్లలో చూపించారు. దీనిని రెండు ప్రాజెక్టుల క్రింద టేకప్ చేశారని, ఒకటి గాలేరు-నగరి సుజల స్రవంతి మరియు సోమశిల, స్వర్ణముఖి లింక్ కెనాల్ క్రింద తీసుకుంటున్నట్లు తెలిసింది. మొదట్లో ఈ ప్రాజక్ట్ ద్వారా కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలలోని 3.25 లక్షల ఎకరాలకు నీరందిందించే విధంగా రూపకల్పన చేయడం జరిగింది. ఆయితే ఇప్పుడు ఫేజ్ వన్ క్రింద 35 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించేవిధంగా ప్రతిపాదించినట్లు మీ లెక్కలు చెబుతున్నప్పటికీ కనీసం ఫేజ్ వన్ క్రింద కడప జిల్లాకు నీరు ఇవ్వడానికి అయినా ఈ సంవత్సరం చర్యలు తీసుకుంటారా?

శ్రీ కడియం శ్రీహరి:అధ్యక్షా, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజక్ట్ ద్వారా దాదాపు 3 లక్షల 25 వేల ఎకరాలకు కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలోని 3 లక్షల 25 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలన్నది ఆలోచన. 2001-02 SSR ప్రకారం రు.3635 కోట్లకు రివైజ్డ్ ఎస్టిమేషన్ వేయడం జరిగింది. దీనిని ప్రధానంగా శ్రీశైలం రిజర్వాయర్ నుండి ఫ్లడ్ వాటర్‌ను శ్రీశైలం మెయిన్ కెనాల్ ద్వారా గోరుకల్లు వరకు తీసుకెళ్లి అక్కడి నుండి తొమ్మిది స్టోరేజ్ రిజర్వాయర్స్ నిర్మించాలనేది ఆలోచన. అందులో మెదటిదే ఈ గండికోట రిజర్వాయర్. దాని దిగువన గాలేరు-నగరి సుజల స్రవంతి మెయిన్ కాలువ త్రవ్వడానికి, హెడ్ రెగులేటర్ నిర్మాణానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ మంజూరు చేయడం జరిగింది. పనులు ప్రారంభించామని చెప్పాను కాని పూర్తి చేశామని చెప్పలేదు. ఇంతవరకు రు.18.61 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. 2002-03లో రు.18.12 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపుల ప్రకారం తప్పకుండా ఖర్చు పెట్టడం జరుగుతుంది. ఈ ప్రాజక్టుకు సంబంధించి రెండు మూడు ప్రధాన సమస్యలున్నాయి. మెదటిది ల్యాండ్ అక్విజిషన్ ఇంకా పూర్తి కాలేదు. రెండోది క్లియరెన్స్ రాలేదు. మూడోది వాటర్ అలొకేషన్ చేసుకోవలసివుంది. ఈ మూడు కారణవల వల్ల ఈ ప్రాజక్ట్ పనులు అనుకున్నంత వేగంగా జరగని మాట వాస్తవం. వాటిని పూర్తి చేయడానికి చర్యలు తీసుకుని సాధ్యమైనంత తొందరలో ఈ ప్రాజక్ట్ పనిని పూర్తి చేస్తాము.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, ఈ ప్రాజక్ట్‌పైన ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తోంది. మీ పాలసీ స్టేట్‌మెంట్లో ఎప్పుడో నేషనల్ డెవలప్‌మెంట్ అథారిటీ, న్యూఢిల్లీ వారు కావేరి గ్రాండ్ కెనాల్ ఆనికట్‌లో నీరు ఉంది కాబట్టి మహానది-కావేరి ఆనికట్ వస్తుంది కాబట్టి దాని క్రింద ప్రాజక్ట్ టేకప్ చేయవచ్చునని చెప్పారు. ఆ సర్‌ప్లస్ వాటర్ వాడుకోవడం ద్వారా ఈ ప్రాజక్ట్ టేకప్ చేయడానికి ఏమిటి ఇబ్బంది? పెన్నా నది మీద ఏదో ఒక సోర్స్ చూపించి ప్రాజక్ట్ టేకప్ చేయవచ్చు కదా. క్రిష్ణా జలాలు వాడుకోడానికి అవకాశముంది కదా? అలా వాడుకోడానికి ఏమిటి ఇబ్బంది? 1994లోనే భూసేకరణ చేసి ఇవ్వడం జరిగింది.

ల్యాండ్ అక్విజిషన్ డి. అండ్ డి.డి. ప్రపోజల్స్ కమీషనర్ దగ్గర ఉన్నాయి. ఇప్పటికి ఏడెనిమిది సంవత్సరాలైంది. మీకు చిత్తశుద్ధి ఉంటే 300 ఎకరాలు ల్యాండ్ అక్విజిషన్ చేసి ఇచ్చినా ఎందుకు చేయడం లేదు? పెన్నా జలాల మీద క్లియరెన్స్ తీసుకుంటాము, తరువాత ఎస్.ఆర్.బి.సి.ని పొడిగిస్తాము ఈ ప్రాజక్ట్ క్రింద ఫస్ట్ ఫేజ్‌లో కడప జిల్లాకు నీరిస్తామని చెప్పి ఇప్పుడు 35 ఎకరాలకే ప్రాజక్ట్‌ను ఎన్విసేజ్ చేయడం అన్యాయం కాదా? ఇందులో భాగమైన చిత్తూరు జిల్లాకు ముఖ్యమంత్రి గారి జిల్లా అని ప్రాధాన్యమిస్తున్నారు. పక్కనున్న అనంతపురం పూర్తిగా వెనుకబడిన జిల్లా అని దానికి ప్రాధాన్యత ఇచ్చారు. గతంలో కోట్ల విజయభాస్కరరెడ్డి గారు తమ కర్నూలు జిల్లాకు కొంత తీసుకుపోయారు. ఇక మా కడప జిల్లానేనా ఏవిధమైన ప్రాధాన్యత లేకుండా పోయింది? ఈ విధంగా ఉంటే ఈ ప్రాజెక్ట్‌ను ఎప్పుడు కంప్లీట్ చేస్తారు?

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు చిత్తూరు జిల్లాకు కాని ఇతర జిల్లాలకు కాని ఇచ్చింది ఏమీ లేదు. అసలు చిత్తూరు జిల్లాకు ఆయకట్ క్రియేట్ చేయనే లేదు. సోమశిల, స్వర్ణముఖి లింక్ కెనాల్‌కు సంబంధించిన ఇన్వెస్టిగేషన్ పనులు మాత్రమే చేయండని వారు చెప్పారు. అంతే తప్ప ఇంకేమీ చేయలేదు.ఇప్పుడు గాలేరు-నగరి సుజల స్రవంతి మెయిన్ కెనాల్‌కు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్ పనులకు సంబంధించి నేను ఆ జిల్లా మంత్రి గారైన శ్రీ రామసుబ్బారెడ్డి గారితో కలిసి సందర్శించడం జరిగింది. ల్యాండ్ అక్విజిషన్ పనులకు గాను ల్యాండ్ అక్విజిషన్ స్పెషల్ కలెక్టర్ కోరిక మేరకు రెండు కోట్ల రూపాయలు కూడా రిలీజ్ చేయడం జరిగింది. గాలేరు-నగరి సుజల స్రవంతికి సంబంధించి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్, వాటర్ అలొకేషన్ మరియు ఎస్టిమేట్స్ తయారు కాగానే ఈ ప్రాజక్ట్‌ను టేకప్ చేస్తాము.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అధ్యక్షా, ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ ప్లాన్ అసెస్మెంట్ అయితేనేమి, ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ ప్లాన్, క్యాచ్‌మెంట్ ఏరియా ట్రీట్‌మెంట్ కాని, రీహాబిలిటేషన్ కాని, రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్ గురించి కాని ఇవన్నీ గతంలోఆన్సర్‌ఇచ్చినపుడు చెప్పారు. వీటి కోసం ప్రాజక్ట్ నిలిచిపోవాలా? మీరే చెప్పండి. ఒరిజనల్ ప్లాన్‌లో అలైన్‌మెంట్ ఛేంజ్ చేశారా లేక అలాగే ఉంచారా? దీని గురించి గతంలో అప్పటి మంత్రి గారు ఎఫ్.ఆర్.ఎల్. 609కి పెట్టామని ఒప్పుకున్నారు. కనీసం మరి దానిని తగ్గించారా లేక తగ్గించకుండా ఒరిజనల్ ప్లాన్ ప్రకారమే పెట్టారా? కనీసం ఫేజ్ వన్ ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పండి.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, ఒరిజనల్ ప్లాన్ ప్రకారమే ఫేజ్ వన్ కంప్లీట్ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం రు.18.12 కోట్లు కేటాయించాము. అది తప్పకుండా ఖర్చు చేస్తాము. ఈ వర్క్స్ అన్నీ అంటే గండికోట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ పనులు గాలేరు-నగరి సుజల స్రవంతి పనులన్నీ పూర్తి చేస్తాము.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిఃఅధ్యక్షా, ఈ ప్రాజక్ట్ టోటల్ కాస్ట్ రు.3635 కోట్లని అంటున్నారు. దీనికి సంబంధించి ఇప్పటి వరకు రు.18.68 కోట్లు ఖర్చు పెట్టామంటున్నారు. The expenditure incurred since inception of the project till the end of January, 2002 is Rs.18.68 crores, out of which Rs.4.98 crores incurred on works and Rs.13.70 crores incurred on the establishment. అంటే దాదాపు ఐదు కోట్ల రూపాయలు వర్క్స్ పైన, మిగతా రు.13 కోట్ల 70 లక్షలు ఎస్టాబ్లిష్‌మెంట్ పైన జరిగిన ఎక్స్‌పెండిచర్ అని చెబుతున్నారు.

ఉ 9.40

దీనికి సంబంధించి ఈ సంవత్సరం బడ్జెటులో రూ. 18కోట్లు కేటాయించారు. ఈ విధంగా రూ. 18 కోట్లు కేటాయిస్తూ పోతుంటే, మీ లెక్కల ప్రకారమే ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి రెండు వందల సంవత్సరాలు పడుతుంది. ఇన్‌ఫ్లేషన్ అదీ ఇదీ కలుపుకుంటే మరో రెండు వందల సంవత్సరాలు పడుతుంది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మీరేదైనా టైమ్ బౌండ్ ప్రోగ్రాము పెడతారా? ఫేజ్-1 అయినా సరే రెండు సీజన్లలో, మూడు సీజన్లలో పూర్తి చేయడానికి అవసరమైన కేటాయింపులు బడ్జెటులో చేస్తారా? ఎంత భయంకరమైన సమస్యంటే, మన ప్రక్కన వున్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల వారు సేద్యపు నీటి రంగంలో చాలా ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు, మరి మన దగ్గరేమో చాలా తక్కువగా ఈ రంగంలో ఖర్చు చేస్తున్నారు. మనకన్నా చిన్న రాష్ట్రమైన కర్ణాటకలో ఈ సేద్యపు నీటి రంగానికి ఎక్కువ కేటాయింపులు చేసి, ఖర్చు చేయడం జరుగుతోందని ఈ హౌస్‌లో చెబితే, ప్రభుత్వం దాన్ని కాదనే పరిస్థితి వుంది. ఎంతో ముఖ్యమైన ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఫేజ్-1 నైనా రెండు సీజన్లలో, మూడు సీజన్లలో పూర్తి చేస్తామని కేటగారికల్‌గా ఎస్యూరెన్స్ ఇస్తారా? ఫస్ట్ ఫేజును పూర్తి చేయడానికి ఎంత డబ్బు అవుతుంది?

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, మహారాష్ట్ర గవర్నమెంటు, కర్ణాటక గవర్నమెంటు ఈ సేద్యపు నీటి రంగానికి ఎంత ఖర్చు పెడుతున్నారు, మనమెంత ఆ రంగంలో ఖర్చు పెడుతున్నామనే విషయాలన్నింటినీ డిమాండ్స్ కు సంబంధించిన రిప్లైలో చెబుతాను. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఈ సంవత్సరం రూ. 18కోట్లు కేటాయించడం జరిగింది. అయితే ఎస్టిమేటెడ్ కాస్ట్‌కు, ఈ ఎల్లోకేషన్స్ ఏమాత్రం పొందన లేదని, ఈ ప్రాజెక్టు త్వరలో పూర్తి అయ్యే అవకాశాలు లేవని వారు అన్నారు. దీనికి సంబంధించి నేను ఇంతకు ముందే చెప్పాను, ఒక రెండు, మూడు ఇష్యూలున్నాయి. ఒకటి – వాటర్ ఎల్లోకేషన్, రెండు – ల్యాండ్ అక్విజిషన్, మూడు – క్లియరెన్స్ . ఈ మూడు ఇష్యూలను సార్టవుట్ చేసి ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఫస్ట్ ఫేజు విషయంలో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, వాటర్ ఎల్లోకేషన్ విషయంలో అది కృష్ణా నది నుంచి సర్‌ప్లస్ వాటర్ రావలసిందే. ఫ్లడ్ సీజనులో ఆ నీరు వాడు కోవలసిందే. ఔకు దగ్గర నుంచి ఎస్ఆర్‌బిసి ను పొడిగించాల్సిందే. అది ఇప్పుడు కాకపోయినా, కనీసం ప్రక్క రాష్ట్రాల అభ్యంతరం రాకుండా వుండేందుకు ఫస్ట్ ఫేజును పెన్నా నది మీద తీసుకొస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. ఏదో విధంగా ఈ ప్రాజెక్టు రానీలెండి, అప్పుడే అంతర్రాష్ట్ర వివాదాలెందుకు అని మా రాయలసీమ ప్రాంత వాళ్లందరమూ కూడా ఈ ఫేజు-1 కు ఒప్పుకోవడం జరిగింది. ఫేజు-1ను పెన్నానది జలాల నుంచి తీసుకొస్తామని చెప్పారు. క్రింద అంత పెద్ద సోమశిల ప్రాజెక్టు కట్టినపుడు, దీన్ని కట్టడానికి ఏమి ఇబ్బందండీ? ఇప్పటికే ఎంతో నీరు సముద్రంలోకి కలిసిపోయింది. ముందు పెన్నానది జలాలను చూపించి ఫస్ట్ ఫేజు పూర్తి చేసి, ఆ తర్వాత రూ. 50, 100 కోట్లతో ఎస్ఆర్‌బిసి ను ఔకు నుంచి గండికోటకు కలుపవచ్చు . ప్రక్క రాష్ట్రాల అభ్యంతరం ఏమీ వుండదు.

శ్రీ కడియం శ్రీహరిః గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు చెప్పినట్లుగా, ఏదైతే మంత్రిగారు హామీ ఇచ్చారో, పెన్నానది వాటర్ వుపయోగించి, గండికోట కెనాల్ ద్వారా నీళ్లు ఇస్తామన్నారో ఆ ఫస్ట్ ఫేజుకు ఇప్పటికీ కట్టుబడి వున్నామని చెబుతున్నాను. అది టోటల్ ప్రాజెక్టులో వుందా? అంతర్భాగంగా వుందా? అని అడిగితే అంతర్భాగంగా వుందని చెప్పాం . ఫస్ట్ ఫేజుకు సంబంధించి సర్‌ప్లస్ వాటర్‌కు సంబంధం లేకుండా, పెన్నానది మీద ఆధారపడి గండికోట రిజర్వాయర్ నిర్మాణం చేయాలన్నది ఫస్ట్ ఫేజు నిర్ణయంలోనే వుంది. గతంలో ప్రభుత్వం కూడా హామీ ఇచ్చింది. ఈ ఫస్ట్ ఫేజులో నిర్మాణ పనులకే ఈసారి రూ. 18కోట్లు కేటాయించడం జరిగింది. ఫస్ట్ ఫేజు పనులకే ఈ మొత్తం ఖర్చు చేస్తామని, తప్పకుండా ఫస్ట్ ఫేజు పనులను చేపడతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. ఎం . వి. మైసూరారెడ్డిః   అధ్యక్షా, నేను అడిగేదేమంటే, ఈ ఫస్ట్ ఫేజు అయిన తర్వాత,  మళ్లీ కృష్ణా నది వాటర్ తో ఔకు నుంచి ఎస్ఆర్‌బిసి ను గండికోటకు తీసుకొస్తామని  హామీ ఇస్తారా?  ఎందుకంటే భవిష్యత్తులో సమస్యలు లేకుండా వుండాలి.  ఈ ప్రాజెక్టు రావాలనే సదుద్దేశ్యంతో,  ఆ ప్రాంతం మీద వుండే అభిమానంతో  మేమంతా ఫస్ట్ ఫేజుకు ఒప్పుకున్నాం . దీనికి ఆధారం కృష్ణానది జలాలు .  పెన్నానది నుంచి నీళ్లు రావు.    ఫస్ట్ ఫేజు అయిన తర్వాత దాన్ని టేకప్ చేస్తామని హామీ ఇస్తారా?

శ్రీ కడియం శ్రీహరిః  అధ్యక్షా, ప్రభుత్వం టోటల్ ప్రాజెక్టును టేకప్ చేయడానికి సిద్ధంగా వుంది.  ప్రభుత్వ లక్ష్యం కూడా అదే .  గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను పరిగణలోకి  తీసుకుని  ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి  ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట)ః     అధ్యక్షా, మీద్వారా ఇరిగేషన్ మినిష్టర్‌గారిని ఒక విషయం అడుగుతున్నాను. ఈగండికోట ప్రాజెక్టు  గాలేరు-నగరి లో అంతర్భాగమా?    ఈగాలేరు – నగరి ప్రాజెక్టును రూపకల్పన చేసినపుడు కడప జిల్లాలోని  తూర్పు నియోజకవర్గాలను కూడా తీసుకుని  కళ్యాణి రిజర్వాయర్ వరకు చేయాలని అనుకున్నారు.  దాన్ని ఏమైనా కుదించారా?  కుదిస్తే, ఏ కారణం చేత కుదించారు?  దయచేసి చెప్పవలసిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ః  నౌ, జీరో అవర్ .

## జీరో అవర్

శ్రీ బి . సత్యారావు(చోడవరం)ః  అధ్యక్షా, నేను చెప్పేది గౌరవ గృహ నిర్మాణ శాఖా మంత్రిగారికి సంబంధించినది.   నిన్న నా నియోజకవర్గంలో గల గుర్రందొర  కోవెల పూర్తిగా భస్మీపటలమైపోయింది.   173 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. ఈ కుటుంబాల వారంతా కూడా కూలీ పని చేసుకుని జీవనం గడిపే వారే.  అదృష్టవశాత్తు ప్రాణ నష్టమేమీ జరుగలేదు కాని, ఆస్తి నష్టం మాత్రం విపరీతంగా జరిగింది.   ముఖ్యంగా రజక కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు కాబట్టి వారందరికీ ఐఏవై స్కీములో పక్కా గృహాలు మంజూరు చేయించాలని కోరుతున్నాను.   వీరంతా కూడా రజక వృత్తి వారు, వెనకుబడిన తరగతుల వారు కాబట్టి వీరందరికీ బి.సి. కార్పోరేషన్ నుంచి  లోను కూడా ఇప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను.   ఇదివరకు ఫైర్ విక్టిమ్స్(అగ్ని బాధితులు) ఇన్సూరెన్స్ స్కీము అమలులో వుండేది.   అయితే ఈ మధ్య కాలంలో ఆ ఇన్సూరెన్స్ స్కీము కూడా లేదని యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్లు చెబుతున్నారు.  ఇది ఎంతవరకు వాస్తవం?   ఈ స్కీము వారికి ఎంతో కొంత సహాయంగా వుండేది.   అగ్ని బాధితులకు వెయ్యి, పదిహేను వందల రూపాయలు వచ్చే అవకాశం వుంటే అది కూడా లేదని చెబుతున్నారు.   కాబట్టి మంత్రిగారు ఈ విషయాన్ని నోట్ చేసుకుని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఈవిధంగా అగ్ని ప్రమాదం వల్ల  నిరాశ్రయులైన వారందరికీ ఐఏవై స్కీము క్రింద పక్కా గృహాలను మంజూరు చేయించాలి.   గతంలో ఎంఎల్ఏ కోటాలో అయిదు వందల ఇళ్ల వరకు మంజూరు చేసే అవకాశం వుండేది.   కనీసం దాని ద్వారానైనా బాధితులకు సహాయం చేయడానికి వీలుండేది.  దాన్ని కూడా రెండు సంవత్సరాల నుంచి లేకుండా చేశారు.  కాబట్టి ఎంఎల్ఏ కోటా క్రింద అయిదు వందల ఇళ్లను మంజూరు చేసే అవకాశం కల్పిస్తే ఏదో కొంత సహాయం చేయడానికి వీలుంటుంది. దీని గురించి  కూడా మంత్రిగారు ఆలోచన చేయాలని కోరుతున్నాను.

గత సంవత్సరంలో మా విశాఖ పట్నం జిల్లాలో కూలీ పని చేసుకొని బతికే కొంతమంది రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఆ ప్రాంతానికి ముఖ్యమంత్రిగారు పర్యటనకు వచ్చిన సందర్భంలో ఏర్పాటు చేయబడిన మీటింగుకు వెళుతూ వీరంతా రోడ్డు ప్రమాదంలో మరణించారు. పాయకరావు పేట నియోజకవర్గ శాసనసభ్యులు కూడా వీరికి లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తామని చెప్పారు, కాని ఇంతవరకు ఇవ్వలేదు. కాబట్టి ఈ చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విషయం గురించి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి . రామసుబ్బారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన వారికి ఐఏవై క్రింద ఇళ్లను మంజూరు చేయాలని, బిసి కార్పోరేషన్ నుంచి లోను ఇప్పించాలని అడిగారు. ఐఏవై క్రింద ఇళ్లను మంజూరు చేసే విషయం నేను జిల్లా కలెక్టర్‌కు చెబుతాను. మిగతా విషయాలు సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి(పెద్దపల్లి)ః అధ్యక్షా, ఇది లేబర్ మినిష్టర్‌గారికి సంబంధించినది, కాని వారు సభలో లేరు. మా జిల్లాలో స్థానికంగా వుండే రైస్ మిల్స్‌లో, గోడౌన్స్‌ల్లో సిక్స్ పాయింట్ ఫార్ములా ను ఏమాత్రం పాటించకుండా, రైస్ మిల్లుల్లో , గోడౌన్లలో పని చేయడానికి స్థానికంగా వుండే లేబర్‌ను తీసుకోకుండా ఇతర జిల్లాల నుంచి , మహారాష్ట్ర నుంచి లేబర్‌ను తీసుకొచ్చి పని చేయించుకుంటున్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి, రైస్ మిల్లర్స్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రైస్ మిల్లర్స్ స్థానికంగా వుండే వాళ్లను నియమించుకోవడంలో వ్యతిరేకత చూపిస్తూ వాళ్లకు అన్యాయం చేస్తున్నారు. ఒకవైపు స్థానికంగా ఉద్యోగాలు లేవని చెప్పి ఉద్యమాలు చేస్తున్న పరిస్థితిని మనం చూస్తున్నాం . ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొద్దామంటే, మంత్రిగారు ఇప్పుడు సభలో లేరు. దీని మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. స్థానికంగా వుండే రైస్ మిల్లుల్లో గాని, ఇండస్ట్రీస్ లో గాని లోకల్ వాళ్లనే లేబర్‌గా తీసుకోవాలన్నది ఒక సాంప్రదాయంగా తీసుకురావాలి, ఒకవేళ అది వుంటే దాన్ని పాటించేలా చూడాలి, లేదంటే ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, లోకల్‌గా వుండే వాళ్లకే ఎంప్లాయిమెంట్ కల్పించాలని చెబుతూ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ. 9.50

మీరు జీరో అవర్ అనే పేరుతో ఇస్తున్నారు కానీ జీరో అవర్‌లో మంత్రులు ఉండరు. చెప్పిన తరువాత నోట్ చేసుకున్నాము అంటారు. సమాధానం కనీసం మాకు రావాలి. ఒక్క జీరో అవర్ ప్రశ్నకూ ఇప్పటి వరకూ సమాధానం రాలేదు.

శ్రీ ఎం. దామోదర రెడ్డిః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెడతాను.

SRI ASADUDDIN OWAISI (Charminar): Madam Speaker, this is in relation to Police Transport Organisation. One Mr. R. Yadagiri, Technical Assistant of Police Training Organisation was involved in a scam of Rs.13.00 lakhs. Enquiry was ordered against him and pending against him. When LAQ was raised earlier in this august House, it was stated that the enquiry was going on. He has gone to Andhra Pradesh Administrative Tribunal and got an order to consider his case. The Departmental Promotion Committee recommended to promote him to the next higher cadre. When the Law Secretary gave an opinion that he should not be given promotion as the enquiry is pending against him, why does the Government ignore Law Secretary's opinion. If he is promoted, his subordinates will not come forward to give evidence against him. The Tribunal directed the Government to complete enquiry within six months against him. Without completing the enquiry, why is the Government promoting him. I request the Government to immediately stop his promotion.

శ్రీ కె. విద్యాధర రావుః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపుతాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః అధ్యక్షా,హోం మంత్రిగారికి సంబంధించినది. వారు లేరు. భద్రాచలం నియోజక వర్గంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చెయ్యాలని. నియోజక వర్గ కేంద్రంలో ఒకటి ఉండడం వల్ల చాలా ఇబ్బందిగా ఉంది. 300 కి.మి వైశాల్యంతో, 616 గ్రామాలు ఉన్న నియోజక వర్గం. వెంకటాపురం, చింతూరు కేంద్రాలలో ఫైర్ స్టేషన్  పెట్టాలి. 1997లో తాత్కాలికంగా వెంకటాపురంలోపెట్టారు. వేసవి కాలంలో కొంత ఉపయోగించింది. వేసవి వస్తుందంటే ఏజెన్సీ ప్రజలకు, గుడిసెవాసులకు బిక్కుబిక్కుమంటూ ఉంటుంది. ఊర్లు తగలబడిపోయే ప్రమాదం ఉంది. వెంకటాపురంలో, చింతూరులోఫైర్ స్టేషన్స్ ఏర్పాటు చెయ్యాలి.  వెంకటాపురం – వాజేడు, వెంకటాపురం–చెర్ల మండలాలలో ఉపయోగిస్తుంది. భద్రాచలం నుంచి వెంకటాపురం, వాజేడు నుంచి 150 కి.మి దూరంలో గల ప్రదేశాలకు ఉపయోగం ఉంటుంది. తక్షణమే ఏర్పాటు చెయ్యాలి. చింతూరులో వెంటనే ఏర్పాటు చెయ్యాలి. చింతూరు,వి.ఆర్. పురం, కూనవరం కేంద్రాలకు ఉంటుంది. ఆ ప్రాంతాలలో అగ్ని ప్రమాదాల నివారణకు వీలు ఉంటుంది. వెంకటాపురం, చింతూరులలో తక్షణమే అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి.

శ్రీ కె. విద్యాధర రావుః నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి పంపుతాను.

శ్రీమతి పి. సుభద్ర(ఆసిఫాబాద్)ః  అదిలాబాదులో, కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఈ నాలుగు జిల్లాలలో సింగరేణి సంస్థ వారి కోల్ మైన్స్ ఉన్నాయి. ముఖ్యంగా నా నియోజక వర్గం బెల్లంపల్లిలో ఉన్నవి ఇల్లెందు తరువాత చాలా పురాతనమైనవి. అక్కడ సింగరేణి సంస్థ 1999లో ల్యాండ్ లీజుకు తీసుకున్నారు. లీజ్ పీరియడ్ అయిపోయింది. అయినప్పటికీ సింగరేణి వారు గవర్నమెంట్‌కు ల్యాండ్‌ను హ్యాండోవర్ చెయ్యలేదు. ఈ మధ్య రోడ్ వైడెనింగ్‌లో చాలా మంది చిన్న వ్యాపారులు భూములను కోల్పోయారు. వారిలో చాలా మంది పేదలు కూడా ఉన్నారు. సింగరేణి వారు ఆ ఏరియా తమది అంటారు. సర్వే నెం. 170లో 15 ఎకరాల భూమిని నిజాం కాలంలో తమకు పట్టా అయిందని అంటారు. ఇప్పటికి కుడా బెల్లంపల్లి పట్టణంలో సింగరేణి ల్యాండ్ ఎంత, గవర్నమెంట్ ల్యాండ్ ఎంత అనేది తెలీదు. దానిని ఐడింటిఫై చేసి, భూమి లేని వారికి పట్టాలు ఇవ్వాలి. రు. 2 చొప్పున ఎస్.ఎఫ్.టికి కట్టకపోతే కూల్చి వేస్తామని సింగరేణి వారు నోటీసులు ఇచ్చారు. బెల్లంపల్లిలోసింగరేణి భూములు ఎన్ని, గవర్నమెంట్ భూమి ఎంత అనేది క్లియర్‌గా ఐడింటిఫై చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడుః గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగిన చర్య తీసుకుంటాము.

శ్రీమతి ఆర్. శోభ(మదనపల్లి)ః ఇది ఆర్ అండ్ బికి చెందినది. చిత్తూరు జిల్లా, మదనపల్లిలో రోడ్లు వెయ్యడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఇచ్చాము. ఇంత వరకూ పనులు చేపట్టలేదు. ప్రత్యేకంగా బి. కొత్తకోట మండలం, రంగ సముద్రం రోడ్డు, దేవులపల్లి చెరువు రోడ్డు, బి. కొత్తకోట వయా బీరంగి, స్టేట్ బార్డర్, మదన పల్లిలో బైపాస్ రోడ్డు, మదనపల్లి మండలంలో సిటిఎం  అంగళ్లు  వయా చినగానిపల్లి, దుర్గినేని పల్లి రోడ్డు, నియాన్‌పల్లి మండలంలో చెల్లావారిపల్లి, నియాన్‌పల్లి మండలం బార్డర్ వరకూ వయా తావులం–నియాన్‌పల్లి.  వీటికి అతి త్వరలో నిధులు కేటాయించి, పనులు చేపట్టాలని మరీ మరీ ప్రార్థిస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః వివరాలు నాకు పంపితే, ఏ స్కీములో వీలయితే ఆ స్కీములో శాంక్షన్ చేసే ప్రయత్నం చేస్తాము.

## అర్జీల సమర్పణ

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): ట్రాక్టర్ ప్రమాదంలో భర్తనుకోల్పోయిన అనాధ మహిళకు సహాయం గురించి. లాంగ్ పెండింగ్ కేసు. చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి): ఎస్.సి, ఎస్.టి,బి.సిలపై అట్రాసిటీస్ గురించిన పిటిషన్.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి(ప్రొద్దుటూరు): 7 సంవత్సరాలు జైలు శిక్ష పూర్తయిన జీవిత ఖైదీలకు సంబంధించి, వారి రిలీజ్ గురించి.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ ఎం. బుద్ధప్రసాద్: ఎన్.ఎం.ఇ.పి డిపార్ట్‌మెంట్‌లో రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీసెస్ ఆఫ్ ఎన్.ఎం.ఆర్‌ల గురించి.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు )

శ్రీ ఆర్. వెంకట రెడ్డి(సుజాతానగర్): 'కార్మి కుల ప్రాణాలతోచెలగాటం' అంటూ పత్రికలో వచ్చింది. ఓపెల్ హెల్త్ కేర్ సంస్థ నాణ్యత లోపించిన మందులను సరఫరా చేయుట గురించి. పిటిషన్ పంపుతున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ బి. సత్యారావు: విశాఖపట్నంలో ముఖ్యమంత్రిగారి సభకు హాజరయి వస్తున్న వారిలో యాక్సిడెంట్ కారణంగా ముగ్గురు మరణించారు. వారికి ఎక్స్‌గ్రేషియా విడుదల చెయ్యడం గురించిన పిటిషన్.. మీకు పంపుతున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ ఎన్. దివాకర రావు(లక్సెట్టిపేట): అగర్వాల్ ఇండస్ట్రీస్ లాకవుట్ గురించి.

( మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ వై. రాజారామచందర్(కైకలూరు): సి.ఎం.ఇ.పై క్రింద రు. 3 లక్షల కైంకర్యం గురించి. మండపల్లి మండల పరిషత్ అధికారిపై అభియోగాల గురించి.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ ఎం. మారెప్ప(ఆలూరు)ః ఎస్.సిల పేరుతో రు. 90 లక్షలు బోగస్ పేర్లతో అన్యాయంగా డ్రా చేసిన దానిపై పిటిషన్. పిటిషన్ పంపుతున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

డా.జి. కుతూహలమ్మః ఎ.పి. డైరీలో ఎం.డి గారి అవకతవకల గురించి.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

డా. జి. చిన్నారెడ్డిః మెరిటోరియస్ స్టూడెంట్స్‌కు ఉపకార వేతనాల గురించి. ఉత్తమ విద్యార్థులకు రు. 750 మంజూరు గురించి.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్యః భద్రాచలంలో కరకట్ట నిర్మాణం గురించి. ఎక్స్‌టెండ్ చెయ్యాలి.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

ఉ 10.00

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, ఇది ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన విషయం. మీరు ఒకసారి అసెంబ్లీలో రూలింగు ఇచ్చారు. అయినా మళ్లీ 48 ఎగ్జామినేషన్ సెంటర్స్ తారుమారు అయ్యాయి. ఆ 48 సెంటర్స్‌లో 36 సెంటర్స్‌లో తెలంగాణా జిల్లాలో ఎఫెక్ట్ అవుతున్నారు. దానికి సంబంధించిన పిటిషన్ మీకు పంపిస్తున్నాను.

రెండవ పిటిషన్ – మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన బోర్‌వెల్స్ ఇల్లీగల్‌గా నడిపిస్తున్నారు. దయచేసి వాటిపైన చర్య తీసుకోండి. దానికి సంబంధించిన పిటిషన్ కూడా మీకు పంపుతున్నాను.

(మేడమ్ స్పీకర్‌కు అర్జీని సమర్పించారు)

## ప్రకటనలు

## 1. రైల్వేయూజర్స్ కన్సల్టేటివ్ కమిటీలకు ఎన్నికైన సభ్యుల గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the following Members are duly elected to serve on the various Railway Users Consultative Committees of South Eastern/South Central/Southern Railways.

| | | |
|---|---|---|
| 1. | Sri G. Sayanna | Zonal Railway Users Consultative Committee, Secunderabad. |
| 2. | Sri Sreeram Badraiah | Zonal Railway Users Consultative Committee, Chennai. |
| 3. | Sri K.Revahipathi | Divisional Railway Users Consultative Committee, Kurdha Road. |
| 4. | Sri B.Sanjeeva Rao | Divisional Railway Users Consultative Committee, Secunderabad. |
| 5. | Sri Prem Singh Rathore | Divisional Railway Users Consultative Committee, Hyderabad. |

6. Sri N. Swamy Das Divisional Railway Users Consultative Committee, Vijayawada.
7. Sri R.Sainath Goud Divisional Railway Users Consultative Committee, Guntakal.
8. Sri R.Raj Shekar Reddy Divisional Railway Users Consultative Committee, Chennai.
9. Sri K.Meenaksha Nayudu Divisional Railway Users Consultative Committee, Bangalore.

## 2. బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

MADAM SPEAKER:I am also to announce to the House that the Resolution ratifying the Constitution Amendment Bill and also the following Bills will be taken up in the Evening Sitting of tomorrow the 19th March, 2002:

1. The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2002 (LA.Bill No.1 of 2002)

2. The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2002 (LA.Bill No.2 of 2002)

3. The Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill, 2002 (LA.Bill No.50 of 2001)

I am also to announce that the amendments to the above Bills will be received upto 5.00 PM today.

## 2002- 2003వ సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

### అభ్యర్థన నెం . XXIV(24) - ప్రజారోగ్యం

SRI N. Md. FAROOK : Madam, I beg to move:

'That the Government be granted a sum not exceeding Rs.163,78,43,000/- under Demand No.XXIV (24) - Public Health.'

### అభ్యర్థన నెం . XXVI(26) - పట్టణాభివృద్ధి

'That the Government be granted a sum not exceeding Rs.434,30,13,000/-under Demand No.XXVI (26) - Urban Development.'

### అభ్యర్థన నెం . XXVII(27) - పురపాలన

'That the Government be granted a sum not exceeding Rs.127,80,46,000/-under Demand No.XXVII (27) - Municipal Administration.'

SRI P. RAMASUBBA REDDY (MINISTER FOR HOUSING): Madam, I beg to move:

### అభ్యర్థన నెం . XXV(25) - గృహనిర్మాణం

'That the Government be granted a sum not exceeding Rs.522,54,29,000/-under Demand No.XXV (25) - Housing.'

SRI P. SRINIVASA REDDY (MINISTER FOR PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT): Madam, I beg to move:

## అభ్యర్థన నెం . XLIV(44) – పంచాయతీరాజ్

'That the Government be granted a sum not exceeding Rs.2221,78,38,000/-under Demand No.XLIV (44) - Panchayat Raj.'

## అభ్యర్థన నెం . XLV(45) – గ్రామీణాభివృద్ధి

'That the Government be granted a sum not exceeding Rs.319,51,95,000/--under Demand No.XLV (25) - Rural Development.'

MADAM SPEAKER: Demands moved. Cut Motions deemed to have been moved.

Now, Tea break for ten minutes.

(The House then adjourned at 10.04 AM for Tea)

(టీ విరామానంతరం సభ తిరిగి గం. 10-20 ని.లకు సమావేశమైనది)

( శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఇంతకు ముందు కూడా ఈ విషయం సభలో ప్రస్తావించబడ్డది. ఐ.ఐ.టి. (జి) ఎగ్జామినేషన్ ఎప్పుడు కూడా మే నెల మొదటి వారంలో వుంటుంది. గత సంవత్సరం 27-5-2001 ఎంసెట్ ఎగ్జామినేషన్ జరిగింది. కానీ ఈ సంవత్సరం 29-4-2002 ఎగ్జామినేషన్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఐ.ఐ.టి.లో మన రాష్ట్రానికి సంబంధించి చాలా ఎక్కువ మంది విద్యార్థులు సెలెక్ట్ అవుతున్నారు. ఇంతకు ముందైతే సౌత్ ఇండియాలో తమిళనాడు నెంబర్ వన్‌లో ఐ.ఐ.టి. సీట్లు సంపాదించుకుంటూ వుండేది. నార్త్ ఇండియాలో రాజస్తాన్ ఎక్కువ సంపాదించుకుంటూ వుండేది. కానీ ఇప్పుడు సౌత్ ఇండియాలో హైయస్ట్ నెంబర్ వన్ సీట్లు మనం సంపాదించుకోవడమే గాకుండా నార్త్ ఇండియాలో హైయస్ట్ నెంబర్ వన్ సీట్లు సంపాదించుకున్న రాజస్థాన్‌ను కూడా ఆంధ్ర ప్రదేశ్ అధిగమించింది. దాదాపు 2,500 మంది ప్రిలిమ్స్‌లోనే సెలెక్ట్ అవుతున్నారు. ఎంసెట్‌కు సంబంధించి ఆబ్జెక్టివ్ టైప్ ఆఫ్ ఎగ్జామినేషన్ వుంటుంది. దీనికి సంబంధించి అక్కడ అదర్ టైప్ ఆఫ్ ఎగ్జామినేషన్ వుంటుంది. ఇక్కడ 29-4-2002 ఎంసెట్ ఎగ్జామ్ పూర్తి చేసి మరల అక్కడకు వెళ్లి ఐ.ఐ.టి.కి ప్రిపేర్ కావడానికి చాలా కష్టమవుతుంది. జర్నీకే మూడు, నాలుగు రోజులు పడుతుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఒకటి గమనించాలి. ఐ.ఐ.టి. అనేది చాలా ముఖ్యమైన సంస్థ. ఐఐటి ప్యాసైన విద్యార్థులు వెంటనే ఉద్యోగాలలోకి తీసుకోబడుతున్నారు. కాంపస్ సెలక్షన్స్ జరుగుతున్నాయి. ఇప్పుడు ఎంసెట్ వలన దాదాపు 174 ఇంజనీరింగ్ కాలేజీలు ఇప్పటికే వచ్చాయి. మరో 30 కాలేజీలు రాబోతున్నాయి. ఇన్ని ఇంజనీరింగ్ కాలేజీలలో సెలెక్టు అయిన వీళ్లకు ఏ మాత్రం ఉద్యోగాలు వస్తాయో ఏమో దేవుడికే తెలుసు. కానీ వీలున్నంత ఎక్కువగా మనం ఐఐటిలో సెలెక్ట్ అయిన ఆ విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించే ప్రయత్నం చాలా ఖచ్చితంగా చేయవలసిన అవసరం వున్నది. అలాంటప్పుడు మనకు అన్ని రకాలైన అవకాశాలు వుండి కూడా ఐఐటి సెలక్షన్‌కు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు కలుగచేస్తున్నాము. గత సంవత్సరం ఎంసెట్ మే నెల చివరిలో పెడితే ఏ విధమైన ఇబ్బంది లేకుండా విద్యార్థులకు జరిగిపోయింది. అదే విధంగా ఇప్పుడు కూడా పెట్టాలని మంత్రిగారిని ప్రత్యేకంగా కోరడం జరిగింది. వారేమో ఎంసెట్‌కు సంబంధించి మెడికల్, డెంటల్‌కు సంబంధించి కూడా ఇవన్నీ వుంటాయి కాబట్టి వీటిని పోస్ట్‌పోన్ చెయ్యడం కష్టమవుతుందని అంటున్నారు. ఐఐటిలో విద్యార్థులను ఎంత ఎక్కువగా సెలెక్ట్ చేసుకుంటే అంత మంచిది. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన సమస్య కాబట్టి ప్రత్యేకంగా మరల మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి దీని గురించి ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసిందిగా మనవిచేస్తున్నాను. ఎందుకంటే ఎంసెట్ మే నెల చివరిలో పెట్టుకున్నా జూన్ ఆఖరుకు ఫలితాలు వస్తే జులై నెలలో కౌన్సిలింగ్ చేసుకోవచ్చు. ఆగస్ట్ ఫస్ట్ నుంచి ఇంజనీరింగ్ కాలేజీలు ఫంక్షన్ కావడానికి అవకాశం వుంటుంది. ఏ విధమైన ఇబ్బంది వుండదు. సక్రమంగా అకడమిక్ ఇయర్ జరుగుతుంది కాబట్టి ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. రాష్ట్రానికి సంబంధించిన చాలా మంది ప్రతిభ గల విద్యార్థుల తల్లిదండ్రులు చాలా గట్టిగా అడుగుతున్నారు. దీని గురించి ప్రత్యేకంగా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. మొన్న మంత్రిగారు తప్పనిసరిగా విద్యార్థుల తల్లిదండ్రులు అడిగినట్లే ఎంసెట్ పరీక్షలు పోస్ట్‌పోన్‌కు అవకాశం వున్నది చేస్తామని అన్నారు. నిన్న ఏమో ఆ విధంగా వీలు కాదని అంటున్నారు. రోజుకో మాట మాట్లాడితే అది చాలా రకాలుగా ఇబ్బందిగా వుంటుంది. ఇంద్రసేనారెడ్డిగారు ఇంతకు ముందు అదే మాట మాట్లాడారు. మేము, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన చాలా మంది సభ్యులు అదే మాట చెప్పడం జరిగింది. ఏది ఏమైనా కూడా విద్యార్థులకు సంబంధించినది. ప్రతిభగల విద్యార్థులు ప్రతిభవున్న మంచి సంస్థలల్లో విద్య అభ్యసించడానికి అవకాశం కల్పించాలి కాబట్టి ప్రత్యేకంగా దీనిని పరిశీలించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. దామోదరరెడ్డి:-అధ్యక్షా, ఇదే సభలో నాలుగు రోజుల క్రితం గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు ఈ విషయం ప్రస్తావనకు తీసుకురావడం జరిగింది. తరువాత ఇప్పుడు గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డిగారు కూడా ఈ విషయం ప్రస్తావనకు తీసుకువచ్చారు. దాదాపు రెండు రోజుల క్రితమే మేము ఎంసెట్ ఎగ్జామినేషన్ షెడ్యూలంతా ప్రకటించడం జరిగింది. అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు రాలేదు. దాదాపు వారం, పది రోజుల నుంచీ శాసన సభ్యులు ఈ విషయం ప్రభుత్వ దృష్టికి

తీసుకువస్తున్నారు. ఎంసెట్‌కు 2 లక్షల మంది విద్యార్థులు హాజరుకాబోతున్నారు. ఐఐటికి మన రాష్ట్రం నుంచి సుమారు2 వేలకు పైగా పార్టిసిపేట్ అయ్యే అవకాశం వున్నది అయినా ఇంటర్మీడియెట్ సిలబస్‌ను పెట్టి ఐఐటి ఎగ్జామినేషన్‌కు కానీ, అదే విధంగా ఎంసెట్ ఎగ్జామినేషన్‌కు కానీ ప్రిపేర్ అవుతూ వంటారు గనుక ఏప్రిల్ 29వ తేదీ ఎంసెట్ ఎగ్జామినేషన్ అదే విధంగా మే 5వ తేదీ ఐఐటి ఎగ్జామినేషన్ కండక్ట్ చేస్తున్నాము. దాదాపు ఒక వారం గ్యాప్ వున్నది. కర్నాటకలో అయితే ఒక్క రోజే గ్యాప్ వున్నది. గత సంవత్సరం మే 27వ తేదీ ఎంసెట్ ఎగ్జామ్ కండక్ట్ చేయడం జరిగింది. కొంత టైమ్ వున్న మాట వాస్తవమే. ఇప్పుడు హాల్ టికెట్స్ ప్రిపేర్ అవుతున్నాయి. మే నెల రెండు, మూడు వారాలలో హాల్‌టికెట్స్ ఇవ్వబోతున్నాము. అదే విధంగా ఎగ్జామినేషన్ షెడ్యూల్ తయారు కావడం జరిగింది. ఇంజనీరింగ్ కాలేజ్ స్టూడెంట్స్‌కే గాకుండా అగ్రికల్చర్, డెంటల్ అదే విధంగా మెడిసిన్ విద్యార్థులందరు వుంటారు. ఒకసారి షెడ్యూల్ ప్రకటించిన తరువాత మార్చుకోవడం కష్ట సాధ్యమైన పని. ఇంతకు ముందు ఇంద్రసేనారెడ్డిగారు ఇదే విషయం ప్రస్తావనకు తీసుకువచ్చినప్పుడు తప్పకుండా పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. మేము ఆ రోజు ఒక మాట, ఈ రోజు ఒక మాట చెప్పడం లేదు. గౌరవనీయులు రాజశేఖరరెడ్డిగారు ఈ విషయాన్ని చెబుతున్నారు కాబట్టి ప్రయత్నిస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీమతి పి. రాజ్యలక్ష్మి(సిర్పూర్):- అధ్యక్షా, మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇది ఆర్ అండ్ బి మినిష్టర్‌గారికి సంబంధించిన అంశం. సిర్పూర్ నియోజక వర్గంలో బెజ్జూరు వరకు 51 కిలోమీటర్ల పొడవు రోడ్డు పూర్తిగా నిర్మాణం జరిగినందులకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ రోడ్డు చివర వున్న వంతెన నిర్మాణం లేక చాలా కాలంగా ప్రజలుఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని ముఖ్య పట?ణమైన బెజ్జూరు వెళ్లాలన్నా, మరి అక్కడి నుంచి ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా ఈ వంతెన మీది నుంచే వెళ్లవలసి వుంటుంది కాబట్టి రం వంతెన నిర్మాణాన్ని దృష్టిల్లో వుంచుకుని నిధులు మంజూరు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ఇంపార్టెంట్ రోడ్డు కాబట్టి ఆ బ్రిడ్జ్‌ని తప్పకుండా టేకప్ చేస్తాము.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి(నిర్మల్):- స్పెషల్ మెన్షన్ సర్. దీనికి సంబంధించిన మున్సిపల్ మినిష్టర్ సభలో లేరు.

ఛైర్మన్:- మంత్రిగారు సభలో లేరు కాబట్టి రేపు తీసుకుందాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, కరీంనగర్‌లో ప్రత్తి రైతులకు సంబంధించిన ఇష్యూ మొన్న వచ్చినప్పుడు ఈ రోజు ప్రభుత్వం తరపున స్టేట్మెంట్ ఇస్తామని అన్నారు. రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఛైర్మన్:- స్టేట్‌మెంట్ రేపు ఇస్తున్నారు.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి(రామన్నపేట):- ఈరోజే స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులు పండించిన పంటకు ధర రావడం లేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

డా. జి. చిన్నారెడ్డి:- స్టేట్‌మెంట్ ఇప్పించండి . సోమవారం స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు.

ఛైర్మన్:- రేపు ఇస్తామని చెప్పారు. కూర్చోండి.

ఉ. 10-30

శ్రీ కె. చంద్రశేఖరరావు(సిద్దిపేట):- అధ్యక్షా, నేను కూడా రెండు, మూడు జిల్లాలు పర్యటించి రావడం జరిగింది. రూ. 900 నుంచి రూ. 1,100 లోపే ప్రత్తి ధర వున్నది. ఇది చాలా దారుణమైన విషయం. ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడం లేదు. ఇంతకు ముందు సభలో మాట్లాడిన సభ్యులు ఎందుకు ఆతురత వెలిబుచ్చుతున్నారంటే ఈ రోజు స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు. ప్రభుత్వం ఇంత నిర్లక్ష్య వైఖరితో వుండడం మంచిది కాదు. ఈ రోజు స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పిన మాట మీద ప్రభుత్వం కట్టుబడి వుండాలి. ప్రత్తి రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- ఇంకో వారం రోజుల తరువాత చెబితే లాభం వుండదు.

ఛైర్మన్:- వారం రోజులు కాదు. రేపు స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి:- ఇప్పటికే రైతులు నష్టపోతున్నారు.

శ్రీ టి. వెంకట రమణారెడ్డి(మెట్‌పల్లి):- ఈ రోజే స్టేట్‌మెంట్ పెట్టడానికి ఇబ్బంది ఏమిటి?

శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు:- అధ్యక్షా, స్టేట్‌మెంట్ యాక్చువల్‌గా ఈ రోజే ఇంగ్లీషులో తయారు చేశాము. ఇంగ్లీషులో పెట్టడం కరెక్ట్ కాదని తెలుగులో ట్రాన్స్‌లేట్ చేసి పెట్టాలనే ఉద్దేశ్యంతో స్పీకర్‌గారి అనుమతి తీసుకున్నాము. రేపు స్టేట్‌మెంట్ ఇస్తాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు(మంథని):- ఇప్పుడే స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

డా. కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా, కరీంనగర్‌లో మూడు రోజుల క్రితం సి.సి.ఐ. ద్వారా ప్రత్త కొనుగోలు జరగలేదనే బాధ రైతులలో వున్నది. ప్రభుత్వం వెంటనె చర్యలు తీసుకున్నది. సి.సి.ఐ. బదులు మార్క్‌ఫెడ్ ద్వారా నిల్వవున్న ప్రత్తి స్టాకును కొనుగోలు చేయించడమయింది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. చర్చ చేద్దాము.

డా. కోడెల శివప్రసాద రావు:- ఇప్పుడే చెప్పమంటున్నారు. వివరంగా చెబుతున్నాను. గౌరవ మంత్రిగారు రేపు స్టేట్‌మెంట్ ఇస్తారు. మార్క్‌ఫెడ్ ద్వారా కరీంనగర్‌లో వున్న ప్రత్తి నిల్వలను కొనడం జరిగింది. మూడు రోజుల క్రితం ప్రత్తిని అమ్ముకోలేకపోయిన వాళ్లందరికి రూ. 100 చొప్పున సహాయం చేయడం జరిగింది. రాబోయే రెండు, మూడు రోజులలో వచ్చే ప్రత్తి నిల్వలను సి.సి.ఐ. ద్వారా కానీ, మార్క్‌ఫెడ్ ద్వారా కానీ కొనడానికి ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్న ప్రాబ్లం సాల్వ్ అయిపోయింది. ఇంకా రాబోయే ప్రత్తిని కూడా పర్చేజ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఇంకా ఏమైనా వుంటే చెప్పమనండి.

ఉ.10.40

## ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

## 1. రాష్ట్రంలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి

డా.ఎన్. జనార్ధన్‌రెడ్డి :-

భారతదేశ అభివృద్ధికి పొంచి వున్న ప్రమాదాలలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ అతి తీవ్రమైనది. యు.ఎన్. సర్వే ప్రకారం ఎయిడ్స్ బెడద పదహారవ శతాబ్దంలోని ప్లేగు మహమ్మారి కంటె అతి తీవ్రమైనది. హెచ్.ఐ.వి/ఎయిడ్స్, తల్లులు, శిశువులు యువతలో జీవిత కాలాన్ని పెంచడంలోనూ, వారిలో అనారోగ్యాన్ని, మరణాన్ని తగ్గించడంలోను రాష్ట్రం సాధించిన సత్ఫలితాలన్నింటినీ తుడిచిపెట్టి వేయగలదు. ఇది ప్రజల అతి ముఖ్య వయస్సులో ప్రభావం చూపుతుంది. ఇది సమాజంలో అనాధ పిల్లల, అభాగినుల సంఖ్యను పెంచుతుంది. హెచ్.ఐ.వి. /ఎయిడ్స్ వ్యాప్తి హెట్రో సెక్సువల్ ప్రవర్తన మీద ప్రాథమికంగా ఆధారపడి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో హెచ్.ఐ.వి. వ్యాప్తి 85 శాతం కంటే ఎక్కువుగా లైంగిక సంపర్కాల వల్లే సంక్రమిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం సాధారణ జనాభా, వ్యాధి సోకే అవకాశం ఉన్న హై రిస్క్ జనాభాలో ఇన్ఫెక్షన్ పెరుగుదలను పర్యవేక్షించడానికై గర్భిణీ స్త్రీల కోసం తొమ్మిది సెంటినల్ సర్వైలెన్స్ సెంటర్లను, సుఖ వ్యాధుల క్లినిక్‌లకు హాజరయ్యే వారి కోసం 4 సెంటర్లను నెలకొల్పింది. 2001 సంవత్సరం ఆగస్టు నుండి అక్టోబరు వరకు జరిపిన తాజా సెంటినల్ సర్వైలెన్స్ డేటా ప్రకారం, రాష్ట్రంలోని 2. 02 శాతం గర్భిణీ మహిళల్లో హెచ్.ఐ.వి. పాజిటివ్ వున్నట్టు కనుగొనడమయింది. అత్యధిక పాజిటివిటీ రేటు గుంటూరులో 5.25 శాతం, అటు తర్వాత , కాకినాడలో 4 శాతం రికార్డు అయింది. రాష్ట్రంలోని సుఖవ్యాధుల క్లినిక్‌కు హాజరయిన వారిలో హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షను రేటు 26.9 శాతం ఉన్నది. ఉస్మానియా వైద్య కళాశాలలో అత్యధికంగా 41.6 శాతం రికార్డు అయింది. మరియు ఇది విశాఖపట్నంలో 38.4 శాతం ఉంది.

రాష్ట్రంలోని బ్లడ్ బ్యాంకుల నుండి అందిన రిపోర్టుల ప్రకారం రక్తనిధికి దానం చేసిన వారిలో హెచ్.ఐ.వి. శ్రీకాకుళం జిల్లాలో 4.21 శాతం అత్యధికంగా ఉంది. అటు తర్వాత, కర్నూలు జిల్లాలో 3.41 శాతంగాను, తూర్పు గోదావరి జిల్లాలో 2.47 శాతంగానూ ఉంది. మరో పది జిల్లాల్లో కూడ హెచ్.ఐ.వి. పాజిటివిటీ 1 శాతం కంటే ఎక్కువుగా రికార్డు అయింది.

సెంటినల్ సర్వైలెన్స్ రిపోర్టులు, బ్లడ్ బ్యాంకుల నుండి లభ్యమయ్యే డేటాను బట్టి చూడగా, ఈ వ్యాధి కోస్తా జిల్లాలలోను, కర్నూల్, వరంగల్ మరియు అనంతపురం జిల్లాలలో హెచ్చుగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది.

వ్యభిచారం అధికంగా ఉండటం, రాష్ట్రం గుండా జాతీయ రహదారుల నెట్‌వర్క్ ఉండడం, పురుషులు, మహిళల్లో సుఖవ్యాధులు అధికంగా సోకడం, నిరంతర కండోమ్‌ల వాడకం జాతీయ స్థాయిలో వాడకం కన్నా తక్కువుగా ఉండడం వలన, వచ్చే జనాభా దామాషా ఎక్కువుగా ఉండడం వంటి అంశాలు, ఈ హెచ్.ఐ.వి. వ్యాప్తికి మూల కారణాలు .

ఒ.ఆర్.జి. మార్గ్ నిర్వహించిన జాతీయ సర్వే ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో వివాహేతర సంబంధాలున్న స్త్రీ, పురుషుల సంఖ్య అత్యధికంగా ఉంది. అదే విధంగా సుఖ వ్యాధుల శాతం కూడా అధికంగా నమోదు అయినది. కాగా నిరంతర కండోమ్‌ల వాడకం, వ్యాధి అధికంగా ప్రబలిన ఇతర రాష్ట్రాలతో పోలిస్తే నిష్పత్తి ప్రకారం తక్కువగా ఉంది.

హెచ్.ఐ.వి. జాగృతి మన రాష్ట్రంలో 96.4 శాతం వరకూ ఉందని కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల కంటే అధికంగా ఉందని, ఒ.ఆర్.జి. మార్గ్ సర్వే వెల్లడిస్తున్నది.

కాని సురక్షిత లైంగిక సంపర్క ఆచరణలో లోపాలు, సమస్యలోని వ్యక్తిగత , గోపనీయత స్వభావం, ప్రస్తుతమున్న రోగుల పట్ల బహిష్కార ధోరణి, సంకోచం, అపనిందలకు తోడు , నిరక్షరాస్యత, తగినంత జాగురూకత లేకపోవడం, దుర్బల వర్గాల వారు మద్యం సేవించడం, సరియైన కౌన్సిలింగ్ లేకపోవడం వంటి అంశాలు వ్యక్తుల ప్రవర్తనలో మార్పు తీసుకొని వచ్చే చర్యలకు అడ్డంకులుగా ఉన్నాయి.

ఇతర దేశాలలోని సత్ఫలితాలు, పొరపాట్లు నుండి మనం నేర్చుకుంటున్నాం . థాయిలాండు దేశంలో నూటికి నూరు శాతం కండోమ్ వాడకం జరిగేలా చూడడం ద్వారా సత్వరమే ప్రయోజనం కలిగి వయోజనుల్లో హెచ్.ఐ.వి. వ్యాప్తిని 2 శాతం లోపు స్థిరీకరించగలిగింది. కంబోడియా దేశంలో కూడా ఇదే విధానాన్ని అవలంభించి వ్యాప్తి రేటును 2 శాతం కంటే తగ్గించగలిగింది. భారతదేశంలో తమిళనాడు రాష్ట్రం ఇదే మాదిరి విజయాన్ని సాధించింది. దక్షిణాఫ్రికా ముందు జాగ్రత్త వహించకపోవడం వల్ల హెచ్.ఐ.వి. వ్యాప్తి రేటు 5 సంవత్సరాలలో 3 నుండి 20 శాతానికి పెరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ కోసం స్పష్టమైన ప్రణాళికను రూపొందించి అమలు జరపడమవుతున్నది. సురక్షిత లైంగిక పద్ధతిని పెంపొందించడంలో అవగాహన పెంపొందింపచేసి, కీలక వర్గాలు నూటికి నూరు శాతం కండోములను ఉపయోగించేలా చూడటం జరుగుతోంది. వయోజన జనాభాలో హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ 2 శాతం కంటే తక్కువుగా ఉండేలా చూడాలన్నదే లక్ష్యంగా ఉన్నది. మన ప్రభుత్వం జన్మభూమి మరియు కుటుంబ ఆరోగ్య అవగహనా శిబిరాల్లో ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సందేశాలకు ప్రాముఖ్యతను ఇవ్వడం ద్వారా సర్వత్రా వ్యాపించిన ఎయిడ్స్ పై పోరాటానికి అత్యంత ప్రాముఖ్యతనిస్తున్నది.

హై రిస్కు జనాభాలో హెచ్.ఐ.వి. వ్యాప్తి చెందకుండా నివారించడానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. హై రిస్క్ జనాభాలో అంటే కమర్షియల్ సెక్స్ వర్కర్లు, జైళ్లలో ఉన్నవారు, వీధి బాలురు, స్వలింగ సంపర్కులు ట్రక్కర్లుతో పాటు వలస వచ్చేవారు. నపుంసకులు వంటి వారిలో ప్రవర్తనా మార్పులను తీసుకురావడం వంటి 114 ప్రాజెక్టులను ఎన్.జి.ఓ.ల ద్వారా ప్రభుత్వం చేపట్టింది. సుఖవ్యాధులకు సరైన పూర్తి చికిత్స చేయడం కండోంలను విరివిగా ఉపయోగించడం, ప్రవర్తనా మార్పులను తీసుకొని రావడం వంటివి ఈ ప్రాజెక్టుల ముఖ్య ఉద్దేశం . అట్టి హై రిస్కు జనాభా గ్రూపులను గుర్తించి సాధ్యమైనంత తక్కువ కాలంలో ఈ గ్రూపులలో కనీసం 80 శాతం వారికి వీటిని వర్తింపచేయడానికి తదుపరి చర్యలను చేపట్టడమైంది.

అదే విధంగా సాధారణ జనాభాలో కూడ హెచ్.ఐ.వి. వ్యాప్తిని నివారించడం ఎంతో అవసరం . పత్రికలు, ఎలక్ట్రానిక్ ప్రచార సాధనాల ద్వారా, జానపద కళలను ప్రదర్శించడం ద్వారా విస్తృత జాగృతి శిబిరాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సినిమా తారలు, క్రీడాకారులు వంటి ప్రముఖ వ్యక్తుల ద్వారా సందేశాలను ప్రచారం చేయడం జరుగుతున్నది. జాతీయ రహదార్లు, ఆసుపత్రులు మరియు అన్ని ప్రాముఖ్యత గల ప్రదేశాలలో హోర్డింగులను ఏర్పాటు చేయడం జరిగింది. ఒ.ఆర్.జి. మార్గ్ సర్వేలో సాధారణ జాగృతి శిబిరాల నిర్వహణ సత్ఫలితాలు స్పష్టంగా తెలియవచ్చాయి.

రాష్ట్రంలోని 150 బ్లడ్ బ్యాంకులలోని రక్తాన్ని తప్పనిసరిగా పరీక్ష చేయడం ద్వారా సురక్షితమైన రక్తం అందేలా ప్రభుత్వం చూస్తున్నది.

రోగాన్ని ముందుగా గుర్తించడానికి ఈ అంటు వ్యాధి ప్రబలకుండా నివారించడానికి పరీక్షలు ఎంతో అవసరం . ప్రభుత్వం ప్రస్తుతమున్న 26 కేంద్రాలకు అదనంగా ఈ సంవత్సరం అన్ని జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రుల్లో స్వచ్ఛంద పరీక్ష మరియు కౌన్సిలింగు చేయడం జరుగుతున్నది.

హెచ్.ఐ.వి. /ఎయిడ్స్ సోకిత తల్లి నుండి బిడ్డకు సోకకుండా 2002 సంవత్సరంలో అన్ని వైద్య కళాశాల ఆసుపత్రులలోనూ, జిల్లా ఆసుపత్రులు, పి.ఎం. టి.సి.టి. ప్రాజెక్టు అమలుపరచడమవుతోంది.

పాఠశాలల్లోని 9/10 తరగతులలో ఈ విషయాన్ని ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

హెచ్.ఐ.వి. పాజిటివ్ వ్యక్తుల వ్యాధుల చికిత్సకు వారి కుటుంబాలకు ఇంటి వద్దే సంరక్షణకై కౌన్సిలింగ్ కోసం ప్రస్తుతం ఉన్న 5 సెంటర్లకు అదనంగా ప్రతి జిల్లాలో ఒక సంరక్షణ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తు న్నది.

మతపెద్దలు, విద్యా వేత్తలు, రవాణా సంఘాలు, పరిశ్రమల శాఖ వంటి వారిలో అనేక అడ్వొకసీ వర్కుషాపులను నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన శిబిరాల్లో అన్ని కీలక శాఖలు, స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వం భాగస్వాములను చేస్తుంది. మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన డిసెంబరు 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ డే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది.

హెచ్.ఐ.వి/ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కోసం జాగృతి పరచడానికి ప్రభుత్వం తీసుకున్న అన్ని చర్యలను సమాజంలోని ప్రతి ఒక్కరు సమర్థించాలి. ఇతర వ్యాధులలో మాదిరిగా కాకుండా ఎయిడ్స్ వ్యాప్తి పూర్తిగా వ్యక్తి ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది. వ్యక్తులు ఆరోగ్యవంతమైన ప్రవర్తనలను, సురక్షిత సెక్స్ నడవడి అవలంభించవలసి ఉంటుంది. ప్రవర్తనా మార్పును అమలుపరచి ఆచరించడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలి.

రాష్ట్రంలో ఈ ప్రాణాంతకమైన హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌ను నివారించి, నియంత్రించడానికి ముఖ్యంగా రాజకీయ నాయకులు, మత పెద్దలు, విద్యా వేత్తలు, డ్వాక్రా వంటి ఇతర స్వయం సహాక గ్రూపులు చేతులు కలిపి కృషి చేయవలసిందిగా మన సమాజంలోని ప్రతి ఒక్కరిని నేను అభ్యర్థిస్తున్నాను.

హెచ్.ఐ.వి/ఎయిడ్స్ నివారణ విషయంలో చైతన్యవంతులను చేయడానికి మీకు గల అన్ని అవకాశాలను వినియోగించవకోవలసిందిగా ఈ సభలోని సభ్యులందరినీ నేను కోరుతున్నాను. ఎయిడ్స్ నివారణ, సమష్టి కృషి వల్ల మాత్రమే సాధించవచ్చును. ఇది ప్రతి ఒక్కరి బాధ్యత. సర్వత్రా వ్యాపించిన ఎయిడ్స్ నియంత్రణ కోసం అందరం సమష్టిగా పోరాడుదాం . మనమంతా ప్రతి చోటా– కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు, సమాజంలోని వారందరితో ఎయిడ్స్ గురించి చర్చిద్దాం .

**''నిశ్శబ్దాన్ని చేధిద్దాం --ఎయిడ్స్ గురించి చర్చిద్దాం ''** అనే నినాదం కేవలం ఒక్క ప్రభుత్వానికే పరిమితం కాకుండా, ప్రతి చోట ప్రతి ఒక్కరి నినాదం కావాలి. ఈ నినాదం మీది, నాది, మనందరిది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :– ఛైర్మన్ సర్, అతిభయంకరమైన ప్రాణాంతకమైన ఏయిడ్స్ వ్యాధి నిర్ధారణకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాలంటరీ టెస్టింగ్ సెంటర్స్ మరియు కౌన్సిలింగ్ సెంటర్స్ ఎన్ని ఉన్నాయి? అవి రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఉన్నాయి? అంతేకాకుండా ఈ సెంటర్స్‌ను ఏరియా హాస్పిటల్స్‌ల్లో ఏర్పాటు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు. అలా కాకుండా, ముఖ్యమైన మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? రెండవ క్వశ్చన్, మదర్స్ టు ఛైల్డ్ ఇన్‌ఫెక్షన్ రాకుండా ఉండే దానికి ప్రభుత్వం ఏ విధమైన నిర్దిష్ట చర్యలు తీసుకొంటున్నది? ఏయిడ్స్ బారిన పడిన రోగులకు చికిత్స కొరకు కావలసిన మరి కొన్ని సదుపాయాలు చాలా చోట్ల లేని మాట నిజమేనా? హెచ్.ఐ.వి. పాజిటివ్ గల వ్యక్తులకు సరైన సలహా, ట్రీట్‌మెంట్ ఇవ్వడం కోసం ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నది? మూడవది, నేషనల్ హై వే నంబర్లు 5, 7 మరియు 9

పరిసర ప్రాంతాల్లో ముఖ్యంగా గుంటూరు, ఈస్ట్ గోదావరి జిల్లాల్లో ఈ రోగుల సంఖ్య ఎక్కువుగా ఉందని మంత్రిగారు చెప్పారు. ఏయిడ్స్ అక్కడ మరింత స్ప్రెడ్ కాకుండా ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకొంటున్నది? నాలుగవది, సాధారణంగా 16-40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తుల్లోనూ, అదే విధంగా 9,10 తరగతుల విద్యార్థుల్లోనూ, కాలేజ్ విద్యార్థుల్లోనూ ఈవ్యాధి సోకే అవకాశం ఉంది. వాటిని నివారించడానికి , ఈ వ్యాధి పట్ల సరైన అవగాహన కల్పించడానికి సెమినార్స్ నిర్వహించడం, పాఠ్యాంశాల్లో ఈ సబ్జెక్టును కంపల్సరీగా రూపొందించే అవకాశం ఉందా? రూపొందించినట్లయితే, దానిని సక్రమంగా అమలు చేస్తున్నారా? భారతదేశంలోనే మన ఆంధ్ర రాష్ట్రంలో ఈ వ్యాధి ఎక్కువుగా ఉన్న మాట వాస్తవమేనా? ఇప్పటివరకు ఈ వ్యాధి బారిన పడిన రోగులు ఎంత మంది ఉన్నారు? గత అయిదు సంవత్సరాలుగా ఈ రోగుల సంఖ్య ఏ విధంగా ఉంది? వ్యాధి పెరుగుతున్నదా, తగ్గుతున్నదా? పెరిగితే, పెరగడానికి గల కారణాలు తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. డి . శివరామ్ :- అధ్యక్షా, దీని గురించి ఎంత ఎక్కువగా మాట్లాడినా, చాల తక్కువే అనిపిస్తుంది.......

(సభలో నవ్వులు )

అధ్యక్షా , ఇదేదో నవ్వులాట కాదు. దీనిని ఒక జోక్‌గా తీసుకోవడం కరెక్టు కాదు. కొంచెం సీరియస్‌గా మనమందరం కూడ ఆలోచించవలసిన విషయం ఇది.

50 సంవత్సరాల క్రిందట లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ 35 సంవత్సరాలుండేది. అది ఇప్పుడు 59-60 సంవత్సరాలకు పెరిగింది. అందుకు కారణం మెడికల్ ఫీల్డ్‌లో రకరకాల పరిశోధనల ఫలితమే. జీవన ప్రమాణాల పెంపుదలకు ఎప్పటికప్పుడు రకరకాల పరిశోధనలు, మందులు కనుక్కొంటూ భారతదేశం ముందుకు పోతున్నది. అయితే ఏయిడ్స్ అనే ప్రాణాంతకమైన వ్యాధి ప్రబ లడం వల్ల లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ తిరిగి 35 ఏళ్లకు చేరుకొనే ప్రమాదం ఉంది. గతంలో క్షయ వ్యాధికి సరైన ట్రీట్‌మెంట్ దేశంలో లేకపోవడం వల్ల లక్షలాది మంది ఆనాడు చనిపోయారు .

ఉ.10.50

క్యాన్సర్ లాంటి వ్యాధులకు కూడా ట్రీట్‌మెంట్ ఇవ్వడం వల్ల లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీని పెంచుతున్నాము. కొన్ని జబ్బులు కొన్ని ప్రాంతాలు వారికే పరిమితమై ఉన్నాయి. కానీ ఈ జబ్బు యావత్ భారతదేశాన్ని నిర్వీర్యంచేసి, జాతి మొత్తాన్ని అధోగతిపాల్జేసే విధంగా ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఈ వ్యాధికి సంబంధించి విస్తృత ప్రచారం చేస్తున్నాము. ఈ వ్యాధి విషయమై సిగ్గు పడకుండా అందరూ బయటకు వచ్చి మాట్లాడానిల్సిన అవసరం వుంది. దురదృష్టకరమైన విషయమేమంటే, గత సంవత్సరం ఈ వ్యాధి 2.6 శాతం ఉంటే, నేడు 5 నుండి 6 శాతానికి పెరిగింది. దీని విషయమై ఆలోచించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. దీనిని ఏ విధంగా కంట్రోల్ చేయాలన్న విషయమై తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు prevention is better than cure. అన్న తరుణంలో ఎలా ఎయిడ్స్ వ్యాధిని నివారించగలమో అది చేయాలి. ర్యాబిస్ వ్యాధి ఒక పర్యాయం వస్తే, దానికి ట్రీట్‌మెంట్ ఉండదు. we have only to see the patient dying. కళ్ల ఎదుటే పేషంట్ చనిపోతుంటే, చూస్తూ ఉంటున్నాము. ఏమి చేయలేము. ఎయిడ్స్‌ని ప్రివె ంట్ చేయాలి. ప్రభుత్వం చేపడుతున్న

కార్యక్రమాలన్నింటి కంటే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. భారతదేశం మొత్తం మీద ఈ స్టాటిస్టిక్స్ చూస్తున్నాము. సర్వే రిపోర్టులను పేపర్స్‌లో చూస్తున్నాము. ఇర్రెగ్యులర్ ఆర్ నాన్ ఇర్రెగ్యులర్ సెక్స్ ప్రాక్టీస్, ఎక్కడా లేని విధంగా మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉందని, మరెక్కడా లేదని వ్రాస్తున్నారు. 16% మేల్స్‌లో 7% ఫీమేల్స్‌లో నాన్ రెగ్యులర్ సెక్స్ జరుగుతోంది. నాన్ రెగ్యులర్ పార్ట్‌నర్స్‌తో జరుగుతున్న సెక్స్ in India roughly చూస్తే సుమారు 78 శాతం ఉంది. దీనిని ఎట్లా కంట్రోల్ చేయాలా అని ప్రభుత్వం దృష్టి సారించాలి. ఒక పధకం ప్రకారం చేసి, టార్గెట్ గ్రూప్స్‌కి సరైన అవగాహన ఇస్తే, చాలా వరకు కంట్రోల్ చేయవచ్చు. టార్గెట్ గ్రూప్‌లో చిన్న పిల్లలు ఉన్నారు. అసహ్యకరమైన రీతిలో సొసైటీ నేడు కనిపిస్తోంది. అమాయకులైన ఆ ఏజ్ గ్రూప్ పిల్లలు, అక్కడకి, ఇక్కడికి మైగ్రేట్ కావడం వల్ల, ఈ గ్రూప్స్ హోమో సెక్స్ ప్రాక్టీస్ తీసుకువచ్చి క్యాటాబైట్ అనే పద్ధతిలో వాడుతున్నారు. వీరందర్ని సరైన పద్ధతిలో ప్రొటెక్ట్ చేసుకోవాలి. కోస్తాలో we have a very big coastline. ఎన్.హెచ్. 5 ఉంది. అలాగే ఎన్.హెచ్.9 ఉంది. ఈ సర్వే చూస్తే major impact is on the areas where N.H. 5 is going. ఎన్.హెచ్. 5,9 ల కారణాలు ఆబ్వియస్‌గా మనకు కనిపిస్తున్నాయి. వీటన్నిటికి సైంటిఫిక్ పద్ధతిలో, సరైన పద్ధతిలో ట్యాకిల్ చేయగల్గితే కొంతవరకైనా ఎయిడ్స్ మహమ్మారి నుండి మన ప్రాంతాన్ని ప్రొటెక్ట్ చేసుకొనే అవకాశం ఉంటుంది. ఎన్.హెచ్.5 లో శ్రీకాకుళం నుండి విజయనగరం, విశాఖపట్టణం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా నెల్లూరు నుండి మద్రాసు వెళ్లే దారి చూస్తే this is the maximum area where AIDS is prevalent. మనకు కనిపిస్తుంది. దానికి కంట్రోల్ చేయాలంటే obviously ఎయిడ్స్ ఉన్న సెక్స్ వర్కర్లు చాలా మంది ఉన్నారు. ట్రాన్స్‌పోర్టు వర్కర్లు, ట్రక్ డ్రైవర్స్ ఉన్నారు. వీటన్నిటి విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను. కొన్ని రిపోర్టులు మంత్రి గారు చెప్పారు. ఎయిడ్స్ 40% of the STD patients ఉన్న పేషంట్స్‌లో ఎక్కువగా వస్తుంది. ఉస్మానియా మెడికల్ కాలేజీ,ఆసుపత్రి వారు ఎయిడ్స్ విషయమై స్టడీ చేయడం జరిగింది. 40% వరకు ఎస్.టి.డి. పేషంట్స్ సొసైటిలో ఎయిడ్స్‌తో బాధపడుతున్నారని చెప్పారు. We should make it as a target group. ఎట్లా, ఏవిధంగా చేయాలన్న వాటిపైన మిగిలినవి చాలా ఇచ్చారు. We have to act early. We should not wait until it breaks out. We have to act early. అది దెబ్బ కొడితే మనం దిమ్మతిరిగి క్రింద పడిపోతాము. లేచే అవకాశం లేదు. అందువల్ల we have to act early. ఇప్పటికే చాలా దూరం వెళుతున్నాము. రమారమి It has gone up by 90%. ఈ ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల వల్ల చాలా ముందుకు వెళుతున్నాము. దీంట్లో ఉన్న కాన్ఫిడెన్షియాలిటీ వల్ల 10 మందికి చెప్పలేని పరిస్థితి వల్ల ఈ జబ్బుని పూర్తి స్థాయిలో అటాక్ చేయలేకపోతున్నాము. ఎక్కడైతే చదువు తక్కువగా ఉందో ఆ ప్రాంతంలో ఈ ఎయిడ్స్ ఎక్కువగా ఉంటోంది. ప్రాపర్ కౌన్సిలింగ్ చేయాలి. లాస్ట్‌టైమ్ శ్రీ బాబాజీరావు గారు మాట్లాడుతూ చాలా మంది కన్‌డోమ్స్ ఎట్లా వాడాలని అడుగుతున్నారని చెప్పారు. రూరల్ విలేజస్‌లో కండోమ్స్ గురించి చెపుతున్నాము కానీ, how to use them properly అనే సరైన పద్ధతిలో కౌన్సిలింగ్ చేయలేకపోతున్నాము. Using of alcohol and other things. ఆల్కహాల్‌ని ఎవరైతే ఎక్కువగా వాడతారో వారిలో ఈ వల్‌నరబిలిటీ ఎక్కువగా ఉందని తెలియజేస్తున్నాను. ప్రజలలో అవగాహన కల్పించడమన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ టేకప్ చేయాల్సిన అవసరం ఉంది. గతంలో నేషనల్ మలేరియా ఎరాడికేషన్ ప్రోగ్రామ్, స్మాల్‌పాక్స్ నివారణ ప్రోగ్రామ్ ఎట్లాగైతే నిర్వహించామో, అదే మాదిరిగా నిర్వహించి, ఈ ఎయిడ్స్ మహమ్మారిని భారతదేశం నుండి పారద్రోలడానికి నేషనల్ పాలసీని చేయాలి. నేషనల్ ఎయిడ్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ కోసం సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి వారి తోడ్పాటు తీసుకోవాలని కోరుతున్నాను. ఎయిడ్స్ వ్యాధి నేడు 15 నుండి 40 సంవత్సరాల గ్రూప్‌లో ఉన్న వారికి వస్తోంది. ఈ వయస్సు గ్రూప్ వారు భారతదేశానికి, రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడేవారు.

( బెల్.... బెల్....)

అధ్యక్షా, నాకు మరో పది నిమిషాలైనా మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ఇది ముఖ్యమైన సబ్జక్టు. ఇంకా కావాలంటే సభలో ఉన్న సభ్యులందరికి కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. ఎంత ఎక్కువగా ఎయిడ్స్ విషయం పై మాట్లాడితే అంత ఉపయోగం ఉంటుంది. లేకపోతే రాబోయే తరాల వారు మనల్ని క్షమించరు. ఈ ఎయిడ్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిమిత్తం కాలేజీల

వార్ని, విద్యార్థులను, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., ట్రేడ్ యూనియన్స్ వారిని పూర్తి స్థాయిలో వాడుకొంటే బాగుంటుంది. Take all the political parties into confidence డ్వాక్రా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌ని కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకొంటే, యూత్ ఫోరంని, సి.ఎమ్.ఇ.వై. గ్రూప్స్‌వారిని కూడా ఉపయోగించుకొంటే బాగుంటుంది. లైయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ , రెడ్ క్రాస్ సంస్థల సహకారాన్ని కూడా తీసుకొంటే బాగుంటుంది. The Indian Red Cross is already in the process. వీరందరిం సహాయం తీసుకొని చెపితే, ఇప్పుడు ఎవరైతే సిగ్గుపడి బయటకు వచ్చి చెప్పుకోలేకపోతున్నారో వారు చాలా వరకు బయటకు వచ్చి తమ సమస్య గురించి చెప్పుకొనే అవకాశం ఉంటుంది.

బ్లడ్‌బ్యాంకులను పూర్తి స్థాయిలో కంట్రోల్ చేయాలి. కొంత మందికి లైసెన్సులు ఇస్తున్నారు. ప్రయివేటు ఆసుపత్రుల్లో, even the Government Hospitals where there is no specific protection.

ఉ 11 .00

దీనిని తప్పనిసరిగా బ్యాన్ చేయవలసిన అవసరం ఉంది అధ్యక్షా, లేకపోతే దీనివలన ఎక్కువ ప్రమాదం జరిగే అవకాశం ఉంది . వి టి సి టెస్టింగ్ సెంటర్లు గురించి పోయినసారి ప్రభుత్వదృష్టికి తెచ్చాను . వీటిని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టరు, ఏరియా హాస్పిటల్స్‌లో మాత్రమే కాకుండా , మనకు 294 నియోజకవర్గాలు ఉన్నాయి కాబట్టి అన్ని నియోజకవర్గ హెడ్ క్వార్టర్సులోనూ పెడితే, నేషనల్ లెవెల్ వరకు దీనిని తీసుకుని వెళ్లడానికి అవకాశం ఉంది . ఆఖరుగా ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను . ఇంత చేసినా పేషెంట్స్ డెటెక్ట్ అయిన తరువాత కేర్ తీసుకోవడం జరగడంలేదు . ఇంట్లోని వారు వారిని పాత సినిమాలలో చూపించిన విధంగా వారిపట్ల చాలా నిర్లక్ష్యధోరణిని చూపుతున్నారు . కాబట్టి వారికి సరైన లైఫ్ సపోర్ట్ కుటుంబసభ్యుల నుండి గానీ, సమాజంలో ఆ విధమైన ఎవేర్‌నెస్ కలిగించవలసిన బాధ్యత మన శాసనసభ్యులపై ఉంది . మన ముందు తరాల వారు మనకు ఇచ్చిన జీవనఫలాలను మనం రాబోయేతరాలకు మంచి ఆనందదాయకంగా ఉండే పద్ధతిలో అందించే విధంగా ఉండాలి . ఈ ప్రయత్నంలో ప్రభుత్వ సహకారం కూడా ఉండాలి . ఆ విధంగా కాకుండా ఉన్నప్పుడు మన భావితరాలు మనలను ద్వేషించి మన పెద్దలు అన్యాయం చేశారనే భావనకు లోనయే అవకాశం ఉంది . చేతనైన విధానంలో ఎయిడ్స్ పై అవగాహన పెంచే విషయంలో ప్రతి శాసనసభ్యుడు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని పోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను .

డా ఎన్ జనార్ధన రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలామంది చాలామంచి సూచనలు దీనిపై చేయడం జరిగింది . విసిటి సెంటర్ల గురించి అడిగారు . ఇవి దాదాపు అన్ని జిల్లా కేంద్ర హాస్పిటల్స్‌లోనూ, మైక్రో బయాలజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడికల్ కాలేజిలలో ఉన్నాయి. అవి కూడా 26 ఉన్నాయి . ఇది కాక త్వరితగతిన అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో కూడా ఈ సెంటర్లను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించడం జరుగుతున్నది . మండల కేంద్రాలలో ఏర్పాటుచేయాలని అన్నారు . శివరాం గారు 294 కానిస్టిట్యుయెన్సీల హెడ్ క్వార్టర్సులో ఈ సెంటర్లు ఉండాలని అడిగారు . దీనిని పరిశీలించుతాము . దీనికి నేషనల్ హైవే 5,7,9 చాలా పొడవున రాష్ట్రంలో ఈ రోడ్లు విస్తరించి వున్నాయి . అక్కడ ట్రక్ డ్రైవర్లు కొన్ని నెలల తరబడి , వారాల తరబడి కుటుంబానికి దూరంగా ఉండడం, ఈ దారి పొడవునా సెక్స్ వర్కర్లు ఉండడం వలన ఈ వ్యాధి స్ప్రెడ్ కావడానికి అవకాశం ఉంది . దీనికి గాను నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ ద్వారా, కండోముల వాడకం, సెక్స్ వర్కర్లకు కౌన్సిలింగ్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను . పాఠ్యాంశాలలో ఖచ్చితంగా వచ్చే ఎకడమిక్ సంవత్సరం నుండి 9, 10 తరగతులలో చేర్చడం జరుగుతుందని మనవిచేస్తున్నాను . ఈ వ్యాధికి సంబంధించి భాతరదేశంలో మనం రెండవస్థానంలో వున్నాము . శివరాంగారు చెప్పినట్లు లైఫ్ ఎగ్జిస్టెన్సీ చాలా ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌లో పురుషులు 63, మహిళలు 66 సంవత్సరాలు జీవిస్తున్నారు . గతంలో క్షయవ్యాధి వస్తే మందులు

ఇవ్వాలంటే చాలా ఎక్కువ ఖరీదు ఉండి మందులు దొరకని పరిస్థితి ఉండేది. దానికి ఇప్పుడు మందు సులువుగా దొరుకుతుంది గానీ హెచ్ ఐ వీకి సరైన మందు కొనడానికి దొరకడంలేదు. రెట్రో యాంటీ వైరస్ డ్రగ్స్ ఉన్నాయి. వీటిని కూడా పేదవారు కొనే పరిస్థితిలో లేరని మనవిచేస్తున్నాను. కొన్ని జిల్లాల్లో ఈ వ్యాధి అత్యధికంగా ఉందనేది వాస్తవం. గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, కర్నూలు, వరంగల్ జిల్లాలో అత్యధికంగా పెరుగుతున్నది. దీనిని అరికట్టవలసిన అవసరం ఉంది. ప్రివెన్షన్ అని చెప్పారు. మనం చూస్తున్నాము. నేను గతంలో హెల్త్ మినిస్టరుగా ఉన్నప్పుడు ఆదిలాబాద్‌లో, పాడేరులో గాని మలేరియా వంటి వ్యాధి చాలా తీవ్రంగా ఉండేది. ప్రతిరోజూ డిపార్ట్‌మెంట్‌కు ఒక సమస్యగా ఉండేది. దానిపై నేను ప్రత్యేకమైన చర్యలు చేపట్టి గ్యాస్ట్రోఎంటరిటైటిస్, మలేరియా, జపనీస్ ఎన్‌సిఫలైటిస్ లను అరికట్టగలిగాము. పోలియో కూడా గత 2 సంవత్సరాల నుండి ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. హెచ్ ఐ వి ముఖ్యంగా వారి బిహేవియర్ మీద ఆధారపడి ఉంటుంది. అందువలన ఆలోచనా విధానంలోనూ, బిహేవియర్‌లోనూ మార్పు రావలసి ఉంటుంది. కొన్ని ముందు జాగ్రత్త చర్యల వలన దీనిని అరికట్టవచ్చు. కండోమ్స్ ఈ విధంగా ప్రివెంట్ చేస్తున్నాయి. కొన్ని దేశాలలో కండోమ్స్ యూసేజ్ ద్వారా అరికట్టగలుగుతున్నారు. పక్క రాష్ట్రంలో విరివిగా ప్రచారం చేయడం వలన ఈ వ్యాధిని రెండు శాతం కంటే తక్కువకు తమిళనాడులో ఏవిధంగా కంట్రోల్ చేయగలిగామో ప్రతి ఒక్కరు చర్చించాల్సిన అవసరం ఉంది. శివరాం గారు అడిగారు ఆంధ్రప్రదేశ్ నాన్ రెగ్యులర్ సెక్స్‌వ్యాధిగ్రస్తులు పురుషులు 19 శాతం, మహిళలు 7 శాతం ఉన్నారు. ఇది చాలా అత్యధికం. ఎస్‌టిడి సెంటర్లకు వచ్చేవారిలో 7 శాతం, మహిళలు, 7 శాతం పురుషులు ఉన్నారు. ఇది పక్క రాష్ట్రాలతో కంపేర్ చేసుకుంటే చాలా ఎక్కువగా ఉందని మనవిచేస్తున్నాను. స్ట్రీట్ చిల్డ్రన్ గురించి కూడా మాట్లాడడం జరిగింది. దీనికి సంబంధించి నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ ద్వారా ప్రత్యేకశ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది. అవి ఇప్పటికి చాలా బాగా పనిచేస్తున్నాయి. కోస్తా జిలాల్లో శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎన్ హెచ్ 5 ఎక్కువగా ఉన్నందున ట్రక్ డ్రైవర్లు, సెక్స్ వర్కర్లకు ప్రత్యేకంగా వారిలో మార్పు తేవడానికి కౌన్సిలింగ్ ఎన్ జి వోల ద్వారా ఇప్పించడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా సెక్స్ వర్కర్ల దగ్గరకు వెళ్లినపుడు సేఫ్ సెక్స్‌లో పాల్గొనకపోతే ఇమీడియట్‌గా ఈ రోగం బారిన పడతారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్, మెడికల్ కాలేజ్‌లోని మైక్రో బయాలజీ డిపార్ట్‌మెంట్ లో ఈ సంఖ్య చూస్తే ఎస్‌టిడి 41 శాతం కంటే ఎక్కువ వుంది. దీనికి ట్రీట్‌మెంట్ ఎంతైనా అవసరం. ఎవరైనా సరే ఎస్ టిడి తో బాధపడుతున్న వారికి ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు చేపడుతుందని మీద్వారా మనవిచేస్తున్నాను. ఆల్కహాల్ తీసుకున్నప్పుడు వీరు సెన్స్‌లో ఉండరు కాబట్టి నిరోధ్ వంటి కండోమ్స్ వాడకపోవడం వలన ఈ వ్యాధి స్ప్రెడ్ అవుతోందని తెలియజేస్తున్నాను. దీనికి, ఆల్కహాల్ షాపులలో కండోమ్స్ ఉంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

ఉ.11.10

ఈ షాప్స్‌లో కూడా కండోమ్స్ వుంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్‌ను చేపడుతోందని, ఈ రోజు అన్ని రాష్ట్రాలలో అది సహాయకారిగా వుంటుందని తెలియజేస్తున్నాను. 15 సంవత్సరాల నుంచి 49 సంవత్సరాల వయస్సు మధ్య వున్న గ్రూప్ ప్రొడక్టివ్ ఏజ్ గ్రూప్. ఈ ఏజ్ నిర్వీర్యం అయిపోతే దేశం గతి ఏమవుతుందోనని ఆలోచించుకుని, ఈ గ్రూప్‌ను రక్షించుకోవాలనుకున్నపుడు ప్రతి ఒక్కరమూ కూడా దీనిని గురించి ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

ప్రతి ఒక్కరమూ చర్చించుకుని, ప్రజలలో అవగాహన తీసుకొచ్చినపుడు మాత్రమే దీనిని కంట్రోల్ చేయడం సాధ్యమవుతుంది. ఈనాడు సభ్యులు చక్కటి సూచనలు చేసారు. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, ఎన్.సి.సి. వారు, అన్ని పొలిటికల్ పార్టీల వారు, డ్వాక్రా గ్రూప్స్ వారు, సి.ఎం.ఇ.వై. గ్రూపుల వారు, రోటరీ, లయన్స్ క్లబ్ వారు – వీరందరి సహాయం తీసుకోవడం

జరుగుతోంది. ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరూ కూడా ఖచ్చితంగా వారి వారి నియోజక వర్గాలలో, వారి వారి జిల్లాలలో ఈ సబ్జక్ట్‌పై పెద్ద ఎత్తున అవేర్‌నెస్ ప్రోగ్రామ్ చేపట్టకపోతే హెచ్.ఐ.వి. వైరస్ రాష్ట్రంలో పెరిగే ప్రమాదం వుంది. దీనిని అరికట్టవలసిన అవసరం వుంది. గౌరవ సభ్యులందరూ కూడా ముందుకు వచ్చి, ఎయిడ్స్ ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో పాల్గొని సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, సింగరేణి సంస్థలో 1.20 లక్షల మంది కార్మికులు, ఉద్యోగస్థులు వున్నారు. ఆ సంస్థ నడుపుతున్న హాస్పిటల్‌లో హెచ్.ఐ.వి. ని కాని, ఎయిడ్స్‌ను కాని కనుగొనే పరికరాలు లేని మాట వాస్తవమేనా? లేకపోయినట్లయితే ఎప్పట్లోగా వాటిని ఏర్పాటు చేస్తారు?

డా. ఎన్.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, సింగరేణి సంస్థ వారి హాస్పిటల్‌లో హెచ్.ఐ.వి. టెస్ట్ చేసే పరికరాలు లేకపోతే, అది చాలా ప్రాముఖ్యత కలిగిన సంస్థ కాబట్టి అక్కడ కూడా మేము పరికరాలను అందజేసి, రోగులకు సౌకర్యం కలిస్తామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

## 2. నేరస్థులుగా ఆరోపించబడిన వారిని క్యాబినెట్ మంత్రులుగా నియమించడం గురించి

SRI P. ASHOK GAJAPATHI RAJU (ON BEHALF OF CHIEF MINISTER): Speaker Sir, no criminals have been inducted into the Council of Ministers.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (నర్సన్నపేట): అధ్యక్షా, రూల్ 74 క్రింద అడ్మిట్ చేసిన ఈ అంశం ముఖ్యమంత్రి గారికి సంబంధించినది. వారిని దయచేసి సభలోకి రమ్మని చెప్పాలి. క్యాబినెట్‌లోకి మంత్రులను తీసుకునే అధికారం, స్వేచ్ఛ ముఖ్యమంత్రిగారికే వుంటాయి. దానిని మేము ప్రశ్నిస్తున్నాము. దానికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు లేకుండా మాట్లాడడం కాని, ఇతర మంత్రులు సమాధానం చెప్పడం కాని అర్థం లేనివి. దయచేసి ముఖ్యమంత్రిగారిని సభలోకి పిలిపించమని చెప్పండి.

అధ్యక్షా, మీరే ఒకసారి చూడండి. క్యాబినెట్‌లో క్రిమినల్స్‌ను చేర్చుకునే విషయాన్ని గురించి మేము ప్రశ్నిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాల్సి వుంది. వారు అనుసరిస్తున్నది తప్పించుకునే ధోరణి.

శ్రీ గద్దె బాబూ రావు (చీపురుపల్లి): తప్పించుకునే అవసరం మాకు లేదు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇటువంటి అంశంపై మంత్రులు సమాధానం చెబితే ఎట్లా?

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. I have a point of order with regard to second 74. జనరల్‌గా ఇది రాజ్యాంగం ప్రకారం, under Art.75 read with Art.164 Chief Minister's or Prime Minister's prerogative మినిస్టర్స్‌ను తీసుకోవడం అనేది. ఒ.కె., అధ్యక్షుల వారు రూల్ 74 క్రింద అలౌ చేసారు. అధ్యక్షుల వారు అలౌ చేసిన తరువాత Government cannot say no. That is why we have given our reply just in one line. ఫర్దర్ సప్లిమెంటరీస్‌కు, ఫర్దర్ డిస్కషన్‌కు స్కోప్ వుండదు. అందుచేత we have already answered. అధ్యక్షా, there are two points. According to our Representation of People's Act, any member who has been elected by the people to the House, there are qualifications and disqualifications under Sections 5, 8, 9, 10 and 11.

సో, దానినిబట్టి, whenever we filed a nomination, అక్కడ ఏమైనా డిస్‌క్వాలిఫికేషన్ వున్నట్లయితే, ఎందుచేతనంటే ఇక్కడ ఎలిగేషన్ మాత్రమే వుంది. ఒక కేసు రిజిష్టర్ అయి మాత్రమే వుంది, వేరేమీ కాదు. Allegations canot be taken as the final decision. అందుచేత మనం ఎలక్షన్స్‌లో కంటెస్ట్ చేయడానికి అర్హత వుంది. ఆ విధంగా రాజ్యాంగం ప్రకారంగా తయారు చేయబడిన 'రిప్రజెంటేషన్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్'లో డిస్‌క్వాలిఫికేషన్ క్రిందకు రారు కాబట్టి వారు ఎలక్షన్ నామినేషన్ ఫైల్ చేయడం జరిగింది, అటు తరువాత ప్రజలు ఎన్నుకున్నారు. We are elected by the people by taking all aspects into consideration, to this respected House.

ఒకసారి ఎలక్ట్ అయి ఇక్కడకు వచ్చిన తరువాత మంత్రి అవడానికి రెండే రెండు పద్ధతులున్నాయి. ఒకటి వారు మెంబర్ అయి వుండాలి, రెండోది, మెంబర్ కాకపోయినప్పటికీ మంత్రి అవడానికి అవకాశం వుంది, 6 నెలల్లోపల ఎలక్ట్ కావలసిన అవసరం వుంది. These are the general provisions of the Constituion and the Representation of People's Act. ఆ విధంగా మనం చేసాము. అందుచేత ప్రెరొగేటివ్ ఆఫ్ ది చీఫ్ మినిస్టర్‌ను క్వశ్చన్ చేయడం సరియైన సాంప్రదాయం కాదు. ఎలిగేషన్స్ ఈనాడు చాలా మంది మీద వుంటాయి. ఈనాడు కోర్టులో నడుస్తున్న కేసెస్ కూడా వుంటాయి. ఫైనల్‌గా కోర్టు కన్‌విక్ట్ అయ్యారని చెప్పే వరకూ no person can be called as a convicted person unless Court has given a judgment. సో, క్రిమినల్ అనే వర్డ్ ఎక్కడా లేదు.

ఈనాడు ఇందులో ప్రెరొగేటివ్ క్రింద వుండే ఒక యాక్టివిటీని పట్టుకుని ఇక్కడ క్వశ్చన్ చేసే అవసరం కూడా లేదు, దాని మీద డిస్కషన్ చేయవలసిన అవసరం లేదు. అందుకనే స్పీకర్ గారు దీనిని అడ్మిట్ చేసారు కాబట్టి మేము ఆన్సర్‌ను వన్ లైన్‌లో చెప్పడం జరిగింది. దీనిని ఫర్దర్‌గా ప్రొలాంగ్ చేయలసిన అవసరం లేదు.

Sir, according to paragraph 2 on page 460 of Kaul and Shekdher, a question must not make or imply a charge of a personal character. Insinuation and introduction of personal element in questions and answers have been depracated by the Speaker. A portion of the proceedings of Lok Sabha was expunged by order of the Speaker where a supplementary question asked by a member was of an insinuating character and implied charges of a personal character against some responsible persons. అధ్యక్షా, ఇక్కడ మెయిన్ క్వశ్చన్, అలౌ చేసిన తరువాత, దానికి ప్రభుత్వం రిప్లయ్ చెప్పిన తరువాత, పర్సనల్ క్యారెక్టర్‌కు సంబంధించిన సప్లిమెంటరీస్ ఏమైతే వస్తాయో అవి అడ్మిట్ చేయకూడదనేది పాయింట్. ఆల్‌రెడీ స్పీకర్ గారు అడ్మిట్ చేసారు, దానికి మేము సూటబుల్‌గా ఆన్సర్ చెప్పాము. ఫర్దర్‌గా సప్లిమెంటరీస్ ఇవ్వడానికి లేదనేది కౌల్ అండ్ షక్దర్‌లో వుంది. ఫస్ట్ ప్రిరొగేటివ్, సెకండ్ సప్లిమెంటరీస్, తర్డ్, పర్సనల్ కారెక్టర్ డామేజింగ్‌కు పోవడం మంచిది కాదని స్పష్టంగా వుంది.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU: I am on a point of order.

శ్రీ డి. నాగేందర్ : అది అయిన తరువాతనే ఇవ్వండి.

SRI Y.RAMAKRISHNUDU: The question is not generally disallowed merely on the ground that it is not in the public interest to disclose the information. మినిస్టర్‌కు కూడా కొన్ని పవర్స్ వుంటాయి. పబ్లిక్ ఇంటరెస్ట్‌లో కాని, నేషనల్ ఇంటరెస్ట్‌లో కాని, పర్సనల్‌గా రాజకీయంగా బురద చల్లుకునే సందర్భంలో Government has

already answered. దీనిని ఎక్స్‌పాండ్ చేసుకోవలసిన అవసరం లేదు, బురద చల్లుకోవలసిన అవసరం లేదు. Still it is an allegation. It is in the Court of Law. Trial is going on in the particular case.

Sir, I am coming to page 461 of Kaul and Shakdher. "A question must not ask for information on a matter which is under adjudication by a Court of Law having jurisdiction in any part of India."
ఉ 11 . 20

అందుచేత క్వశ్చన్ అనేది కొన్ని కొన్ని పరిస్థితులలో కొంతవరకు ఉన్న మెరిట్స్, డీ మెరిట్స్ అడగండి, ఫ్యాక్ట్స్ డిస్కస్ చేయండి . కొన్ని సందర్భాలలో హౌస్‌లో అడిగాము . ఫ్యాక్ట్స్ కూడా గవర్నమెంట్ చెప్పింది . There are no allegations . There are no such persons అన్న తరువాత ఫర్దర్‌గా ఎక్స్‌ప్యాండ్ చేసుకుంటూ పోవడం ఎంతవరకు సబబు ? హౌస్‌లో సీరియస్ ఇష్యూలు ఉన్నాయి . పొలిటికల్ పార్టీలు ఒకదానిపై ఒకటి బురద చల్లుకునే ప్రయత్నం చేసి పొలిటిక్స్‌ను మరింత పొల్యూట్ చేసే ప్రయత్నం కాకుండా ఇరిగేషన్ డిమాండ్స్, పవర్ డిమాండ్స్, ఎజెండా ఇంకా చాలా డిమాండ్స్ డిస్కస్ చేయవలసినవి ఉన్నాయి . ఆ విధంగా చేస్తే బాగుంటుందని my point of order. It is the prerogative of the Chief Minister and there is no scope for further discussion on this subject, Sir.

శ్రీ డి నాగేందర్ ః అధ్యక్షా, ఇది కాంట్రవర్షియల్‌గా ఉంది సార్, క్లారిఫికేషన్ చెప్పమనండి .

డా ఎం వి మైసూరా రెడ్డి ః అధ్యక్షా, రూల్ 74 క్రింద మీరు కాల్ ఎటెన్షన్ చూడండి . I am on a point of order.

SRI Y. RAMAKRISHNUDU: Sir, I forgot one thing. Since I submitted my point of order and detailed submissions with regard to my point of order, I request the Hon'ble Speaker to give a ruling on this. Then we can go further.

DR. M.V.MYSOORA REDDY: Sir, my point order is under rule 74. రూల్ 74 ప్రకారం మేము కాల్ ఎటెన్షన్ ఇచ్చాము . కాల్ ఎటెన్షన్ ఇచ్చిన తరువాత మాకు రిప్లయి ఇచ్చారు మంత్రిగారు . రూల్ 74 క్రింద మాకు క్లారిఫికేషన్ అడిగే హక్కు ఉంది గాని లేదని ఎట్లా అంటారు అధ్యక్షా ? క్లారిఫికేషన్‌కు పోకముందే రూల్స్ అన్నీ కోట్ చేస్తే ఎట్లా అధ్యక్షా ? There is no order in his point of order.

SRI Y. RAMAKRISHNUDU: Sir, we have to be very careful. I want to clarify on what Dr. Mysoora Reddy has raised. We should be very careful about the words used in these rules. "There shall be no debate on such statement at a time when it is made". But our member in whose name the item stands in the list of business may, with the permission of the Speaker ask a question. So, here it is the discretionary power of the Speaker. When Speaker permits them, they are entitled to raise the question. Therefore, I request the Hon'ble Speaker to finalise first whatever is raised under my point of order and a ruling has to be given on that. Then we have to go to rule 74.

ఛైర్మన్ ః మైసూరా రెడ్డిగారూ, మీ పాయింటాఫ్ ఆర్డర్ చెప్పండి .

డా ఎం వి మైసూరా రెడ్డి : చెప్పాను సార్ . రూల్ 74 క్రింద మీరు పర్మిట్ చేశారు . మంత్రిగారు చెప్పిన పాయింటాఫ్ ఆర్డర్‌లో ఏమన్నారంటే మీరు అడగవచ్చు గాని, మెంబరు అడగడానికి అవకాశం లేదని అంటున్నారు . ఇదంతా ఎట్లా సార్ ?

CHAIRMAN: I am going to give my opinion on his point of order. List of business is only provisional. If at any time something is permitted, the Speaker can always withdraw it.

డా ఎం వి మైసూరా రెడ్డి : మీకు పవరుంది అధ్యక్షా .

ఛైర్మన్ : దీంట్లో కూడా మీరు "To call the attention of the Chief Minister regarding the induction of alleged criminals," it is said. "Alleged" is only an adjective to the criminal. There is already criminal against whom allegations are there. If such people are there in the Ministry, your 74 holds good. దాని తరువాత the matter is sub-judice. Let us be very careful about it.

డా ఎం వి మైసూరా రెడ్డి : ఎవరి కేసు సర్ ? "To call the attention of the Chief Minister regarding induction of alleged criminals as Cabinet Ministers" మంత్రిగారి దృష్టికి తెచ్చాము . మంత్రిగారు నో క్రిమినల్స్ అని అన్నారు . నేను అడిగింది క్లియర్‌గా ఇందులో చూడండి సర్ "To call the attention of the Chief Minister regarding induction of alleged criminals as Cabinet Ministers" అని అడిగాము సార్, మంత్రిగారి దృష్టికి తెచ్చాము . మంత్రిగారు ఆయన సబ్ జుడీస్ అవన్నీ అన్నారు గానీ, మాకైతే తెలియదు . మంత్రిగారికి ఏమన్నా తెలుసా ? ఎవరి పేరు చెబుతారు ? ఈ కేసు సబ్ జుడీస్ అన్నప్పుడు ఏ మంత్రిగారి మీద ఎలిగేషన్స్ ఉన్నాయి ? వారి పేర్లు చెబితే తరువాత మేము క్లారిఫికేషన్లు అడగవచ్చో లేదో చెబుతాము .

శ్రీ వై. రామకృష్ణుడు : నా పాయింటాఫ్ ఆర్డర్ చాలా క్లియర్‌గా చెప్పాను .

CHAIRMAN: Is this matter sub-judice?

SRI Y.RAMAKRISHNUDU: That is why I am coming to the point. My point of order is very simple, Sir. I want to repeat it again. 74 క్రింద హానరబుల్ స్పీకర్‌గారు ఎడ్మిట్ చేశారు కాబట్టి we cannot say no. That is why Government came forward with a particular answer. So that has been submitted to the Honourable House. So up to that we have obeyed the orders of the Hon'ble Speaker. Beyond that we cannot expand the issue because that is not permitted under the specific rules of Kaul and Shakdher. అందుచేత కౌల్ అండ్ షక్దర్ ద్వారా చాలా రూలింగ్స్ పార్లమెంటులో వచ్చాయి . ఎక్స్‌ప్యాండ్ చేయడానికి, సప్లిమెంటరీస్ అడిగేప్పుడు ప్రపోజ్డ్ సప్లిమెంటరీ, పర్సన్ ను ఇండ్యూస్ చేసేవిధంగా, కించపరిచే విధంగా... because you gave a notice under rule 281 to the persons. 281 క్రింద వాళ్లు నోటీసు ఇచ్చారు . ఇద్దరు పర్సన్స్ . You know them. I need not repeat it. వాళ్ల దురుద్దేశ్యం ఏమిటంటే, What is rule 281? They want to make allegations against the particular persons. Supplementaries are expected. Their supplementaries are going to be allegations against them. That is their 281. అటువంటి సిట్యుయేషన్ రావడానికి వీలులేదు . పార్లమెంటులో సర్టెన్ రూల్స్ ఉన్నాయి . అది కోట్ చేశారు . పర్సన్స్‌ను ఇండక్ట్ చేయడం గానీ, క్యారక్టర్ డ్యామేజ్ చేయడం గానీ, ఇన్‌సల్ట్ చేయడం గానీ ఇటువంటి పరిస్థితి ఉన్నప్పుడు "No question can be expanded by way of supplementary" That is on page 460. చదివి వినిపించాను . "Under this no person should be allowed by the Hon'ble

speaker to expand the issue. That is my specific appeal to the Hon'ble Speaker. So on that you can give a ruling. We will abide by whatever ruling that is given by the Hon'ble Speaker.

డా ఎం వి మైసూరా రెడ్డి ః రూల్ 281 చూడండి . "No allegation of defamatory or incriminatory shall be made by a member against any person unless a member has given intimation to the Speaker and also to the Minister concerned." అంత మాత్రాన మరి కొన్ని విషయాలలో మీరు పేరు ప్రస్తావించవలసి వస్తే ఇంటిమేషన్ ఇచ్చారు . రూల్స్ కోట్ చేశారు . కేసులు సబ్ జుడీస్ అంటున్నారు కదా ? వాళ్ల మేద కేసులు ఉన్నట్లే కదా ? మంత్రిగారు చెప్పినదాని ప్రకారం ఇద్దరు మంత్రులకు నోటీసు ఇచ్చారు . ఇద్దరి మీద కేసులు, ఎలిగేషన్స్ ఉన్నట్లే గదా, గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు ఎందుకు తడుముకుంటారు ? ముందు ముందే చెప్పారు . ఎలిగేషన్ చేసామని కాదు . పేరు మెన్షన్ చేస్తామని అన్నారు . నోటిసు ఇచ్చారు గాని సబ్ జుడీస్‌కు ఎగైనెస్ట్‌గా పోతామని మెరిట్స్ డీ మెరిట్స్ లోకి పోతామని వారు చెప్పలేదు కదా ?

CHAIRMAN: There may be hundred charges against the Minister or against the persons. Unless they are proved they cannot be called guilty or criminals. Next thing is.. మీరు ఈ కేసు డిస్కస్ చేస్తున్నప్పుడు ఎలిగేషన్స్ లేకుండా ఉంటే మేము నోటీసు ఇవ్వాలి కదా . ఎలిగేషన్స్ ఉండవచ్చు . నోటీసు ఇవ్వడమే కాకుండా స్పెసిఫిక్ ఎలిగేషన్ ఏమిటి ? ఇందులో ప్రైమాఫేసీ కేసు ఎస్టాబ్లిష్ చేయడానికి మీరు ఇవిడెన్స్ కూడా ఇవ్వాలి స్పీకర్‌గారికి . ఇవన్నీ ఉన్నాయా ?

**ఉ.11.30**

The subject has been admitted and the Government has been submitted its respective answer to the House. I will read it again. You have referred as if criminals have been inducted into the Ministry. Are you going to prove it ?

డా.ఎం.వి. మైసూరారెడ్డి ః– మేము ప్రూవ్ చేస్తామని అంటే కదా. They are alleged to be criminals. It is for the minister to prove it. మేము ఎలిగేషను చేస్తే, మేము రూల్సుకి విరుద్ధంగా చేస్తే ఛైర్‌కు ఎక్స్‌పంజ్ చేయడానికి, స్పీచ్ లిమిట్ చేయడానికి హక్కు ఉంది. మేము మాట్లాడక ముందే రూల్సు కోట్ చేసి, మా ఫ్రీడం ఆఫ్ స్పీచ్‌ను కర్టెయిల్ చేయడం మంచి సంప్రదాయం కాదు. రూల్సుకు, సంప్రదాయానికి విరుద్ధంగా ఉంది. మాట్లాడవద్దని అంటే ఎట్లా? క్రిమినలో కాదో తెలియదు.

CHAIRMAN : The subject has been alredy admitted under Rule-74, for which the answer was also given.

డా.ఎం.వి. మైసూరారెడ్డి ః– ఏమిచ్చారు?

CHAIRMAN : Hear me first. If you want to pose any question by way of clarification, you are free to do that. But it is difficult to allow a debate on this subject.

డా.ఎం.వి. మైసూరారెడ్డి ః– మీరన్న ప్రకారం మంత్రి గా ఏ అంశాలు లేవనెత్తారో, దానిని దృష్టిలో ఉంచుకుని, నోటీసు ఇచ్చి మెంబర్సు క్లారిఫికేషన్సు అడుగుతారు. అది మీ డిస్క్రిషను. క్లారిఫికేషన్సు అడగనివ్వాలి.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, Article -191 says that if there is anything against a Member of the House, it has to go to the Governor, who in turn consult the Election Commission on that. Therefore, if a decision has to be taken in this regad, it can only be done either by a court or by the Governor. In this connection, the Governor should be assisted by the Election Commission. Therefore, it is not fair on the part of this august House to decide such things. Sir, Freedom of Speech is very much there. But one should remember that there are restrictions also attached to the Freedom of Speech.

Sir, Article-212 also states that the proceedings of a House should not be referred to a court of law. So, we should not misuse that freedom. This is a very sensitive issue, hence, should be decided carefully.

SRI M.V. MYSOORA REDDY : Sir, what is the relevance of this Article-191 to the present situation ? It has no relevance at all.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, relevance is there. Because, a Member of the Council of Minister is also a Member of this august House. Therefore, the issue should be taken up by the Governor only. Sir, apart from that under Rule -212, the proceedings of this House can not be referred to a court of law. Such a freedom can not be misused. We have to take appropriate care to protect it.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, సమస్యల్లా ఎలెజ్డ్ క్రిమినల్సు క్యాబినెట్‌లో ఉన్నారని, నోటీసు మేము ఇచ్చాము. రూల్ 74 కింద alleged crimiminals in the Cabinet కింద నోటీసు ఇచ్చాము. ఎవరి పేర్లు మెన్షన్ చేస్తామో ఆ పర్టిక్యులర్ సభ్యులకు రూల్ 281 కింద నోటీసు కూడా ఇవ్వడం జరిగింది .

అధ్యక్షా, కోర్టులో పెండింగు ఉన్నాయి కాబట్టి సబ్‌జుడిస్ అవుతుందని, చర్చించకూడదని అంటారు. ఆనాడు బాపిరాజు గారు ఎక్సైజు మినిస్టరుగా రాజీనామా చేసినపుడు దానికి సంబంధించి సబ్జెక్టు డిస్కస్ చేస్తే, సబ్‌జుడిస్ కాలేదా? అప్పుడీ విద్యాధరరావు గారే మాట్లాడేరు. వాళ్లున్నపుడు ఒక రూలు, మేమున్నపుడు ఒక రూలూనా? సమస్య నైతిక హక్కు, నైతికమైన బాధ్యతలకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం దానిని నెరవేరుస్తోందా లేదా అన్నది. నైతిక విలువలను గురించి ప్రతిరోజు మాట్లాడుతూ వుంటారు. రాష్ట్ర క్యాబినెట్‌లో, మంత్రి వర్గంలో నైతిక విలువల గురించి మాట్లాడలేకపోతే వాళ్లకు సంబంధించి క్రిమినల్ కేసులు ఏవైతే ఉన్నాయో వాటిని గురించి మాట్లాడలేకపోతే అసలు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తున్నామా? ప్రజాసామ్యంలో ఖచ్చితంగా అధికారంలో ఉన్నవారు పూర్తిగా నీతివంతులైనట్లు వ్యవహరించడమే కాదు, నీతివంతులుగా ఉన్నట్లు నూటికి నూరుపాళ్లూ కూడా కనిపించాల్సిన అవసరం ఉంది.

(అంతరాయం)

SRI K. VIDYADHARA RAO : Better go into the subject.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- సబ్జెక్టులోకి పోవడానికే ఈ హౌసులోకి వచ్చాము. We will definitely go into the subject. మీరు అనుమానం కానీ, పొరబాటు కానీ పడాల్సిన అవసరం లేదు. లేకపోతే మేమిక్కడకు ఎందుకు రావాలి?

ఎన్నోసార్లు కోర్టులు జడ్జిమెంటు గురించి తప్పులు పట్టకూడదని అన్నని, పర్టిక్యులర్ జడ్జి జడ్జిమెంటు ఇస్తే దానిని గురించి చర్చిస్తే, అది తప్పు అవుతుంది. We are not disputing that at all. కాని, కేవలం కోర్టులో కేసు ఉంది కాబట్టి,

దానికి సంబంధించిన ఫ్యాక్ట్సు గురించి ఇక్కడ మాట్లాడబోతున్నాం. అదెప్పుడూ సబ్‌జుడిస్ కాదు. చాలాసార్లు గతంలో వందల సార్లు ఇదే హౌసులో కోర్టులో పెండింగ్ ఉన్నవి తప్పనిసరిగా చర్చించాము. ఫ్యాక్ట్సు గురించి చర్చించడానికి అనుమానం లేదు. కాబట్టి ఈ రోజు క్యాబినెట్‌లో క్రిమినల్సు గురించి, ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడవలసిన అవసరం ఉంది. ఆయన అడిగింది ముఖ్యమంత్రి గారు ఈ హౌసులో ఉండాల్సిన అవసరం ఉందని. Chief Minister is the Head of the State. ఇండక్టు చేసినవారు ఆయన. ఆయన చేసిన వారు. లేకపోతే, ప్రాపర్‌గా రిప్లయి రాదు. ముఖ్యమంత్రి గారిని పిలిపించండి. అసలు సబ్జెక్టులోకి పోకండని, మాట్లాడవద్దని, నైతిక విలువల గురించి ఏం మాట్లాడవద్దని మంత్రి గారు చెప్పడం ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమే తప్ప ఇంకొకటి కాదు.

**ఉ.11.40**

ఎట్టి పరిస్థితులలోనూ ఒక వేళ ఏదైనా టెక్నికాలిటీస్ అడ్డం వున్నా వాటిని ప్రక్కన పెట్టాలి. నైతిక విలువల గురించి మాట్లాడుతున్నాము. తప్పనిసరిగా ధర్మాన ప్రసాద రావు గారిని మొదలు పెట్టించవలసిన అవసరం వుంది. మీరు ముఖ్యమంత్రిని కూడా పిలిపించి ఆ కార్యక్రమాన్ని చేయించండి.

SRI K. VIDYADHARA RAO : Sir, it is nothing but beating around the bush. The Hon'ble Minister for Legislative Affairs had not only quoted the rules but also the practices to be followed from Kaul and Shakdhar. ప్రాక్టీసెస్ కోడ్ కూడా చెప్పడం జరిగింది. But this issue was expanded and allegations were made on this point. Sir, if the respective Minister are criminals, they should not have contested in the elctions and got elected to this august House. Unnecessarily, the opposition is trying to expand the issue. Kindly give a ruling on the point raised by the Hon'ble Legislative Affairs Minister. Sir, Bapiraju's case is different. There is a clear judgement over that. Does the Hon'ble Member knows about it. తరువాత కూడా ప్రాక్టీసెస్ గురించి చెప్పారు. నైతిక విలువల గురించి మేము ఎలిగేషన్ చేయడానికి వీలు లేదు, మాట్లాడటానికి వీలు లేదు అంటే …. It is somehow not correct.

శ్రీ డి .నాగేందర్ ః- అధ్యక్షా, ఇప్పుడు కాల్ ఎటెన్షన్ చాలా క్లియర్‌గా వుంది ఫైనాన్స్ మినిస్టరు గారు మాట్లాడుతూ, ఎలిగేషన్స్ విషయంలో స్పెసిఫిక్‌గా ఎవరైనా క్యారెక్టర్ ఎస్సెస్‌మెంట్ విషయంలో బాగుండదు అన్నారు. ఓకె. వారి అభిప్రాయంతో నేనూ ఏకీభవిస్తాను. At the same time, you are not aware of the rules… అని చదివి వినిపించారు. Sir, the Hon'ble Speaker had allowed our Call Attenion. ఆయన ఇక్కడ వున్న సందర్భాలలో రెస్పాన్స్‌బుల్ లెజిస్లేచర్ మినిస్టర్ గారు రూల్స్ ఎందుకు కోట్ చేయలేదు? మేము ఏమి మాట్లాడదలచుకున్నామో అది మాట్లాడక ముందే మీరు సస్పెక్ట్ చేస్తూ వుంటే మేము ఏదైతే కాల్ ఎటెన్షన్ ఇస్తున్నాము ఏవైతే ఎలెజ్డ్ అని చెప్పామో అక్కడ వాస్తవాలను మాట్లాడడానికి ముందు మీరు రూల్ 74 కింద పర్మిషను ఇచ్చారు. మేము మాట్లాడే లోపే మీరు ఏదో సస్పెక్ట్ చేస్తున్నారు. ఫైనాన్స్ మినిస్టరుగారు స్పీకరు గారి పేషిలో ఏమి మాట్లాడారు అనేది. ఈ కాల్ ఎటెన్షన్ మీద 12.00 గంటలకు క్లోజ్ చేయాలన్నారు. 12.00 గంటలకు ఇదే విధంగా క్లోజ్ చేయాలనా? పూర్తి చేయాలని చేస్తున్నారా? మేము కాల్ ఎటెన్షన్ మొదలు పెట్టక ముందే మీరు ఇక్కడ నుంచి ఒక రూలింగ్, వారు అక్కడ నుంచి ఒక డైరెక్షన్ ఇస్తున్నారు. మంత్రులు అందరూ దీని మీద స్పందిస్తున్నారు. వారు దీనిలో ఎంత ఇన్వాల్వ్‌మెంట్‌తో ఉన్నారు అంటే ముఖ్యమంత్రి గారు రూలింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారు సింగిల్ లైన్‌లో చెప్పారు. " No criminals were inducted in the Council of Ministers ". We are not satisfied with the Chief Minister's reply. We want to ask a number of clarifications. Please allow us.

శ్రీ వై. రామకృష్ణుడు ః- అధ్యక్షా, వారు ఇచ్చిన నోటీసు చూడండి . ఎందుచేతంటే … notice should have some clarity. ఊరికే వేగ్‌గా ఇవ్వడం కాదు. ఒక సభ్యుడు ఒక మంత్రి ని పట్టుకొని ఆ విధంగా, కించపరచే విధంగా ఇవ్వడం మంచిది

కాదు.  స్పీకరు గారికి మోడిఫై చేసే అధికారం వుంది కనుక దానిని మోడిఫై చేసి ఎజండాలోకి తెచ్చారు. వారు ఇచ్చిన ఒరిజినల్ నోటీసు, ధర్మాన ప్రసాద్ రావు, కన్నా లక్ష్మీ నారాయణ, జక్కంపూడి రామమోహనరావు , ఎన్.వరదరాజులు రెడ్డి, కె.ఆర్. సురేష్ రెడ్డి అంతా కలసి నోటీసు ఇచ్చారు.  వారిచ్చిన నోటీసు " regarding induction of criminals as Cabinet Ministers." అందుచే జనరలైజ్ చేసిన ఇష్యూ కాబట్టి మేము వన్ లైన్ రిప్లై, సూటబుల్ రిప్లై యివ్వడం జరిగింది . తరువాత ఏమనుకున్నారో ఏమో తెలియదు 281 నోటీసు యిచ్చారు. అందులో ఏముందో మీకు అందరికీ తెలుసు. I do not want to say anything about it. అందుచేత రూల్ 74 ఇచ్చారు. స్పీకర్ ఎలవ్ చేశారు. తర్వాత మేము బాధ్యతతో రిప్లై యివ్వాలి కనుక సూటబుల్ గా వన్ లైన్ రిప్లై ఇచ్చాము.

మనకున్నటువంటి పార్లమెంటరీ సంప్రదాయాలలో, మనకు కావలసిన 460 రూల్ కౌల్ అండ్ షక్దర్ ఇచ్చిన రూలింగ్ నేను కూడ చూశాను. ఒక ముఖ్యమైన ఇష్యూ ఎవరైనా కండక్ట్ చేస్తూ, కించపరుస్తూ , క్యారెక్టర్ డ్యామేజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. మీ నోటీసు 281లో ఉంది. అందుచే మీరు ప్రయత్నాలు చేసినప్పటికీ నేను అబ్జెక్ట్ చేయలేదు. నేను నా పాయింటాఫ్ ఆర్డర్ రైజ్ చేయడం జరిగింది . అదే విధంగా మైసూరా రెడ్డి గారు రూల్ 74 గురించి చెప్పారు. అందులో చాలా క్లియర్‌గా వుంది అందుచే I will leave it to the Chair only. రూల్స్ సంప్రదాయాలు అదే విధంగా మన ఆర్‌ఓపి యాక్ట్ మనం ఎలిజిబిలిటీ వుంటేనే అక్కడ నామినేషన్ ఎలవ్ చేశారు. యాక్సెప్ట్ చేశారు. మనం క్రిమినల్స్ కాము అని మనకు ఎటువంటి కన్విక్షన్స్ లేవని నామినేషన్ యాక్సెప్ట్ చేశారు. అలా చేసిన తర్వాత పబ్లిక్ మనను ఎన్నుకున్నారు. మనం ఇక్కడకు వచ్చాము When we came here, we are entitled to be in the cabinet. మనకు ఏ విధమైన ఎలిగేషన్స్ సంబంధం లేదని క్లియర్‌కట్‌గా తెలిసింది. ఏ విధమైన అబ్జెక్షన్స్ లేవు. ఒక వేళ ఎలిగేషన్స్ వుంటే ఉండవచ్చు. సంప్రదాయం, పార్లమెంటరీ సంప్రదాయం ఇది ఫర్దర్‌గా ఎక్స్‌పాండ్ చేయడానికి ... Rule - 74 will not permit. దాని మీద రూలింగ్ ఇవ్వండి . My request is to give a ruling on this. Then only the subject has to be discussed. రూలింగ్ ఇచ్చిన తర్వాత రాజశేఖర రెడ్డి గారు డిస్కస్ చేసే చేయండి. రూలింగ్ పర్మిట్ చేస్తే చేయండి. మాకు అభ్యంతరం లేదు. కానీ బాపిరాజు గారి గురించి చెప్పారు. జడ్జిమెంట్ వచ్చిన తరువాత ఆ నాటి గవర్నమెంట్ మీద స్ట్రిక్చర్స్ పాస్ చేశారు. వాటిని పట్టుకుని మేము రైజ్ చేశాము. ఆ రోజు గవర్నమెంట్ పడిపోయింది . అది అందరికీ తెలుసు. ఆ విధంగా దానిని రైజ్ చేశారు తప్ప కోర్టులో ఉండగా రెయిజ్ చేయలేదు.

నైతిక విలువల గురించి చెప్పారు. డిస్కషన్ చేద్దాము. తమరు ఎలవ్ చేయండి. డిస్కషన్ చేద్దాము. తరువాత రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతారు, మా లీడరు మాట్లాడుతారు, అందరం మాట్లాడదాము. ఏ విధంగా హౌస్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌కు సంబంధించి వుందో ఎవరు చేస్తున్నారో , ఎవరు వయలేట్ చేస్తున్నారో తెలుస్తుంది. ముందు కోడ్ ఆఫ్ కండక్ట్ పెడదాము దాని మీద డిస్కషన్ పెట్టాలని కోరుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి :- ఆయన రూలింగ్ గురించి చెబుతున్నారు. Sir, the Committee of Presiding Officers has considered the scope of ruling and suggested the following guidelines. Sir, I am quoting Page No.1069, from Kaul and Shakdhar.

" Freedom of Speech is a Primary Right, whereas the rule of subjudice is a self-imposed restriction. అంటే ఫ్రీడం ఆఫ్ స్పీచ్ కి ఇంపార్టెన్స్ ఇచ్చారు. So, the latter must give way to the former. మీరు ఎలవ్ చేశారు.

CHAIRMAN : Freedom of Speech is always important.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి :- ముందు వున్న నోటీసులో ఎలెజ్డ్ క్రిమినల్స్ అన్నారు. తర్వాత 281 లో క్రిమినల్స్ అని వుంది . మేము అడుగుతున్నది క్యాబినెట్ కంటెన్షన్ చేసిన విషయాన్ని గురించి పోతున్నాము. మెరిట్స్ ఆఫ్ ది కేస్ గురించి పోవడంలేదు. క్యాబినెట్‌లో ఎందుకు induct చేశారు? నైతిక విలువలు ఇచ్చామని చెప్పి ప్రశ్నించే విషయం గురించి ఇచ్చాము. మినిట్స్ ఆఫ్ది కేసు సబ్జుడిస్ అవుతుంది . W are not discussing that. We are only discussing their induction into the Cabinet. మీకు ఇక్కడ క్లియర్‌గా వుంది . కొన్ని విషయాలు మాట్లాడాలంటే కొంత subjudice అవుతుంది. కొంత కాదు. మేము మెరిట్స్ ఆఫ్ ది కేసులోకి పోవడం లేదు.

ఉ.11.50

నైతిక విలువలు చెబుతామని అర్థం అవుతుంది. అందుకని దీంట్లో సబ్‌జ్యుడిషియస్ అనేది లేదు. ఇందులో కాన్ఫిడెన్షియల్ లేదు. ప్రభుత్వం క్లియర్‌గా ట్రాన్సఫరెన్సీ గురించి ఉండాల్సి వస్తుంది. మేము ఇచ్చి నోటీసు 281 చూడండి ' induction of alleged criminals as cabinet ministers viz., Sri K. Siva Prasad Rao, Minister for Civil Supplies and Sri P. Ramasubba Reddy, Minister for Housing by Sri N. Chandrababu Naidu, Hon'ble Chief Minister ". మేము వాళ్లని క్రిమినెల్సు అనలేదు, అలెజ్డ్ క్రిమినల్సు అన్నాము. క్యాబినెట్ ఇండక్షన్ అన్నాము. అంతే కాని ఇక్కడ సబ్‌జ్యుడిషియస్ ఏమిలేదు. మెరిట్ ఆఫ్ ది కేస్ పోతే సబ్‌జ్యుడిస్ అవుతుంది. విత్‌డ్రాయల్ ఆఫ్ ది కేసు గురించి మాట్లాడితే గవర్నమెంటు తీసుకొనే యాక్షన్, శాంక్షన్ ఆఫ్ ప్రాసిక్యూషన్ గురించి తీసుకొన్న విషయాన్ని గురించి సిబిఐ పర్మిషన్ అడిగితే తీసుకొని దాని గురించి మాట్లాడవచ్చు, అది మెరిట్ ఆఫ్ ది కేసు గురించి కాదు. ట్రైల్ ఉన్నప్పుడు సెల్ఫ్‌రిస్ట్రిక్టు చేసుకుంటే ట్రైల్‌ను ఇన్‌ఫ్లూయన్సు చేస్తాది కాబట్టి దానికి సెల్ఫ్ సబ్‌జుడిషియస్ రూలు వుంది. ఆ రూలును ముసుగులోకి లాక్కొని మొత్తం అది చర్చించే దానికి అవకాశం లేదు, కార్లిఫికేషన్‌కు అవకశాం లేదని మంత్రిగారి వాదన సమర్ధనీయమైనది కాదు . మీరు సబ్‌జ్యుడిషియస్ ఉన్న మ్యాటరను రిస్ట్రక్టు చేసుకొని మిగతా విషయం మాట్లాడవచ్చునని మీరు చెప్పవచ్చు, మీరు ఏదైనా సబ్‌జ్యుడిషియస్ అయినప్పుడు మీరు రెక్టిఫై చేయవచ్చు.

చైర్మన్: కేసు సబ్‌జ్యుడిషియస్ అయినప్పుడు ఇక్కడ డిస్‌కష్‌ను will definitely prejudice the judgement of courts, which the Chair cannot allow.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: మన ప్రభుత్వం చేసిన చట్టాల గురించి మెన్షన్ చేస్తున్నాను.

చైర్మన్: ఒకవేళ ఏమైనా కోర్టు జడ్జిమెంటు ఫలానా వాళ్లు కన్‌విక్టెడు అని వుంటే you can raise that point here.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: మేము అడుగుతున్నది ట్రైల్‌రన్ అయ్యే కేసు గురించి కాదు , మేము అడుగుతున్న కేసు ఎక్సిప్లొజ్ సబ్‌స్టెన్సువ్ యాక్టు క్రింద సెక్షన్ 7 క్రింద ప్రభుత్వం తీసుకున్న చర్యలు గురించి మేముఅడగబోతున్నాము. I am not mentioning about the withdrawal of cases against one Minister. My submission to the Chair is that sanction order was not given by the Government. ట్రైలో ఉన్న కేసు మేము డిస్‌కస్ చేస్తే అది సబ్‌జుడిషియస్ అవుతుంది. కాని ఈ సెక్షన్ క్రింద ప్రభుత్వం తీసుకొన్న చర్యలు గురించి చర్చలు అయితే అది ఎట్లా సబ్‌జుడిషయస్ అవుతుంది?

శ్రీ వై. రామకృష్ణుడు: నేను కొత్త పాయింట్ రెయిజ్ చేశాను. I am not talking or referring to the matters of sub judice because the subject is still to come. ఎప్పుడన్నా రూలు 74 క్రింద నోటీసు ఇచ్చినప్పుడు జనరల్‌గా స్పీకర్ ఎలా చేసినప్పుడు మేము సమాధానం చెప్పాలి. దానికి కట్టు బడి ఉన్నాము. ఒక మాటలో సమాధానం చెప్పాము. తరువాత ఎక్స్‌ప్లానేషన్ సంబంధించినంతవరకు ఈ ఇష్యూ మీద ఎక్స్‌ప్యాండ్ చేయవచ్చా లేదా అనే దాని మీద నేను న్యూపాయింట్ రెయిజ్ చేశాను. దానికి సంబంధించి సపోర్టింగ్ రాజ్యాంగం కాని రిప్రజంటేటివ్ ఆఫ్ పీపుల్ యాక్టు, పార్లమెంటరీ సాంప్రదాయాలు, పార్లమెంటు రూలింగ్స్ ఇవి అన్ని కూడా కోడ్ చేయడం జరిగింది. నా పాయింటు సబ్‌జుడిషియస్ గురించి నేను మాట్లాడడం లేదు. వారు మాట్లాడుతున్నప్పుడు వాళ్లు ఏమి రిఫర్ చేస్తారో, ఏమి మాట్లాడతారో? అప్పుడు సబ్‌జుడిషియస్ గురించి వస్తుంది ఇప్పుడు రాదు. I am not going into the subject, I am not going into the matters of sub judice. I am specifically mentioning about one issue as to whether this issue can be expanded now under the present context of rules, Constitution and as per the Representation of Peoples' Act. This is my point of order, on which I am requesting you to give a ruling. ఇంకా స్పీకర్‌గారు ఎలా చేయాలా? వద్దా అనే స్టేజిలో ఉన్నది . అందుచేత న్యూపాయింట్ రెయిజ్ చేశాను. వారు ఇచ్చిన నోటీసుకు సంబంధించినంతవరకు ఆన్సర్ ఎంతవరకు చెప్పాలో అంతవరకు చెప్పాము. ఫర్దర్ ఎక్స్‌ప్లానేషన్ అప్పుడన్నా ఒక మెంబరు గురించి అసభ్యంగా మాట్లాడడం కాని , మెంబరును ఇబ్బంది పెట్టడం, మెంబరు మీద బురద్ద చల్లడం, మంత్రిగారి మీద బురద చల్లే ప్రయత్నాలు చేసినప్పుడు చేయడానికి ఎక్స్‌ప్యాండ్ చేయడానికి స్కోప్ లేదని అనేటటువంటిది పార్లమెంటరీ రూలింగ్స్‌లో చాలా క్యాటగ్యారికల్‌గా వున్నది. దాని వరకు రూలింగ్ ఇవ్వమని అడుగుతున్నాము. ఈ స్కోప్ రూలు 74 ఎక్స్‌ప్లానేషన్ చేయడానికి స్కోప్ వుందా? లేదా? అనేది మీరు రూలింగ్ ఇచ్చినట్లయితే, మనం డిస్‌కషన్ చేయవచ్చు అంటే డిస్‌కషన్ చేసేటప్పుడు సబ్‌జుడిషియస్ ఉందా లేదా అనేదా అప్పుడు నేను రెయిజ్ చేస్తాను. లేకపోతే నేను ఊరుకుంటాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు పద్ధతి లేకుండా మాట్లాడుతున్నారు. మేము ఎదో ఒక మంత్రిగారి గురించి అసభ్యంగా మాట్లాడబోతున్నామట, మంత్రిగారు వూహించి మాట్లాడుతున్నారు. మేము ఎవరిని గురించి అసభ్యంగా మాట్లాడామండీ? గవర్నమెంటు ఆఫ్ ఇండియా చేసిన కార్యక్రమాలు కాని గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చేసిన కార్యక్రమాలు ఫలనా విధంగా ఇన్‌వెస్టిగేషన్ చేసిన పనిలో ప్రభుత్వం అడ్డుపడుతున్నతీర్లోను గురించి ఫలానా విధంగా విషయాలను సభ దృష్టికి ప్రపంచ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము కాని మరొకటి కాదు నేను అడుగుతున్నాను. పోయిన అసెంబ్లీలో ఇదే తెలుగదేశం పార్టీ రూలు 74 క్రింద టెలస్కామ్ అని చెప్పి నా అల్లుడు పేరు తీసుకొనివస్తే అప్పుడు అవి అన్నీ చట్ట ప్రకారం జరిగిన ట్లూ? అధ్యక్షా, అంతకుముందు అసెంబ్లీసమావేశాల్లో ఇదే తెలుగుదేశం పార్టీ సంబంధించిన సభ్యులు నా కొడుకుపైన సూట్ కేసు బాంబు గురించి తెస్తే అది అంతా చట్ట ప్రకారంగా జరిగినట్లా? దయచేసి మీరు చెప్పాలి, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఏదైనా చర్చ చేయాలంటే వాళ్లకి ఇంకొక రూలు వర్తిస్తాయా? కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఏదైనా చర్చ చేయాలంటే మాకు ఇంకొక రూలు వర్తిస్తాయా? మీరు ఒక రూలింగ్ ఇవ్వండి. ఇది చాలా తప్పు. ఫార్మర్ సుప్రీం కోర్టు జడ్జి ప్రస్తుతం ప్రెస్ కౌన్సిల్ చైర్మన్‌గా ఉన్న జయచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ అసెంబ్లీలో జడ్జిమెంటు గురించి చర్చించవచ్చు,కామెంటు చేయవచ్చు కాని జడ్జికి సంబంధించిన వ్యక్తిగతమైన కామెంటు చేయకూడదని చాలా క్యాటగారికల్‌గా అన్నారు. మేము ఇక్కడ చేసే డిస్‌కషన్ వల్ల ఉన్న కేసుకు సంబంధించి జడ్జిమెంటును ఇన్‌ఫ్లూయన్సు చేసే పరిస్థితి వుంటే మీరు అది ఎలా చేయకూడదు అంతే తప్పా ప్యాక్ట్సు గురించి మాట్లాడినప్పుడు మీరు అడ్డురాకుండా వుండవలసిన అవసరం వుంది.

చైర్మన్: జడ్జిమెంటును తప్పు పట్టడం కాదు ఇక్కడ చేసే డిస్‌కషన్ should not prejudice the judgement to be given by the Judge.

.....

మ.12.00

SRI Y. RAMAKRISHNUDU: We are not afraid of any thing. You can discuss any thing. We will rebut it in a suitable way but I am going according to the rules. అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు చెప్పారు. వారు ఇష్యూ రెయిజ్ చేసిన సందర్భంలో మేము............. sorry, I cann't argue on behalf of the Opposition. I am in the Government and as a Minister I have to protect the Government. అధ్యక్షా, అదేవిధంగా ఇక్కడ స్పెసిఫిక్‌గా చెప్పాము. స్పెసిఫిక్‌గా చెప్పినదాంట్లో మరలా మెన్షన్ చేయవలసిన అవసరం లేదు. టైమ్ కూడా వృథా చేయకూడదు. ముఖ్యంగా ఏదైతే క్రొత్త పాయింట్ రెయిజ్ అయినదో .................

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఏ పాయింట్?

శ్రీ వై. రామకృష్ణుడు: మీరు విన్నారు కదా? You counter it suitably. You have raised the mater under Rule.74. రూల్ 74లో ఎక్కడా 'shall' అనే ప్రొవిజన్ లేదు. Only with the permission of the speaker the clarification can be sought and the subject can be discussed. స్పీకర్‌గారు ఎక్స్‌పాండ్ చేయటానికిగాని, డిస్కస్‌చేయటానికిగాని అనుమతించవచ్చు. అది స్పీకర్‌గారికి వదిలేస్తున్నాము. స్పీకర్‌గారిని రూలింగ్ ఇవ్వమంటున్నాము. That is my submission. దీనిపై వారు నోటీసు ఇచ్చిన విధానం కూడా అన్‌ఎథికల్‌గా ఉన్నది. కేబినెట్‌లో ఉన్నవారందరినీ క్రిమినల్స్ అనే పద్ధతిలో నోటీసు ఇవ్వటం జరిగింది. దీని స్థానంలో ఇంకొక మాట పెట్టాలి. ఊరకనే అపవాదు వేసే విధానం మంచిది కాదు. ఇది ఎక్స్‌పాండ్ చేయటం మంచిది కాదు. You get it examined so that we can discuss it. We are ready to rebut it. We have no objection at all.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఈరోజు రెయిజ్ చేసింది రూల్.74. గౌరవ మంత్రివర్యులు 400, 401 పేజీలు రిఫర్ చేశారు. అవి క్వశ్చన్ అవర్‌కు సంబంధించింది. Now, we are in Calling Attention stage. The Speaker has already admitted it. ఇది సబ్‌జ్యుడిస్ కాదనేది చెప్పాము. నేనింకా ఏమి రిబట్ చేయాలి? ఆయన రెయిజ్ చేసిన సబ్జక్ట్ క్వశ్చన్ అవర్‌కు సంబంధించినది. పేజీలు 400, 401 చూడండి. That belongs to Question Hour. This is Calling Attention Motion under Rule.74. This was admitted under Rule.74. క్లియర్‌గా ఉంది. మీరు అడ్మిట్ చేశారు. అడ్మిషన్ అంటే అర్థం ఏమిటి? స్పీకర్‌గారు ఒక్కసారు సభలో అడ్మిట్ చేసిన తరువాత మరలా రెండవ అడ్మిషన్ ఏమిటి? కాలింగ్ ఎటెన్షన్ మోషన్‌లో if a member may with the previous permission of the Speaker call the attention of the Minister to any matter of urgent public importance and the Minister may make a brief statement there on; provided no Member shall be allowed to make speech while calling the attention of the Minister to any matter of urgent public importance. నాకు కూడా గతంలో ఎక్స్‌పీరియన్స్ ఉన్నది. నాకు తెలిసినంతవరకు కాలింగ్ ఎటెన్షన్ మోషన్‌లో అది జరిగిన దాఖలాలు లేవు. ఇంతకుముందు జరిగిన కాలింగ్ ఎటెన్షన్ మోషన్‌నే తీసుకోండి. అసలు నేను రిబట్ చేయటం ఏమిటి? Provided no Member may be allowed to make such a speech. ఎయిడ్స్‌పైన ఇచ్చిన కాలింగ్ ఎటెన్షన్ మోషన్ మీరు చూడండి. Sivaramgaru, it is prerogative of him. ఆయన మాట్లాడారు, మీరు ఎలౌ చేశారు. మీకు ఎలౌ చేసే హక్కు ఉన్నది. There shall be no debate. క్లారిఫికేషన్స్ అడుగుతామని అంటున్నాము. మీరు ఎలౌ చేసిన తరువాత ఈవిధంగా మోకాలు అడ్డడం బాగోలేదు.

శ్రీ వై. రామకృష్ణుడు: రూల్.74లో మూడు ప్రొవిజన్స్ ఉన్నాయి. సబ్ రూల్.1, సబ్‌రూల్.2, సబ్‌రూల్.3 ప్రొవిజన్స్ ఉన్నాయి. సబ్‌రూల్.1 ప్రకారం నోటీసు ఎలౌ చేసి మెంబర్స్‌కు స్టేట్‌మెంట్ ఇవ్వమనే డైరెక్షన్ ఉన్నది. ఆవిధంగానే స్టేట్‌మెంట్

ఇచ్చాము. సబ్‌రూల్.2 ప్రకారం క్లారిఫికేషన్స్ కావాలనుకుంటే స్పీకర్‌గారి పర్మిషన్ తీసుకోవాలి. Sub Rule 2 of 74 says that there shall be no debate on such statement at the time it is made but each member in whose name the item stands in the list of business may with the permission of the Speaker ask a question. మీరు దానిని రాంగ్‌గా ఇంటర్‌ప్రెట్ చేయటానికి వీలులేదు. There are rules. ఎవరైనా ఏదైనా స్టేజ్‌లో అబ్జక్ట్ చేసినప్పుడు దానిగురించి డిస్కస్ చేయాలంటే స్పీకర్‌గారి పర్మిషన్ అడగాలి. స్పీకర్‌గారు పర్మిషన్ ఇచ్చారు కాబట్టే స్టేట్‌మెంట్ ఇచ్చాము. ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తారు కాబట్టే that is not permitted on the Floor of the House.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: క్లారిఫికేషన్‌కు మీ పర్మిషన్ తీసుకోవాలి, అది మాకు తెలిసిన సత్యమే. క్లారిఫికేషన్‌కు మీ పర్మిషన్ అడుగుతున్నాము. కాని ఆయన రెయిజ్ చేసిన సబ్జక్ట్ క్వశ్చన్ అవర్‌కు సంబంధించినది. రెండవది మేము డిబేట్ చేయబోవటంలేదు. మేము సబ్‌జుడిస్ అయిన మేటర్‌ను లేవనెత్తటంలేదు. మిమ్మల్ని పర్మిషన్ ఇవ్వమని కోరుతున్నాము.

శ్రీ డి. నాగేందర్: సర్, సబ్జక్ట్ ఇంకా మొదలుకాలేదు. రూల్.74 క్రింద ఫైనాన్స్ మినిస్టర్‌గారు చెప్పారు. సబ్‌రూల్.2 చదివి చెప్పారు. There shall be no debate on such statement at the time it is made but each member in whose name the item stands in the list of business may with the permission of the Speaker ask a question. అసలు ఒక్క మెంబర్ కూడా మాట్లాడలేదు. మంత్రిగారి స్టేట్‌మెంట్ కూడా మొదలే కాలేదు, క్లారిఫికేషన్స్ మొదలుకాలేదు. We are not satisfied with the Statement made by the Hon'ble Chief Minister. చీఫ్ మినిస్టర్‌గారి ఎటెన్షన్ డ్రా చేయటానికే ఇది ఇచ్చాము. హౌస్‌లో ముఖ్యమంత్రిగారు లేరు. మేము ఎవరి ఎటెన్షన్ డ్రా చేయాలి? కాలింగ్ ఎటెన్షన్ మోషన్‌లో రూల్.74 క్రింద ఏదైతే సబ్జక్ట్ ఇచ్చామో, దాని ఉద్దేశ్యం పూర్తిగా నెరవేరదు. We are trying to draw the attention of the Chief Minister. చీఫ్ మినిస్టర్‌గారు సభలో లేరు. He has given his reply in written. దీనిపై మాకు క్లారిఫికేషన్స్ కావాలి. సబ్జక్ట్ సబ్‌జుడిస్ అయ్యేవిధంగా మాట్లాడమని చాలా కేటగారికల్‌గా మా లీడర్, డెప్యూటి లీడర్‌లు చెప్పారు. We are aware of the rules and regulations of the court. We have highest regard for the courts. కోర్టుల్లో ఉన్నటువంటి సబ్జక్ట్స్ సబ్‌జుడిస్ చేయాలనేముందు, at the same time, it does not mean అని చెబుతున్నాను. మంత్రుల క్యారక్టర్లుగాని, ఇంకెవరి క్యారెక్టర్లుగాని అసాసినేట్ చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు. As the Government always talks about ethics and transparency ... గవర్నమెంట్ ఎప్పుడూ ఎథిక్స్, ట్రాన్స్‌పరెన్సీ గురించి మాట్లాడుతుంది కాబట్టి ఎవరేమిటో ప్రజలకు తెలియాలనేదే మా ఇంటెన్షన్. మంత్రుల క్యారెక్టర్లు ఎసాసినేట్ చేయాలనేది మా ఇంటెన్షన్ కాదు.

శ్రీ పి. అశోక గజపతిరాజు: మీరు పర్మిట్ చేస్తే I am responsible to answer this and I will definitely answer this.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ముఖ్యమంత్రే కదా క్యాబినెట్‌ను ఏర్పరచేది. సమస్య తీవ్రతనుబట్టి ఆయనగారు ఉండాలి, ముఖ్యమంత్రిగారు ఉండాలని కోరుతున్నాను. కాలింగ్ ఎటెన్షన్ మోషన్‌కు క్యాబినెట్‌లో క్రిమినల్స్ లేరని రిప్లై ఇచ్చారు. అసలు డిస్కషనే వద్దంటూ రామకృష్ణుడు చేస్తున్నది పూర్తిగా వితండవాదం. రామకృష్ణుడు అంతగా ఎందుకు భయపడుతున్నట్లు? విషయాలు మాట్లాడనీయండి, మా సభ్యులను మాట్లాడనీయండి. ముఖ్యమంత్రిగారిని పిలవండి, ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పాలి. ముఖ్యమంత్రిగారు రూమ్‌లోనే ఉన్నారు కదా, పిలిపించండి. ఇంతకంటే ముఖ్యమైన సమస్య ఏముంటుంది?

శ్రీ పై. రామకృష్ణుడు:  నోటీసుకు ఆన్సర్ చెప్పటంలో వెనక్కు పోలేదు.  టెక్నికల్ పాయింట్స్ చెప్పాను.  ఆన్సర్ చెప్పటానికి మీరు పర్మిట్ చేస్తే we are happy to answer it. We know how to answer it and we are happy to rebut also. మాకేమి అటువంటి భయంగాని, అనుమానంగాని లేదు. The House has got certain traditions.  We have to follow them. అది లేదంటే, ఓ.కె. మీరు డిస్కస్ చేయండి. We will also discuss it and we will also rebut  it as we like.
ను.12.10

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ  2000 సంవత్సరం నవంబర్ నెల 26వ తేదీన జరిగింది. అంతకుముందు దాదాపు ఆరు నెలల నుండి....

(ఈ సందర్భంలో సభ్యులు తమ స్థానం వద్ద నుండి మాట్లాడాలని అధికార పక్షం పైపు నుండి అభ్యంతరాలు వ్యక్తం కాసాగాయి)

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇదేమిటి అధ్యక్షా? ఇదేదో చిల్లర వ్యవహారంలా ఉందే? సభ్యులు ముందు సీటు ఖాళీగా ఉంది కాబట్టి అక్కడి నుండి మాట్లాడుతున్నారు. దీనికి ఏమిటి అభ్యంతరం? ఆయన గత 20 రోజుల నుండి  ఎన్నో సందర్భాలలో అక్కడి నుండే మాట్లాడుతున్నారు. ఇన్నాళ్లుగా లేని అభ్యంతరం ఈ రోజున వచ్చిందా? అయినా ఆయన మాట్లాడుతుంటే మీకు ఎందుకంత భయం?

శ్రీ పై.రామకృష్ణుడుః  అధ్యక్షా, వాళ్లు  ఎప్పుడూ నైతిక విలువల గురించి మాట్లాడుతుంటారు.  సభలో ఎవరూ అభ్యంతరం చెప్పకపోతే ఒక సభ్యుడు ఎక్కడ నుంచైనా మాట్లాడవచ్చు. ఎవరైనా అభ్యంతరపెడుతూ స్పీకర్ దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఆ సభ్యుడు తన స్థానం వద్ద నుండి మాట్లాడవలసివుంటుంది.

CHAIRMAN: A Member is supposed to speak from his seat.  Dharmana Prasada Rao Garu, please go to your seat and speak.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, ఇప్పటికైనా మాట్లాడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ కాలింగ్ అటెన్షన్ మీద చర్చించాలా వద్దా అన్న విషయం మీద నిర్ణయం తీసుకోవడానికి  దాదాపు గంట సమయం పట్టింది.

CHAIRMAN: Only clarifications please.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా,  2001 వ సంవత్సరం నవంబర్, 26వ తేదీన మన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. ఈ మంత్రి వర్గ  విస్తరణ ఏవిధంగా ఉండాలన్న విషయమై  కాని, క్యాబినెట్ ఏవిధంగా ఉండాలన్న విషయం కాని, ఎవరిని తీసుకోవాలి, ఎవరిని తీసివేయాలని కాని  కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి గారిని అడగలేదు......
మంత్రివర్గ విస్తరణ స్వయంగా ముఖ్యమంత్రి గారే చెప్పారు. అవినీతిపరులను తొలగిస్తానని,  మంచి క్యాబినెట్‌ను ఏర్పాటు చేస్తానని తద్వారా రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. సహజంగానే రాష్ట్రానికి సంబంధించిన మంత్రివర్గ  విస్తరణ అంటే   ప్రజల దృష్టిని ఆకర్శిస్తుంది.  పైగా అంతకు ఆరు నెలల ముందు నుండే ఈ మంత్రివర్గ విస్తరణ గురించి ముఖ్యమంత్రి గారు  చెబుతూనే ఉన్నారు. అసమర్థులైన వారిని తొలగించి సమర్థులైన వారిని క్యాబినెట్‌లోకి తీసుకోవడం జరుగుతుందని అందరినీ ఊరిస్తూ వచ్చారు. ఈ విషయానికి  ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియాలలో  విస్తృతమైన ప్రచారం జరగడం వల్ల  రాష్ట్ర ప్రజలందరి దృష్టిని ఆకర్శించింది. ఆవిధంగా జరిగిన  మంత్రివర్గ విస్తరణ  సందర్భంలో రెండేళ్ల నుండి పని చేస్తున్న ఎనిమిది

మంది మంత్రులను తొలగించడం జరిగింది. అందులో ముగ్గురు మహిళా మంత్రులు కూడా ఉన్నారు. ఆవిధంగా ఎనిమిది మందిని తొలగించి కొత్తగా మరికొంతమందినిఇండక్ట్ చేసుకున్నారు.

(అంతరాయం)

మంత్రివర్గ విస్తరణ సందర్భంలో జరిగిన వాస్తవాలను ప్రజలు కూడా తెలుసుకోనివ్వండి. ప్రజలకు వాస్తవాలు బయటపెట్టనివ్వకుండా చేయడం సమంజసం కాదు...... తొలగించిన ఎనిమిది మంది పాత వారిలో ముగ్గురు మహిళామంత్రులు కూడా ఉన్నారు.......

CHAIRMAN: Come to the subject.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, రాష్ట్రంలో మహిళా ఓటర్లను ఆకర్శించడానికి రకరకాలైన మాయదారి పథకాలను ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం దురదృష్టవశాత్తూ మంత్రివర్గ విస్తరణ పేరుతో మంత్రివర్గంలో ఉన్న ముగ్గురు మహిళా మంత్రులను తొలగించి వేసింది.

శ్రీ కె.విద్యాధర రావుః అధ్యక్షా, What is the notice given under Rule 74? వారిచ్చిన నోటీసులోని సబ్జెక్టుకు వారు మాట్లాడుతున్న విషయానికి ఏమైనా సంబంధం ఉందా? Is it part of their notice given? What is Article 164? Without knowing anything, అసలు మంత్రి వర్గ విస్తరణకు వాళ్లు చెబుతున్న విషయానికి ఏమిటి సంబంధం? Please give a Ruling on this. Let them stick to the notice given. We have no objection. It is also violative of all the norms as quoted by the Hon'ble Minister for Legislative Affairs. But since you have given permission in your wisdom, let him stick to it. Our Constitution of the Cabinet, Council of Ministers..... ఇదంతా ముఖ్యమంత్రి గారి ఇష్టం . దీనితో వాళ్లకేమిటి సంబంధం? దీని గురించి ప్రశ్నించే వాక్కు వాళ్లకు ఎక్కడుంది? Please give a Ruling on this.

SRI G.APPALA SURYANARAYANA: It is the prerogative of the Chief Minister. Nobody can question this.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ప్రభుత్వానికి సంబంధించిన మంత్రివర్గ విస్తరణ అనే అంశం ప్రయివేట్ ప్రాపర్టీకి సంబంధించిన అంశం కాదని ఇది ప్రజలందరికీ సంబంధించిన విషయమని గౌరవ విద్యాధర రావు గారు తెలుసుకోవాలి అధ్యక్షా. ఏదైనా సబ్జెక్ట్‌పై మాట్లాడే ముందు దాని ప్రియాంబుల్ గురించి మాట్లాడవలసివుంటుంది కదా. ఆవిధంగా సబ్జెక్ట్ యొక్క ప్రియాంబుల్ కూడా మాట్లాడవద్దంటే ఎలా? ఇంతకుముందు ఎయిడ్స్‌పై జరిగిన చర్చలో అధికార పక్షం సభ్యులు సంబంధం లేని విషయాలు కూడా ఎన్ని మాట్లాడినా మీరు అనుమతించారు. ఇప్పుడు మా సభ్యుడు సబ్జెక్ట్ యొక్క ప్రియాంబుల్ కూడా మాడ్లాడనివ్వకుండా చేయడం ఎంతవరకు సమంజసం?

SRI Y.RAMAKRISHNUDU: There are two issues. The Cabinet is collectively accountable to the House and inturn, accountable to the people. We have no dispute. Cabinet formation is different from accountability by the Cabinet to the people. AIDS is a wide subject. కాబట్టి దాని గురించి సభ్యులు వివరంగా మాట్లాడడం జరిగింది. Dropping of women Ministers, induction of new Members ఇవన్నీ ముఖ్యమంత్రి గారి ఇష్టాయిష్టాలపై ఆధారపడి వుంటాయి. అంతే తప్ప వాళ్లు చెప్పినట్లు వినడానికి Who are they to tell us? దానికీ దీనికీఏమిటి సంబంధం?

CHAIRMAN: Dharmana Prasad Rao Garu, you have to speak about the induction of criminals into the Cabinet. That is your subject. Whatever you speak, it should be relevant.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: సరే అధ్యక్షా, సబ్జెక్ట్‌కు సంబంధించి నదే మాట్లాడతాను. ఈ క్యాబినెట్ విస్తరణ సందర్భంగా గత రెండళ్ల నుండి పని చేస్తున్న ఎనిమిది మంది మంత్రులలో ముగ్గరు ......

CHAIRMAN: I have already told you. Whatever you speak should not prejudice the course of the judgment in the court.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, నేను కోర్టు జడ్జ్‌మెంటు... ఆ విషయాల జోలికి పోవడం లేదు. మహిళల ఓట్లతో మహిళలకు సంబంధించిన కొత్త తొత్త పథకాల పేరు చెప్పి అధికారంలోకొచ్చిన ఈ ప్రభుత్వం ముగ్గరు మహిళా మంత్రులను తొలగించి వేసింది. ఆ స్థానంలోకి క్రిమినల్స్ అయినవారిని ఇండక్ట్ చేయడం జరిగింది.

(అంతరాయం)

CHAIRMAN: Are you asking for clarification or are you explaining something. You are losing ground.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, ఇది నేను చెప్పలేదు. ఆ పార్టీకే చెందిన ఒక ఎక్స్ ఎమ్.పి.గారు నలుగురు శాసనసభ్యులు చెప్పడం జరిగింది.

CHAIRMAN: No. It is not relevant here.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, నేను ఆ నేపధ్యం గురించి చెబుతున్నాను. రాజ్యాంగేతర శక్తులను తమకు ఊడిగం చేసేవారిని తీసుకోవడంతో పాటు క్రిమినల్స్‌ను మంత్రివర్గంలోకి తీసుకొని ఆ క్రిమినల్స్‌ను ప్రజలపైన మంత్రులుగా రుద్దడం అనేది ఏ ప్రజాస్వామ్యంలో ఉందని నేను ప్రశ్నిస్తున్నాను. అధ్యక్షా, ఒకసారి సింగ పూర్ ప్రధానమంత్రి గారు రాసిన పుస్తకాన్ని చదవాలని కోరుతున్నాను. వారు రాసిన పుస్తకంలో తన మంత్రివర్గంలో తనకు అత్యంత ప్రీతిపాత్రమైన మంత్రి అయినా సరే అవినీతికరమైన పనులు చేస్తే ఉరిశిక్ష విధించాలని చెప్పడం జరిగింది.
మ 12.20

దాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావాలని చెప్పి ఈ కాల్ అటెన్షన్ మోషన్ ఇచ్చామే తప్ప మాకు వ్యక్తుల మీద వ్యతిరేకం లేదు. మేము వ్యక్తి గత ఆరోపణలు చేయడం లేదు . వారికి ప్రజలు అనుకూలమైన తీర్పునిచ్చారు. ప్రజల ఆశయాల మేరకు మంచి పరిపాలన అందించవలసిన బాధ్యత వారి మీద వుంది. వ్యక్తి గత ఆరోపణలు చేయాలనే ఆలోచన మాకు లేదు.

గుంటూరు జిల్లా, నరసరావు పేట శాసనసభ నియోజకవర్గానికి 1999 నవంబరులో ఎన్నికలు జరిగాయి. ఆ సందర్భంలో అక్కడ ఒక బాంబు బ్లాస్ట్ జరిగింది. ఆ దుర్ఘటనలో నలుగురు వ్యక్తులు చనిపోవడం జరిగింది. అది రాష్ట్రమంతటా భయోత్పాతాన్ని సృష్టించి, పత్రికలన్నింటి దృష్టినీ ఆకర్షించింది. అనేక రాజకీయ పార్టీలన్నీ కూడా దాన్ని ప్రశ్నించాయి. దాని తర్వాత రాష్ట్ర పోలీసులు ఏదో ఇంటర్‌ఫియర్ అయి నామమాత్రపు చర్యలు తీసుకున్నారు. సినిమా పోలీసులని మనం బయట అనుకుంటుంటాం, ఆవిధంగా సినిమా పోలీసుల్లా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వున్న ఆనాటి పోలీసులు ఈ సంఘటన విషయంలో వ్యవహరించారు. ఎవరి ఇళ్లలో అయితే బాంబుల కార్మాగారం పెట్టి బాంబులు పేల్చడం వల్ల నలుగురు వ్యక్తులు చనిపోయారో,

దానికి సంబంధించిన వ్యక్తులను ప్రశ్నించలేదు, కనీసం ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయలేదు, సినిమా పోలీసుల్లా అధ్వాన్నంగా వ్యవహరించారు ఆనాటి పోలీసులు . అయితే ఆనాడు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన కాసు కృష్ణారెడ్డిగారు ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. ప్రభుత్వ తీరును, పోలీసు తీరును ప్రశ్నిస్తూ, న్యాయం చేయమని హైకోర్టును కోరితే, దర్యాప్తు చేయమని సిబిఐను ఆర్డర్ చేసింది హైకోర్టు . దాని మేరకు సిబిఐ రంగంలోకి రావడం జరిగింది. కేసు యొక్క పూర్వాపరాలను పరిశీలించిన తర్వాత సిబిఐ ఒక అభిప్రాయానికి వచ్చింది. ఈ విషయాన్ని నేను ప్రస్తావించదలిచాను. ఇదేదో ఎవరిమీదో వ్యక్తిగతంగా కామెంటు చేయాలన్నది కాదు. The C.B.I. examined a large number of witnesses, collected relevant documents and materials and submitted such samples as were required for the purpose of investigation for forensic examination on completion of investigation. The C.B.I. wrote to the Competent Authority (in this particular case, Ministry of Home Affairs, the Government of India) seeking consent to prosecute Dr.Kodela Siva Prasada Rao for offences punishable under Section 5 of the Explosives Substances Act, 1908 required under Section 7 of the Explosives Substances Act, 1908. ఈ పర్టిక్యులర్ కేసులో కాంపెటెంట్ అధారిటీ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా. దొరికినటువంటి ఇన్ఫర్మేషన్, మెటీరియల్‌ను ఆధారంగా చేసుకుని ముందుకు పోవాలని సిబిఐ నిర్ణయానికి వచ్చింది. అయితే ఈ సెక్షన్ కు సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక ఫార్మల్ పర్మిషన్ ఇవ్వవలసి వుంది. పర్మిషన్‌ను ఇవ్వమని అడిగితే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు రెజెక్ట్ చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కాన్‌సెంట్ ఇవ్వనంత మాత్రాన, ఈ కేసులో సిబిఐ అభిప్రాయపడిన వ్యక్తి నిర్దోషి అని గాని, ఆ వ్యక్తికి ఈ సంఘటనతో సంబంధం లేదని కాని మనమెవ్వరమూ చెప్పలేము. ఈసెక్షన్ – 7 లో వున్నదేమంటే No court shall proceed to the trial of any person for any offence under the Act except with the consent of the Central Government.

ఈ సెక్షన్ ప్రకారం చిన్న పర్మిషన్ కావాలి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి. అన్ని కేసుల్లో పర్మిషన్ ఫార్మల్‌గా వస్తుంది. కాని ఈ పర్టిక్యులర్ కేసులో మాత్రం రాలేదు. అప్పుడు మాకు ముఖ్యమంత్రిగారు చెప్పింది జ్ఞాపకం వచ్చింది. ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారంటే, నేను ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారీ పది మంది కేంద్ర మంత్రులను కలుస్తాను, అనేక పనుల గురించి మాట్లాడుతానని చెప్పారు.....

CHAIRMAN: That is too much. It is expunged.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ప్రభుత్వాలు పర్మనెంట్ కాదు. మీరు కొంత కాలం వుండవచ్చు, ఆ తర్వాత మరొక ప్రభుత్వం రావచ్చు. కాని ఇటువంటి సాంప్రదాయాలు మంచివి కాదు, ఇది మంచి పద్ధతి కాదు. రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం పార్టీ, కేంద్రంలో గణనీయమైన సంఖ్యలో పార్లమెంటు సభ్యులను కలిగి వుండడం వల్ల ఆ పార్టీకి కేంద్రంతో సరైన సంబంధాలున్నాయి. మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ నుంచి పర్మిషన్ రాలేదంటే స్పష్టంగా మీరు ఇవ్వవద్దనే చెప్పారు. ఇందులో ఎటువంటి దాపరికమూ లేదు. ఏ కేసులోనైనా సాధారణంగా వచ్చే పర్మిషన్ ఈ పర్టిక్యులర్ కేసులో రాలేదంటే ఏమనుకోవాలి?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర స్థాయిలో అంతరాయం)

CHAIRMAN: You are accusing the State Government and you are also accusing the Central Government. What is this? No, I cannot allow it.

శ్రీ గద్దె బాబూరావుః అధ్యక్షా, దీంట్లో నేను ఒకటి మనవి చేస్తున్నాను. ధర్మాన ప్రసాదరావుగారు 1994లో నరసన్న పేట నుంచి పోటీ చేసి కొన్ని వేల మందిని తెర్లాం తీసుకొచ్చి, దోపిడీ చేసి.. .. ..

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, నన్ను ఇంటరప్ట్ చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా, నేను ఇంటరప్ట్ కాను. ఇది రాష్ట్రప్రజానీకానికి సంబంధించిన ప్రధానమైన విషయం . వ్యక్తుల మీద ఆరోపణలకు నేను తావు ఇవ్వడం లేదు. ఈ కేసులో ... ...

CHAIRMAN: You are accusing even the Central Government. No, I cannot allow it. It is wild. You cannot speak like that.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం మీద ముఖ్యమంత్రిగారు ఒత్తిడి తీసుకరావలసిన అవసరం లేదు. దీనికి పర్మిషన్ తీసుకరండి, వెంటనే ఈ కేసును కోర్టులో పెట్టించండి, అసలు ముద్దాయికి శిక్ష పడేలా చూడండి. ఈ సంఘటన తర్వాత ముఖ్యమంత్రిగారు రాష్ట్రమంతటా తిరిగి ఏమి చెప్పారు? మీకు బాబు కావాలా? బాంబులు కావాలా? తేల్చుకోండని ప్రజలను అడిగితే, మాకు బాబు కావాలని ప్రజలు అన్నారు. కాని మీరు మాత్రం బాంబులు కావాలంటున్నారు. మీరు బాంబులు కావాలనుకుంటే, ప్రజలను తప్పుదోవ పట్టించినట్లు కాదా? అని అడుగుతున్నాను. రాష్ట్రంలో హింసాత్మక సంఘటనలను గాని, వాటిని ప్రోత్సహించే వ్యక్తులను గాని, ఫ్యాక్షనిజాన్ని గాని ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. ఎవరిని అణచివేశారు మీరు? మీ మంత్రివర్గంలో ఇటువంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులను షీల్డ్ చేయడానికి మీరు చేస్తున్న చర్యలను ప్రజలు చూస్తున్నారు, వారి తరపున దాన్ని ప్రశ్నించే హక్కు మాకుంది. దానికి జవాబు చెప్పవలసిన బాధ్యత మీమీద వుంది. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ఈ కేసుకు సంబంధించి ఛార్జ్‌షీట్‌ను ఫైల్ చేసి, సిబిఐ ప్రాసిక్యూట్ చేయడానికి పర్మిషన్ తెప్పించే బాధ్యత ప్రభుత్వానికి వుంది. ఇందులో వ్యక్తిగత ఆరోపణలకు తావు లేదు. దీనికి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి పర్మిషన్ తెప్పించి ప్రాసిక్యూషన్ చేయించండి. ఇది తీవ్రమైన నేరం, ముఖ్యమంత్రి ఎవరైనా సరే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన అవసరం వుంది. వ్యక్తులు ప్రధానం కాదు. ఇటువంటి సాంప్రదాయాలు మీప్రభుత్వం ద్వారా ప్రారంభం కాకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను.

మీ మంత్రివర్గంలో కడప జిల్లాకు చెందిన పి. రామసుబ్బారెడ్డిగారు గృహ నిర్మాణ శాఖను నిర్వహిస్తున్నారు. ఇది మరీ విచిత్రమైన కేసు. ★★ ** ముఖ్యమంత్రిగారికి ఈ విషయం గురించి పూర్తి నాలెడ్జ్ వుంది. ప్రభుత్వం అనేక కేసులను విత్‌డ్రా చేసింది. ప్రభుత్వ చర్య ఎంత దురదృష్టకరమైందో ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

CHAIRMAN : It will not go into the records. This will definitely prejudice the course of the judgment in the court. That I will not allow. It is all wild. There are so many people against whom murder cases are there.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఇన్వెస్టిగేషన్ అథారిటీ ముద్దాయిని కోర్టుముందు నిలబెడుతుంటే, ఆ ముద్దాయి మీద వున్న కేసును విత్‌డ్రా చేయడానికి ప్రభుత్వం ఒక జీ.ఓ. జారీ చేసింది. (కం)

మ. 12.30

శ్రీ డి. ప్రసాద రావు: కం .

ఇన్వెస్టిగేషన్ ఆధారంగా ఏ ముద్దాయిని కోర్టు ముందు నిలబెట్టారో, ఆ ముద్దాయిని ఆ మర్డర్ కేసు నుంచి విత్‌డ్రా చేస్తూ ప్రభుత్వం ఒక జి.వొ ఇచ్చింది. 1990లో జరిగిన మర్డర్ అది. ప్రభుత్వం తెలిసో, తెలియకో చేసింది అనుకుందాము. విత్‌డ్రాయల్‌కు జి.వొ ఇష్యూ చేసినప్పుడు . . . . .

---

** Expunged as ordered by the Chair.

( అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం )

ప్రభుత్వం చేసిన నిర్వాకం చెబుతున్నాను. విత్‌డ్రాయల్ జి.వొ ఇచ్చిన తరువాత డిస్ట్రిక్ట్ లెవెల్‌లో సెషన్స్ జడ్జి గారు ఆ రకంగా విత్‌డ్రా చేసుకోడానికి అవకాశం లేదని, ఆ కేసుకు సంబంధించి పూర్తి సాక్ష్యాధారాలు ఉన్నాయని క్లియర్‌గా చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిర్వాకాన్ని , ప్రాసిక్యూషన్ వ్యవహరించిన తీరును సెషన్స్ జడ్జిగారు ప్రశ్నించిన తీరు చూడండి. "on the face of this, serious allegations against the seventh accused i.e. Sri P. Ramasubba Reddy were levelled. The Public Prosecutor has applied his mind as a free agent and therefore no merits in this petition.... ఈ పర్టిక్యులర్ కేసులో గౌరవనీయులైన రామసుబ్బారెడ్డిగారు ముద్దాయి. జడ్జిగారు ఆ రకంగా అన్నా కానీ ప్రభుత్వం ఊరుకోలేదు. ఈ పిటిషన్ కొట్టేసి, విత్‌డ్రా చేసుకోడానికి కోర్టు అంగీకరించకపోయినా, హైకోర్టుకు పోయారు. గౌరవ రామసుబ్బారెడ్డిగారు హైకోర్టుకు వెళ్లారు. ప్రాసిక్యూషన్ వారు కూడా వెళ్లారు. మళ్లీ విత్‌డ్రాయల్ పిటిషన్ సస్టెయిన్ చెయ్యాలని అంటే, హైకోర్టు వారు అంగీకరించలేదు. అప్‌హోల్డ్ చేసి, ఆయనను ఎక్యూజ్డ్‌గా ట్రీట్ చేసి, ప్రాసిక్యూట్ చెయ్యాలని చెప్పింది. అక్కడితోనయినా ఆగారా? లేదు. మళ్లీ సుప్రీంకోర్టుకు పోయారు. అక్కడ కూడా చెప్పారు. సెషన్స్ జడ్జి చెప్పిన తీర్పు ప్రకారమే ప్రాసిక్యూట్ చెయ్యాలని చెప్పింది. ముఖ్యమంత్రిగారు వారిని క్యాబినెట్ లోకి తీసుకున్నారు. యాక్సిడెంటల్‌గా, తెలిసో, తెలియకో తప్పు చేస్తే అది వేరు. స్పష్టంగా క్యాబినెట్ ఫార్మ్ చేసినప్పుడు, ఈ ఇద్దరి గురించి ముఖ్యమంత్రిగారికి తెలుసు. వారి మీద గల ఆ కేసులను గురించి వారికి తెలుసు. అనేక సందర్భాలలో వారు హామీలు కూడా ఇచ్చారు. అయినా వారిని క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. ఇది ధర్మమా? ఆ ఇద్దరు వ్యక్తులూ లేకపోతే ఈ ప్రభుత్వం నడవదా? ఈ వ్యక్తులను క్యాబినెట్‌లో పెట్టుకుని ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? వారి పార్టీ సభ్యులు అంటున్నారు. మాజీ సభ్యులు అంటున్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు అంటున్నారు. క్యాబినెట్ విస్తరణ నిజాయితీగా చేశారా? రాజ్యాంగేతర శక్తులు ఉన్నాయని అన్నారు. మాయదారి పథకాలెన్నో పెట్టి, మహిళలందరికీ మేలు చేస్తామని చెప్పి ... .. ...

( అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః ఏం మాట్లాడుతున్నారండీ ఆయన?

శ్రీ ధర్మాన ప్రసాద రావుః క్యాబినెట్ ఫార్మేషన్ తరువాత ఒక మంత్రిగారు ఒక మాట చెప్పారు. గౌరవనీయురాలయిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా అంతకు ముందు నిర్వహించిన అరుణగారు ప్రెస్ స్టేట్‌మెంట్‌లో చెప్పారు. విలేఖరి ఒక మాట అడిగితే చెప్పారు. "Tell me at least one politician in the world who is not corrupt. Let any Minister in the Cabinet say wholeheartedly that they are not corrupt"

CHAIRMAN: Why do you talk about all those things here? Please don't go into the history.

శ్రీ దర్మాన ప్రసాద రావుః ఆ సోదరీమణిని అభినందిస్తున్నాను. రెండు సంవత్సరాలు క్యాబినెట్‌లో ఉన్నారు. తరువాత చెప్పారు. ఒక మంచి విషయం చెప్పారు. ఈ క్యాబినెట్ మంత్రులతో రెండు సంవత్సరాలు పని చేసిన సోదరీమణి ఆ రకంగా అడిగితే, అంత ధైర్యంగా ఒక విషయం చెబితే, మిగతా వారు హోల్ హార్టెడ్‌గా చెప్పగలరా? పబ్లిక్‌గా వారు ఒక మాట చెప్పగలిగారు అంటే, చాలా మంచి విషయం చెప్పగలిగారు అంటే ఏ దిశలో ఈ ప్రభుత్వం ప్రయాణిస్తోంది? ఆమె అంత ధైర్యంగా చెప్పగలిగారు. చేతులెత్తి దణ్ణం పెడుతున్నాను. అభినందిస్తున్నాను.

ఛైర్మన్ః ప్లీజ్ కంక్లూడ్ చెయ్యండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః నో, నో, వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ దర్మాన ప్రసాద రావుః ముఖ్యమంత్రిగారు అంటూ ఉంటారు. కొన్ని సందర్భాలలో 6 మాసాలు టైం ఇచ్చారు. హెచ్చరించారు. రకరకాలుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ఉపన్యాసాలు ఇచ్చారు. క్రిమినల్ యాక్టివిటీస్ ఉండరాదని అన్నారు. మేము చాలా సంతోషించాము. క్రియాశీల పదవులలో గల వ్యక్తులు చేసే పనులలో చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని, వారిని ప్రజలు అనుకరించే అవకాశం ఉందని చెప్పారు. చాలా సంతోషించాము. కానీ ...

ఛైర్మన్ః నో, నో, వైల్డ్ ఎలిగేషన్ చెయ్యకూడదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ దర్మాన ప్రసాద రావుః రాష్ట్ర క్యాబినెట్‌లో, బాంబుల కర్మాగారం పెట్టి, అనేక మంది ప్రాణాలు పోవడానికి ప్రయత్నం చేసిన ఒక గౌరవ సభ్యుడిని, అదే విధంగా కోర్టు ముందు ముద్దాయిగా నిలబడిన ఒక వ్యక్తిని చేర్చుకోవడం, రాష్ట్రంలో హత్యలను ప్రోత్సహించిన, హత్యలు చేసిన వ్యక్తిని క్యాబినెట్‌లోకి తీసుకోవడం వల్ల ప్రజలకు ఏ సందేశం ఇస్తున్నారు? మీరు చెప్పే మాటల వెనుక ఉన్న చేతలేమిటి? ఒక విషయం స్పష్టంగా అడుగుతున్నాను. శివ ప్రసాద రావు గారినీ, రామసుబ్బారెడ్డిగారినీ కించపరచడం కాదు. నేను ముఖ్యమంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. క్యాబినెట్‌లోకి వ్యక్తులను తీసుకోవడం వారి హక్కు, బాధ్యత, ఆ స్వేచ్ఛ వారికి ఉంటుంది. అటువంటి వ్యక్తులను చేర్చు కోవడం వల్ల ముఖ్యమంత్రిగారిని ముద్దాయిగా ట్రీట్ చేస్తున్నాము. ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

( ఈ దశలో మైక్ కట్ కావడం జరిగింది.)

(అధికార పక్ష సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరాలు)

( కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు గౌ.సభ్యులు మైక్ ఇవ్వాలంటూ అడగసాగారు.)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, ప్రసాదరావుగారికి మైక్ కట్ అయింది. మైక్ ఇవ్వండి.

( తెలుగు దేశం పార్టీకి చెందిన శ్రీ ఎన్. స్వామిదాసు, డా. డి. శివరాం వారి స్థానాల నుండి ముందుకు వచ్చి శ్రీ డి. ప్రసాద రావు వాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరం తెలుపసాగారు.)

డా. డి. శివరాం ః అధ్యక్షా, మీరెందుకు ఎలవ్ చేస్తున్నారు? ఎవరు ఏమిటో తెలుసు. ఇంత కంటే అన్యాయం లేదు.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణః మాకు తెలుసు, ఎవరు ఎటువంటి వారో. ఏం మాట్లాడుతున్నారు.?

CHAIRMAN; Nothing will go on record.

( ఇంటరప్షన్స్)

శ్రీ జక్కంపూడి రాంమోహన రావుః అధ్యక్షా, ఆయనకు మైక్ ఇవ్వండి. పూర్తి చెయ్యనివ్వండి.

ఛైర్మన్ః ఆయన మొదలు పెట్టి అరగంట అయింది మహాభారతం. ఏమిటండీ ఇది? ప్లీజ్ టేక్ యువర్ సీట్.
ను 12.40

(అంతరాయం)

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి ప్రసాద రావు గారు అపాలజీ చెప్పాలంటూ నినాదాలు)

చైర్మన్:– శివరామ్ గారు ప్లీజ్ గోటు యువర్ సీట్. ప్లీజ్ కూర్చోండి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి:– వారు అపాలజీ చెప్పాలండి.

చైర్మన్:– మినిస్టర్ గారు మాట్లాడుతున్నారు. కూర్చోండి.

శ్రీ పై. రామకృష్ణుడు:– అధ్యక్షా, నేను మొదటిలోనే సరే రూలింగ్ ఇవ్వమని అడిగాము. ఆ రూలింగ్ డిస్కస్ చేయడానికి తమరు అనుమతినిచ్చారు. మాకు అభ్యంతరం లేదు. ఏ సబ్జెక్టు మీద డిస్కస్ చేసినా కొంత డీసెన్సీ ఉండాలి. గౌరవ సభ్యులు ఎవరిని ఏ విధంగా ఉద్దేశించి మాట్లాడుతున్నామో దానిని మనం కూడా డీసెంట్‌గా మాట్లాడితే ఆ మెసేజ్ బయటకు కూడా డీసెంట్‌గా వెళుతుంది. ఒక లీడర్‌ని పట్టుకుని ఆ విధంగా మాట్లాడడం బహుశా వారి కల్చర్, వారి ట్రెడిషన్, వారి సంస్కృతి అనుకుంటే దానిని ఎవరూ ఏమీ చేయలేరు. Indecency leads to indecency and decency leads to decency. Let him behave in a cultured way, otherwise, it does not look nice. మనం డిస్కస్ చేద్దాము. ఏ ఇష్యూ కావాలంటే ఆ ఇష్యూ డిస్కస్ చేయండి. మాకు అభ్యంతరం లేదు. కానీ డిస్కస్ చేసేటప్పుడు మాత్రం ఇన్‌డీసెంట్‌గా బిహేవ్ చేయవద్దు అని గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:– అధ్యక్షా, ఫైనల్లీ మా డిమాండ్ ––––

(నో, నో – వారు అపాలజీ చెప్పాలి అంటూ తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

(అంతరాయం)

చైర్మన్:– ప్రసాదరావు గారు కూర్చోండి. You have to withdraw what you have said. Otherwise, I cannot allow you to speak.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:– డీసెన్సీ గురించి వారి పార్టీ సభ్యుల దగ్గరకు వెళ్లి మేము నేర్చుకోనక్కర్లేదు. ఈ 74 కు సంబంధించి రెండు విషయాలు అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, నేను గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు ఈ సబ్జెక్టు చూస్తే చాలా బాధాకరం. ఇది కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదు. మీరు మాట్లాడిన రికార్డులు బయట చూస్తే ఎన్ని బండబూతులు మా నోటి నుంచి ఉచ్ఛరించలేని మాటలు మాట్లాడుతున్నారు. ఆ విధంగా ఎన్నికలలో కాని, తరువాత కాని, ఇప్పుడు నోరు తెరిచినా అదే

మాదిరిగా మాట్లాడుతున్నారు. ఈ రోజు మీరు ఇలాంటివి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది తప్ప రెండవది లేదు. ఇక్కడ ఇది చూస్తే ఈ క్వశ్చన్ వేసిన వారు ధర్మాన ప్రసాదరావు, కన్నా లక్ష్మీనారాయణ, జక్కంపూడి రామ్‌మోహనరావు, వరదరాజులు రెడ్డి. ఎక్కడికయ్యా మీరు పోతున్నారు? మీరు ఈ రోజు క్రిమినలైజేషన్ గురించి మాట్లాడుతూ ఉంటే ఏదైనా ఉండాలి. మీ బెంచెస్‌లో సగం మంది ఎమ్ఎల్ఏలకు కూడా అనర్హులు. అలాంటి వారు మాట్లాడుతున్నారు. మీ నాయకత్వం కాని మీరు కాని ఇలాంటివి మాట్లాడడానికి అర్హత లేదు. నేను ఒక్కటే మిమ్ములను రిక్వెస్టు చేస్తున్నాను. వారి ఉద్దేశం ఈ అసెంబ్లీలో చర్చ జరగకుండా – ఎందుకంటే చర్చ జరిగితే మేము చేసిన మంచి పనులు బయటకు వస్తాయనే ఉద్దేశ్యంతో ఒక్క డిమాండ్ కూడా చర్చించకుండా కావాలని ఏదో ఒక సబ్జెక్టు తీసుకోవడం ఆ రోజు గడిపేయడం, అవసరం అయితే వాకౌట్ చేయడం, లేకపోతే సస్పెండ్ అయ్యి బయటకు పోవడం తప్ప, మీకు సబ్జెక్టు లేదు. ప్రజా సమస్యల మీద లేదు. మీరు ఓపిక పట్టండి. ప్రజలు చూస్తున్నారు. మీరు వాడే భాష. దీని వల్ల మాకు నష్టం లేదు. మేము మనుషులం కాబట్టి హ్యూమిలియేషన్ ఉంటుంది. ఆ హ్యూమిలియేషన్ లేకుండా భగవంతుడు మాకు ఆ శక్తిని ప్రసాదించమని మరొకసారి కోరుకుంటూ , ఎవరూ కూడా ఫీల్ కావద్దని తెలుగు దేశం పార్టీ వారిని అభ్యర్థిస్తూ, ఏ భాష అయినా ఫర్వాలేదు. మీరు ఎక్స్‌పంజ్ చేస్తే చేయండి. మీరు కంట్రోలు చేస్తే చేయండి. మీరు కూడా చేయలేరని తెలుసు. ఎందుకంటే అన్నిటికీ దిగజారిపోతే ప్రపంచంలో ఏ శక్తీ అడ్డుకోలేదు. ఆ పరిస్థితిలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఉంది. ఇంకా ఎక్కువగా వారు మాట్లాడతారు. ఈ రోజు మాట్లాడుతుంటే మీరు ఓపికగా ఉండాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నా పేరు తీశారు. నాకు ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

చైర్మన్:- ప్రసాద రావు గారు ప్లీజ్ క్లోజ్ ఇట్.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్ పార్టీ గురించి చెప్పారు.

CHAIRMAN: You have to seek only clarification.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధ్యక్షా, ఇటీవల ఎన్నికలు వచ్చాయి. నాలుగు రాష్ట్రాలలో ఎన్నికలు జరిగాయి. దేశంలో ప్రజలకు అర్థం అయింది. ఎవరు ఏమిటి అన్నది అన్ని రాష్ట్రాల ప్రజలకు స్పష్టంగా అర్థం అయింది. మా కాంగ్రెస్ పార్టీ గురించి దయచేసి ఇలాంటి మాటలు మాట్లాడవద్దని కోరుతున్నాను. ఈ రూల్ 74 కి సంబంధించి స్పష్టంగా కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాము. ఏదైతే డబుల్ మర్డర్ కేసులో మీరు ప్రాసిక్యూషన్ విత్‌డ్రా చేయడానికి జీఓను తీసి అటు సెషన్ కోర్టులో, హైకోర్టులో, సుప్రీం కోర్టులో మందలించబడి చివరకు ముద్దాయిగా ఉన్న గౌరవ సభ్యులు రామసుబ్బారెడ్డిని, అలాగే రాష్ట్రం అంతా సెన్సేషనల్ గా బాంబుల కర్మాగారం పేలి నలుగురు మరణించిన దాని పైన సిబిఐతో స్పష్టంగా సాక్ష్యాధారాలు ఉన్నాయని చెప్పి హోమ్ అఫైర్స్‌కు పర్మిషన్ కోసం కన్సెంట్ కోసం అడిగితే అది ఇవ్వలేదనే నెపంతో క్లీన్ చిట్ అని ప్రజలను మభ్యపెట్టి మంత్రి వర్గంలో ఎవరినైతే పెట్టుకున్నారో వారిని దయచేసి ఇమీడియట్‌గా క్యాబినెట్ నుంచి తొలగించాలి. మీరు ఈ చర్య తెలిసి చేశారు. స్పష్టంగా నాలెడ్జి ఉంది కనుక ప్రభుత్వం విత్‌డ్రా చేసిన జీఓ మీరు తీశారు కనుక, శివప్రసాదరావు గారిని రక్షించే విషయంలో విఫలయత్నం చేశారు కాబట్టి దయచేసి మీరు ప్రజలకు క్షమాపణ చెప్పండి. ఇలాంటి చర్యల వల్ల రాష్ట్ర ప్రజలకు మంచి సంకేతాలు వెళ్లవు. మీరు చాలా సందర్భాలలో మేము మాట్లాడుతున్నప్పుడు సంకేతాలు, సంకేతాలు అంటారు. ఇప్పుడు వెళుతున్న సంకేతాలు ఏమిటి? కొంతమంది మంత్రులు వాపోయారు. మమ్ములను క్యాబినెట్ నుంచి ఎందుకు తీసి వేశారు అని.

గౌరవ సభ్యులు పెద్దిరెడ్డి గారు అన్నారు. నన్ను ఎందుకు తీసి వేశారో నాకు అర్థం కావడం లేదు అని వారన్నారు. పెద్దిరెడ్డి గారికి ఇప్పటికి అర్థం అయి ఉంటుంది. ఎవరు బాంబులు పేలిస్తే, ఎవరు మర్డర్స్ చేస్తే వారు క్యాబినెట్‌లో ఉంటారని ముఖ్యమంత్రి గారు సంకేతం ఇచ్చారు.

చైర్మన్:- ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- మైకు కట్ చేస్తే ఎలా? మా డిమాండ్ అయినా కంప్లీట్‌గా చెప్పనివ్వకపోతే ఎలా?

CHAIRMAN: You have made your point very clear already.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- దయచేసి ఈ రెండు విషయాల మీద ముఖ్యమంత్రి గారు స్పందించాలి. శివప్రసాదరావు గారు క్లీన్‌చిట్ అని ప్రభుత్వం భావిస్తున్నదా? భావిస్తే సిబిఐ ఏమి చెప్పింది? సిబిఐలో ఎందుకు పర్మిషన్ ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి వారు, ఇక్కడ ఉన్న మీరు ఒకటే. ★★ ఇద్దరూ కలసి ఈ రాష్ట్రాన్ని ఆ విధంగా దివాళా తీస్తున్నారు. అది మంచి పద్ధతి కాదు. ఈ విషయం స్పష్టంగా చెప్పాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ జరిగిన తప్పిదాన్ని గురించి చెప్పాలని కోరుతున్నాను. ప్రజలకు ఏమి చెబుతారు? వారి ఇద్దరినీ తొలగిస్తామని స్పష్టంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా,

చైర్మన్:- ప్లీజ్ కూర్చోండి. లక్ష్మీనారాయణ గారు కూర్చోండి.

మ.12.50

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. సభ్యులు మాట్లాడేటప్పుడు తమరు యియర్ ఫోన్స్ పెట్టుకొని వినండి, వారు ఏమి మాట్లాడుతున్నారో వినపడుతుంది. ఈ ప్రపంచంలో ఎన్ని తప్పులు చేయాలో అన్ని తప్పులు కాంగ్రెస్ పార్టీ చేసి, ఈరోజు అనవసరంగా మా మీద నిందవేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారిలాగా ఎక్కడో ★★ మభ్యపెట్టే పరిస్థితి మాకు లేదు.

// కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ //

CHAIRMAN: Please leave it.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: వారికి మాట్లాడే నైతిక హక్కు లేదు. ఏమి మాట్లాడుతున్నారు?

// కాంగ్రెస్ సభ్యులు తమ శ్రీ డి. నాగేందర్, శ్రీ జక్కంపూడి రామమోహనరావు తదితరులు తమ సీట్లను వదలి పోడియం ముందుకు వెళ్లి బిజెపి సభ్యులు క్షమాపణ చెప్పాలంటూ స్పీకర్‌తో వాదనకు దిగారు //

చైర్మన్: దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్: ఆయన క్షమాపణ చెప్పేవరకు వదలము.

చైర్మన్: ప్లీజ్, కూర్చోండి. రికార్డ్స్ చూసి ఎక్స్‌పంజ్ చేద్దాము. I will expunge from the record. Don't worry.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, రూల్స్ బుక్‌లో క్లియర్‌గా వుంది. పార్టీలకు సంబంధించిన నాయకులను, ఈ సభలో లేనివారిని గురించి ఒక్క డెరిగేటరీ మాట మాట్లాడినా, అది చాలా తప్పు. గౌరవసభ్యులు యింద్రసేనారెడ్డిగారు, విషయాలు అన్నీ తెలిసి కూడా , సోనియా గాంధీ గారిని గురించి మాట్లాడుతూ, సోనియా గాంధీ గారిని గురించి రిఫర్ చేస్తూ,'' మాకు నాయకత్వం లేక ★★ ఇక్కడ నాయకురాలిగా పెట్టుకొని'' అనే మాటలు మాట్లాడడంవ అనేది చాలా తప్పు. అధ్యక్షా,

// బిజెపి సభ్యుల నుండి, టిడిపి సభ్యుల నుండి యింటరప్షన్స్ //

ఈనాడు భారతదేశం, భారతదేశంలోని మహిళాలోకం గర్వపడే విధంగా సోనియాగాంధీ గారు వ్యవహరిస్తున్నారు అధ్యక్షా.

// తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి '' ఆహో, ఓహో '' అంటూ కేకలు //

అధ్యక్షా, సోనియాగాంధీ గారు కాంగ్రెస్ అధ్యక్షురాలుగా అయిన తరువాత, లోక్‌సభలో నాయకురాలు అయిన తరువాత, ఈనాడు 15 రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది అధ్యక్షా.

// కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి చప్పట్లు //

ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడిన మాటలు, ఇవి కేవలం ఫ్రస్టేషన్‌తో మాట్లాడినవి తప్ప మరొకటి కాదు.

CHAIRMAN: Derogatory remarks against the Leader of the Congress Party are expunged.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా,

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఆయన పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద మాట్లాడుతున్నారా?

CHAIRMAN: He is on point of order. What can I do?

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, I humbly appeal through the Chair. గౌరవసభ్యులు ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడుతూ రెండు అంశాలు ప్రస్థావించారు. He has said, '' బిజెపి శవాల మీద డబ్బు వసూలు చేసుకుంటుంది. కలెక్ట్ చేసుకుంటుంది. శవపంచాయతీ '' అనే మాటలు అన్నారు. ఇది వాస్తవం కాదు అధ్యక్షా. .★★

CHAIRMAN: Is it relevant?

శ్రీ కె. విద్యాధరరావు: ధర్మాన ప్రసాదరావుగారు చెప్పింది★★

// కాంగ్రెస్, బిజెపి, టిడిపి సభ్యుల నుండి యింటరప్షన్స్ //

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మంత్రిగా వుండి అనవసరంగా విషయాన్ని డైవర్ట్ చేసే కార్యక్రమం చేయడం తప్పు. మీ దృష్టికి, సభ దృష్టికి జనవరి 9, 1990లో రామచంద్రారెడ్డిగారు స్పీకర్‌గా వుండగా అన్న మాట ఒకటి గుర్తు చేస్తున్నాను. అప్పుడు యన్. టి. రామారావు గారు లీడర్ ఆఫ్ ది అపోజిషన్. కాంగ్రెస్ పార్టీ సభ్యులు అధికార పక్షంలో వుండి ఇంటరప్షన్స్ చేస్తూ వుంటే స్పీకర్ అంటారు ''When the Leader of Opposition is on his legs, there should not be any interruptions. Please co-operate with the Chair"

// ఇంటరప్షన్స్ //

అధ్యక్షా, ఎవరి సంస్కృతి ఎట్లా వుందో జనం చూస్తున్నారు. మేము ఎంత మర్యాదగా, ఎంత ఒంగి, ఎంత మెల్లిగా మాట్లాడుతున్నాము? వారు ఎలా మాట్లాడుతున్నారో జనాలు చూస్తున్నారు అధ్యక్షా.

// అధికార పార్టీ సభ్యుల నుండి, బిజెపి సభ్యుల నుండి యింటరప్షన్స్ //

సోనియా గాంధీ గారిని గురించి మరలా విద్యాధర రావుగారు మాట్లాడారు. అధ్యక్షా, వారు మాట్లాడిన దానిలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమయినా వుందా?

CHAIRMAN: I will expunge from the record.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: ఆయన మాట్లాడింది పాయింట్ ఆఫ్ ఆర్డర్ కాదు.

CHAIRMAN: Derogatory remarks are expunged.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఎక్స్‌పంజ్ చేయడం గురించి కాదు. ఇంద్రసేనారెడ్డిగారికి సభా సాంప్రదాయం పట్ల గౌరవం వుంటే వారంతట వారుగా తాను అన్న మాటలకు అపాలజీచెప్పాలి, క్షమాపణ చెప్పాలి. సభలో లేనటువంటి ఒక పార్టీ నాయకురాలిని గురించి యిలా మాట్లాడడం పూర్తిగా తప్పు. దేశం అంతా చూస్తోంది. కాంగ్రెస్ పార్టీ వారికి వున్న రాష్ట్రాలను ఒకటి ఒకటిగా కబళించి తీసుకొని పోతూ వుంటే, చేత కాని నిస్సహాయ పరిస్థితిలో, ఫ్రస్ట్రేషన్‌తో వారు ఈ విధమైన మాటలు మాట్లాడుతున్నారు. మరీ ముఖ్యంగా ఒక మహిళను గురించి ఆరకంగా మాట్లాడడం మరీ తప్పు అధ్యక్షా.

// ఇంటరప్షన్స్ //

ఆమె లోక్ సభలో లీడర్ ఆఫ్ ది అపోజిషన్. ఆమెను గురించి హౌస్‌లో ఈ రకంగా మాట్లాడడం చాలా తప్పు.

చైర్మన్: ఎవ్వెరిబడీ నోస్. Derogatory remarks are expunged.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: చేయరాని నేరం . ఇదే సభలో వారు క్షమాపణ చెప్పవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా,

శ్రీ డి. నాగేందర్: ముందుగా వారు అపాలజీ చెప్పాలి.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడుతూ★★ వాస్తవాలు తెలిసి కూడా '' గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలుతడుముకున్నట్లుగా '' ఎందుకు చేస్తారు?

CHAIRMAN: It is very unfortunate. Derogatory remarks are expunged.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అనవసరంగా చెప్పని దానికి చెప్పినట్లుగా వారు మాట్లాడినందుకు వారు ముందు క్షమాపణ చెప్పాలి. అనవసరంగా నేను అనని పదాలు, పేర్లు నేను అన్నట్లుగా వారు అన్నందుకు వారు ముందుగా క్షమాపణ చెప్పాలి. మైక్ వుందని, టీవీలో వస్తుందని చెప్పి యిష్టం వచ్చినట్లు మాట్లాడడం కాంగ్రెస్ వారి సంస్కృతి.

చైర్మన్: మీరు కూడా అలాగే మాట్లాడుతున్నారు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: ఇది సరి అయినది కాదు. నేను చెప్పింది ఒకటే. ఈ దేశంలో వున్న సొమ్ము బోఫోర్స్ రూపంలో ఇటలీ వారికి అమ్ముకుంటూ ఏవిధంగా చేసిందీ తెలుసు అని చెప్పాము. వాస్తవాలు మాట్లాడాము.

చైర్మన్: ప్లీజ్, కంక్లూడ్.

మ.1.00

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, వారు చెప్పింది వారు ముందు విత్‌డ్రా చేసుకోవాలి.అనవసరంగా వారు మాట్లాడుతున్నారు. వారిని విత్‌డ్రా చేసుకోమని చెప్పండి.

CHAIRMAN: Let us not waste time of the House. Whatever said against any Political Party and any Political Leader are expunged from the record.

(శ్రీ డి. నాగేందర్ మొదలైన వారు పోడియం ముందు కూర్చున్నారు )

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా యిచ్చిన రిపోర్టులో వున్నది మాట్లాడుతున్నాము తప్ప మరొకటి మాట్లాడలేదు అధ్యక్షా. శవపేటికలకు సంబంధించి చాలా అవినీతి చోటు చేసుకున్నది అని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ యిచ్చిన రిపోర్టును గురించి మాట్లాడారు తప్ప, మరొకటి కాదు అధ్యక్షా.

CHAIRMAN: That is not the subject. Why do you repeat it?

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: ఇప్పటికీ బోఫోర్స్ గురించి మాట్లాడుతున్నారు వీరు.

ఛైర్మన్: నాట్ రిలవెంట్. It will not go into record.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: బోఫోర్స్ పేరుతో అధికారంలోకి వచ్చి, వీరు కొన్ని సంవత్సరాల తరువాత బోఫోర్స్ గురించి మాట్లాడడం ఏమీ బాగా లేదు.

// ఇంటరప్షన్స్ //

ఛైర్మన్ : రెవిన్యూ మినిష్టర్ గారూ, మాట్లాడండి.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: రైల్వేస్ గురించి, రైల్ ఇంజన్లను గురించి, విమానాలను గురించి కూడా మాట్లాడడానికి టైమ్ యివ్వండి, మాట్లాడదాము.

( డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి గారి మైక్ కట్ అయింది . )

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, మొత్తం హౌస్ అంతా అప్రస్తుత ప్రసంగాలమయం అయింది. అసలు యిస్యూ ఏమిటి?

// కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ //

ప్రతి వారు యిస్యూ నుండి డీవియేట్ అయినారు అధ్యక్షా. Everybody has deviated. I am willing to give answer.

CHAIRMAN: Yes. You give answer.

SRI P. ASHOK GAJAPATHI RAJU: There were allegations made by the Members against two of our Ministers. Under Rule 284 they should be permitted to give their explanation.

శ్రీ డి. నాగేందర్: వారు అపాలజీ చెప్పిన తరువాత, మంత్రిగారిని జవాబు చెప్పమనండి.

CHAIRMAN: Your Party has also made similar allegations.

( ముందుగా వారు అపాలజీ చెప్పాలి అంటూ కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ పోడియం ముందుకు వెళ్లి పట్టుపట్టసాగారు )

## ప్రకటన

CHAIRMAN: I am to announce to the House that working lunch has been arranged for Members at 1.00 PM today ie., on 18th March, 2002 in the innter Lobby of Assembly Buildings. Press is also invited.

## ప్రభుత్వ దృష్టికి తెచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

(కొనసాగింపు)

// ఇంటరప్షన్స్ //

ఛైర్మన్: డెరగేటరీ రిమార్క్స్‌ను రికార్డులనుండి తొలిగిస్తున్నాను.

// ఇంటరప్షన్స్ //

అవన్నీ రికార్డుల నుండి తీసివేశాను.

// ఇంటరప్షన్స్ //

మీరు కూడా అపాలజీ చెబుతారా? మీరు కూడా మాట్లాడారు కదా. ఇలా అయితే చాలా మంది చెప్పవలసి వుంటుంది క్షమాపణ.

// ఇంటరప్షన్స్ //

నో , నో, అది కరెక్టు కాదు. అందరూ ఈక్వల్‌గా అనుకున్నారు. ప్లీజ్, టేక్ యువర్ సీట్స్.

(At this juncture the Members of Congress Party raised slogans saying 'We demand apology'.)

శ్రీ వనమా వెంకటేశ్వరరావు(కాకినాడ): కాంగ్రెస్ అధ్యక్షురాలిని గురించి ఆ రకంగా మాట్లాడడం ధర్మం కాదు. అపాలజీ చెప్పమనండి.

ఛైర్మన్: మీరు చేసింది కూడా పొరబాటే.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు: కాగ్ రిపోర్ట్‌లో వున్నదే మేము చెప్పాము. అందులో తప్పు ఏమి వుంది?

చైర్మన్: ఇంతకూ మీకు ఏమి కావాలి?

( బిజెపి సభ్యులు క్షమాపణ చెప్పాలి అని కాంగ్రెస్ సభ్యులు పట్టుపట్టారు.)

శ్రీ డి. నాగేందర్: ఆయన అపాలజీ చెప్పేవరకు హౌస్ నడవనీయము.

చైర్మన్: ప్లీజ్, అందరూ కూర్చోండి. డి. శ్రీనివాస్ గారూ, మాట్లాడండి.

శ్రీ డి . శ్రీనివాస్: అధ్యక్షా, చాలా దురదృష్టకరం . ఒక అంశం పైన డిస్కషన్ జరిగినప్పుడు డైరెక్ట్‌గా యిస్యూకు రిలవెంట్‌గా వున్నా, లేకపోయినా ఎగ్జాంపుల్ రూపకంగా ఈ హౌస్‌లో చాలా విషయాలు మనం చర్చిస్తూ వుంటాము. అదే విధంగా మాట్లాడుతూ ధర్మాన ప్రసాదరావు గారు ఒక యిస్యూ రిఫర్ చేశారు అధ్యక్షా. అంతమాత్రాన మానాయకురాలిని గురించి అప్రస్తుతమైన మాటలు మాట్లాడడం న్యాయం కాదు.

//ఇంటరప్షన్స్ //

నన్ను మాట్లాడనీయండి. నాకు చైర్ పర్మిషన్ యిచ్చింది. అధ్యక్షా, దాన్ని మీరు ఎక్స్‌పంజ్ చేశారు. వారు అపాలజీ చెప్పడానికి సిద్ధంగా లేరు. అపాలజీ చెప్పనప్పుడు నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. మేము గర్వంగా చెప్పుకుంటున్నాము. ఈరోజు రాజీవ్‌గాంధీ గారి వైఫ్ సోనియాగాంధీ గారి నాయకత్వంలో ఈ దేశంలో పదహారు రాష్ట్రాలు గెలిచాము. ఈ దేశానికి ఆమెను ప్రధానమంత్రిని చేసి తీరతాము. అంతేకాకుండా, మరొక విషయం మనవి చేస్తున్నాను. ★★ They have no moral right to talk about either Sonia Gandhi or her leadership or Congress Party.

నన్ను మాట్లాడనీయండి. నాకు చైర్ పర్మిషన్ యిచ్చింది. అధ్యక్షా, దాన్ని మీరు ఎక్స్‌పంజ్ చేశారు. వారు అపాలజీ చెప్పడానికి సిద్ధంగా లేరు. అపాలజీ చెప్పనప్పుడు నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. మేము గర్వంగా చెప్పుకుంటున్నాము. ఈరోజు రాజీవ్‌గాంధీ గారి వైఫ్ సోనియాగాంధీ గారి నాయకత్వంలో ఈ దేశంలో పదహారు రాష్ట్రాలు గెలిచాము. ఈ దేశానికి ఆమెను ప్రధానమంత్రిని చేసి తీరతాము. అంతేకాకుండా, మరొక విషయం మనవి చేస్తున్నాను. ★★ They have no moral right to talk about either Sonia Gandhi or her leadership or Congress Party.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:★★ వారు ఎవరిని అయినా చేయవచ్చు. కానీ మమ్ములను ఈ రకంగా అనవలసిన అవసరం లేదు. వారు ఎన్నో కుంభకోణాలు, లంబకోణాలు చేశారు.

చైర్మన్: సబ్జెక్ట్ క్లోజ్ చేయండి. మీరు మాట్లాడారని వారు, వారు మాట్లాడారని మీరు మాట్లాడుతూ పోతే ఎలా? దయచేసి కూర్చోండి.

మ.1.10

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మీ ద్వారా సభకు అప్పీల్ చేస్తున్నాను. రాష్ట్ర ప్రజానీకమంతా వాచ్ చేస్తున్నారు. సభా సమయం వృధా కాకూడదనే ఉద్దేశ్యంతో వాళ్లు ఎన్ని తిట్టినా ఓపికగా ఉండమని మా వాళ్లకు చెప్పాను. మీరే చూస్తున్నారు, ప్రతి రెండు నిమిషాలకు ఒకసారి వాళ్లు పోడియం దగ్గరకు వచ్చేస్తున్నారు ......

శ్రీ డి . నాగేందర్ :– మా నాయకురాల్ని అంటే మేము ఊరుకుంటామా? అపాలజీ చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– అధ్యక్షా, పోడియం దగ్గరకు వచ్చినంత మాత్రాన పెద్ద హీరోలు అయిపోము. ప్రజలు వాచ్ చేస్తున్నారు. మీరు గతంలో కూడ ఈ విధంగా వచ్చే జీరోస్ అయ్యారు. ఎప్పుడూ హీరోస్ కాలేరు. అది మీరు గుర్తుపెట్టుకోవాలి. ఇప్పుడే చూశాం అయిదు నిమిషాలకు ఒకసారి పోడియం దగ్గరకు వచ్చారు. ఇది సభ్యతా అని అడుగుతున్నాను. ఇది మంచిది కాదు. .....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు ఎవరూ పోడియం దగ్గరకు రావడం లేదు. అది గుర్తుపెట్టుకోవాలి. అధ్యక్షా, మనకు ఇంకా తొమ్మిది, పది రోజులు మాత్రమే ఉంది. ఒక్క డిమాండ్ కూడ ఇంతవరకు మనం చర్చించుకోలేదు. ఈ రోజు మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. ఏ సబ్జెక్టు మీద ఎంత డిస్కస్ చేస్తున్నాము, ఎంత సమయం వృథా అవుతున్నది ప్రజలు వాచ్ చేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా దయచేసి మినిస్టర్స్‌ను ఆన్సర్స్ చెప్పనీయండి. దాని తరువాత డిమాండ్స్ తీసుకోండి. అది బాగుంటుంది. ఎంతసేపూ ఒకే ఇష్యూ పట్టుకొని, ఆ రోజంతా కాలయాపన చేయడం మంచిది కాదు. నేను ఈ సభకే వదిలిపెడుతున్నాను. మీరు ఏ విధంగా నిర్ణయిస్తే ఆ విధంగా చేయండి . దాని ప్రకారం ముందుకు పోవచ్చు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :– అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణ పేరును ఇంతకు ముందు మెన్షన్ చేయడం జరిగింది. కాబట్టి వారికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

ఛైర్మన్ :– ఇందాక బిజెపి, నేషనల్ కాంగ్రెస్ పార్టీల మీద కొన్ని కామెంట్స్ చేశారు. వాటన్నింటిని రికార్డుల నుండి తీసేయడం జరిగింది.............

SRI N. INDRASENA REDDY: I want a clarification from the Chair.

ఛైర్మన్ :– చెప్పండి ఇంద్రసేనారెడ్డిగారూ !

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, మీరు రికార్డులు చూడండి. నేను అనని మాటల్ని అన్నానని చెప్పి కాంగ్రెస్ వాళ్లు వాళ్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నేను అనని పదాల్ని వారు అన్నందుకు ముందుగా వారిని క్షమాపణ చెప్పమనండి. నా నోటి వెంట రాని మాటాల్ని నేను ఆ పదాల్ని వాడాను, వాడాను అని చెప్పి, నా కంటె ఎక్కువుగా వాళ్ల లీడర్స్ గురించి వాళ్లే ఎక్కువుగా తిట్టుకున్నారు. నేను తిట్టలేదు . కాబట్టి హౌజ్ అడ్జర్న్ చేసి రికార్డ్సు చూడండి. నేను అన్న దాంట్లో పొరపాటు ఉంటే నేను క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఛైర్మన్‌గా మీరు చెప్పడం వల్ల నేను ఆ పదాల్ని అన్నాననే బయటి సమాజానికి మెసేజ్ పోతుంది. నేను అనలేదు.

శ్రీ డి . నాగేందర్ :– అని అనలేదని చెప్పడం ఇంద్రసేనారెడ్డిగారికి అలవాటే.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, నేను అనలేదు. Let him accept the challenge.

SRI D. NAGENDER: Yes. I am going to accept his challenge. స్పీకర్ సార్, .......... వాజ్‌పేయిగారు కూడ పార్లమెంట్‌లో అపాలజీ చెప్పారు. సోనియాగాంధీ నాయకత్వం కావాలని The people of this country are anxious. ఆమె నాయకత్వం కోరుకొంటున్నారు. నేను తమరి ద్వారా ......

(అంతరాయం)

మనవి చేసేది, నాలుగుసార్లు పోడియం దగ్గరకు వచ్చామని ముఖ్యమంత్రిగారన్నారు. మేము ఏమి అనవసరంగా రావడం లేదు. మా నాయకురాల్ని క్రిటిసైజ్ చేశారు కాబట్టే వచ్చాం . ఇంతకు ముందు ట్రెజరీ బెంచీ శాసనసభ్యులు కూడ పోడియం దగ్గరకు వచ్చారు. ఆ విషయం ముఖ్యమంత్రిగారు చెప్పలేదే. నేను ఒక్కటే చెపుతున్నాను అధ్యక్షా, ఇక్కడ ఉన్న వారి క్యారక్టర్‌ను అస్సాసినేషన్ చేయాలని ఎవరూ ప్రయత్నం చేయరు. మేము అన్న మాటలు ఉచ్చరించడానికి కూడ కష్టంగా ఉందని ముఖ్యమంత్రిగారన్నారు. మీరు రికార్డులు చెక్ చేయండి. సబ్జెక్టు మీద మాట్లాడదలిస్తే, మాట్లాడనీయండి మాకేమి అభ్యంతరం లేదు. నిన్న ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ చూశాక చాల సంతోషం అయింది. ఈనాడు పేపర్‌లో వచ్చింది. రామ జన్మభూమి పేరు మీద దేశంలో బిజెపి వాళ్లు ......

(అంతరాయం)

నేను ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంటే చెపుతున్నాను. ....

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :–అధ్యక్షా, మీరు వాళ్లకు మైక్ ఇస్తారు, మాకు ఇవ్వరు. వాళ్లు అన్ని విషయాలు మాట్లాడుతున్నారు, రికార్డుల్లోకి పోతున్నది. మాకు ఇవ్వరు . అదే ప్రాబ్లమ్.

ఛైర్మన్ :– వదిలేయండి. Let us close the subject. మీరు చెప్పింది బాగానే ఉంది. కూర్చోండి. కోడెల శివప్రసాద్‌రావుగారూ...........

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– వాళ్లు రామ జన్మభూమి గురించి మాట్లాడారు. మైక్‌లో పోయింది. మాకూ అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ :– మీరు చెప్పారు కదా. మీరు అనని మాటాల్ని వారు ప్రస్థావించారని చెప్పారు. అందులో ఏదైన అబ్జెక్షన్ ఉంటే రికార్డుల నుండి తొలగిస్తానని నేను చెపుతున్నాను.

(అంతరాయం)

చెప్పండి ఇంద్రసేనారెడ్డిగారూ ....

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– రామజన్మభూమి ప్రోగ్రామ్ గురించి దేశ ప్రజలందరికీ తెలుసు. 1986లో రామ జన్మభూమి యొక్క తాళాలు తెరిచి అక్కడ పూజ చేయడానికి అవకాశం ఇచ్చింది వాళ్ల ప్రైమ్ మినిస్టరే. మేము కాదు. కాబట్టి వాళ్ల కథలు మాకు చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ వాళ్లు ఈ రాష్ట్రాన్ని, ఈ దేశాన్ని ఇటలీకి తాకట్టు పెట్టారు మేము కాదు. ......

ఛైర్మన్ :– వదిలేయండి. కన్నా లక్ష్మీనారాయణగారు......

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :– అధ్యక్షా ....

శ్రీ వై. రామకృష్ణుడు :– అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడుతూ, ఇద్దరు మంత్రుల పేర్లను తీసుకోవడం జరిగింది. కాబట్టి 284 క్రింద వారు పర్సనల్ ఎక్స్ప్లనేషన్ ఇచ్చుకోవడానికి అవకాశం ఇవ్వాలి. నేను ఫాలో అయినంతవరకు కన్నా లక్ష్మీనారాయణ గారి మీద ఏ విధంగానే అనలేదు. నోటీసులో వారి పేరు ఉందనే చెప్పడం జరిగింది. ఇట్ ఈజ్ ఏ ఫ్యాక్ట్ . నేను కూడ అన్నాను నోటీసులో సో అండ్ సో పేర్లు ఉన్నాయని చెప్పడం జరిగింది. Is it an allegation, Mr. Kanna Lakshminarayana? .నేను గాని, ముఖ్యమంత్రిగారు కాని నోటీసులో ఉన్న వారి పేర్లు చెప్పడం జరిగింది తప్ప ఎటువంటి అలిగేషన్స్ చేయలేదు. ....

ఛైర్మన్ :– ఆయన (శ్రీ కన్నా లక్ష్మీనారాయణనుద్దేశించి) క్లారిఫికేషన్ అడుగుతున్నారు .

శ్రీ వై.రామకృష్ణుడు :– క్లారిఫికేషన్ తరువాత అధ్యక్షా . ముందు 284 క్రింద పర్సనల్ ఎక్స్ప్లనేషన్ ఇచ్చుకోవడానికి ఇద్దరు మినిస్టర్స్‌కు అవకాశం ఇవ్వండి. Allegations have been made against Ministers and they have to give their personal explanation first and then you can permit Mr. Kanna Lakshminarayana to seek clarification.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :– నాకు పర్మిషన్ ఇచ్చారండీ.

ఛైర్మన్ :– లక్ష్మీనారాయణగారు క్లారిఫికేషన్‌కు మీకు అవకాశం ఇస్తాను. ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడుతూ, పేరు పెట్టి అలిగేషన్స్ చేశారు. కాబట్టి they have a right to explain. వారు మాట్లాడిన తరువాత మీకు అవకాశం ఇస్తాను. You cannot insist now to speak.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :– అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణగారి పేరు, జక్కంపూడి రాంమ్మోహన్‌రావు గారి పేరు తీశారు ........

{శ్రీ వై. రామకృష్ణుడు :– మినిస్టర్స్ సమాధానం ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ అడిగితే బాగుంటుంది. అంతేగాని ఇవ్వాలని చెప్పి దౌర్జన్యం ఏమిటి అధ్యక్షా? దౌర్జన్యంతో ఈ హౌజ్‌ను నడుపుకొంటామా? వారి సమాధానం పూర్తి కాలేదు. ఓన్లీ రిటెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాబట్టి ముందుగా రిప్లయ్ అయిన తరువాత మినిస్టర్స్‌కు పర్సనల్ ఎక్స్ప్లనేషన్‌కి అవకాశం ఇవ్వండి. ఆ తరువాత క్లారిఫికేషన్స్ ఇవ్వండి. అంతేకాని వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా వినాలనే పద్ధతి మంచిది కాదు. Let the Ministers give their personal explanation under Rule 284.

SRI D. SRINIVAS: Sir, I am on a Point of Order. You have given mike to the Leader of the Opposition. He is on his legs. వాళ్లు లేచి మాట్లాడుతున్నారు. మళ్లీ సడెన్‌గా లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌కు మైక్ పోతున్నది. I would like to know from the Chair whether the Legislative Affairs Minister has got అసెంబ్లీలో ఏమైన స్పెషల్ ప్రెరోగేటివ్స్, స్పెషల్ రైట్స్ ఏమైనా వారికి ఉన్నాయా?
మ.1.20

ఎందుకంటే, ప్రతిసారీ ఆయన ఇంటర్వీన్ కాగానే, He is only supposed to coordinate to run the House. మైకును కట్ చేయడం న్యాయం కాదు. Whenever anybody is on his legs the Legislative Affairs Minister gets up. I would like to give a ruling whether there are any special rules. I do not find any special rules in the Rules Book. It has to be clarified.

అధ్యక్షా, ఈ హౌసును అసలు స్పీకరు గారు నడుపుతున్నారా లేక లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టరు గారు నడుపుతున్నారా మాకర్థం కావడం లేదు. ఆయనకు అంతగా వుంటే Let him become the Speaker of this House and run the House and we will be extremely happy.

CHAIRMAN: The rule is very clear in this House. The Leader of the House alone can address the House whenever he likes. All the Members have to take permission from the Chair to speak. The Leader of the House can also see permission from the Chair at any time. The Leader of the House can address the House at any time. When he stands up to address the House he will, definitely, be given chance stopping any Member.

రాజశేఖరరెడ్డి గారికి నేను మైకు ఇచ్చిన మాట నిజమే. He was on a Point of Order and I therefore requested him to speak. The Point of Order always takes precedence.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ప్రజలందరూ గమనిస్తున్నారు. ఈ హౌసులో మైకు ఇచ్చే పద్ధతిలో మాకెట్లా వస్తుందో వారికెట్లా వస్తుందో అందరికీ తెలుసు.

CHAIRMAN: It definitely reflects.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మినిస్టరు గారు చెప్పినట్లు కోడెల శివప్రసాదరావు గారి మీద, రామసుబ్బారెడ్డి గారి మీద ఎలిగేషన్సు చేసినపుడు వాళ్లకు పర్సనల్‌గా ఎక్స్‌ప్లనేషన్సు ఇచ్చుకోడానికి ఖచ్చితంగా అవకాశం ఇవ్వాలి. కాని, ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు, చాలా సర్కాస్టిక్‌గా, అవహేళనగా, శ్లేషలతో, '' ఎవరు నోటీసులిచ్చారూ? ఓహో, ధర్మాన ప్రసాదరావు గారా? కన్నా లక్ష్మీనారాయణ గారా? జక్కంపూడి రామ్మోహనరావు గారా? వరదరాజులురెడ్డి గారా? '' అని.

ఇదంతా జనం చూడటం లేదనుకుంటున్నారా? మాకేం అభ్యంతరం లేదు. మీరు ఎన్ని రకాలుగా మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. ఆ విధంగా మాట్లాడటానికి, జవాబు చెప్పుకోడానికి మా సభ్యులకు కూడా అవకాశం ఇవ్వండి.

అధ్యక్షా, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అండర్ 281 ఒకటే కాదు. We are all signatories. They are also signatories. వారికి కావలసిన క్లారిఫికేషన్సు అడిగేక, మినిస్టరు గారి రిప్లయి గాని, పర్సనల్ ఎక్స్‌ప్లనేషను గాని ఉంటుంది.

అధ్యక్షా, క్లారిఫికేషను కార్యక్రమం ఇంకా పూర్తి కాలేదు. క్లారిఫికేషన్సు కేవలం ధర్మాన ప్రసాదరావు గారు మటుకు అడిగేరు. మిగిలిన వాళ్లు కూడా అడగాల్సి ఉంది. క్లారిఫికేషన్సుకి కన్నా లక్ష్మీనారాయణ గారికి పర్మిషను ఇచ్చారు. దయచేసి కొనసాగించండి. ఆయనకు, మిగిలిన వారికి క్లారిఫికేషన్సు అయినాక కోడెల శివప్రసాదరావు గారికి, రామసుబ్బారెడ్డి గారికి తప్పకుండా అవకాశం ఇవ్వండి. మినిస్టరు గారితో జవాబిప్పించండి. అన్నీ వింటాం, మాకు అభ్యంతరం లేదు.

ఛైర్మన్ :- ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడుతూ కోడెల శివప్రసాదరావు గారి మీద, రామసుబ్బారెడ్డి గారి మీద ఏవో చెప్పడం జరిగింది. వారు పర్సనల్ ఎక్స్‌ప్లనేషను ఇచ్చాక క్లారిఫికేషనుకు తప్పకుండా మీకు ఇస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, పేర్లు చూసినపుడు మామూలుగా చాలా ప్రాధాన్యత కలిగిన విషయం కాబట్టి, రాజశేఖరరెడ్డి గారి పేరో, దివాకరరెడ్డి గారి పేరో, శ్రీనివాస్ గారి పేరో, లేకపోతే పక్కనే ఉన్న మైసూరారెడ్డి గారి పేరో ఉంటాయని అనుకున్నాను. నెక్స్ట్ కేటగిరీని పెట్టుకుంటే, దీనిని బట్టి అర్థం అవుతోంది. మీరు ఎందుకు భయపడ్డారో. ఎందుకు మీ పేర్లు పెట్టుకోలేదు? నాకు అర్థం కాలేదు, రాష్ట్ర ప్రజలకు అర్థం కాలేదు. అందులో క్యాబినెట్ మినిస్టర్సు మీద మీరు పెట్టినపుడు అందులో క్రిమినలైజేషను గురించి అన్నపుడు మీ పేర్లు పెట్టుకుంటే తిరిగి మీ మీదకే పడుతుందని, గత చరిత్రలు బయటకు వస్తాయని అనుకున్నారు. నేను సర్కాస్టిక్‌గా అనలేదు. నేను చెప్పింది, ఎవరి పేర్లు పెట్టారో చదివి వినిపించాను తప్ప ఇంకొకటి కాదని తెలియజేసుకుంటున్నాను.

డా.కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, ఈరోజున ఈ అంశంపైన రూల్ 74 కింద కాంగ్రెసు సభ్యులు ఆరోపణ చేశారు మా పైన. ఈ ఆరోపణలను మేము అసెంబ్లీలో ఒక ప్రయారిటీ ఐటెం గా తెస్తామని 3 నెలల నుంచి మాట్లాడుతున్నారు. శీతాకాలం సమావేశాలు అయిపోయాయి. బడ్జెటు సమావేశాలు కూడా 2/3 వంతులు అయిపోయాయి. ఎందుకు చెబుతున్నానంటే, న్యూస్ పేపర్లలో వార్తలు వచ్చాయి. ఈ అంశం మీద మాట్లాడితే, బూమరాంగ్ అవుతుందని, అందువల్ల మాట్లాడవద్దని వాళ్లల్లో వాళ్లు చెప్పుకున్నట్లు వచ్చింది. వాస్తవాలు తెలియదు గాని టైము మాత్రం గడచిపోయింది. ఇంతకు ముందు సభలో నా పైన ఎలిగేషను చేయడం జరిగింది. వాటికి సమాధానం స్పష్టంగా చెప్పడం జరిగింది. మరొకసారి చేశారు. కూలంకషంగా సభ దృష్టికి తేవాలి. సభ ద్వారా ప్రజల దృష్టికి తేవాలి.

నరసరావు పేట నుంచి నేను1983వ సంవత్సరం నుంచి 5 సార్లు వరసగా గెలవడం జరిగింది. ఒక ఎన్నిక తర్వాత, మరో ఎన్నిక వచ్చినపుడు గత ఎన్నిక కంటే ఎక్కువ మెజారిటీతో గెలిచాను. 1999లో చిట్టచివరగా 5 ఏళ్ల కంటే అత్యధిక మెజారిటీతో వచ్చాను. దక్షిణ భారతదేశంలో జరిగిన పోస్టుపోన్డ్ ఎలక్షను నర్సరావు పేటది. ప్రతి ఒక్కబూత్ వద్ద 20 మంది పోలీసులు, పోలింగ్ ఆఫీసర్లు, అధికారులు, అబ్జర్వర్లను పెట్టి, కాంగ్రెసు వాళ్లు కూడా బ్రహ్మాండంగా జరిగిన ఇంపార్షియల్ ఎన్నిక అని చెప్పిన ఎన్నికలలో, అత్యధిక మెజారిటీతో వచ్చాను. దానికి కూడా ఏదో అంటే నేనేం చేయలేను.

నర్సరావు పేట, పలనాడు ప్రాంతంలో 1985 వరకూ, అంటే, దాదాపు 4 దశాబ్దాలు కాంగ్రెసు పార్టీకి చెందిన ఒక కుటుంబం, వాళ్ల తాబేదార్లు రాజ్యం చేశారు. పెత్తనం చేశారు.

అధ్యక్షా, ఈ 40 సంవత్సరాలు ప్రజాస్వామ్యం కాదు, రాజరిక వ్యవస్థ జరిగింది. వాళ్లు చెప్పిందే వేదం, చేసిందే చట్టం. అమాయకులు బలైపోయారు. వినే పార్టీ లేదు, అధికారి లేడు. ఉదాహరణకు రెండు మూడు ఇన్సిడెంట్సు చెబుతాను.

1966లో అక్కడ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగభూషణరావు. అతని భార్యను కాంగ్రెసు పార్టీ కుటుంబం వాళ్లు, పేర్లు చెప్పను, మీకు తెలుసు, ఆమె బట్టలు ఊడదీసి, కాంపౌండు వాల్ బయటకు విసిరేశారు.

( అంతరాయం)

దిక్కున్న చోటుకు పోయి చెప్పుకోమంటే, ఆనాడు హన్మంతనాయుడు గారు ఎస్.పి.గా ఉన్నారు. నాగభూషణం గారిని రిపోర్టు ఇవ్వబోకు, దయచేసి ఇక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్లిపో అంటే, రిపోర్టు కూడా ఇవ్వకుండా ఆయన వెళ్లిపోయిన

పరిస్థితి. ఇంతకీ ఆమె చేసిన తప్పేమిటంటే, ఈ రాజకీయ నాయకుడి భార్య సినిమాకు వెడితే ఆమె లేచి సీటు ఇవ్వలేదట. అదీ ఆమె చేసిన నేరం.

1966లో డాక్టర్ ఝాన్సీ అనే ఆమె ..

(అంతరాయం)

వాస్తవాలు చెబుతూ వుంటే ఎందుకు ఉలికిపడతారు?
అనేక మార్లు ఆరోపణలు చేశారు. ఒకసారి బ్యాక్‌గ్రౌండ్ సినారియో ప్రజలకు తెలియాలి.

SRI K. VIDYADHARA RAO: They have said that before going to the subject it is necessary to tell the preamble. You see the record. He himself just now said that when Dharmana Prasada Rao was speaking that preamble was required. That is what the Hon'ble Minister is trying to say. What the situation was there he is explaining.
మ . 1 . 30

ఛైర్మన్ : శివప్రసాద్ గారూ, ప్లీజ్ .. We are not bound by what Sri Rajasekhara Reddy said. We are going according to rules. Preamble is not necessary on what they have referred to. You kindly give your personal explanation.

డా కె శివప్రసాద రావు : అధ్యక్షా, నా పైన అనేకసార్లు ఆరోపణలు వచ్చాయి . ప్రియాంబుల్ నెససరీ మాత్రమే కాదు . వెరీమచ్ నెససరీ . నేను చెప్పేదాంట్లో ఒక్క అవాస్తవం ఉన్నా, వాస్తవాలు తెలుసుకున్నాక ఏ శిక్ష విధించినా భరించడానికి సిద్ధంగా ఉన్నాను . 1966 సంవత్సరంలో డా . ఝాన్సీ అనే ఒక డాక్టరు గవర్నమెంటు హాస్పిటల్లో పనిచేస్తుంటే, వీళ్లు కోరినట్లు మెడికో లీగల్ సర్టిఫికెట్ ఇవ్వలేదని ఇంటిమీద దాడిచేసి అత్యాచార ప్రయత్నం చేస్తే ఆమె, మెజిస్ట్రేట్ రక్షణ కోసం వెళితే, నేను కూడా ఏమీ చేయలేనని చెప్పి పక్కనే ఉన్న పట్టణం చిలకలూరిపేట నుండి లారీ తెప్పించి ఆమె సామానులు వేయించి పంపితే చెప్పుకునే దిక్కులేక వెళ్లిపోయారు . దూపాడు గ్రామం ఈ కాంగ్రెస్ నాయకులకు ప్రధాన గ్రామం . అక్కడ కొందరు ప్రతిపక్షంలో వున్నవారి పశువులను, గడ్డివాములను తగులబెడితే చెప్పుకోడానికి కూడా దిక్కులేని పరిస్థితి . ఆ రకంగా ఎన్నో సంఘటనలు జరిగాయి . 1981 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత కాంగ్రెస్‌కు పోటి నిలబడి ఓడించడం జరిగింది . నేను టిడిపి అభ్యర్థిగా నిలబడికముందు మంచి ప్రాక్టీసు, ప్రజాసేవ, సంతృప్తి, మంచిపేరు ఉంది . అఇష్టంగానే రాజకీయాలలోకి రావడం జరిగింది . దురదృష్టం ఏమిటంటే, ఎన్నిక జరిగిన రోజు మూడు గంటలకు కాంగ్రెస్‌వాళ్లు టిడిపి సానుభూతి పరులుగా పనిచేసిన కార్యకర్తల, సానుభూతిపరుడైన సమితి ప్రెసెడెంటు ఇంటిని తగులబెట్టి, నరసరావు పేట పట్నంలో దోపిడీ చేశారు . ఇటువంటి అనేక బాధాకర సంఘటనలు ఉన్నాయి . ఆ విధంగా ఒక కల్చర్, మాకు పోటీ నిలబడితే ఏ పార్టీనయినా క్షమించము అనే పద్ధతిగా చేశారు . వాటికి సంబంధించి ఇప్పుడు కూడా ఎంక్వయిరీ అవుతోంది . వాళ్లకు ఉన్న పదవులను అడ్డం పెట్టుకుని అప్పటి నుండి 86 వరకు అధికార యంత్రాంగం వాళ్లు చెప్పినట్లుగానే విన్నారు . నాపై ఇప్పటికి 5 సార్లు దాడి జరిగింది . 1988 లో రొంపిచర్ల మండల కేంద్రం మునిసిపల్ ఉపఎన్నిక సందర్భంగా వాళ్లకంటే మాపార్టీ మెజారిటీ ఎక్కువ ఉందని బాంబులతో నామీద దాడిచేసి ఎన్నికల్లో వాళ్లకు అనుకూలంగా చేసుకున్నారు . ఆ కేసు రిపోర్టులు కూడా ఉన్నాయి . 29 . 7 . 91 పార్లమెంటు ఎన్నిక సందర్భంగా ఆర్‌డివో ఆఫీసులో మేముంటే కాంగ్రెస్‌వాళ్లు వేలాదిమంది ఆర్‌డివో ఆఫీసుపై దాడిచేసి బాంబులతో వస్తే, పోలీసు కాల్పులు జరిగితే, ఇద్దరు వ్యక్తులు చనిపోయారు . 95 లో మునిసిపల్ ఎన్నికల సందర్భంగా

వోటు వేయడానికి పోతే యాసిడ్ బాంబుతో నాపై దాడిచేశారు . ఇప్పటివరకు ఆ మచ్చలు ఉన్నాయి . 1996 లో మండల ఎన్నికల్లో దొండపాడు గ్రామానికి వెళితే నామీద బాంబులతో దాడిచేశారు . 1998 సంవత్సరంలో పమిడిపాడు గ్రామానికి మంత్రిగా నేను వెళితే నా పై కాంగ్రెస్‌వారు బాంబులతో దాడిచేశారు . ఇవన్నీ ఫాక్ట్స్ . రికార్డులలో కనిపించే సత్యాలు . ఈ విధంగా చేసినవాళ్లు దయ్యాలు వేదాలు వల్లించే విధంగా మాట్లాడుతుంటే బాధ కలుగుతుంది .

నర్సరావు పేట ప్రజలు తెలివితక్కువ వాళ్లు కాదు . గెలిపించిన దేవుళ్లు . ఇక శివప్రసాద్ గారి నేచర్ చెప్పాలంటే అక్కడ జరిగిన డెవలప్‌మెంటు చూడండి . కోటప్పకొండను చూడండి, క్యాన్సర్ హాస్పిటల్‌ను చూడండి . నర్సారావుపేట పట్టణాన్ని మోడల్ పట్టణంగా తీర్చి దిద్దిన పరిస్థితి చూడండి . ఇంతే కాకుండా ఒక్కటి మనవిచేస్తాను . నాపై ఆరోపణ చేసినవాళ్లు కాంగ్రెస్ వాళ్లు . నేను ప్రత్యక్షంగా బాంబులతో దాడిచేసిన ఒక్క సంఘటన ఉందా చూపించండి . నాపై ఫాల్స్ కేసులు పెట్టారు . సమయం సందర్భం లేకున్నా, మనిషి ఉన్నా లేకున్నా కేసులు పెట్టారు . సుమారు 20 సంవత్సరాల రాజకీయ జీవితంలో టిడిపికి సంబంధించిన మండల ప్రెసెడెంటు బాల కోటి రెడ్డిని హత్య చేసింది కాంగ్రెస్ వాళ్లు . మండల పార్టీ ప్రెసెడింటు రాఘవరావును హత్యచేసింది కాంగ్రెస్ వాళ్లు . బాధాకరమైన పరిస్థితిలో ఈ రోజు చెబుతున్నాను . సిబి ఐ కేసు గురించి 1999 సంవత్సరంలో ఎన్నికలు జరిగినప్పుడు చంద్రబాబు నాయుడుగారు చెప్పారు . We are against violence. నేను మనవిచేస్తున్నాను He is right and he is sticking to that. I am also for that. కాని కొన్ని గ్రామాలలో పల్నాడు ప్రాంతంలో ఫ్యాక్షన్ విలేజెస్ నేను పుట్టకముందు మా పెద్దలు చెప్పినట్లుగా స్థానికపెత్తనం కోసం, స్థానిక అభిప్రాయబేధాలతో, మారణాయుధాలు ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయి, బాంబులు ఉపయోగించిన సందర్భాలు ఉన్నాయి . ఈ సంఘటన జరిగినపుడు నేను నర్సరావు పేట పట్టణానికి సుమారు 150 కిలోమీటర్ల దూరంలోని పొదిలి, దర్శిల వద్ద ఉండడం జరిగింది . రాత్రి 2 . 30 గంటలకు నర్సరావుపేట వచ్చి ఈ సంఘటనలో బాంబులకు బలయ్యారని చెప్పారు . I am not denying. Bombs were exploded in my house. But that was in my house which was leased out to somebody. అధ్యక్షా, నేను 1995 క్యాబినెట్‌లో కి వచ్చేంతవరకు కళకళలాడుతున్న హాస్పిటల్ అలా వూరకే ఉంచడానికి , ఇష్టపడకపోతే, వచ్చి అద్దెకు తీసుకున్నారు . అది నా పొసెషన్‌లో లేదు . దానిని నిరూపిస్తూ నా దగ్గర అద్దెకు తీసుకున్న డాక్టర్ల లీజు ఎగ్రిమెంటు దానిని బ్యాం కులో పెట్టి ఈ సంఘటన జరిగే ఆరునెలల ముందు సెంట్రల్ బ్యాంకు లోను తీసుకుని వచ్చి హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేస్తామని తెచ్చారు . లోన్ రీపేమెంట్ చేస్తామన్నారు . కేసు విచారణ సందర్భంగా లీజు డాక్యుమెంట్లను బ్యాంకు నుండి తీసుకోవడం జరిగింది . నా దగ్గర లీజుకు తీసుకున్న డాక్టరు నేనే తీసుకున్నానని చెప్పి ఎంక్వయిరీ ఆఫీసర్‌కు ఇవ్వడం జరిగింది . ఈ సంఘటన జరిగిన తరువాత లోకల్‌పోలీసు నేను రాకముందే వచ్చారు . వాళ్లు వచ్చి విచారణ చేశారు . ఎఫ్ ఐ ఆర్ కూడా రాసుకున్నారు . అందులో నాపేరు లేదు . రెండు రోజులలో సిబిసి ఐడి కి ట్రాన్స్‌ఫర్ చేస్తామని అన్నారు . సిబిసి ఐడి ఎంక్వయిరీ చేసింది . ఎంక్వయిరీ జరుగుతుండగానే కాసు కృష్ణారెడ్డిగారు హైకోర్టుకు వెళ్లారు . హైకోర్టు సిబి ఐ ని విచారణ చేయమని డైరెక్షన్ ఇచ్చింది . సిబిసి ఐడి ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి చాలా పర్‌ఫెక్ట్‌గా చేశాము కేసు స్ట్రాంగ్‌గా ఉంది . సిబి ఐ ఎంక్వయిరీ అవసరం లేదు . సుప్రీంకోర్టుకు స్పెషల్ పిటీషన్ వేద్దమని అన్నారు . తప్పు చేయనప్పుడు భయపడవలసిన పనిలేదు . సిబిసి ఐడి రిపోర్టుపై బేస్ అయితే అనుమానించి ఆరోపణలు చేసే పరిస్థితి ఉంది కాబట్టి సిబి ఐ ఎంక్వయిరీని కొనసాగిద్దాము అన్నారు . ఇలాంటి ప్రేలాపనలు, అసందర్భపు మాటలు ఎప్పుడయినా వస్తాయి కాబట్టి నిజం నిగ్గుతేలాలి, నా నిర్దోషిత్వం బయటపడాలని నేను అంగీకరించడం జరిగింది . సిబిఐ ఎంక్వయిరీ రెండు సంవత్సరాలు జరిగింది . 100 మందికి పైగా సాక్షులను ఎంక్వయిరీ చేశారు . నన్ను, నా కుటుంబసభ్యులందరినీ మొత్తం ఎంక్వయిరీ చేశారు . చేసిన తరువాత రిపోర్టు ఇచ్చారు .

మ.1.40

నేను ఒకటే చెబుతున్నాను. This is the report finally submitted by the C.B.I. "In view of circumstances mentioned above the report under Sec.173 of Cr.P.C. filed may kindly be accepted and the case may kindly be allowed to be closed."

శ్రీ ధర్మాన ప్రసాదరావు : దానికి ముందర వున్నది కూడా చదవండి.

డా. కోడెల శివప్రసాదరావు : నేను చదవాల్సిందే చదువుతాను ప్రసాదరావు గారూ, కంగారు పడకండి. అధ్యక్షా, This is given by the Director of C.B.I. వారు యాక్సెప్ట్ చేసారు. అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారు కొంత కాలం మంత్రిగా కూడా పని చేసినట్లున్నారు. ఒక ఫైల్‌లో ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించిన ఫైనల్ ఆర్డర్స్‌ను చూస్తాము కాని ఎ టు జడ్ ఎవరూ చదవరు.

ఆ రకంగా రిపోర్ట్ ఇచ్చిన తరువాత సి.బి.ఐ., కోర్టులో రిపోర్ట్‌ను ఫైల్ చేయడం జరిగింది. C.B.I. Court has accepted the report of the C.B.I. లేకపోతే కొన్ని చోట్ల సి.బి.ఐ. రిపోర్ట్ డిఫర్ అయ్యే పరిస్థితులలో సి.బి.ఐ. కోర్టు కూడా డిఫరెంట్ వ్యూ తీసుకోవడానికి అవకాశం వుంటుంది. కాని ఈ కేసులో సి.బి.ఐ. రిపోర్ట్‌ను 'యాజిటీజ్' యాక్సెప్ట్ చేస్తామని సి.బి.ఐ. కోర్ట్ చెప్పడం జరిగింది. అంతే కాకుండా, ఈ రిపోర్ట్‌లోని కంప్లెయినెంట్ ఎవరైతే వున్నారో, వారిని నర్సారావు పేట పోలీసు స్టేషన్‌కు పంపించడం జరిగింది. రిపోర్ట్ వచ్చిన తరువాత వారం రోజులలో ఎవరికైనా అభ్యంతరాలు వున్నాయా అని అడగడం జరిగింది. కాని ఎవరూ బయటకు రాలేదు, అభ్యంతరాలు వున్నాయని. తరువాత కాంగ్రెస్ పార్టీ వారు కోర్టులో కేసు వేసారు. ఇది కరెక్ట్ కాదు, మళ్లీ రిఫర్ చేయాలని అడిగారు. కాని కోర్టు వారు చెప్పారు, "We accept the said report and close the matter The report filed by C.B.I. will form part of the proceedings. The Writ Petition is dismissed accordingly. No costs."

అధ్యక్షా, వీరే మొట్టమొదట హైకోర్టును ఆశ్రయిస్తూ కేసును సి.బి.ఐ. చేత ఎంక్వైరీ చేయించమని చెప్పిన తరువాత, సి.బి.ఐ.కు కేసును రిఫర్ చేసిన తరువాత, సి.బి.ఐ. రిపోర్ట్ ఇచ్చిన తరువాత, ఇది సరి కాదని కాంగ్రెస్ వారు చెబితే, మీకు అవకాశం లేదు, "We are accepting the report of the C.B.I." అని కోర్ట్ వారు చెప్పారు. తరువాత వీరు పేపర్లలో స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. మేము హైకోర్టును ఆశ్రయించాము, పని జరగలేదు, మేము సుప్రీం కోర్టుకు వెళతామని చెప్పారు. మేము హోమ్ సెక్రటరీని మళ్లీ కలుస్తామని అన్నారు. సి.బి.ఐ. ని కూడా ఇన్‌ఫ్లుయన్స్ చేసామని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని అన్నారు. నేను ఒకటే కోరుతున్నాను. మీరు సి.బి.ఐ.ను నమ్మరు, కేంద్ర ప్రభుత్వాన్ని నమ్మరు, కోర్టును నమ్మరు. మరి మీరు ఎవర్ని నమ్ముతారని అడుగుతున్నాను. మీరు కోరిన the highest enquiry agency in the country.... బెనిఫిట్ ఆఫ్ డౌట్, ఒక ఎంక్వైరీ జరిగినపుడు క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అనేక మంది అనేక ఒపీనియన్స్ ఎక్స్‌ప్రెస్ చేసారు. Final verdict and final direction is given. అంతే కాదు, ఈ ఇన్‌సిడెంట్ జరిగిన తరువాత ప్రజల దగ్గరకు వెళ్లాను, నేను చెప్పాను. మీరు క్షమించండి, నాకు ఓటు వేయమని అడగడం లేదు, మొదటిసారి కాదు, మీరు నన్ను 20 సంవత్సరాల నుంచి చూస్తున్నారు, ఇటువంటి వాటికి నేను పాల్పడను, ఇటువంటి వాటికీ నాకూ సంబంధం లేదు అని మీరు నమ్మితే నాకు ఓటు వేయండి, లేకపోతే ఓడించండి, ఓటు మీ చేతిలో వుందని చెప్పాను. I am thankful to my voters. Hats off to them. ఉదయం 6.30 గంటలకే ఓటర్లు ముఖ్యంగా మహిళలు వేల సంఖ్యలో వచ్చి ఇచ్చిన మెజారిటీ 16,000 కాదా అని అడుగుతున్నాను.

మీ యాటిట్యూడ్ ఈ విధంగా వుంటే, మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. "We do not entertain any culprits. We do not encourage any criminals." Yes, ఆ నమ్మకం ప్రజల మీద మనం పెట్టినపుడు నమ్మారు కాబట్టే మా పార్టీని మళ్లీ, రూలింగ్ పార్టీ అధికారంలోకి రావడం one of the difficulties. కాని ఆ నమ్మకాన్ని, కాన్ఫిడెన్స్‌నూ వుంచారు కాబట్టే మళ్లీ అధిక సంఖ్యలో గెలిపించారు. This clearly shows that we are innocent and that we are abiding by morals. అంతే కాదు, ఈ రోజు చూస్తే, అసలైన నేరగాళ్లంతా సంగనాచుల లాగ కూర్చున్నారు. పెద్ద మనుషుల ముసుగులో ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడుతున్నారు. నేను మనవి చేస్తున్నాను, ఒకసారి ధర్మాన ప్రసాదరావు గారి సంగతి చూస్తే, .............

చైర్మన్ : అది అనవసరమండి.

డా. కోడెల శివప్రసాదరావు : ప్లీజ్ సర్. ఆయన ఎలిగేషన్ చేసారు. 1994 నాటికి ఆయన మంత్రి. మంత్రిగా వుండి, ఎన్నికలలో ఓడిపోయాడంటే ఎంత పెద్దమనిషో అర్థం చేసుకోవచ్చు. ఓడిపోతాడనే భయంతో సొంత గ్రామమైన మబ్బుగాములో వీధులలోకి వచ్చి, ఇంటికి ఇద్దరు చొప్పున రండి, వీళ్ల సంగతి తేల్చుకోవాలి అంటే, వందలాది మంది బయటకు వచ్చి, కిర్లాం గ్రామంలో అభ్యర్థి సింహ ప్రభాకర రావు ఇంటిపైకి దాడికి వెళితే, ఆయన, ఆయన భార్య ఇల్లు ఒదిలిపెట్టి పారిపోయారు. అక్కసు పట్టలేక వారి ఇంటిలోని గేదెలను, మేకలను రివాల్వర్‌తో చంపించిన మనిషి. కేవలం తెలుగు దేశం పార్టీయే కాదు, కాంగ్రెస్‌లో కూడా ఆయన ముఠా వుంటేనే ఆయన ఒప్పుకునేది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలలో రివాల్వర్ పాయింట్ పెట్టి ఎన్నికలు జరిపిన ధర్మాన ప్రసాదరావు గారు ఈ రోజున నీతులు మాట్లాడుతున్నారు.

మేము నైతిక విలువలకు కట్టుబడి వున్నాం. రాజశేఖర రెడ్డి గారు అన్నారు, నైతిక విలువలని చెప్పి. ఎస్, నైతిక విలువలే. నేను 1999 లో హోమ్ మినిస్టర్‌గా వున్న రోజులలో వంగవీటి రంగా మర్డర్ జరిగింది. తరువాత దౌర్జన్యాలు జరిగాయి. వాటిని చూసి నైతిక బాధ్యత వహించి నేను రాజీనామా చేసాను. ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న ఎన్.టి.రామారావు గారు మీరు చేయవలసిన అవసరం లేదని అన్నా కూడా నేను రాజీనామా చేసాను. I took the moral responsibility. నేను చెప్పాను. రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదు, విలువలు ముఖ్యమని. అంతే కాదు, నేను ఎన్నికైన తరువాత 2 సంవత్సరాల పాటు క్యాబినెట్‌లో లేనని అన్నారు. ముఖ్యమంత్రిగారు విలువలను పాటించారు కాబట్టే ఒక ఆరోపణ వున్నపుడు, ఒక కేసు ఎంక్వైరీ జరుగుతున్నపుడు నేను వుండ కూడదని అన్నపుడు, I appreciated his stand.

అవసరమైతే, నేను నిజమైన దోషిగా నిరూపణ అయితే, పదవిని తృణప్రాయంగా ఒదులుకోడానికి కూడా నేను సిద్ధమే. అటువంటి పార్టీ మాది, అటువంటి నాయకత్వం మాది. ఈ రోజున ఈ విధంగా స్వార్థంతో సంతకాలు పెట్టిన వారిని చూస్తే చాలా దురదృష్టం. అసలు ఇటువంటి ఆరోపణలు చేయడానికి వారు అర్హులు కారు. అసలైన నేరగాళ్లను చూడాలంటే, ఇంటికి పోయి అద్దంలో చూసుకుంటే కనపడుతుంది. నేను మనవి చేస్తున్నాను. నేను చెప్పిన మాటలలో ఏ మాత్రం అవాస్తవం వున్నా, I am prepared to resign. I am prepared for any punishment, Sir. ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఈ కొద్ది మాటలతో ముగిస్తున్నాను.

★★[**]శ్రీ పి.రామసుబ్బారెడ్డి : అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారు రూల్ 74 క్రింద మాట్లాడుతూ నేను ఒక కేసులో వున్న విషయాన్ని ప్రస్తావించారు. అధ్యక్షా, ఈ కేసు డిసెంబరు 5వ తేది, 1990లో జరిగింది. అయితే అప్పుడు ఎఫ్.ఐ.ఆర్.లో

[**] As asterisk before the name indicates confirmation by the Member

పేర్లు లేవు, ఇన్‌క్వెస్ట్ రిపోర్ట్‌లో పేరు లేదు. ఆనాడు నేను రాజకీయాలలో కూడా లేను. అదేవిధంగా టెంత్ క్లాస్ నుండి నేను వేరే డిస్ట్రిక్ట్‌లో చదువుకున్నాను. పి.యు.సి., వైట్ ఫీల్డ్ లోని సత్యసాయి బాబా కాలేజ్‌లో చదువుకున్నాను. వరంగల్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేయడం జరిగింది. ఈ జరిగిన హత్యలకూ నాకూ ఏ మాత్రం సంబంధం లేదు. వారికి కూడా ఆలోచన లేదు. నేను ఆ ప్రాంతాలలోనే లేను కాబట్టి వారి పేర్లు నా ఆలోచనలో కూడా లేవు.

1990 డిసెంబరులో హత్య జరిగిన తరువాత శివారెడ్డిగారు రాజకీయంగా ఎదుగుతున్న విషయాన్ని చూసి, ఆ కుటుంబంలో ఎవరినో ఒకరిని ఇరికించాలనే ఉద్దేశ్యంతో, ఆ కుటుంబంలో నేను ఇంజనీరింగ్ చదువుకొనియున్న సందర్భంలో నా మీద ఈ కేసు పెట్టడం జరిగింది. ఆ పేర్లు కూడా ఓవర్ రైటింగ్ చేసి తప్పుడు కేసు పెట్టడం జరిగింది.

కోర్టులో వుంది కాబట్టి ఎక్కువ మాట్లాడితే సబ్–జుడిస్ అవుతుంది. ఆ రోజున నాకు అన్యాయం జరిగింది, అన్యాయంగా కేసులో ఇరికించారని నేను గవర్నమెంట్‌కు రిప్రజెంట్ చేయడం జరిగింది. ఆ రోజున మీరు గమనిస్తే, 1993లో శివారెడ్డి గారి మర్డర్ జరిగిన తరువాతనే నేను రాజకీయాలలో యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేయడం జరిగింది. శివారెడ్డి గారి హత్య తరువాత అక్కడ వున్న మా కుటుంబ పరిస్థితుల వల్ల కాని, రాజకీయ నాయకులు, అక్కడి ప్రజలు కోరిన మీదట, చదువుకున్న వ్యక్తిగా మా కుటుంబ సభ్యులందరూ కోరితే నేను 1994 ఎలక్షన్లలో పార్టిసిపేట్ చేయడం జరిగింది.

ఆ రోజున ఉన్న పరిస్థితులను గమనిస్తే, మా పినతండ్రి శివారెడ్డి గారి హత్య తరువాత, మా తమ్ముడిని 6 నెలలకు హత్య చేయడం జరిగింది. 1994లో ఎన్నికల ముందు మా తమ్ముడి హత్య తరువాత ముద్దనూరు మండలంలోని ఓబులాపురం అనే గ్రామంలో హత్య జరిగితే, భర్తను, కొడుకును పోగొట్టుకున్న ఆమె అని కూడా ఆలోచించకుండా, లక్ష్మీదేవమ్మ గారిపైనా, నాపైనా కూడా కాంగ్రెస్ గవర్నమెంట్‌లో హత్యా నేరం మోపడం జరిగింది. కాంగ్రెస్ గవర్నమెంట్ వుండగా కూడా నన్నెందుకు అరెస్ట్ చేయలేదంటే, వారికి వాస్తవాలు తెలుసు, అందుకే ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. కేసులో వున్నప్పటికీ కూడా, 1994లో ఆ రోజు ముఖ్యమంత్రిగా వున్న ఎన్.టి.రామారావు గారు నన్ను క్యాబినెట్‌లోకి ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ మినిస్టర్‌గా తీసుకోవడం జరిగింది.

మ.1.50

అప్పటి నుండి ఇప్పటివరకూ ఎటువంటి అవినీతి ఆరోపణలకు, అక్రమాలకు పాల్పడినట్లుగా ఎక్కడా ఏ మాత్రమూ లేదు.ఆ విధంగా నా బాధ్యత సక్రమంగా నిర్వర్తించాను. దురదృష్టం ఏమంటే, మా పినతండ్రి శివారెడ్డిగారి హత్య తరువాత కడప జిల్లా రాజకీయాల్లో అప్పుడున్న పరిస్థితులు అందరికి తెలుసు. ఆ రోజు నేను అక్కడికి వెళ్లాను. ఫాక్షన్ రాజకీయాలకు ఎలాంటి సబంధం లేకుండా దూరంగా ఉండేవాడిని. అప్పుడున్న అస్థవ్యస్థ పరిస్థితిలో అక్కడున్న రాజకీయాలకు ఉద్రిక్త వాతావరణంలో నేను వెళ్లడం జరిగింది. ఆ రోజు అక్కడున్న పరిస్థితులు ఆ జిల్లా ప్రజలకు, జిల్లా ప్రజా ప్రతినిధులకు తెలుసు. బయట ఉన్న జిల్లాల గౌరవసభ్యులకు తెలియకపోవచ్చు. దూరంగా ఉన్నవారికి తెలియదు. కడప జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులకు , కాంగ్రెస్ పార్టీవారికి అందరికి తెలుసు. జమ్మలమడుగు చుట్టూ ఉన్న మా రెవెన్యూ డివిజన్లలో, పులివెందుల మా రెవెన్యూడివిజన్ క్రిందకు వస్తుంది. ఒక వైపు కమలాపురం ఉంది. ధర్మవరంలో సూర్యప్రతాపరెడ్డి, ఒకవైపు దివాకరరెడ్డిగార్లు, ఒకవైపు కోయలకుంట్లలో రామకృష్ణారెడ్డిగారు ఈ విధంగా నా నియోజకవర్గం చుట్టూ ఉన్న పరిస్థితి చెబుతున్నాను. నేను ఏ విధమయిన వాతావ రణాన్ని ఎదుర్కొంటున్నానో. ఆ రోజు పరిస్థితులు ఏ విధంగా ఉండినాయో గౌరవసభ్యులకు తెలుసు. ఈనాడు రాజకీయాల కోసం కాకుండా, వారి మనఃస్సాక్షిగా చెప్పమని అడుగుతున్నాను. ఈనాడు చాలావరకు గౌరవసభ్యులు సీనియర్ నాయకులు ఉన్నారు. ఈనాడు మన జీవితంలో చాలా కాలం అయింది. ఎంత కాలం మనం ఉంటామో తెలియదు. జీవితం శాశ్వతం కాదు. కొంత కాలంలో అందరూ కనుమరుగయ్యేపరిస్థితి ఉన్నా ఈ నైతిక విలువల గురించి

మట్లాడుతున్నారు. ఈనాడు వాస్తవంగా మనఃసాక్షిగా చెప్పమంటున్నాను. హత్యా నేరాల క్రింద ఉన్నానా, లేదా అనేది గౌరవసభ్యులు చెప్పాలి. ఈనాడు రాజకీయాలు శాశ్వతం కాదు. అక్కడ వెళ్లిన తరువాత ఆ రంగంలోనేను గమనించాను. ఆ రాజకీయాల్లో ఉన్న పరిస్థితులు , ఒక్కసారి రాయలసీమ ఫాక్షన ప్రాంతంలో పరిస్థితులు చూస్తే రాజకీయంగా అక్కడ మంచి వ్యక్తిని ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టి ఇరికించడం, అధికార దుర్వినియోగం, డబ్బు దుర్వినియోగం చేసి ఎంతో మంది అమాయకులను బలి చేసిన చెడ్డ పేరు మా జిల్లాకు ఒకప్పుడు ఉండింది. ఈనాడు అదృష్టం కొద్దీ అక్కడ చూసినట్లయితే, హత్యా రాజకీయాల్లో ఎంతో మంది అనవసరంగా బలయినవారున్నారు. ఎంతో మంది భర్తలు అనవసరమయిన కేసులలో ఇరుక్కుని , వారు దూరంగా ఉండడం, ఆర్థికంగా నష్టపోవడం, కుటుంబం చిన్నాభిన్నం కావడం నేను చూడడం జరిగింది. ఈ పరిస్థితులను చూసిన తరువాత అక్కడ రాజకీయ పరిస్థితులలోతప్పకుండా మార్పు రావాలని అనుకున్నాను. ప్రజలు నన్ను గెలిపించడం జరిగింది. ఈ ఉన్న బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాను. ఎన్నో ఒత్తిడులు, రాజకీయ దౌర్జన్యాలు, ఆర్థిక ఇబ్బందులు వచ్చినా నా బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాను. ఎటువంటి చెడ్డ పేరు లేకుండా ఎటువంటి అవినీతి కార్యక్రమాలు లేకుండా, యంయల్ఏగా ఉన్నా, మంత్రిగా ఉన్నా సక్రమంగా నా విధులు నిర్వర్తించాను. ఆనాడు అక్కడున్న ఫ్యాక్షన్స్ దృష్టిలో పెట్టుకొని అధికారులందరికి చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. ఎక్కడయినా, ఎప్పుడయినా, ఫాక్షన్ రాజకీయాలకు దూరంగా ఉండాలని ఎన్నోసార్లు ఉద్రిక్తతలు వచ్చినప్పుడు, సమస్యలు వచ్చినప్పుడు మాకు చెప్పడం జరిగింది. ఏది ఏమయినప్పటికీ, అక్కడ సరయిన నిర్ణయంతో కూడిన చర్యలు రాష్ట్రప్రభుత్వం తీసుకోవడం వల్ల ఈనాడు జిల్లా రాజకీయాలలో, ముఠా కక్షలు తగ్గినాయి. ఈ తప్పుడు కేసులు పెట్టడంవల్ల కొన్ని వాస్తవ పరిస్థితులు ఏమంటే కొంత మంది బలి అయినారు. రాజకీయాల్లో కక్షలు పెరగడం సరయినది కాదు హత్యలు ఎక్కడ జరిగినా, దౌర్జన్యాలు ఎక్కడ జరిగినా, అక్కడున్న రాజకీయ నాయకుల తెలివితేటలవల్ల, ఫ్యాక్షన్ రాజకీయాల్లో వారికి అలవాటు ఉండడం వల్ల వారు కేసులు తప్పుదోవ పట్టించే మార్గంలో చేస్తున్నారు. 1990లో నా పేరు ఎఫ్ఐఆర్‌లో లేదు. ఇనెక్వెస్ట్ రిపోర్ట్‌లో వేరే పేరు వ్రాశారు. గుండ్లకుంట రామకృష్ణారెడ్డిఅని వ్రాసి. ఒక ముద్దాయిగా చేర్చిచెప్పారు. తరువాత సిబిసిఐడిలో ఉండగా, కేసులో నా పేరుగా మార్చి పెట్టడం జరిగింది. అన్యాయంగా నా మీద కేసు పెట్టడం జరిగింది. ఆ కుటుంబ సభ్యుడిగా ఉన్నాను. శివారెడ్డిగారు మా పినతండ్రి కావడంవల్ల ఏదో విధంగా రాజకీయంగా దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో చేశారని ప్రభుత్వానికి నేను అప్లికేషన్ పెడితే ప్రభుత్వం అప్పుడు విత్‌డ్రా చేయడం, అదే విధంగా, క్రింద కోర్ట్‌లో మహబూబ్‌నగర్ కోర్ట్‌లో పిటీషన్‌ని అలౌ చేసి నన్ను కేసు నుండి తొలగించి మిగతా వారి మీద ఛార్జెస్ ఫ్రేమ్ చేయడం జరిగింది. హైకోర్ట్‌కి వెళితే, సరయిన రీజన్స్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫైల్ చేయలేదు. పి.పి ఇచ్చిన గ్రౌండ్ సరిగ్గాలేదని మళ్లీ అవకాశం ఉంటే, అక్కడ వేయమని కోర్ట్ తీర్పు ఇచ్చింది. ధర్మాన ప్రసాదరావుగారు చెబుతూ, కోర్ట్ ప్రభుత్వాన్ని నిందించింది, మందలించిందని చెప్పారు. ప్రభుత్వం జీవోని సెటసైడ్ చేయడం లేదని హైకోర్ట్ తీర్పు ఇవ్వడం జరిగింది. అవకాశం ఉంటే మళ్లీ వేయమని అవకాశం కల్పించింది ఆ నాడు హైకోర్ట్. తరువాత మళ్లీ పిటీషన్ వేశారు. హైకోర్ట్‌లో అది డిస్‌మిస్ అయింది. అది వాస్తవం.ఒకసారి అలౌచేశారు. మిగతా వారు ఛార్జెస్ ఫ్రేమ్ చేశారు. హైకోర్ట్ జివోను సెటసైడ్ చేయలేదని చెప్పడం జరిగింది. ఇవన్నీ వాస్తవాలు. ఏమి ఏదయినప్పటికీ, ఈనాడు జరుగుతున్న పరిస్థితుల్లో నన్ను రెండవ పర్యాయం స్థానిక ప్రజలు శాసనసభ్యుడిగా ఎన్నుకున్నారు. ఆ ఫాక్షన్ రాజకీయాలు, అనవసరమయిన సమస్యలు, స్వార్థ రాజకీయాలు అవసరం లేదు. అటువంటి పరిస్థితులు పోవడానికి ముఖ్యమంత్రిరాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎన్నో చర్యలు చేపట్టారు. మంచిగా నడుచుకోవాలి, స్వార్థ రాజకీయాల కోసం మనుషులను బలి చేయవలసిన అవసరం ఉండరాదు. ఇది శాశ్వతం కాదు. కాబట్టి భవిష్యత్తులో ఆ విధంగా జరిగే పరిస్థితులు ఏమయినా ఉంటే అటువంటివి జరగకుండా చూడాలి. దౌర్జన్యాలను న్యాయపరంగా ఎదుర్కొంటున్నానుతప్ప ఏ విధమయిన దౌర్జన్యాలు చేసిన పరిస్థితి దాఖలాలు లేవు. నేను పదవ తరగతి నుండి బయట చదివాను. ఇంజనీరింగ్ అయ్యేవరకూ వరంగల్‌లో ఉన్నాను. బెంగుళూరులో సత్యసాయి కాలేజీలో చదివాను. అయినా నా పేరు ఇన్‌క్లూడ్ అయింది. ఏది ఏమయినప్పటికి ఈవిధంగా తప్పుడు కేసు పెట్టి ఇబ్బంది పెట్టడం జరిగింది. ఒక్కసారి ఇక్కడున్న పరిస్థితులను చూసినట్లయితే తెలుస్తుంది. ఇప్పటికయినా వాస్తవాలు మాట్లాడి ముందుకు రావడానికి ప్రయత్నం చేయాలి. రాజకీయాల కోసం తప్పుడు కేసులు పెట్టడం మొదలైనవి ఎన్‌కరేజ్ చేయరాదు. అలా చేస్తే సమస్యలు

పెరుగుతాయి. వాస్తవంగా, నైతిక విలువలను మనం పాటించాలని మనఃసాక్షిగా హత్యారాజకీయాలను అరికడితేతప్ప వేరే దారి లేదు. ఇక్కడ ఎంతో మంది ఎన్నో పర్యాయాలు ఎన్నికయినవారున్నారు. ఏదయినా తప్పు చేసి ఉన్నట్లయితే అనుభవించడానికి సిద్ధంగా ఉన్నాను. ఏది ఏమయినా ఈనాడు ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాలవల్ల ఫ్యాక్షన్ కర్నూలు, కడప జిల్లాల్లో తగ్గాయి. అటువంటి పరిస్థితులకు దూరంగా ఉండడం జరుగుతోంది. అటువంటి రాజకీయాలను ప్రోత్సహించే ప్రసక్తి లేదు. అటువంటి వాతావరణం ఉన్న కడప, కర్నూలులో ఈనాడు ఎంతో మార్పు వచ్చింది. ఫాక్షన్ రాజకీయాలకు అందరం దూరంగా ఉండాలనే కఠిన నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. కొంత మంది స్వార్థం కోసం చేస్తున్నారు. అలా చేస్తే వారు అందుకు తగిన మూల్యం చెల్లించవలసినదే. గౌరవసభ్యులు చేసిన ఆరోపణలు సత్యదూరమయినవి. ఇది కోర్టులో ఉన్నందున ఎక్కువగా మాట్లాడడం మంచిది కాదు. ఈనాడు వారు చేసిన ఆరోపణలు భావ్యం కాదని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

**మ. 2.00**

**(అంతరాయం )**

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా మా మిత్రుడు ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడితే, శివప్రసాదరావు లేచి.....

(అంతరాయం )

నేను వ్యక్తి గతంగా శివప్రసాదరావు గారి గురించి మాట్లాడడం లేదు. సబ్జక్టు నుండి కూడా డీవియేట్ కావడం లేదు. 1999 ఎన్నికల సందర్భంగా శివప్రసాదరావు గారు చెపుతూ 'మా ఇంటిలోనే బాంబులు పేలాయని ' అంగీకరించారు. he has accepted శివప్రసాదరావు గారు ఒక మాట అన్నారు. 1999 ఎన్నికల సందర్భంగా చెపుతూ '' వీడు '' అన్నారు. దాన్ని బట్టే అర్థమౌతోంది శివప్రసాదరావు గారి నేచర్.

(అంతరాయం )

కావాలంటే మీరు రికార్డులు చూడండి. The nature of the Minister, you can understand ప్రజలు చూస్తున్నారు, వింటున్నారు. The nature of the Minister .... ఈ హౌజ్‌లో మీరు అబ్జర్వు చేసారు. '' వీడు '' అంటే ..... మీరు రికార్డులు చూడండి.

ఛైర్మన్ :- నేను వినలేదు. ధర్మాన ప్రసాదరావు గారు కూడా వినలేదు.

డా.కోడెల శివప్రసాదరావు :- నేను మాట్లాడిన స్పీచ్ మొత్తంలో ఒక్క వర్డ్ కుడా అన్ పార్లమెంటరీ లేదు. '' వీరు '' అన్నాను. వారు ఇయర్‌ఫోన్ పెట్టుకొంటే బాగుండేది. అయినా, కన్నాలక్ష్మీనారాయణ గారి ప్రస్తావనే లేదు. ఆయనకెందుకు ఆ విషయం.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :– అధ్యక్షా, శివ ప్రసాద్ గారు మాట్లాడుతూ 1999లో బాంబింగ్ కేసులో ఎఫ్.ఐ.ఆర్‌లో ఆయన పేరు లేదని అన్నారు. F.I.R. No. 336/99, V.Gurucharan Das, C.I., ఫైల్ చేసిన F.I.R.లో శివప్రసాద్‌గారు ముద్దాయిగా పెట్టారా ? లేదా ?

(అంతరాయం)

నాకు తెలిసినంతవరకు, గ్రామాల్లో నుయ్యి దిబ్బల్లో బాంబులు పేలినా, ఆ నూతిని ఎవరు త్రవ్వినా వారిని పోలీసులు తీసుకువచ్చి ముద్దాయిలుగా పెడుతున్నారు. ఆ విధంగా మనం చూస్తున్నాము. హోం మంత్రి గారు చెప్పాలి. ఇప్పుడు శివప్రసాద్ గారు మాట్లాడుతూ ఆయన ఇంటిలో బాంబులు పేలాయని చెప్పారు. ఆ ఇంటిని లీజుకి ఇచ్చానని చెప్పారు. మరి ఆ డాక్టరు పై కేసు నమోదు చేసి అరెస్టు చేశారా ? అని మంత్రి గార్ని అడుగుతున్నాను. నాకు తెలిసినంత వరకు మంత్రి అయ్యేనాటికి, హైదరాబాదులోని ఒక పోలీసు స్టేషన్‌లో సెక్షన్ 420 క్రింద ఒక చీటింగ్ కేసు మంత్రి గారిపై రిజిస్టర్ అయిందా ? లేదా ? Let the Minister kindly clarify యూసుఫ్‌గుడాలో ఒక సైట్ ఉంది, మోసం చేసి ఆ సైట్ తీసుకొన్నారని, ఒక పార్టీ కోర్టుకి వెళితే ఆ కోర్టు రెఫరెన్స్ పై పోలీసు స్టేటషన్‌లో ఈయనపై కేసు పెట్టారా? లేదా?

(అంతరాయం)

మంత్రి గారు మాట్లాడుతూ, 1966 కేసుల గురించి చెప్పారు. నేను వాటి విషయాల్లోకి వెళ్లడం లేదు. 1987లో నేను మంత్రిగా ఉన్నప్పుడుగానీ, శాసనసభ్యునిగా ఉన్నప్పుడు గానీ నేను ఇటువంటు దుశ్చర్యలకు పాల్పడినా చెప్పమని మంత్రి గారే అన్నారు. నేను ఒక సంఘటన చెపుతాను. 1987లో దేశివరం గ్రామంలో జరిగిన ఘటన, గుంటూరు జిల్లాలోని ప్రజలందరికీ తెలుసు. వేరే చెప్పక్కరలేదు. 1998 ఎన్నికలప్పుడు, కొండపల్లి వెంకటేశ్వరరావు, బి.జె.పి. తరఫున పోటీ చేస్తే, ఎన్నికల్లో పోటీ చేస్తావా అని ఇంటికి వెళ్లి కొట్టిన సంఘటన గుంటూరు జిల్లా వాసులందరకు తెలుసు. నేను శివప్రసాద్ గార్ని అడగడం లేదు. ఎవరైతే సమాధానం చెపుతారో ఆ మంత్రి గారు క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. అందరం ఎన్నికల్లో గెలిచాము. నేను పర్సనల్ అలిగేషన్స్‌లోకి వెళ్లడం లేదు. దురదృష్టకరం ఏమంటే, బి.జె.పి. ఫ్లోర్ లీడరు రామ జన్మభూమి గురించి చాలా ఎక్కువగా మాట్లాడారు. వీటి విషయమై మాట్లాడాల్సినప్పుడు అన్ని మాట్లాడతాము. వాటి జోలికి నేను వెళ్లడం లేదు. మంత్రిగారు నేనడిగిన దానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా.కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, కన్నా లక్ష్మీనారాయణ గారు మా జిల్లా ఎమ్.ఎల్.ఏ. గారు. ఆయనంటే వ్యక్తిగతంగా మాకు వ్యతిరేకం లేదు. కానీ, వారు చెప్పేది ' రామునితో కపివరుడిట్లనియే' అన్న చందంగా ఉంది. బాంబులు ఎక్స్‌ప్లోడైనవి నా బిల్డింగ్‌లోనే అని చెప్పాను. కానీ, నా బిల్డింగ్ నా పొసెషన్‌లో లేదని కూడా అన్నాను.

ఛైర్మన్ :– అది కూడా ఆయన చెపుతున్నారు.

డా. కోడెల శివప్రసాదరావు :– అధ్యక్షా, ఎఫ్.ఐ.ఆర్. కాపీ నా దగ్గర ఉంది. మీకు పంపిస్తాను. లోకల్ పోలీసులు పెట్టిన ఎఫ్.ఐ.ఆర్.లో నా పేరు లేదు. ఈ రోజు నాపై ఏ కేసు లేదు. కేసు ప్రభుత్వ విత్‌డ్రాయలే కాకుండా, కోర్టులో ట్రయల్ ఫేస్ చేసి అక్విటల్ అయింది. లోకల్‌గా ఉన్న ఫ్యాక్ట్స్‌ని బట్టి డిపార్ట్‌మెంట్ వారు నా పై ఉన్న కేసులను, కొన్ని విత్‌డ్రా చేసుకున్నారు. నేను ఎవరిపైనా వత్తిడి తీసుకురాలేదు. కన్నాలక్ష్మీ నారాయణ గార్ని నేనైతే అనడం లేదు కానీ, కంచర్ల రామారావు అనే గజదొంగని దాచిపెట్టారని పేపర్లలో వ్రాశారు. దేశివరం, నృసరావుపేట గ్రామాల్లో ఎవరు దౌర్జన్యం చేశారో, ఎవరు దహన కాండలు చేశారో,

ఎవరివల్ల ఆస్థి నష్టం జరిగిందో ఒకసారి వెరిఫై చేస్తే తెలుస్తుంది. నర్శరావు పేట నుండి ఊడ గొట్టిన నాయకులు, కాంగ్రేస్ పార్టీ వారు చెపితే, అవన్నీ ఎక్కించుకొని చెపుతున్నారు. కానీ దేశివరంలో దౌర్జన్యం చేసింది ఎవరో యింక్వయిరీ చేయించండి అధ్యక్షా. డాక్టరు పేరు కొండపల్లి వెంకటేశ్వరరావు. అతనిని నేను పట్టించుకోలేదు. అతను పార్టీనుండి వెళ్లిపోయాడు. అతనితో సంబంధం లేదు. అతనికి నాకు ఏమాత్రం బేదాభిప్రాయాలు లేవు. ఎందుకంటే చిన్న చిన్న వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, నేను మంత్రిగా ఉన్నప్పుడు కంచర్ల రామారావు అంటే ఇది ఎట్లా ఉందంటే 'పాడిందే పాడరా పాచిపళ్ల దాసరి ' అన్నట్టు ఉంది. గత 8 సంవత్సరాల నుండి అదే మాట్లాడుతున్నారు. అతని జోలికి వెళ్లడం లేదు. ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారు, ఆనాడు నేను మంత్రిగా ఉన్నప్పుడు ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. తరువాత 8 సంవత్సరాలుగా మీరు ప్రభుత్వంలో ఉన్నారు. నేను ఈ హౌజ్‌లో చాలాసార్లు ఛాలెంజ్ చేశాను. వారిలా గాలి పోగుచేసుకొని మాట్లడదలచుకొంటే చాలా మాట్లాడవచ్చు. అలా అనుకొంటే, తుఫాను వచ్చినప్పుడు, వరదబాధితులకు ఇచ్చే బియ్యం అమ్ముకొన్నది ఎవరో చాలా పేపర్స్‌లో వచ్చాయి. నేను వాటి గురించి చెప్పడం లేదు. ఏవైతే లీగల్‌గా పోలీసు కేసులు రికార్డ్ అయ్యాయో అవే మాట్లాడాను.

మ. 2.10

పేపర్లో వచ్చినది మాట్లాడితే చాలా మాట్లాడవచ్చు. 8 సంవత్సరాల నుంచి మీరు అధికారంలో ఉన్నారు. ఇప్పుడూ మీరు అధికారంలో ఉన్నారు. అది మీ చేతనైన తనమో, చేతకానితనమో నాకు తెలియదు. సిబిఐ ఫైల్ చేసిన ఎఫ్ఐఆర్‌లో కోడెల శివప్రసాదరావు గారి పేరు ఉందా లేదా? క్లారిఫికేషన్ కావాలండీ.

ఛైర్మన్:- సిబిఐ తయారు చేసిన ఫైల్ ఏమిటి?

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :- అధ్యక్షా, సిబిఐ ఫైల్ చేసిన ఎఫ్ఐఆర్ కాపీలో కోడెల శివ ప్రసాద్ రావు గారి పేరు ఉందా లేదా?

(అంతరాయం )

SRI KADIAM SRIHARI: You people are just wasting the time of the House.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ :- మంత్రి గారికి మీరు చెప్పండి. ఇప్పుడు మేము సబ్జెక్ట్‌కు కన్‌ఫైన్ అయ్యే ఉన్నాము. సబ్జెక్ట్‌ను డీవియేట్ కాలేదు. మీ మంత్రి గారికి చెప్పండి . వాళ్లు డీవియేట్ అయ్యారు కాబట్టి చెప్పాము.

(అంతరాయం )

నేను మీ ద్వారా మంత్రి గారిని కోరేది, సిబిఐ ఫైల్ చేసిన ఎఫ్ఐఆర్‌లో కోడెల శివ ప్రసాద్ రావు గారి పేరు వుందో లేదో క్లారిఫై చేయండి . లేదంటే నేను మీకు ఎఫ్ఐఆర్ కాపీ పంపిస్తున్నాను. మీరు ఒకసారి చూడండి.

శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి :- అధ్యక్షా, ముఖ్య మంత్రి గారు చెప్పాలి. ఇందాక ముఖ్య మంత్రి గారు మీ లాంటి వారా వాళ్ల మీద క్రిమినల్ కేసుల గురించి ఈ అసెంబ్లీలో చర్చించేది అంటూ చాలా వెటకారంగా మాట్లాడారు. కానీ నిన్నటి నుంచి మా జిల్లా ఎస్పి గారికి ఫోన్ చేశారు, డిఎస్పికి ఫోన్ చేశారు, కనుక్కున్నారు. మమ్మల్ని గురించి కనుక్కుని ఏమీ లేదని

వాళ్లందరూ తెలుసు కున్నారు. మా మీద ఆరోపణలు వుంటే ఈ హౌస్‌లో ప్రస్తావించాలని కూడా వాళ్లు ఆలోచించారు. ఓ.కె. రైట్. మంచిది మేము అడుగుతున్నాము. కోడెల శివప్రసాద రావు గారు బాడుగకు తమ బిల్డింగును యిచ్చాము అంటున్నారు. డాక్టర్లు బాడుగకు తీసుకుంటే వాళ్లకు బాంబులు చేయవలసిన అవసరం ఏముంది? అంటే వాళ్లు బాంబులతో వైద్యం చేస్తారా? బాంబులతో చికిత్స చేస్తారా? శివప్రసాద రావు గారి ఇంట్లో బాంబులు ఎందుకు పేలాయి? ఇంట్లో బాంబులు పేలి నలుగురు చనిపోతే, అదీ ఆయన సొంత ఇంట్లో డాక్టర్లు బాడుగకు తీసుకున్న వారు స్టేట్ బ్యాంకు నుంచి అప్పులు తీసుకువచ్చి బాంబులు చేసుకుంటున్నారా? అప్పులు తీసుకు వచ్చింది బాంబులు చేసుకోవడానికా? ఏమిటి మీరు మాట్లాడతారు? ఎక్కడయినా న్యాయం వుంటే , అన్యాయం ఉంటే ఒప్పుకోవాలి. అది తప్పేమీ కాదు. వారు ఎందుకు లోను తీసుకున్నారు? బ్యాంకు లోను తీసుకుని బాంబులు చేశారా? బాంబులతో ఏమి చేశారు ? ఆ బాంబు మందులతో వైద్యం చేస్తారా? ఏమైనా చికిత్స చేస్తున్నారా? బాంబులు ఎందుకు పేలాయి? మేము అడిగేది సిబిఐ పర్మిషను ఇప్పించండి. కేంద్రంలో ముఖ్యమంత్రి గారికి పలుకుబడి ఉంది. దానిని ఉపయోగించి కేంద్ర మంత్రులతో మాట్లాడి సిబిఐకి పర్మిషను ఇప్పించండి . న్యాయం ముందు నిలబడండి. చట్టం ముందు నిలబడండి . దోషులు కాదని కోర్టులో తేలిన తర్వాత మంత్రిగా పదవులు ఇచ్చుకోండి.

ఇక, రామసుబ్బారెడ్డి మంత్రి గారు. ఆయన మీద గవర్నమెంటు జిఓ ఇష్యూ చేసింది . ఎందుకు చేసింది? కోర్టు వద్ద నిలువమనండి . కోర్టు ఆయనను అనవసరంగా అన్యాయంగా కేసులో చేర్చారంటున్నారు. మీ నిర్దోషిత్వం బయట పడుతుంది. మీరు ఎందుకు విత్ డ్రా చేసుకోవాలను కుంటున్నారు? న్యాయ వ్యవస్థ మీద, నమ్మకం ఉంది , గౌరవం వుంది అని ముఖ్య మంత్రి గారు చెబుతూ వుంటారు. మరి కేసులను ఎందుకు విత్‌డ్రా చేసుకుంటారు? న్యాయస్థానం ముందుకు పోయి కోర్టులో విచారణ జరుపుకుని నిర్దోషులుగా నిరూపించుకుని కేసును కొట్టివేయించుకోండి . మీ చర్యలను కోర్టులన్నీ నిరసించాయి. ఈ రోజు మహబూబ్ నగర్‌లో మంత్రిగా ఈ రాష్ట్ర మంత్రిగా హౌసింగ్ మంత్రిగారు కోర్ట్ ముందు నిలబడాలి . నెలరోజులు విచారణ జరిగితే, ఇలాంటి వారిని మంత్రులుగా చేయడం ఎంతవరకు సమంజసం? అది సమంజసం కాదని , మంచిది కాదని చెబుతున్నారు. మీ హక్కును మేము కాదనడం లేదు. అందరూ కూడా మాట్లాడతారు.

జమ్మలమడుగుకు సంబంధించిన కేసులలో ముద్దాయిలను విత్‌డ్రా చేయడం జరిగింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేసులు ఎందుకు విత్‌డ్రా చేసింది? ఎందుకు జిఓలు ఇష్యూ చేస్తున్నారు? ఈ రాష్ట్ర ప్రభుత్వమే అందరికంటే ఎక్కువగా కేసులు విత్‌డ్రా చేసింది . కావాలంటే వైట్ పేపర్ పెట్టమనండి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్యాక్షనిస్టులను ప్రోత్సహిస్తున్నది. మంత్రి రామసుబ్బా రాయుడు గారు చెప్పారు పోలీసులలోనూ, ప్రభుత్వం లోనూ ఫ్యాక్షనిజం తగ్గేలా చైతన్యం వచ్చిందని. ప్రజలలో చదువుకున్న వారు ఉన్నారు. వారు ఈ ఫ్యాక్షనిజం వల్ల ఉపయోగం లేదని గ్రహించారు. వారిలో మార్పు వచ్చింది తప్ప మరోటి కాదు. ఈ ప్రభుత్వం ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహిస్తున్నది.

రాజశేఖర రెడ్డి గారి తండ్రి రాజా రెడ్డి గారిని హత్య చేయడం జరిగింది.

(అంతరాయం )

ఛైర్మన్ :- కాంట్రవర్షియల్ చర్చలు వద్దు. హరికథలు చెబుతారా? రాజశేఖర రెడ్డి గారి తండ్రి హత్యకు దీనికి సంబంధమేమిటి? మీరు సబ్జెక్ట్‌కు సంబంధించి మాట్లాడండి.

శ్రీ ఎన్.వరద రాజులు రెడ్డి :- అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారి తండ్రి హత్య కేసులో ఉన్న ముద్దాయిలను అరెస్ట్ చేసి కోర్టుకు పంపించి న్యాయస్థానం ముందు నిలబెట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అటువంటి వారికి ఈ ప్రభుత్వం రక్షణ

కల్పించి పోలీసు ఎస్కార్ట్ ను ఇచ్చింది. అది ఈ ప్రభుత్వం ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహించడం కాదా? ప్రభుత్వం క్రిమినల్ ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహిస్తున్నది. లేకపోతే వారికి ఎందుకు ఎస్కార్ట్‌ను యిచ్చింది? ముద్దాయిని అరెస్ట్ చేసి, కోర్ట్ ముందు నిలబెట్టాలి. న్యాయస్థానానికి వెళ్లాలి. వారి తీర్పును పొందండి. దోషులు కాదని కోర్ట్ ద్వారా కేసులను కొట్టివేయించుకోండి. ఎటువంటి అభ్యంతరం లేదు. కోడెల శివ ప్రసాద్ రావు గారికి ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వంతో సిబిఐ పర్మిషను ఇప్పించమనండి. తర్వాత న్యాయస్థానాల వద్ద నిలబడి కోర్టుల వద్ద కేసులు కొట్టి వేయించుకోమనండి . అది చాలా సంతోషం .
ఇక ప్రొద్దుటూరులో టిడిపి తరపున పోటీ చేసిన అభ్యర్థి సరిగా నాకు గుర్తు లేదు, బహుశా అతనికి 1999 నవంబరు నెలలో 6 నెలలో, మూడు నెలలో జైలు శిక్ష పడింది. అతను జైలు శిక్ష అనుభవించాడు.

(అంతరాయం )

ముఖ్య మంత్రి గారు కేంద్రంలో తమ పలుకుబడిని ఉపయోగించి సిబిఐ ఎంక్వయిరీ చేయించాలి. దాని ద్వారా నిజానిజాలు నిగ్గు తేల్చాలి.

శ్రీ జక్కంపూడి రామమోహన్ రావు(కడియం) ః- అధ్యక్షా, శాసన సభలో మనం చర్చించుకున్నంత మాత్రాన శిక్షలు మారిపోవు. ఉదయం కోడిపుంజు లేచి కొక్కొరోకో అంటుందో లేదోగానీ నీతి నిజాయితీ , నీతి నిజాయితీ అని ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ అనక తప్పరు. రామకృష్ణుడు గారు కొత్త విలువలను తీసుకు రావాలనీ, కాపాడాలనీ అంటూ ఎన్నో సదస్సులు కండక్ట్ చేస్తారు. ప్రకటనలు చేస్తారు. తోటి సహచర మంత్రులను కాపాడుకునే ప్రయత్నం చేయండి, మీ గౌరవాన్ని పెంచుకోండి అని చెప్పడం కోసం ఇక్కడ చర్చ వచ్చింది తప్ప, శిక్షలు వేసే కార్యక్రమం కాదు. దురదృష్టం ఏమంటే ముఖ్య మంత్రి గారన్నది కరెక్టే. కొన్ని సందర్భాలలో మేము కొంత దురుసుగా, కోపంగా ప్రవర్తించాము. కానీ ఆయన ఆ విధంగా అలా అంత హేళనగా అన్నారు. అది చాలా బాధగా వుంది. మేమూ సహచర శాసన సభ్యులమే. మమ్మల్ని అంత హీనంగా వీళ్లా, ఈ చర్చలో పాల్గొనేవాళ్లు అనడం ఏమిటి? ఆయన మా రాజమండ్రికి వస్తే మాతో చక్కగా మాట్లాడతారు. తమతోబాటు మమ్మల్ని కూడా జీపులో ఎక్కించుకుని తిరుగుతారు. ఆయనతోబాటు భోజనం పెడతారు. ఆయనతోబాటు కలిసి మేము కూర్చుంటాము. మరి మేమందరం అంత క్రిమినల్స్ అయినపుడు మమ్మల్ని బయటకు గెంటివేయాలిగానీ, వారి కారులో ఎక్కించుకుని ఎలా తిరుగుతారు? మాకు అడిగే రైట్ లేదా? ఆయన గెలిస్తే , కోడెల శివ ప్రసాద రావు గెలిస్తే ప్రజలు గెలిపించారట. ప్రజలు న్యాయం చెప్పారట. మేము గెలిస్తే ఏమో మేమేదో అక్రమంగా గెలిచినట్లు మాట్లాడతారు.

దయచేసి మా రిక్వెస్ట్ ఏమంటే ఇక్కడ రెండు విషయాలున్నాయి. ఒకటి కోడెల శివ ప్రసాద రావు గురించి ఆయన వ్యక్తిగతమైన విమర్శలు చేయడం లేదు. కేవలం అక్కడ జరిగినటువంటి సంఘటనల మీద మీరు పూర్తి స్థాయి విచారణకు అవకాశం కల్పించండి. మీరు part and parcel of the Central Government కనుక మీరు అవకాశం కల్పించి పూర్తిగా మీ మీద పడిన మచ్చను తొలగించుకోవలసిందిగా చెబుతున్నాను.

సభ ద్వారా ఒక చిన్న సజెషను ఇస్తున్నాను. సిబిఐ పర్మిషను అడిగితే సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషను ఇవ్వలేదు అన్నది ధర్మం కాదు కదా? అక్కడ మీకు ఉన్నటువంటి ఇన్‌ఫ్లూయెన్స్‌ను ఉపయోగించి ఇప్పుడైనా రెకమెండ్ చేయండి . వారు మీ సహచర సభ్యులు కదా. ముఖ్యమంత్రి గారు సెంట్రల్ కు రెకమెండ్ చేసి వారి పర్మిషను తీసుకుని పూర్తి స్థాయి విచారణ జరపడానికి సిబిఐకి కోపరేట్ చేయండి . మనం సిబిఐకి పర్మిషను ఇచ్చినా, లేకపోతే జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసినా, లేక పోతే ఏదైనా పెద్దపెద్ద ఎంక్వయిరీ కమిటీలు వేసినా సుఖం ఏముంది? మనకు కావలసిన కోపరేషన్ ఇవ్వాలి.
మ.2.20

అప్పుడు మీకు మంచి జరుగుతుంది, మీ క్యారక్టర్ గౌరవంగా వుంటుంది. శ్రీరామసుబ్బారెడ్డిగారి విషయంలో సింపుల్ , సెషన్‌కోర్టులో సిఆర్‌పిసి 321 క్రింద విత్‌డ్రా చేశారు. అక్కడ జడ్జిగారు ఒప్పుకోలేదు. మళ్లీ హైకోర్టు, సుప్రీం కోర్టు, నంబరు ఆఫ్ టైమ్స్ ప్రభుత్వానికి అవమానం జరిగింది. నేను కూడా ఒక మర్డర్ కేసులో ఇరుకున్నాను, వారు ఇరికించారని అన్నాను, వారు లేదని అన్నారు. గతంలో 1989లో ఇదే హౌస్‌లో మంత్రులు, శాసన సభ్యులు, ఆ రోజు సబ్జెక్టు లేవనెత్తి 45 నిముషాలు అదే పనిగా మాట్లాడారు. మేము ఇప్పుడు మాట్లాడాలి అంటే మొదట్లో గంట టైము వేస్టు చేశారు. ఎట్లా విత్‌డ్రా అవుతారని చెప్పి ఆ రోజున మామీద ఆరోపణలు చేయలేదా? జడ్జికి సబ్‌మిట్ చేయగానే వేసినటువంటి చార్జి షీట్‌ను పరిశీలిస్తారు, ఇన్‌వెస్టిగేషన్ రిపోర్టు సబ్‌మిట్ చేస్తారు. ఫ్యాక్ట్స్ మీద నమ్మకం కలిగితే జుడిషియల్ అధికారులు కేసు విత్‌డ్రా చేయడానికి ఇష్టపడతారు, రికార్డ్స్ చూడగానే అనుమానం వస్తే విత్‌డ్రా చేయరు. ఫలానా ముద్దాయి తప్పు వుంది అనుకొంటే ఆ రకంగా కోర్టు మిమ్ములను నమ్మలేదు. అందు గురించి కేసు విత్‌డ్రా చేయడానికి వాళ్లు ఒప్పుకోలేదు. వంగవీటి మోహనరంగారావు మర్డరు గురించి చాలా చక్కగా చెప్పారు. ఆయన హోం మంత్రిగా ఉన్నప్పుడు విజయవాడలో వందలాదిమంది పోలీసులు చుట్టూ వుండగా బాంబులు వేసి వంగవీటి మోహనరంగారావు చనిపోవడానికి హోం మంత్రిగా ఎందుకు రిజైన్ చేయవలసి వచ్చింది? శ్రీ ఎన్.టి.రామారావు గారు తొలగించారా? వారు 1966 విషయాలలోకి వెళ్లారు, మేము చూడలేదు, పుట్ట లేదు.

చైర్మన్: నేను ఇర్రెలెవెంటు అంటున్నాను.

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: అధ్యక్షా,............

చైర్మన్: నో ప్లీజ్

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: అధ్యక్షా, రుజువులు ...................................

చైర్మన్: దట్ విల్ నాట్ గో ఆన్ రికార్డు.

శ్రీ జక్కంపూడి రామమోనరావు: అధ్యక్షా, కోడెల శివప్రసాద్‌రావు పరిస్థితిలు ఏమిటో, జక్కంపూడి రామమోహనరావు పరిస్థితులు ఏమిటో, మేము ఏ విషయంలో ఎలావుంటామో, తెలియనది కాదు. నేను మూడు కేకలు , ఆరు అరుపులు వేయవచ్చు, ఆయన మూడు మర్డర్లు 6 సంగతులు, కోడెల శివప్రసాద్‌రావుగారు అక్కడ ఉన్న ఇల్లు డాక్టరుకు అద్దెకు ఇచ్చామని అందమైనటువంటి స్టోరీ చెప్పారు.

(అంతరాయం)

చైర్మన్: సబ్జెక్టుకు ఇర్రెలెవెన్సు అక్కరలేదు. ఇదే గంటల కొద్ది కంటిన్యూ చేస్తారా? దానికీ రంగారావు మర్డరుకు సంబంధం ఏమిటి? దీని మీద మాట్లాడానికి ఆయన సిద్దం అవుతున్నారు.

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామమోహనరావు: అధ్యక్షా, అసలు 307 రెండు కలిపి 7 కేసులు హోం మంత్రిగా ఉన్నప్పుడు విత్‌డ్రా చేయించుకున్న మాట వాస్తవం కాదా? ఎన్.టి.రామారావు ముఖ్యమంత్రిగా ఉండగా 7 క్రిమినల్ కేసులు విత్‌డ్రా చేయించుకున్నారు. ప్రతి కేసులో ఎలా తప్పుకోవాలో ,ఏమి చేయాలో అందులో దిట్ట ఆయన క్రిమినల్స్‌లోనే బాగా ఫేమస్, మనందరికి తెలుసు. ఇది ముఖ్యమంత్రిగారికి తెలుసు. ముఖ్యమంత్రిగారు స్వయంగా శాసన సభలో ఎవరెవరు దొంగ సారా, బ్రాంది వ్యాపారం చేస్తు న్నారో జన్నత్‌హుస్సేన్‌గారు ఇచ్చిన రిపోర్టును వారి పార్టీకి చెందిన 76 మంది శాసన సభ్యులు ఉన్నారని చదివి వినిపించారు. ముఖ్యమంత్రిగారు నీతి, నిజాయితీ అంటారు, మీ గౌరవాన్ని మీరు పెంచుకోండి, కొత్త పందాలో మనం అందరికి ఆదర్శంగా......

(అంతరాయం)

చైర్మన్: నో ప్లీజ్

డా. కోడెల శివప్రసాద్‌రావు: అధ్యక్షా, అవకాశం ఇస్తే బుద్దులు పెడదారిన పడుతూ వున్నాయి, ఆరోపణకు కూడా ఒక హద్దు ఉండాలి, పద్దతి ఉండాలి, నేను స్పష్టంగా చెప్పాను. వంగవీటిరంగా హత్య, తరువాత వీళ్లు చేసినటువంటి దౌర్జాన్యాలకు రెండింటికి కూడా నేను బాధపడి రాజీనామా చేయడం జరిగింది. అంతే తప్పితే , కుట్ర అని ఈ రోజు చెబుతున్నారు. కొద్ది రోజుల క్రితమే రంగా హత్య కేసులో సాక్ష్యాలు లేక కేసు కొట్టి వేయడం జరిగింది . ఆయన అంటే అంత కారిపోయేవాళ్లు ఒక్కరు కూడా సాక్ష్యం ఎందుకు చెప్పలేకపోయారు? నేరస్థులు ఎవరో బయట పెట్టలేకపోయారు. అంత బాధ్యత లేని వాళ్లు రకంగా గురించి మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

ఆగవయ్యా నీతి తక్కువ మాటలు మాట్లాడతారు. మొదటిసారిగా రాష్ట్ర చరిత్రలోతనే ఎన్నడూ లేని విధంగా కేసును రంగారెడ్డి కోర్టు ఇటీవలనే కొట్టివేశారు. ఎవరైతే ఆరోపణలు చేశారో, కంప్లైంటు ఇచ్చారో , వారే సాక్ష్యం చెప్పడానికి ముందుకు రాలేదు.

(శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు నుండి అంతరాయం)

నోర్మూయి నీకు ఏమి తెలుసు? ఆరోపణలు చేసేది మాపైన చంపేటటువంటి వాళ్లు మీరు. ఐ ఫీల్ సారీ, అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్నారు.

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, హౌస్ ఆర్డర్‌లో లేదు, మంత్రిగారు చేసింది చాలా సీరియస్ ఎలిగేషన్సు, గౌరవ మంత్రిగారు అక్కసుతో నా పైన ఒక ఆరోపణ చేశారు.

(అంతరాయం)

1994లో శాసన సభ ఎన్నికలు జరిగినప్పుడు మా ప్రక్కన ఉన్నటువంటి కిల్లాన్ గ్రామంలో ఉన్నటువంటి ప్రభాకరరావు మీద , ఉషారాణి కుటుంబం మీద దాడి చేశామని ఒక మాట చెబుతున్నారు. కిల్లాన్ అనే గ్రామం నరసన్నపేట మండలంలో

ఉన్న గ్రామం, సొంత గ్రామం మెబగామ్  పోలాకి  మండలంలో వుంది. మెబగామ్ పరిసరగ్రామాలు  కాంగ్రెస్  పార్టీకి చాలా బలీయమైనటువంటివి.  అక్కసుతోటి  అధికార పార్టీకిచెందినటువంటి వారు గ్రామాన్ని సాధించాలని  అనేక హింసా కార్యక్రమాల ద్వారా,అక్కడ పోలీసుల ద్వారాను  రకరకాలు చర్యలు ద్వారాను చేస్తున్నటువంటి సందర్భంలో  కిల్లాన్ గ్రామం నుంచి పోలాకి మండల హెడ్ క్వార్టరుకు మెబగామ్ గ్రామస్తులు పోవలసిన అవసరం వుంది. రోడ్డు వుంది..

మ.2.30

పాలు తీసుకుని వెళుతున్న ఒక వ్యక్తి మీద దాడిచేసి ఆయనను దారి వెంబడిపోనీయకుండా, రోడ్డు వెంబడిపోనీయకుండా అటకాయించి, కొట్టి సైకిల్‌ను, పాలను తీసుకున్న సందర్భంలో గ్రామస్థులు నేచురల్‌గా రియాక్ట్ అయి అతనిని విడిపించటానికి వెళ్లారు.  ఇది 1995లో మండల పరిషత్ ఎన్నికలు జరిగిన సందర్భంలో జరిగింది.  దానిని సాకుగా తీసుకుని యూనానిమస్‌గా కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వాన్ని, మద్దతును అందిస్తున్న గ్రామం మీద అతి ఘోరంగా రెండు వ్యానులనిండా పోలీసులను తీసుకురావటం జరిగింది.  సంఘటన జరిగిపోయి గ్రామస్థులు అంతా ఎవరి ఇళ్లకు వారు వెళ్లిన తరువాత, కొందరు గ్రామస్థులు బస్టాండ్‌లో ఉంటే బస్టాండ్‌లో ఉన్నవారి మీద, ఇన్నొసెంట్స్  మీద ఫైరింగ్ చేసి టపటపమని అయిదుగురిని పోలీసులు కాల్చారు.  ఆ సంఘటనపట్ల రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ప్రతిస్పందన, మరియు ప్రతిపక్షాల కోరిక మేరకు ఒక కమిషన్‌ను నిర్వహించారు.  పద్మనాభయ్యగౌడ్‌గారు దర్యాప్తు నిర్వహించారు.  పోలీసులు అమానుషంగా దాడులు చేశారని, 5గురు మరణానికి కారకుల య్యారని వారు ఫైండింగ్స్ ఇచ్చారు.  అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు.  1995లో మీరు అధికారంలోకి వచ్చారు.  ఆ రిపోర్ట్‌ను అల్టిమేట్‌గా కేబినెట్‌లో డైల్యూట్ చేసి ఎవరైతే వీరి ఆదేశాల మేరకు గ్రామస్థుల మరణానికి కారణభూతులయ్యారో వారిని రక్షించే ప్రయత్నం చేశారు.  ఇంత సిగ్గుమాలిన చర్య చేసిన ప్రభుత్వం దానిని సమర్ధించుకోవటానికి నా మీదకు నెట్టే కార్యక్రమం చేశారు.  ఆరోజు నేనేమి అధికారంలో లేను.

ప్రతిపక్షంనుండి, బయటి ప్రపంచంనుండి అనేక ఆరోపణలు వచ్చాయి.  కేబినెట్‌లో చేరిన ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన  సీరియస్ విషయాలను సభ దృష్టికి తీసుకువచ్చినప్పుడు మీకు కోపం వస్తుంది, మాకు అభ్యంతరం లేదు.  కాని మా ధర్మాన్ని మేము నిర్వర్తించవలసిన అవసరం ఉన్నది.  ప్రజా జీవితంలో నిజాయితీ, నియమాలతో కూడిన జీవితాన్ని బ్రతకాలనే మనస్తత్వం కలిగిన మేము ఇటువంటి చర్యలను ప్రోత్సహించే అవకాశమే లేదు.  మీరు ఎటువంటి వ్యక్తిగత ఆరోపణలు చేసినా ప్రతిపక్షంగా మా బాధ్యతను నిర్వహించటంలో వెనుకాడేది లేదు.  చేరిన ఇద్దరు మంత్రులను మేము ప్రశ్నించటంలేదు, చేర్చుకున్న ముఖ్యమంత్రిగారిని మేము ప్రశ్నిస్తున్నాము.  ఇది ధర్మమా అని అడుగుతున్నాము.  ఇద్దరు వ్యక్తులను చేర్పించుకున్నట్లు వారే ఒప్పుకున్నారు.  మర్డర్ కేసులో టెక్నికాలిటీస్‌ను ప్రక్కన పెట్టండి.  తాను మర్డర్ కేసులో ముద్దాయినన్న విషయాన్ని రామసుబ్బారెడ్డిగారు చెప్పారు.  ఈనాడు గౌరవ శివప్రసాదరావుగారు చదివి విన్పించారు.  ఛార్జ్‌షీట్‌లో తన పేరు స్పష్టంగా ఉందని పేర్కొన్నారు.  ముద్దాయిగా వీరి మీద ఛార్జెస్ ఉన్నాయి.  పర్మిషన్ ఇవ్వలేదు,  పర్మిషన్ ఇవ్వనంత మాత్రాన అతను ఇన్నొసెంట్ అని తేల్చి చెప్పలేదు.  ఇన్నొసెంట్ అని ఎక్కడ ఆయనగురించి చెప్పారు?   రాష్ట్రం అంతా ఆయన చేసిన నిర్వాకం గురించి ప్రశ్నించినప్పుడు ఆయనకు ఎక్కడ క్లీన్‌చిట్ లభించింది?  మీరు కేబినెట్‌లోకి ఎలా తీసుకున్నారని మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను, ముఖ్యమంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.  మంత్రివర్గంలో చేరే అర్హత తమకు ఉందని వారి కోణంలో వారి వాదన విన్పించవచ్చు. దానిగురించి మేము మాట్లాడటంలేదు.  చేర్పించుకున్న  ముఖ్యమంత్రిగారి విజ్ఞతను మేము ప్రశ్నిస్తున్నాము.  వారు క్లియర్‌గా చెప్పాలి.  వారిద్దరినీ డ్రాప్‌చేయాలి.  ముఖ్యమంత్రిగారు ప్రజలకు క్షమార్పణ చెప్పాలి.  ఈ అంశం ఆ రెండు చర్యలద్వారా

మాత్రమే ముగుస్తుంది. ప్రజలలో ఈ ప్రభుత్వం అపఖ్యాతి పాలవుతుంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు వారిద్దరినీ క్యాబినెట్‌నుండి తొలగించాలి. ఇటువంటి తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతారో ఈ సభద్వారా చెప్పాలని మీకు మనవిచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: వారు ★★ ** అని అన్నారు. రికార్డ్స్‌లో వచ్చింది. మంత్రిగారు ★★ అన్నారు. కావాలంటే అడగండి.

ఛైర్మన్: నేను తొలగిస్తాను.

డా. కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, వారు చేసిన ఆరోపణలన్నింటికీ నేను సమాధానం చెప్తాను. Kindly listen.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: నేను అడిగితే ఆయనకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వటం ఏమిటి? నేను మాట్లాడిన తరువాత ఇవ్వండి సర్. నేను మాట్లాడిన తరువాత చెప్పమనండి సర్.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఈ హౌస్ వారికొరకేనా అధ్యక్షా?

డా. పి. శంకరరావు: వారికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి సర్.

(అంతరాయం)

డా. కోడెల శివప్రసాదరావు: వారు 74 నిబంధన క్రింద నోటీసు ఇచ్చారు. వారు చేసిన ఆరోపణలన్నింటికీ సమాధానం చెప్తాను. అసలు ముక్కు, మొహం తెలియని వ్యక్తి , ఎంత అవాస్తవమైన ఆరోపణలంటే, రంగాగారు ఎవరో నాకు తెలియను కూడా తెలియదు, చూడటం తప్ప నాకు పరిచయం లేదు. అలాంటి వ్యక్తిని నేను ప్లాన్ చేశానంటే నిజంగా దారుణాతి దారుణమైన సంగతి. వ్యక్తిగత కక్షలు ఉన్నవారు కూడా చేయకూడని పని. ముక్కు, మొహం తెలియని వ్యక్తి చేశానని ఆరోపిస్తుంటే నేను ఆ మాట అన్నాను. నేను అన్న మాట నిజమే. అలాంటి తప్పుడు మాటలు మాట్లాడినందుకు ''నోర్మూయ్'' అని అన్నాను, అది వాస్తవం. I am withdrawing that word. He should also withdraw his basic allegations.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: నేను చెప్పేదేమంటే వందలాది మంది ఉన్నప్పుడు, ఈయన హోం మినిష్టర్‌గా ఉండగా, పోలీసులు వందలాదిమంది కాపలా కాస్తుండగా, ఎక్కడైనా అది సాధ్యమయ్యే పనా? రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడైనా సాధ్యమయ్యే పనా?

CHAIRMAN: You confine to the subject. ఇందిరాగాంధీగారిని ఎట్లా చంపారండీ? ఎందుకు అట్లా మాట్లాడతారు?

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: 5, 6సార్లు ఎమ్.ఎల్.ఎ.గా చేసి, ఇంత సీనియర్ మంత్రి అయి ఉండి, ఒకవేళ నేను నిజమో, రాంగో ఏదైనా మాట్లాడితే దానిని సరిచేసి చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉన్నది. అందుకు ఒక మంత్రిగారు ★★

** Expunged as ordered by the Chair.

అంటారా? ఏ మంత్రిగారు దీనిని సమర్థిస్తారు? నేను విత్‌డ్రా అయితే ఆయన విత్‌డ్రా అవుతారట. అంటే మంత్రిగారు కూడా నువ్వు దొంగంటే, నువ్వు దొంగంటారా? బాధ్యతగల గవర్నమెంట్‌లో ఒక ముఖ్యమైన స్థానంలో ఉండి నేను విత్‌డ్రా అయితే ఆయన కూడా విత్‌డ్రా అవుతానని అంటున్నారంటే, ఆయన ★★ అనేది యాక్సెప్ట్ చేసినట్లే కదా? నేను అనేది నిజం కాకపోతే నేను అన్‌పాప్యులర్ అయిపోతాను. ప్రతిదానికీ చక్కగా లేచి చెప్పే శాసనసభా వ్యవహారాల మంత్రిగాని, ముఖ్యమంత్రిగాని దీనికి ఏమి జవాబు చెబుతారో చెప్పమనండి. వారు చెప్పినట్లు వింటాము.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, notice is regarding induction of criminals into the Cabinet. We have clearly said that there is no such thing. ............

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అయిపోయింది కదా? What is the problem?

SRI P. ASHOK GAJAPATHI RAJU: This is our problem - cross talk. How a Ministry is constituted? We are creatures of the Constitution. If they want to call Sri Shiva Prasada Rao and Ramasubba Reddy as criminals, they need not come in this form. They can come straight. Where is your nose అంటే మొత్తం చూపించవలసిన అవసరం లేదు.

SRI D. NAGENDER: Where is your nose?

SRI P. ASHOK GAJAPATHI RAJU: Five Hon'ble members have signed. More honourable than the Leader of Opposition gave 281 notice . All types of issues have been raised - all types including sweeping remarks like all Cabinet Ministers are corrupt.

(INTERRUPTIONS)

మ.2.40

అధ్యక్షా, ఆయన చెప్పిన సారాంశమేమంటే - He has branded two of my colleagues as criminals and because they were in the Cabinet, the CM is a criminal - what logic is there in it?...

SRI D. NAGENDER: No. No. Not like that.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు: అధ్యక్షా, what logic is this?

SRI D. NAGENDER: He did not say like that. ....

(INTERRUPTIONS)

SRI P. ASHOK GAJAPATHI RAJU: What do you mean by criminals? Is it a number of cases against an individual. I think the Leader of Opposition will come first in this House. No one can accused him of being a criminal - at least not until now. Even lovable Shankar Rao has got a case against him. I cannot call him a criminal. It will be thoroughly and totally irresponsible on my part to call him a criminal.

(INTERRUPTIONS)

I cannot call him a criminal. We have to be convicted to become a criminal. There is a law of land. Some people have said that some cases are withdrawn.

డా.పి.శంకర రావుః అధ్యక్షా, నా మీద క్రిమినల్ కేసులున్నాయని వారు అన్యాయంగా చెబుతున్నారు. నా మీద క్రిమినల్ కేసులున్నాయని ప్రూవ్ చెయ్యమనండి. I will quit the Assembly. I will quit political career. He must take back his words.

CHAIRMAN: He says that there is no criminal case against you.

(అంతరాయం)

Dr. P.SHANKAR RAO: Sir, ఒక దళితుణ్ణి ఈవిధంగా అనడం అన్యాయం . ఒక దళితుణ్ణి అమానపరచేవిధంగా మాట్లాడడం సమంజసం కాదు. హీ మస్ట్ విత్‌డ్రా హిస్ వర్డ్... కోర్టులో ప్రూవ్ కాకముందే క్రిమినల్ అని మాట్లాడడం న్యాయం కాదు. He must withdraw his words. ఇందుకు ఆయన అపాలజీ చెప్పాలి. లేకపోతే నేను పోడియమ్ దగ్గర కూర్చుంటాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజుః అధ్యక్షా , నేను గౌరవ సభ్యులు శంకరరావు గారిపైన ఆరోపణలు చేయలేదు. వారు క్రిమినల్ కాదనే అన్నాను.

Dr. P. SHANKARA RAO: You advise him to withdraw the words.

CHAIRMAN: No. No. He is only telling that there is a case against you. Just because of it you cannot be called a criminal.

డా.పి.శంకర రావుః అధ్యక్షా, వారు నాపై కారెక్టర్ ఎసాసినేషన్ చేశారు. వారు రాజులు. ఒక రాజు గారు ఈ డెమోక్రసీలో ఈవిధంగా మాట్లాడతారా? He must take back his words. He must apologise for it. లేకపోతే నేను పోడియమ్ దగ్గరకెళ్లి కూర్చుంటాను. (అంటూ పోడియమ్ దగ్గరకు వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ పి. అశోక్ గజపతిరాజుః అధ్యక్షా , what is it? I said, 'Loveable Shankara Rao garu is not a criminal.' If he wants, I will withdraw it. I have no intention. If he wants I will apologise for calling 'Lovable Shankara Rao garu'. I have a tremendous affection .....

(INTERRUPTIONS)

Dr. P. SHANKARA RAO: He must take back his words.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I will take back whatever Shankara Rao garu wants me to take back. I called him 'a loveable person who can never be a criminal'. But he wants me to withdraw it.

(INTERRUPTIONS)

అధ్యక్షా , ఇది ఎంతవరకు వెళ్లిపోయిందంటే నేనేదో మహారాజునట. దళితులకు వ్యతిరేకమట. బాబూ, మహా ప్రభూ దండం (అంటూ రెండు చేతులు జోడించి నమస్కరించారు.)

CHAIRMAN: Let us not go into that. In his anger he has said something. Please. Let us close it.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I was born in 1951 in a Free India with all citizens' rights that are guaranteed under the Constitution. I am proud of my heritage. I am a third generation Legislator and not third generation factionist.

SRI D. NAGENDER: Don't get irritated Mr. Ashok. Cool down.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Why do I get irritated? I am only pained - P A I N E D. వారిచ్చిన నోటీస్ ఏమిటి అధ్యక్షా, they are branding two of our colleagues as criminals. మాపైన క్రిమినల్స్ అని అభండాలు వేసి.. మమ్మల్ని సమాధానం చెప్పమంటున్నారు. Every thing that was done was illegal. It is a Constitutional Government accountable to the people of Andhra Pradesh through this august House. No Cabinet Minister is a crminal. I can assure through you this House that no Cabinet Minister is a criminal. Of course, cases have been withdrawn. Bulk cases have been withdrawn even in the past. In one GO - GO.Rt. No. 2695 Home dt. 8-10-1993 - 87 cases - one shot. Another GO- GO.Rt.No.2823 dt. 18-4-1993 - 490 cases at a time and by GO.Ms.No.710 Home 27-12-89 - 490 cases - just one shot. GO.Rt.No.3910 Home dt. 27.12.1989 - 881 cases. I am proud to say that we have never withdrawn cases like this. Nothing un-constitutional is being done. We are committed to work very honestly. We are very transparent. Ours is a smart Government. Ours is a moral, accountable, transparent and responsible Government. We will be like that. మీరు దొంగ అంటే మీరే దొంగ అని సమాధానం చెప్పడం నావల్ల కావడం లేదని తెలుపుతూ దండం పెడుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI D. NAGENDER: Mr. Ashok. You are more smart than your Government.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రికల్)ః అధ్యక్షా, నాలుగు గంటలైంది అధ్యక్షా చర్చనేమో మంత్రివర్గంలో నేరచరితులున్నారన్న విషయం గురించి. నాలుగు గంటలు చర్చ చేసి.. సాధించిదేమిటి? కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుంది... వారేమో ఉన్నారంటారు... మీరేమో లేరంటారు. ఉన్నారో లేరో? ప్రభుత్వ చిత్తశుద్ధికి వదిలేస్తే సరి మీరు ప్రజల్లో ఉన్నవారు. దీనికి నాలుగు గంటల చర్చ ఎందుకండీ? మొత్తం చర్చ అంతా డైవర్ట్ అయిపోయి ఆఖరికి రెవిన్యూ మంత్రి గారు రెండు చేతులు జోడించి నేను దళితులకు వ్యతిరేకిని కాను మహా ప్రభూ అనేదాకా వచ్చింది. అనవసరమండీ ఈ విషయాన్ని ప్రభుత్వ చిత్తశుద్ధికి వదిలేసి మరొక మ్యాటర్ తీసుకోవడం మంచిది.
మ 2.50

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు నరసింహయ్యగారు వ్యక్తం చేసిన అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఇప్పటికే ఈ విషయం మీద నాలుగు గంటల పాటు చర్చ జరిగింది. ఒకే 74 మీద నాలుగైదు గంటలు చర్చ జరిపిన సాంప్రదాయం లేదు. వాళ్లు అడగవలసింది వాళ్లు అడిగారు, గవర్నమెంటు చెప్పాల్సింది చెప్పింది. ఎవరు నేరస్తులు, ఎవరు నేరస్తులు కాదో ప్రజలే నిర్ణయిస్తారు, దయచేసి మరొక సబ్జెక్ట్‌ను టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, అంతకు ముందు the Hon'ble High Court of Andhra Pradesh has observed in the judgment that the documents pertaining to the lease of the premises involved in the bomb blast were forged and the finger prints…….ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా-------------.

CHAIRMAN: It will not go into the records. Please. I am not allowing. Notices given under Rule 304 are postponed.

డా.వై.ఎస్ .రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను. అధ్యక్షా, రాష్ట్రంలో ఒక కేబినెట్ మినిస్టర్ ఏప్రిల్ నెల 19 వ తారీఖు నుంచి కేసు అయ్యేంతవరకు, రెండు వారాలు గాని నాలుగు వారాలు గాని, మహబూబ్‌నగర్ కోర్టులో ఉదయం

నుంచి సాయంత్రం వరకు ఒక ముద్దాయిలా నిలబడడం భావ్యమా? దయచేసి ఆలోచన చేయండి. ఒక మంత్రిగా, ఈ రాష్ట్ర మంత్రివర్గంలో ఒక సభ్యునిగా.. .. .. ..

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కోడెల శివప్రసాద్‌గారి గురించి ఇంతకు ముందే మాట్లాడడం జరిగింది. బాంబు బ్లాస్ట్ కేసులో ఈయనగారు ఇన్వాల్వ్ అయ్యారని స్పష్టంగా తేల్చి చెప్పిన తర్వాత, ఆయనను ప్రాసిక్యూట్ చేయడానికి సెంట్రల్ గవర్నమెంటు కాన్‌సెంట్ ఇవ్వలేదు కాబట్టి ఆ కేసు లేదని, సిబిఐ క్లీన్ చిట్ ఇచ్చిందని చెప్పి ప్రజలను మోసం చేయడం భావ్యం కాదు. ఇవి నైతిక విలువలు అనిపించుకోవు. ముఖ్యమంత్రిగారు కూడా హౌస్‌లో వున్నారు కాబట్టి ఖచ్చితంగా దీనికి జవాబు చెప్పవలసిన అవసరం వుంది. నైతిక విలువలను పరిరక్షించడానికి ఈ ఇద్దరు మంత్రులను కేబినెట్ నుంచి డ్రాప్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. కోడెల శివప్రసాదరావు గారిని మంత్రి వర్గంలోకి తీసుకోక ముందు, ఆయన గారిపై సిబిఐ కేసు డ్రాప్ చేయలేదనే విషయం ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు . సిబిఒ సెంట్రల్ గవర్నమెంటును పర్మిషన్ కోసం అడిగిన తర్వాత, ముఖ్యమంత్రిగారు తన ఇన్‌ఫ్లూయన్స్‌ను కేంద్ర ప్రభుత్వం మీద వాడి, శివప్రసాద్ గారిని ప్రాసిక్యూట్ చేయడానికి అవసరమైన పర్మిషన్‌ను ఇప్పించకుండా చేసిన విషయం కూడా వారికి తెలుసు . వీరు ప్రజలను మోసం చేశారు, ప్రజలను మభ్య పెట్టారు. మాకు కాదు క్షమాపణలు చెప్పాల్సింది, ప్రజలకు క్షమాపణలు చెప్పండి. కనీసం ఇప్పటికైనా నైతిక విలువలు పాటించేలా, వీరిద్దరిని కేబినెట్ నుంచి తొలగించండి. ప్రజలే మా దేవుళ్లని అంటారు, మీరు ఆ దేవుళ్లకు జవాబు చెప్పవలసిన అవసరం ఎంతైనా వుంది.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడుః అధ్యక్షా, ఇంతకు ముందే అశోక్‌గజపతిరాజు గారు చాలా స్పష్టంగా చెప్పారు. ఈరోజు వ్యక్తిగతంగా ఆలోచిస్తే, నాకు ఎవరి మీదా కక్ష లేదు. నా రాజకీయ జీవితంలో ఎక్కడా నేర చరిత్ర లేదు. అభివృద్ధినే నమ్ముకున్నాం . ప్రజలకు సేవల చేయాలని, సర్వీసునే ప్రధాన మోటో గా పెట్టుకుని, ఏ కార్యక్రమం చేసినా చిత్తశుద్ధితో పని చేస్తున్నాం . 1989-94లో వున్న సభ్యుల్లో కొంతమంది ఈనాడు కూడా ఈ హౌస్‌లో వున్నారు. ఆరోజు ఎన్‌టిఆర్ గారు ప్రతిపక్షంలో వున్నారు. మేమంతా అనంతపూర్ జిల్లాకు వెళ్లాం, అక్కడ జరిగిన అల్లర్లను కంట్రోల్ చేయలేకపోయాం . చిత్తూరు జిల్లాలో అయితే ఆ పీరియడ్‌లో ఎన్నో క్రైమ్స్ జరిగాయి, లెక్కలేనన్ని మర్డర్స్ జరిగాయి. నేను ఒక్కటే చెప్పాను, హత్యకు హత్య సమాధానం కాదు, ప్రజల్లో దీన్ని ఎక్స్‌పోజ్ చేద్దాం, ప్రజల్లోకి తీసుకుపోదాం, ఎవరు ఏవిధంగా హత్యా రాజకీయాలు చేస్తున్నారో చెప్పి, రాజకీయంగానే ప్రజల చేత బుద్ధి చెప్పించాలని ఆరోజు మేము నిర్ణయం తీసుకున్నాం . ఆ తర్వాత మీరు చూస్తే, 1995 లో జరిగిన ఎన్నికలలో చిత్తూరు జిల్లాలో మొత్తం 15 నియోజకవర్గాలలో 14 నియోజకవర్గాలను తెలుగుదేశం పార్టీ గెలుచుకోవడం జరిగింది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మీ నాయకులను వెనక నుంచి కామెంట్ చేసి చేసి, మీకు రన్నింగ్ కామెంట్రీ బాగా అలవాటైపోయింది. ఎక్కడైతే పోలీసు స్టేషన్లు తక్కువగా వుంటాయో, ఎక్కడైతే కోర్టులు తక్కువగా వుంటాయో, ఎక్కడైతే లిటిగేషన్స్ తక్కువగా వుంటాయో అక్కడ సమాజం అభివృద్ధి అవుతుందని, ఇంతవరకు అటువంటి వాటిని డిస్కరేజ్ చేస్తూ వస్తున్నాం . ఉదాహరణకు బి. వి. మోహన్‌రెడ్డిగారి నియోజకవర్గమైన ఎమ్మిగనూరులో గతంలో ఎంతో క్రైమ్, ఫ్యాక్షనిజం వుండేది. ఈరోజు ఫ్యాక్షనిజం లేకుండా, గన్‌మెన్ లేకుండా తిరిగే పరిస్థితులు అక్కడ ఏర్పడ్డాయి. ఫ్యాక్షనిజాన్ని నిర్మూలించాలని చాలా సందర్భాలలో చెప్పడం జరిగింది. మనసా, వాచా ఈరోజు దాన్ని ప్రాక్టీసు చేస్తున్నాం . ప్రతిరోజూ ఇక్కడ మాట్లాడుతున్నారు. మీటింగుల్లో చెబుతున్నారు, ప్రజల్లోకి తీసుకుపోతున్నారు. ఈ రాష్ట్రంలో ఫాక్షనిజం గాని, ఎక్స్ట్రిమిజం గాని, కమ్యూనిజం గాని, రౌడీయిజం గాని వీటన్నింటినీ పూర్తిగా ఏవిధంగా తగ్గించాలో ఆలోచిస్తూ, ఆ దిశలో పని చేస్తున్నాం .

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు విజ్ఞత కోల్పోయారు, కమ్యూనలిజం అంటున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: 42 రోజులు ఒకేసారి హైదరాబాదులో ఏవిధంగా వారి హయాంలో కర్ఫ్యూ విధించారో మనకందరికీ తెలుసు .

మ. 3.00

కమ్యూనిజాన్ని కూడా రూపుమాపాలి. అవుట్ డేటెడ్. దానిని కూడా రూపుమాపితే తప్ప, సమాజం బాగు పడే పరిస్థితి లేదు. ఆ కమ్యూనిజం కూడా పోవలసిన అవసరం ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్య: వారి మైండ్ సెట్‌లో మార్పు రాదు. కమ్యూనిజం అవుట్‌డేటెడ్‌గా కనిపిస్తోంది. కమ్యూనిజానికి, రౌడీయిజానికి తేడా తెలియకపోతే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ప్రపంచం మొత్తం మీదా కమ్యూనిజం పోయింది. దాని గురించి బాధ పడి లాభం లేదు. మావో సిద్ధాంతం పోయింది. డెంగ్‌షియాంగ్‌పింగ్ సిద్ధాంతం వచ్చింది. దానినే ప్రపంచమంతా కమ్యూనిస్టులు పాటించే దానికి వచ్చారు. నర్సింహయ్యగారు మాత్రం మావో సిద్ధాంతాలే పట్టుకున్నారు. అదే డిఫరెన్స్. నేను కమ్యూనలిజం అని అన్నాను. '' కావాలని ఉలిక్కి పడి లేచావు, ఎప్పుడూ అదే ఆలోచిస్తావు. నేను లేస్తేనే, నా నోటి నుంచి సమాధానం వస్తూనే, ఆ మాట వస్తుందేమోనని అనుకుంటావు''

క్రైమ్స్‌కు సంబంధించి, 1994-95 ఫిగర్స్ ఇస్తున్నాను. మర్డర్స్ 12,781 నుంచి 12,181కి తగ్గాయి. డెకాయిట్స్ 3,890 నుంచీ 2,452కి తగ్గాయి. రాబరీస్ 5,446 నుంచీ 3,919కి తగ్గాయి. రైడింగ్స్ 20,025 నుంచీ 17,462కి తగ్గాయి. తెఫ్ట్స్ 87,696 నుంచీ 65,425కి తగ్గాయి. రాయలసీమలో ఫ్యాక్షన్ మర్డర్స్ 197 నుంచీ 193కు తగ్గాయి. ఫ్యాక్షన్ రైడింగ్స్ 260 నుంచీ 243కు తగ్గాయి. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెనెన్స్, మిగతా విషయాలలో క్యాబినెట్‌లో కానీ బయట కానీ ఒకే విషయం చెబుతూ ఉంటాను. మనం అభివృద్ధి కార్యక్రమాలకే అంకితం కావాలి, పేదలకు నిజమైన సర్వీస్ అందించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా పోతే తప్ప ప్రజలు నమ్మే పరిస్థితిలో ఉండరు, దయచేసి మనమంతా ఆ విధంగా పోవాలని అనేక సందర్భాలలో పదే పదే చెబుతున్నాను.

ఈ రోజున కేసుల విషయం చెప్పారు. కోడెల శివప్రసాద రావు విషయంలో సిబిసిఐడికి రెఫర్ చేసిన తరువాత కాంగ్రెస్ నాయకులు కోర్టుకు పోయారు. కోర్టు నుంచి సి.బి.ఐకు ఇవ్వమని ఆదేశం వచ్చింది. ఒక్క నిమిషం కూడా జాప్యం చెయ్యకుండా వెంటనే రెఫర్ చేశాను. శివప్రసాదరావును సేవ్ చెయ్యాలనుకుంటే, హైకోర్టుకీ, సుప్రీంకోర్టుకీ పోయే అవకాశం ఉంది. ఆ రోజున సిబిసిఐడి వారు చెప్పారు. '' మేము కరెక్ట్‌గానే చేస్తున్నాము, అనవసరంగా కాంగ్రెస్ వారు చేస్తున్నారు, అప్పీలుకు పోతే నిలవదు'' అని చెప్పినా, వినకుండా వెంటనే సిబిఐకి రెఫర్ చేశాను. సిబిఐ ఒక నిర్ణయం తీసుకుంది. సెంట్రల్ గవర్నమెంట్ ఒక నిర్ణయం తీసుకుంది. దాని మీద కాంగ్రెస్ వారే కోర్టుకు వెళ్లారు. "At the time of hearing, the learned Government Pleader placed before the Judge that it is useful to produce paragraphs 3, 4 and of the said report for the present purpose. After taking up the investigation, the Central Bureau of Investigation exercised a large number of witnesses, collected relevant documents and materials and submitted with the samples as required for the purpose of investigation for forensic examination. On completion of the examination, the CBI wrote to the Competent Authority i.e. the Government of India, seeking the

consent to prosecute Dr. K. Sivaprasada Rao under Act. However, after due consideration, the Competent Authority i.e. the Ministry of Home Affairs, Government of India has not accorded consent as required under the Explosives Act 1908. In view of the facts and circumstances mentioned above, the report under Section 173 of Cr.P.C. may kindly be allowed to be closed" The report is signed by one Mr. R.S.Karti, DSP, CBI, SIC 4, New Delhi. The report was submitted in the court on 4-11-2001. It is seen from the above report that on completion of the report, CBI wrote to the Competent Authority seeking sanction to prosecute Dr. K.Sivaprasada Rao and four other persons for offences punishable under Section 5 of the Explosives Act, 1908. However, the Ministry of Home Affairs after due consideration has not accorded sanction as required under Section 7 of the Explosives Act, 1908 and in view of the facts and circumstances mentioned above, we accept the report and close the matter. The report was filed by the CBI will form part of the proceedings. The Writ Petition is disposed accordingly.

ఇది నేను చెప్పింది కాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. అది కరెక్ట్. కోర్టుని నమ్మరు, సిబిఐని నమ్మరు, సిబిసిఐడిని నమ్మరు, అసెంబ్లీ మీద నమ్మకం లేదు. కేవలం మీ దౌర్జన్యం మీదనే నమ్మకం తప్ప మరొకటి కాదు అని తెలియచేసుకుంటున్నాను. ఈ కేసు గురించి చాలా స్పష్టంగా ఆలోచించాము. నేను ఆ రోజున రెండవ సారి క్యాబినెట్‌లో శివప్రసాదరావుగారిని తీసుకోలేదు. నేను అప్పుడు తీసుకోలేదు అంటేనే అర్థం చేసుకోవచ్చు. నిర్దోషి అని తేలిన తరువాతే తీసుకుందామనే ఉద్దేశంతో తీసుకోలేదు. సిబిఐకి పోయిన దాని మీద కోర్టుకు పోయిన దాని మీద ఆయన నిర్దోషి అని ప్రూవ్ అయిన తరువాతే ఆలోచించి, తీసుకోవాలనే ఉద్దేశంతో తీసుకోవడం జరిగింది.

మరొకటి. రామసుబ్బారెడ్డిగారి కేసు. ఆయనకూ, ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డిగారికి కంపేరిజనా? ఒక్కసారి ఆలోచించండి. రాష్ట్ర ప్రజానీకం చూస్తున్నారు. ఈ రోజున అక్కడ ఉండే వ్యక్తులను చూస్తే, ఒక్కొక్కరూ లేచి మాట్లాడుతున్నారే. మీ వెనకాల అన్ని తప్పులున్నా, ధైర్యంగా మాట్లాడుతున్నారే. రామసుబ్బారెడ్డిగారి నోటి నుంచి ఒక్క మాట లేదు. అటువంటి వ్యకిని బలి పశువుని చేసి, మాట్లాడుతున్నారు. ఎఫ్.ఐ.ఆర్‌లో అతని పేరు లేదు. ఆ రోజున అతను రాజకీయాలలో లేరు. ఆయన పేరును వేరే పేరును మార్చి, ఇరికించి హెరాస్ చెయాలనుకుంటున్నారు. ఆ నియోజక వర్గంలో ఆయన ఎంతో ఇబ్బంది పడుతున్నారో ప్రతి వారికీ తెలుసు. అటువంటిది ఏదో చేశారని రాజశేఖర రెడ్డిగారు, మిగతా వారు అంటున్నారు.తామేదో గొప్ప నాయకులనీ, సచ్ఛీలురని, ఎటువంటి ఫ్యాక్షన్స్‌తో సంబంధం లేదని, నీతీ నిజాయితీలతో ఉన్నట్లు, వీరి మీద కేసులు ఉన్నాయి కనుక ఏ విధంగా తీసుకుంటారని అడుగుతున్నారు. దానిని బట్టే అర్థం అవుతోంది. నేను మా పార్టీ వారికి చెబుతూ ఉంటాను, " కాంగ్రెస్ నాయకులు హత్యా రాజకీయాలలో ఇన్‌వాల్వ్ అయినా, మీరు మాత్రం వెళ్లవద్దు, ఒక సిద్ధాంతపరంగా పోతున్నాము" అని చెబుతూ ఉంటాను.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

రాజశేఖర రెడ్డిగారికి గన్‌మెన్ సపోర్ట్. వారి ఫ్యామిలీ మెంబర్స్‌కు ఇచ్చాము. వారి బ్రదర్ కొడుకు జగన్మోహన్ రెడ్డి, వియ్యంకుడు గంగిరెడ్డి, తమ్ముడు వై.ఎస్. వివేకానంద రెడ్డి, ఎం.పికి టోటల్ ప్రొటెక్షన్, బ్రదరిల్లా రవీంద్రనాథ రెడ్డి– అందరూ కూడా రాజకీయంగా ఉండి, ప్రొటెక్షన్ తీసుకుంటున్నారంటే ఎందుకు? అంత అవసరమా? ఎగ్జాంపుల్‌గా ఉండవలసిన వారం వేరే వారికి చెప్పడం కాదు. మనం ఎగ్జాంపుల్‌గా ఉందాము. ప్రజాజీవితంలో మంచి జీవితాన్ని గడుపుదాము. ఆ రకంగా మంచి జీవితాన్ని మనం గడిపితే, ఆ మాట ప్రజలకు చెబితే వారు నమ్ముతారు. అంతే కానీ అసెంబ్లీలో అయిదారు గంటలు కూర్చుని మీరు చెప్పిందే జరగాలంటే మంచిది కాదని వారికి చెబుతున్నాను.

మ 3.10

మీరు ప్రతి రోజు చూస్తున్నారు. ఈ అసెంబ్లీలో కాకుండా బయట కూడా మీరు చెప్పారు. నేను చెబుతున్నాను. మీ మాటలు ప్రజలు విశ్వశిస్తారో, నా మాటలు ప్రజలు విశ్వశిస్తారో వారే నిర్ణయిస్తారు. ఫ్యూచర్ నిర్ణయిస్తుంది. అంతే కాదు ఒకే ఇష్యూ తీసుకుని ఈ అసెంబ్లీలో మేము చెప్పేది జరిగేవరకు అసెంబ్లీ జరగనివ్వం అని చెప్పడం ఇది మంచిది కాదు. మా అశోక్ గారు ఒక మాట మాట్లాడితే మీరు ఆ మాట అన్నారు. చాలామంది పైన కేసులున్నాయి. ఇవి వాస్తవాలు. ఈ ప్రభుత్వం పెట్టింది కాదు. కాంగ్రెస్ హయాంలో, కాంగ్రెస్ నాయకుల పైన పెట్టారు. వారు కూడా ఇక్కడ ఉన్నారు. ఈ వాస్తవాలు ఈ విధంగా ఉంటే వక్రీకరించి మాట్లాడుకోవడం మంచిది కాదు. ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. ఈ రాష్ట్రంలో రాజకీయాలకు ఒక ఎక్జంప్లరీ లైఫ్ లీడ్ చేయాలంటే నాయకులం మనం ఆలోచించాలి. మీరు చెప్పేది నేను మాత్రం మారను కాని ప్రపంచం మొత్తాన్ని మారుస్తాను అంటే ఎవరూ నమ్మరని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. ఆ స్ఫూర్తితో ముందుకు పోదాము. అందరమూ ఆలోచిద్దాము. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కంట్రోలు చేద్దాము. నేను ఒక్కటే ఆలోచిస్తున్నాను. నేను రాజకీయాలలో ఎన్నోసార్లు చూశాను. ఈ రోజు కావాలంటే మీరు హైకమాండ్‌కు చెప్పుకోవచ్చు. కానీ తెలుగు దేశం పార్టీ ప్రతిష్ట మా ప్రవర్తన పైన ఆధారపడి ఉంది. మీ ప్రతిష్ట మీ పైన కాదు. ఇక్కడ మీరు అనుకుంటే ఢిల్లీలో ఉండి మారుస్తారు. కాబట్టి మీరు అక్కడ చెప్పుకోవచ్చునేమో కానీ మేము వేరే ఎవరికో పోయి చెప్పుకోవలసిన పరిస్థితి లేదు. అందుకని సిన్సియర్‌గా పని చేస్తున్నాము. లా అండ్ ఆర్డర్ కాపాడతాము. హత్యా రాజకీయాలను ప్రోత్సహించము. నేర చరితులను ప్రోత్సహించము అని తెలియజేసుకుంటూ దయచేసి ప్రభుత్వంతో సహకరించవలసిందిగా మరొకసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: Anam Venkata Reddy garu to start discussion on Demands for Grants.

(Interruptions)

Rajasekhara Reddy garu, please conclude.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, నాకు ప్రొటెక్షన్ ఉంది, నా వియ్యంకుడికి ప్రొటెక్షన్ ఉంది, నా తమ్ముడికి ప్రొటెక్షన్ ఉంది, నా బావమరిదికి ప్రొటెక్షన్ ఉంది అన్నారు. ఈ నలుగురికి రాజకీయ పదవులు ఉన్నాయి. రాజకీయ పదవులు లేకుండా ఇచ్చింది నా కొడుకు ఒక్కడికే. ఇవన్నీ ఎందుకు రావలసి వచ్చింది? ఎందుకు చేయవలసి వచ్చింది? మేము ఎందుకు అడగవలసి వచ్చింది? ఈ తెలుగు దేశం పరిపాలనలో మా బ్రతుకులు చాలా కష్టంగా ఉన్నాయి, బ్రతకడమే చాలా బరువుగా ఉంది కాబట్టి మేము ప్రొటెక్షన్ అడిగాము.

CHAIRMAN: Why are you taking the time of the House?

(అంతరాయం)

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- సర్ ఇది ఏమిటండీ? నా తండ్రిని చంపి మూడు సంవత్సరాలయింది. ఆ కేసు ఇంతవరకు తేలకుండా, కన్‌క్లూజన్‌కు తీసుకు రాకుండా పోయిన విషయం తెలియదా? మా వాళ్లను చంపుతున్నారు. మీ వాళ్లు చంపారు కాబట్టి అడిగాము. ఒకవేళ మీరు ప్రొటెక్షన్ ఇవ్వడం లేదు కాబట్టి రాజకీయ అధికారంలోకి వస్తే ఇస్తారని మా కుటుంబానికి సంబంధించిన ఇంకో నలుగురు రాజకీయాలలోకి వచ్చారు. అది తప్పా? రాజకీయాలలో ప్రజలతో ఎన్నిక కావడం తప్పా? మీరు ఎవరెవరికి ప్రొటెక్షన్ ఇచ్చారో చూద్దాము అంటే దానిని గురించి సపరేట్‌గా డిస్కషన్ పెడదాము. తెలుగు దేశం పార్టీకి సంబంధించి ఓడిపోయిన ప్రజాప్రతినిధులకు, మాజీ శాసన సభ్యులకు, కనీసం మండల్ ప్రెసిడెంట్లు కూడా కాని వారికి తెలుగు దేశం పార్టీకి సంబంధించిన సాధారణ కార్యకర్తలకు, తెలుగు దేశం పార్టీకి సబంధించిన రౌడీ షీటర్స్‌కు ఎంతమందికి ప్రొటెక్షన్ ఇచ్చారో చూద్దామా?

(అంతరాయం)

దానికి సంబం ధించిన డిస్కషన్ పెట్టుకుందామా? మీరు ప్రొటెక్షన్ ఇచ్చింది న్యాయంగా ఇచ్చారా? తెలుగు దేశం పార్టీకి సంబంధించి మీరు ప్రొటెక్షన్ ఎక్కువ న్యాయంగా ఇచ్చారా? తక్కువ ఇచ్చారా? దానిని గురించి సపరేట్‌గా చర్చ పెట్టుకుందాము అంటే పెట్టుకుందాము.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ సిబిఐ కేసు క్లోజ్ చేసింది. ఆ కేసు క్లోజు చేసిన విషయం నర్సరావుపేటలో కోర్టులో వచ్చింది. దానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మళ్లీ హైకోర్టుకి వెళ్లింది. హైకోర్టు కూడా సిబిఐ కేసు క్లోజ్ చేసిన విషయాన్ని ధృవీకరించారు. మీరు సిబిఐని నమ్మరు, మీరు కోర్టు లను నమ్మరు. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థను నమ్మరు అన్నారు. ఇక్కడ జరిగిన విషయాన్ని కొంచెం సవ్యంగా, సక్రమంగా ఆలోచన చేయండి. ప్రజలందరూ తెలుసుకోవలసిన అవసరం ఉందని చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారే చెప్పారు. సిబిఐ కోడెల శివప్రసాదరావు గారి విషయంలో బాంబులకు సంబంధించిన కేసులో ఇతని పాత్ర ఉందని నిర్ధారణకు వచ్చింది. After taking up the investigation the CBI examined a large number of witnesses, collected relevant documents and materials and submitted such examples as were required for the purpose of investigation for forensic examination. On completion of investigation the CBI wrote to the competent authority, that is, the Ministry of Home Affais, Government of India seeking consent to prosecute Dr. Kodela Siva Prasada Rao and the four deceased persons for the offence punishable under Section (5) of the Explosive Substances Act, 1908. సిబిఐ చాలా రకాలైన ఇన్వెస్టిగేషన్స్ తరువాత చాలా కూలంకషంగా పరిశీలన చేసిన తరువాత ఇన్వెస్టిగేషన్ చేసిన తరువాత కోడెల శివప్రసాదు రావు గారి కేసుల పైన ఇతనిని ప్రాసిక్యూట్ చేయడానికి పర్మిషన్ ఇవ్వండి అని కేంద్ర ప్రభుత్వానికి రాస్తే కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది, however after due consideration ఏమిటండీ? due consideration అంటే ఏమిటి? డ్యూ అంటే ఏమిటి? సిబిఐ మాకు పర్మిషన్ ఇవ్వలేదని కేంద్ర ప్రభుత్వానికి రాస్తే , కేంద్ర ప్రభుత్వం చేసింది కాదు. Because of the influence that has been exerted on them, on the Government of India , the competent authority ie., the Ministry of Home Affairs, Government of India has not accorded the consent, as required under Section (7) of the Explosive Substances Act, 1908. In view of the facts and circumstances mentioned above the report under Section 173 of Cr.P.C may, kindly, be accepted and the case may, allowed, to be closed. Under whom the CBI has to function? సిబిఐ పైన అధికారి కేంద్ర ప్రభుత్వమే. సిబిఐ ఇన్వెస్టిగేట్ చేసిన తరువాత ఫలానా కోడెల శివప్రసాదరావు గారిపైన ప్రాసిక్యూట్ చేయడానికి కన్సెంట్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం అడిగితే under whom the CBI has to function? ఆ కేంద్ర ప్రభుత్వం మా అంతట మేము ఆలోచన చేశాము, మేము డ్యూగా కన్సిడర్ చేశాము , మేము సరైన విధంగా ఆలోచన చేశాము, పర్మిషన్ ఇవ్వడానికి లేదు అంటే కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సిబిఐ కేంద్ర ప్రభుత్వం జీతాలు ఇచ్చే సిబిఐ మీకు పర్మిషన్ ఇవ్వము అంటే సిబిఐ పర్మిషన్ రాలేదు కాబట్టి కేసు క్లోజ్ చేశాము అన్నారు. దాని పైన కాంగ్రెస్ పార్టీ మళ్లీ హైకోర్టుకు పోయాము అన్నారు. ఎందుకు హైకోర్టుకు పోయాము? The public interest litigation was filed by Mr. Nagulori Krishna Kumar Gowd, Joint Convenor of the Andhra Pradesh Congress Committee Legal Cell in the High Court of Andhra Pradesh vide W.P. No.2656/2001 seeking a direction to the CBI to expeditiously complete the investigation entrusted to it by the High Court of Andhra Pradesh. అధ్యక్షా, ఇంతకు ముందు కోడెల శివప్రసాదరావు గారే చెప్పారు. సిబిఐ నర్సరావు పేట కోర్టు కి మేము ఈ విధంగా కేసు క్లోజు చేస్తున్నాము ఎవరికైనా అబ్జెక్షన్స్ ఉంటే వారు ఆ అబ్జెక్షన్స్ రైజ్ చేయవచ్చు అని చెప్పి కోర్టులో నోటీసు వేశాము, కోర్టులో పబ్లిక్‌గా డిక్లేర్ చేసింది సిబిఐ అని చెప్పి అన్నారు. నాకైతే తెలియదు కాని, నాకైతే కనపడలేదు. మీరు ఏ విధంగా కోర్టును మేనేజ్ చేశారో, క్లర్కులను మేనేజ్ చేశారో, మాకైతే తెలియదు. కాని ఈ విధమైన నోటీసు కోర్టులో ఇచ్చాము. కోర్టులో నోటీసు బోర్డులో వేశాము. వారం రోజుల సమయం ఇచ్చాము. అబ్జెక్షన్స్ రాలేదు కాబట్టి కేసు క్లోజ్ చేశాము అని ఇప్పుడు శివప్రసాదరావు గారే అన్నారు.

అది పూర్తిగా మేనేజ్ అయింది కాబట్టి మాకు తెలియలేదు. కేసు ఎక్కడ ఉందో తెలియలేదు. సిబిఐ కి అప్పచెప్పాము. సిబిఐ కేసు పట్టించుకోకుండా ఉంది.

ము. 3-20

సి.బి.ఐ.కి ఈ పర్టిక్యులర్ రిట్ పిటీషన్ seeking a direction to the CBI to expeditiously complete the investigation entrusted to it by the High Court of Andhra Pradesh. కేసును తొందరగా ఇన్వెస్టిగేషన్ చేయమని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు చెప్పినా సి.బి.ఐ. పట్టించుకోవడం లేదు. సి.బి.ఐ. ఏమి చేసిందనే విషయాన్ని చెప్పండని మేము రిట్ పిటీషన్ పెడితే ఆ రిట్ పిటీషన్‌లో In the said Writ Petition it was represented that the CBI has filed closure report in the trial court. మేము హైకోర్టుకు వెళ్లే వరకు మాకు తెలియదు. అక్కడ క్లోజర్ రిపోర్టు సి.బి.ఐ. వేసిన విషయం మాకు తెలియక మేము హైకోర్టుకు వచ్చి అయ్యా, మీరు చెప్పిన మేరకు సి.బి.ఐ. ఫంక్షన్ చేయడం లేదు. కేసు ఎక్కడ వున్నది, దాని పుట్టుపూర్వోత్తరాలు , చరిత్ర ఏమిటో చెప్పమని పెడితే In the said Writ Petition it was represented that the CBI has filed closure report in the trial court and the copy of the so-called closure report dated 22.11.01 was filed in the High Court. On the basis of the so-called closure report the Hon'ble High Court of Andhra Pradesh was pleased to dispose off the said Writ Petition. సి.బి.ఐ. కేసు క్లోజ్ చేసిందయ్యా అని కోర్టు అన్నది కాబట్టి కేసు డిస్‌పోజ్ అయింది. అంతే కానీ The High Court of Andhra Pradesh did not go into merits of the case. The High Court of Andhra Pradesh did not see whether the Government was competent or not competent to grant permission or otherwise. ఆ విషయాలలోకి పోలేదు. ఇంకా ఏమైనా దానికి సంబంధించిన పర్‌దర్ లిటిగేషన్ కానీ, ఇంకా పర్‌దర్ రిట్ పిటీషన్‌లో ప్రేయర్‌గా పోవడానికి అది వేరు. ఇక్కడ గమనించవలసినది ఏమిటంటే What is the prayer that we have made before the High Court? The prayer that we have made before the High Court was just seeking a direction to the CBI to expeditiously complete the investigation entrusted to it by the High Court of Andhra Pradesh. ఆ విధంగా మేము అడిగితే, మీరు అడిగిన మేరకు ఎక్స్‌పిడియెస్‌లీ కంప్లీట్ చేయమని చెప్పిన దాని మీద ఏమి చేశారని కోర్టు అడిగితే దాని మేరకు సి.బి.ఐ. ఇచ్చిన రిపోర్టు కేసు అయితే క్లోజ్ అయిపోయింది అని కేసు డిస్‌పోజ్ చేస్తే సి.బి.ఐ. చేసిన నిర్వాకాన్ని, లేకపోతే కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్వాకాన్ని హైకోర్టు కూడా సమర్థించవలసి వచ్చిందని సత్యదూరమైన మాటలు హైకోర్టు చెప్పిన విషయాలను హైకోర్టు చెప్పించ్చింది, చెప్పిందని ప్రయత్నం చేయడం చాలా తప్పు ముఖ్యమంత్రిగారు. దయచేసి ఆలోచన చేయండి. ఛార్జ్‌షీట్‌లో పేరు ఇచ్చినారు. సి.బి.ఐ. కాటగారికల్‌గా ఛార్జ్‌షీట్‌లో కోడెల శివ ప్రసాద్‌కు చేద్దామని అంటే కోడెల శివ ప్రసాద్‌కు పర్మిషన్ ఇవ్వమని సెంట్రల్ గవర్నమెంట్ యాక్షన్‌ను మీరు బద్దకిస్తున్నారు. మీకు నిజంగా న్యాయం పైన విశ్వాసం వుంటే, ధర్మాన్ని నాలుగు కాళ్ల పైన నడపాలనే ఆలోచన మీకు వుంటే మీరు ఎందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అడగలేదు? సి.బి.ఐ. మిమ్ములను అడిగితే కేంద్ర ప్రభుత్వమా, లేక ప్రధానమంత్రి వాజ్‌పేయ్, లేకపోతే హోమ్ మంత్రి అద్వానీగారితోనో మిమ్ములను సి.బి.ఐ. ఇన్వెస్టిగేషన్ తరువాత ఫలానా కోడెల శివ ప్రసాద్‌ను ప్రాసిక్యూట్ చేయమని అడిగితే మీరు ఎందుకు పర్మిషన్ ఇవ్వలేదని మీకు నిజంగా చిత్తశుద్ధి వుంటే నిలదీయాల్సిందే. మీకు అది లేదు. కానీ ఆలోచనల్లా ఇది ఒక విధంగా వారిని ఇన్‌ఫ్లుయెన్స్ చేసి ఆఫ్టర్ డ్యూ కన్సిడరేషన్ అంటే ఏమిటి అధ్యక్షా? After considering the opinion of Sri N. Chandra Babu Naidu చంద్రబాబునాయుడిగారి ఆలోచన మేరకు కేంద్ర ప్రభుత్వం నాట్యం చేయవలసిన అవసరం వున్నది. వాళ్లు ఏమి చేస్తారో పాపం ... The total sustenance is dependant on your 29 Members in the Lok Sabha.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

ఛైర్మన్:- రాజశేఖరరెడ్డిగారు ఇది చాలా కాంట్రవర్సీకి దారి తీస్తున్నది. ఇక ముగించండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, వాళ్ల ఎం.పి.లు అంతా పార్లమెంట్‌లో నిద్ర పోతున్నారా? పార్లమెంట్‌లో మాట్లాడవచ్చు గదా? ఇదేమిటండీ? అనవసరంగా ఇక్కడ టైమ్ వేస్ట్ చేస్తున్నారు. ఎందుకండీ కాంగ్రెస్ ఎం.పి.లను ప్రజలు ఎన్నుకున్నది? ఏమైనా విషయాలు వుంటే మాట్లాడడానికి కాదా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- అధ్యక్షా, ఇక రామసుబ్బారెడ్డిగారి విషయంలో ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. మీ క్యాబినెట్‌లో ఒక మంత్రి, ఒక క్యాబినెట్ సభ్యుడు ముద్దాయిగా ఏప్రిల్ 19వ తారీఖు నుంచి రెండు వారాలు కానీ, నాలుగు వారాలు కానీ కోర్టులో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిలబడితే మీ ప్రభుత్వానికి అది మర్యాదా చెప్పండి ముఖ్యమంత్రిగారు. అది మర్యాద కాదు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు ఒప్పుకుంటారా? ప్రజలు సమర్థిస్తారా? లాలూ ప్రసాద్ యాదవ్ పైన కూడా ఇంతవరకు ఏ విధమైన ఛార్జ్ ప్రూవ్ కాలేదు. ప్రూవ్ అయినా, కాకపోయినా The date when the charge-sheet was filed.

(Interruptions)

No. I am not yielding.

ఛైర్మన్:- రాజశేఖరరెడ్డిగారు మీరు ఎక్కడెక్కడికో వెళ్లిపోతున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- I am only quoting the examples. ఛార్జ్‌షీట్ వేస్తున్నారు, మేము రాజీనామా చేయాల్సిన అవసరం వున్నదంటే రాజీనామా చేశారు. మీ క్యాబినెట్‌లోని మంత్రి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కోర్టులో ముద్దాయిగా నిలబడితే మీ మర్యాద ఇనుమడిస్తుందనుకుంటే వుంచుకోండి. లేదా మీ మర్యాద తప్పు, ఒప్పు అని అంటే వీళ్లతో రిజైన్ చేయించండి. రేపు కోర్టులో అక్విడెంట్ అయితే తప్పనిసరిగా మరల తీసుకుంటె మాకు అభ్యంతరం లేదు. It is totally your prerogative. ఇక కుటుంబ సభ్యుల సెక్యూరిటీ గురించి ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. నేను అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు మీకెందుకండీ సెక్యూరిటీ? నాకు సెక్యూరిటీ వుంది కరెక్టే. మరి మీకు ఎందుకు వుండాలి? నీ కొడుక్కు, నీ భార్యకు, నీ తమ్ముడికి ఎందుకు సెక్యూరిటీ వున్నది? మీ ఇంటిలో ఎంత మందికి సెక్యూరిటీ వున్నది? సెక్యూరిటీ వుండవలసిన అవసరం ఏమిటి? మీతో బాటు ఎన్ని కార్లు తిరుగుతున్నాయి? ఇప్పుడు మనం ఏదో ఒకటి ఆలోచన చేసి ఇది ఒక్కటే మాట్లడితే మంచిది కాదు. సెక్యూరిటీ విషయాన్ని ప్రక్కకు పెట్టండి. It is off the track. ఇక సమస్యకు వద్దాము. మీరైతే ఎట్టి పరిస్థితులలోను ఈ ఇద్దరు మంత్రులను మీ క్యాబినెట్‌లో కొనసాగించడం మటుకు నూటికి నూరుపాళ్లు మీ ప్రతిష్టను ఇనుమడింపచేయదు. ఇది ఎంత అన్యాయంగా చెయ్యగలరో చూడండి. ఎప్పుడైతే కోడెల శివప్రసాద్‌ను క్యాబినెట్‌లో తీసుకుందామని అనుకున్న ఒకటి, రెండు రోజుల క్రితమే ఈనాడులో మటుకు ఒక లీక్ వచ్చింది. కోడెల శివప్రసాద్‌ను సి.బి.ఐ. టోటల్‌గా అబ్‌డాల్ చేసింది. క్లీన్ చిట్ ఇచ్చిందని. ఎక్కడండీ క్లీన్ చిట్? సి.బి.ఐ. కేంద్ర ప్రభుత్వాన్ని కన్సెంట్ అడిగితే .........

ఛైర్మన్:- రాజశేఖరరెడ్డిగారు ఎన్ని మార్లు చెబుతారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- తప్పండీ ముఖ్యమంత్రిగారు. ప్రజలు మనలను, ఇక్కడి పరిస్థితులను గమనిస్తున్నారు. మీకుచిత్తశుద్ధి వుందనుకుంటే, మీరు హై మోరల్ పెడస్టల్ పైన నిలబడే వాళ్లని ప్రజల చేత చెప్పించుకోవాలనుకుంటే నైతిక విలువలను ఏ కొంచెమైనా పరిరక్షించుకునే వాళ్లని మిమ్ములను ప్రజలు అనుకోవాలంటే ఇక్కడ దయచేసి వాళ్లిద్దరిని ఇప్పుడు లాక్ చేయ్యండి. వాళ్ల ఇద్దరి పైన వున్న కేసులు పూర్తిగా తేలిపోయిన తరువాత మీరు కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి కోడెల శివప్రసాద్‌కు మరల పర్మిషన్ ఇప్పించండి. ప్రాసిక్యూట్ చెయ్యండి. కోర్టు ఈయనది తప్పు లేదని తేల్చిన తరువాత కావాలంటే మరల

తీసుకోండి. మాకు అభ్యంతరం లేదు. కోడెల శివప్రసాద్‌ను క్యాబినెట్‌లోకి తీసుకునే విషయంలో తప్పనిసరిగా నూటికి నూరుపాళ్లు మీరు ప్రజల పట్ల మోసం చేశారు. ఆ మోసాన్ని గురించి మాకు క్షమాపణ చెప్పడం వద్దాండీ. ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి వాళ్లనుక్యాబినెట్ నుంచి తొలగించవలసిన అసరం వుందీ, వుందీ. దయచేసి ఆలోచించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను ఇంతకు ముందే కోర్టులో ఏమి చెప్పారనేది చాలా వివరంగా చదివి వినిపించాను. నరసరావుపేట కోర్టు అనే మాట అంటున్నారు. ఎవరు చెప్పారో తెలియదు కానీ నేనైతే మాట్లాడలేదు. ఇక్కడ నేను ప్రొసీడింగ్స్‌ను ఫాల్లో అవుతున్నాము. మరి ఆయన ఎక్కడ ఫాలో అయ్యారో నాకు తెలియదు. నరసరావుపేట అని ఎవ్వరు చెప్పలేదు. మేము, మీరు అందరం ప్రొసీడింగ్స్ ఫాలో అవుతున్నాము. మనుషులను చూస్తేనే కచ్చ పెంచుకొనే మాదిరి ప్రతిపక్ష నాయకులు కనిపిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య హుందాతనానికి మంచిది కాదు. ఇక్కడ మనం రాజకీయాలలో వుండి సిద్ధాంతపరంగా పోరాడుతున్నాము తప్ప వ్యక్తిగతంగా కాదు. మీరు వ్యక్తిగతంగా అనుకుంటే ఐ యామ్ సారీ. నేను వ్యక్తిగతంగా ఎప్పుడూ ఎవ్వరితోను పోరాడడం లేదు. ఈ రోజు మీరు ప్రతిపక్షంలో వున్నారు. మీతో మాట్లాడుతున్నాను. ఇంతకు మునుపు జనార్ధనరెడ్డిగారు వున్నారు. ఆయనకు సమాధానం చెప్పాము. మీ ద్వారా ప్రజలకు చెబుతున్నాము తప్ప, మీరు ఏదో వ్యక్తిగతంగా తీసుకుని, ఏదో బాధపడిపోయి ఏదేదో మాట్లాడడం మంచిది కాదు. అందుకని ఒకసారి ఇన్‌బ్యాలెన్స్ వేస్తే తప్పులు కూడా ఎక్కువగా చేస్తూ వుంటాము. ఇదే పరిస్థితి ప్రతిపక్ష నాయకుల దగ్గర కనిపిస్తున్నది. ఈ రోజు జడ్జిమెంట్ చూడండి. ఇది హైకోర్టు ఇచ్చింది. ఇప్పుడు మైసూరారెడ్డిగారు లీగల్‌గా కోట్ చేసే వారే. ఆయన అయినా చదివి ఇంటర్‌ప్రిట్ చేసి మీ లీడర్‌కు చెప్పగలిగితే నేను చాలా సంతోషిస్తాను. మీరు చేయకపోతే నాకు తెలియదు కానీ ఈ రోజు మీరు చూస్తే ..........

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:- ఇలా కొట్లాట పెట్టడం బాగుందా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను కొట్లాట పెట్ట లేదు. నాగేందర్‌గారు, సపోర్ట్ చేయడానికి, సయోధ్యనడపడానికి నువ్వు వున్నావు గదా. సపోర్ట్ చాలా బాగా చేస్తున్నారు. చెయ్యండి.

మ.3.30

మీ లీడర్‌కు చదివి వినిపిస్తున్నాను. The Writ Petition was filed by the Petitioner, Nagulori Krishna Kumar Gowd who cliams to be the Joint Convenor of the Andhra Pradesh Congress Committee Legal Cell, seeking for a Mandamus directing the Respondent No.(1) CBI, Special Police Establishment represented by the Deputy Director General, Sultan Bazar, Hyderabad to complete the investigation in crime No..336/99 on the file of Narasaraopet Town Police Station expeditiously. Our attention was drawn to the order passed by the Division Bench by this Court reported in K. Kriishna Reddy versus Central Election Commission wherein the Division Bench directed the State Government to entrust the investigation to CBI by order dated 30.9.1999 at the time of hearing. ఈరోజు దయచేసి అందరూ వినాలి. మరలా వక్రీకరించి మాట్లాడవచ్చు. కోర్టు మీద ఎంత ఏ యిది వున్నా అర్థం చేసుకోవాలి. At the time of hearing, the learned Government Pleader placed before us the report under Section 173 of Cr.P.C. The closure report in Proceedings of CBI/SPE/SIC/IV, New Delhi the report No.16 dt.22.11.2001. It is useful to reproduce paragraphs 3,4 and 5 of the special report for the present purpose. After taking up the investigation. అవన్నీ మీరు చదవరు. The report is signed by one R.S. Katri, DSP, CBI, SIC, IV, New Delhi. The report was submitted to this Court on 4.11.2001 and accorded by the Officer in this Court. It is seen from the above report Ithat on completion of investigation the CBI wrote to the competent authority, Ministry of Home Affairs, Government of India seeking sanction to prosecute Dr. Kodela Siva

Prasada Rao and the four deceased persons for offence punishable under Selction (5) of the Explosive Substances Act, 1908.

// ఇంటరప్షన్స్ //

వినండి .... అదే వినాలి. అదే వినమంటున్నాను. ఇవన్నీ కోర్టు ఎనలైజ్ చేసి అవన్నీ చెప్పి కోర్టు జడ్జ్‌మెంట్ యిచ్చింది. We accept the said report and close the matter. The report filed by the CBI

(Interruptions)

That is what, I am saying. The report filed by the CBI will form part of this proceedings. The Writ Petition is disposed off accordingly.

కోర్టులో యివన్నీ క్లియర్‌గా వచ్చిన తరువాత అన్నీ తీసుకొని, ఏదయితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డెసిషన్ తీసుకుందో, అది కరెక్ట్‌గా వుందని డిస్మిస్ చేస్తే దానిపైన మళ్లీ మాట్లాడుతూ కోర్టులో అది చేయలేదు, యిది చేయలేదు అని అంటున్నారు. మీరు యిమీడియేట్‌గా అపీల్‌కు పోవలసింది, పోలేదు. దాన్ని బట్టి అర్థం అవుతుంది మీరు ఏవిధంగా చేస్తున్నారనేది. కోర్టులో ఒక పక్క వచ్చింది. సిబిఐ గురించి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గురించి మాట్లాడుతున్నారు. ఎక్కడయినా ఏదయినా జరుగుతే మేము యిన్‌ఫ్లూయెన్స్ చేశామని అంటారు. ''ఈనాడు'' గురించి మాట్లాడారు. మొన్న కుప్పం ప్రాజెక్టును గురించి వ్రాస్తే ఈనాడులో వ్రాశారు కనుక చర్య తీసుకోవాలని అన్నారు. వారికి వ్యతిరేకంగా ఆర్టికల్ వస్తే పేపర్లను బ్లాక్‌మెయిల్ చేస్తారు. మా మీద కూడా ఎన్నో ఆర్టికల్స్ వ్రాస్తున్నారు. మేము ఏ పేపర్ గురించి కూడా మాట్లాడలేదు. ప్రజాస్వామ్యం మీద, పత్రికా స్వేచ్ఛ మీద మీకు నమ్మకం లేదు. గవర్నమెంట్ పైన నమ్మకం లేదు. స్పీకర్ పైన నమ్మకం లేదు. కడకు కోర్టుపైన కూడా నమ్మకం లేకుండా విమర్శించే పరిస్థితికి వస్తున్నారు. ఇది మీ నిజ స్వరూపం రాజశేఖరరెడ్డిగారూ. ఎంత కంట్రోల్ చేసుకోవాలన్నా ఇంటర్నల్‌గా వున్న వ్యక్తిత్వం బయటకు వస్తూ మిమ్ములను డామినేట్ చేస్తూ వుంటుంది. మమ్ములనే కాదు, మీ వారిని కూడా మీరు లక్ష్యపెట్టరు. సంతోషం . మా వారి పైన, మీ వారి పైన కూడా పోరాడతారు. అవసరమైతే ఎవరి పైన అయినా పోరాడడానికి సిద్ధంగా వున్నారు. మీరు చెప్పేది మీరు చెప్పారు. నేను చెప్పేది నేను చెప్పాను. కేసులను ఎలా విత్‌డ్రా చేశారని అడిగారు. వంగవీటి మోహనరంగారావు హత్య సందర్భంగా 1789 కేసులను బుక్ చేస్తే1480 కేసులను ఒక్క సంతకంతో తీసివేసిన ఘనత మీ ప్రభుత్వానికే దక్కింది తప్ప మరొకటి కాదు.

// అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ //

రెండవది, రాజీవ్‌గాంధీ గారు చనిపోయిన రోజున విపరీతంగా, అందరి ఆస్థులను పూర్తిగా ధ్వంసం చేస్తే 133 కేసులను మీ గవర్నమెంట్ బుక్ చేస్తే, అందులో 87 కేసులను ఎందుకు విత్‌డ్రా చేశారు? ఇవన్నీ అశోకగజపతి రాజు గారు నైస్‌గా చెప్పారు. నిన్న దివాకరరెడ్డిగారు మాట్లాడుతూ, చెట్లు కొడుతున్నారని, అటువంటి వారిని ఏమి చేయాలని ప్రశ్నించారు. ఒక మహా నాయకుడు చనిపోతే దాన్ని ఆసరాగా తీసుకొని రాజకీయ లబ్ధి పొందడం కోసం, రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారే. విధ్వంసం మీరు చేశారే. యన్‌టి రామారావు గారి ప్రాపర్టీస్‌ను కూడా పూర్తిగా డిమాలిష్ చేసిన ఘనత భారతదేశంలో ఎక్కడయినా జరిగిందా అంటే, మీరే చేశారు. ఆత్మ విమర్శ చేసుకోవాలి. అలాంటివి చేసి ఈరోజు , ఈ రకంగా మాట్లాడడం మంచిది కాదు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. నేను చెప్పలేదు . మీ చెన్నారెడ్డిగారే ''మత విద్వేషాలు వస్తే, వాటిని కూడా ఆసరాగా చేసుకొని కడప నుండి, విజయవాడ నుండి మనుషులను తెచ్చి, మనుషులను చంపించారు '' అని ఆయనే చెప్పే పరిస్థితికి వచ్చారంటే మీ పార్టీకి చెల్లింది

తప్పు వేరేవారికి చెల్లదు.   దయచేసి ఒకటి కోరుతున్నాను.  మీరు చెప్పవలసింది మీరు చెప్పారు.  మేము చెప్పవలసింది మేము చెప్పాము.  ప్రజలే నిర్ణయిస్తారు.  ఇంతటితో ఈ సబ్జెక్ట్ క్లోజ్ చేసి వేరే సబ్జెక్ట్‌కు పోవలసిందిగా కోరుతున్నాను.

// ఇంటరప్షన్స్ //

CHAIRMAN: Now, discussion on Demands for Grants. రామనారాయణరెడ్డిగారూ, మాట్లాడండి.

// ఇంటరప్షన్స్ //

సబ్జెక్ట్ క్లోజ్ అయింది.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి:  అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్.

// మైక్ రాలేదు //

శ్రీ డి. నాగేందర్:  వారు మా మీద ఆరోపణలు చేశారు.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి:  అధ్యక్షా, రెండు నిముషాలు.  ఆయన నామీద ఎలిగేషన్ చేశారు.

// ఇంటరప్షన్స్ //

ఎలిగేషన్ చేశారండీ .  సర్, వారు నామీద ఎలిగేషన్ చేశారు.

// మైక్ లేదు //

CHAIRMAN: The subject is closed.  I am not going to allow you to speak on the subject.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి:  పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ యివ్వాలి.  ముఖ్యమంత్రిగారు పర్సనల్ ఎలిగేషన్ చేశారు.

చైర్మన్:  రాజశేఖరరెడ్డిగారూ, ఒక్క నిముషం .   I am not allowing you to go into the subject.  No.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి:  ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ  కాంగ్రెస్

// మైక్ యివ్వడం జరిగింది //

అధికారంలో వుండగా , చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా, కడప నుండి మనుషులను తెచ్చి హైదరాబాదులో మతసంఘర్షణలను రెచ్చగొట్టి, వందలమందిని చంపించారని యిన్‌డైరెక్ట్‌గా నామీద ఎలిగేషన్ వచ్చే విధంగా మాట్లాడారు.

// ఇంటరప్షన్స్ //

ముఖ్యమంత్రికి తెలియదా ?దానికి సంబంధించి ఒక కమిషన్ ఏర్పాటుచేయబడ్డది. ఆ కమిషన్ కే టగారికల్‌గా ఏ ఒక్క రాజకీయవాదికి, రాజకీయ నాయకుడికి, ఆనాడు జరిగిన మత సంఘర్షణలతో సంబంధం లేదని చెప్పింది. తెలిసి కూడా ఈ రకంగా మాట్లాడడం తప్పు అధ్యక్షా. చెన్నారెడ్డిగారు నన్ను గురించి కాదు, డిసిడెంట్స్ గురించి మాట్లాడుతూ, ఆరోజు పేరు ఎత్తి కూడా మాట్లాడలేదు. కడప నుండి, విజయవాడ నుండి మనుషులను తెచ్చారని అన్నారు గాని నా పేరు ఎత్తి మాట్లాడలేదు చెన్నారెడ్డిగారు.

మ.3.40

కాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారి గురించి వారి మామ రామారావుగారే చెప్పారు ''ఇంతకంటె పరమ నీచ రాజకీయ వ్యభిచారి మరొకడు లేడు '' అని. ఆయన పేరు చెప్పి మరీ చెప్పారు. ఆయన మీద చెప్పులు వేసిన వారే ఈ రోజు ఆయన గురించి మాట్లాడుతున్నారు. సమస్యను ప్రక్క దారి పట్టించే ప్రయత్నం చేయవద్దు . సమస్యలోకి వద్దాం . అధ్యక్షా, ఇక్కడేమో ముఖ్యమంత్రిగారు చాల క్లియర్‌గా ఒప్పుకొంటున్నారు, The CBI has sought the consent of the Central Government.

CHAIRMAN: No. Anam Ramanarayana Reddy garu, are you going to speak or not? I am not allowing to speak on the subject. I am not allowing to speak on the subject. If you go into the subject I will not allow. You have given your personal explanation.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- ఒక్క నిమిషం సార్ .......

CHAIRMAN: The House is adjourned to meet again at 5.00 P.M today.

(The House then adjourned at 3.41 P.M to meet again at 5.00 P.M on the same day.)

( సభ తిరిగి గం5.01 ని.లకు సమావేశమైంది.)

( శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

CHAIRMAN: Discussion on demands.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః– అధ్యక్షా, ఈనాడు 4 రోజుల తర్వాత అటువైపు ఇరిగేషను మినిస్టరు గారు, ఇటువైపు మేము వెయిట్ చేసి చేసి ఆఖరుకు ఈనాడు ఇరిగేషను డిమాండు పైన మాట్లాడే అవకాశం తమరు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

( కాంగ్రెసు సభ్యులంతా తమ తమ స్థానాలలో నిలబడ్డారు)

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– అధ్యక్షా చిన్న క్లారిఫికేషన్ ఇవ్వండి చాలు.

SRI K.R.SURESH REDDY: Sir, we just want only clarification.

CHAIRMAN: No clarifications, please. More than 4 1/2 hours you have discussed. మీరు చెప్పాల్సింది మీరు చెప్పారు, వాళ్లు చెప్పాల్సింది వాళ్లు చెప్పేరు. More than that it is not going to add anything. Most importantly, you have suggested to the Hon'ble Chief Minister that he should drop those Ministers. More than that you cannot claim anything. If you want to protest, you protest. Otherwise, I am going with the demands.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి ః– అధ్యక్షా .. ..

CHAIRMAN: No clarifications. I am not allowing. No, Sir. The Government is not going to answer now. మీరు సజెస్ట్ చేయాలనుకున్నది చేశారు. Please cooperate with the Chair. ఫైనల్‌గా మినిస్టర్సుని డ్రాప్ చేయమన్నారు. More than that you cannot demand.

SRI K.R.SURESH REDDY: Discussion was closed abruptly, Sir.

CHAIRMAN: After five hours.

శ్రీ వై. రామకృష్ణుడు :- దీని మీద సబ్‌స్టాన్షియల్‌గా డిస్‌కషను జరిగింది. వాళ్లడిగిన క్లారిఫికేషన్సుకు గవర్నమెంటు కేటగారికల్‌గా సమాధానం చెప్పాము. Beyond that we do not want to say anything on the Floor of the House. It is left to the opposition.

ఛైర్మన్ :- ప్రొటెస్టు చేయదలచుకుంటే చేయండి. Beyond that I am not going to allow any discussion on that. Please cooperate with the Chair.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మనం వర్కింగ్ లంచ్ పెట్టుకున్నాక కూడా హౌస్ ఎడ్జర్న్ చేసుకుంటే ఎట్లా?

CHAIRMAN: You have discussed at length. The Government listened to everything. Now if you want to continue further even after five hours discussion, I do not think I should give you any chance.

SRI K.R.SURESH REDDY: We are setting a bad precedent, Sir.

CHAIRMAN: We have already set bad precedent by allowing five hours discussion. Chandrasekhara Rao Garu, please give your opinion.

శ్రీ కె. చంద్రశేఖరరావు :- అధ్యక్షా, ఆ ఇష్యూకి సంబంధించి చాలా డిబేట్ జరిగింది. నాలుగున్నర, ఐదు గంటల సేపు అపోజిషను వారు, వీరు కూడా చెప్పాల్సింది చెప్పారు. వాళ్లు డిమాండు చేశారు. గవర్నమెంటు కూడా చెప్పి, ఇష్యూ క్లోజ్ చేశారు. If at all they want to protest, they can protest. అంతకన్నా ఏం ఉంటుంది?

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, సిబిఐ సెంట్రల్ గవర్నమెంటును పర్మిషను అడిగింది. ప్రాసిక్యూషన్‌కు పర్మిషను అడిగింది. నేను కేటగారికల్‌గా మనవి చేస్తున్నాను, నాకు తెలిసి ఇటువంటి కేసులో సిబిఐ పర్మిషను గ్రాంటు చేసే ఆనవాయితీ ఉంది. కాని ఇప్పుడు పొలిటికల్ ఇన్‌ఫ్లుయెన్సు జరుగుతున్నాయి డెప్యూటీ సెక్రటరీ లెవెల్‌లో క్లియర్ కాలేదు. సెక్రటరీ లెవెల్‌లో పోయింది. సెక్రటరీ హోం కేటగారికల్‌గా సిబిఐ అడిగిన మేరకు పర్మిషను ఇవ్వాలని ఫైలులో రాశాడు. దీని పైన హోం మినిస్టరు దగ్గర పెడితే హోం మినిస్టరు తనంతట తాను చేయలేక మళ్లీ సెక్రటరీ రాసింది కాదనలేక లా డిపార్టుమెంటుకి పంపించారు. లా సెక్రటరీ ఖచ్చితంగా తప్పనిసరిగా ప్రాసిక్యూట్ చేయాలని permission has to be granted అని చెప్పినప్పటికీ దిక్కు తోచని పరిస్థితిలో లా మినిస్టరు, హోం మినిస్టరు ఈ రాష్ట్రానికి సంబంధించిన ఉన్నత రాజకీయ పదవిలో ఉన్న పెద్దమనిషి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ముగ్గురూ కలిసి after due consideration it is not necessary అని చెప్పి లా మినిస్టరుతో రాయించడం, దానికి హోం మినిస్టరు గారు సంతకం పెట్టడం జరిగింది. కాని మామూలు గవర్నమెంటు ప్రాక్టీస్‌లో జరగలేదు. I am ready to take a challenge.

సా 5 . 10

అది కాదని చెప్పడానికి మీకు ఏమన్నా అవకాశాలు ఉంటే, I am ready to take the challenge. ఒక జుడిషియల్ ఎంక్వయిరీ వేయండి . I will prove beyond doubt that Secretary, Government of India also

recommended. దీనికున్న పొలిటికల్ కన్సిడరేషన్ వలన కేవలం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చాలా గట్టిగా వారి మీద ఇన్ఫ్లుయెన్స్ చేసినందువలన సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వలేదు . దీనికి సంబంధించి జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి . నేను ఖచ్చితంగా ప్రూవ్ చేస్తానని మనవిచేస్తున్నాను .

శ్రీ డి నాగేందర్ ః ఛాలెంజ్ తీసుకోడానికి మినిస్టరు రడీగా లేరు .

ఛైర్మన్ ః రామనారాయణ రెడ్డిగారూ you are going to lose your chance. ప్రొద్దుటి నుండి 4 గంటలు చర్చ చేసుకున్నారు . చెప్పుకున్నారు . జుడీషియల్ ఎంక్వయిరీ ఇవన్నీ ఎందుకండీ ? నో . నో రిప్లయి .

( ఇంటరప్షన్స్ )

SRI D.NAGENDER: Former C.B.I. Director has to react on this. Are you going to react on this, Vijayarama Rao Garu?

SRI K.R.SURESH REDDY: We want the Government to react on this suggestion, Sir.

CHAIRMAN: I have reacted sufficiently. I am not going to ask the Government.

శ్రీ వై ఎస్ రాజశేఖర రెడ్డి ః చెప్పించండి అధ్యక్షా, ఇది కాదని .

( ఇంటరప్షన్స్ )

శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ రాష్ట్ర సాంకేతిక మండలి, ఆంధ్రప్రదేశ శాస్త్ర విజ్ఞాన సంస్థ, ఆంధ్రప్రదేశ కాలుష్య నియంత్రణ మండలి ...

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యులు సర్వశ్రీ ధర్మాన ప్రసాద రావు, పి సన్యాసి అప్పల నాయుడు, ఎన్ వరద రాజులు రెడ్డి, కోమటి వెంటక రెడ్డి, జక్కంపూడి రామమోహన రావు, ఎన్ రఘువీరా రెడ్డి, పాటిల్ వేణు గోపాల రెడ్డి తదితరులు స్పీకరు పోడియం వద్దకు వచ్చి తమకు సమాధానం చెప్పించవలసిందిగా స్పీకరుగారిని అడుగసాగారు )

ఛైర్మన్ ః వాళ్లు ఇవ్వము అంటే నేనేమి చేస్తాను . వాళ్లు రిప్లయి ఇవ్వడానికి ఒప్పుకోవడంలేదు . మీకు ఛాన్స్ ఇచ్చాను కదా ? మీరు చెప్పారు . వాళ్లు రిప్లయి ఇవ్వనంటే నేనేమి చేస్తాను . ప్లీజ్ .. మీకు ఇంత టైం ఇచ్చాను .

( ఇంటరప్షన్స్ )

కావలసిన సజెషన్స్ ఇచ్చారు . ఇంతకంటే మీరు చెప్పవలసింది ఏమీ లేదు . 74 డిస్కషన్‌లో ఇంతకంటే స్కోప్ ఉందా ? చెప్పండి . జరిగిన డిస్కషన్‌లో అన్ని రకాల ఎలిగేషన్స్ చేశారు . గవర్నమెంట్ రిప్లయి ఇవ్వదలచుకుంటే ఇస్తారు, లేకుంటే లేదు .

( ఇంటరప్షన్స్ )

గవర్నమెంట్ రిప్లయి ఇవ్వకపోతే నేనేమీ చేయలేను .

( ఇంటరప్షన్స్ )

గవర్నమెంట్ రిప్లయి ఇవ్వమని రూలింగ్ ఇవ్వడానికి స్పీకర్‌కు అధికారం లేదు . మీరు ప్రొటెస్ట్ చేయడానికి నేను టైం ఇచ్చాను . అవునా కాదా ? ప్లీజ్ వెళ్లి కూర్చోండి .

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, చాలా ముఖ్యమైన డిమాండ్లు ఇరిగేషన్ అండ్ పవర్, నీటి రిప్లయి గురించి ప్రజలు, రైతాంగం ఎదురు చూస్తున్నారు . దీనికి అడ్డుపడి స్టాల్ చేయడం మంచి పద్ధతి కాదు . As per the rules I take shelter under Kaul and Shakdher. Whenever tedious repetition is there, Government is entitled not to answer. I am not answering anything.

CHAIRMAN: We have given sufficient time. చాలా టైం ఇచ్చాను . మీరు ఇంతకంటే టైం అడగడం అన్యాయం . రామనారాయణ రెడ్డిగారూ, I once again offer you chance to speak.

( ఇంటరప్షన్స్ )

శ్రీ సెహెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, సమాజంలోని అని స్థాయిలలో యువతకు శాస్త్రీయ దృక్పథం కలిగించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది .

( ఇంటరప్షన్స్ )

ఛైర్మన్ : ప్రొటెస్ట్ చేస్తారా ? చేయండి . నేను కాదని అనడంలేదు . వాళ్లు రిప్లయి ఇవ్వము అంటున్నారు .

( ఇంటరప్షన్స్ )

ఎట్లాగండీ ఇట్లా ? ప్రొటెస్ట్ చేయండి . ఇంకొక ఛాన్స్ ఇస్తాను .

( వెల్‌లో ఉన్న కాంగ్రెస్‌పార్టీ గౌరవ శాసనసభ్యులు ఈ విధంగా నినాదాలు చేయసాగారు )

మంత్రులిద్దరిని క్యాబినెట్ నుండి, బర్తరఫ్ చేయాలి .
క్రిమినల్ మంత్రులిద్దరినీ వెంటనే, క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి .
వియ్ వాంట్ జస్టిస్ .
మంత్రులిద్దరినీ తక్షణమే, క్యాబినెట్ నుండి ఉపసంహరించాలి .
తొలగించాలి, తొలగించాలి, మంత్రులిద్దరిని తొలగించాలి .

శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు : సమాజంలోని అన్ని స్థాయిలలో దీనిపై తగు అవగాహన కలిగించడానికి రాష్ట్రంలో ప్రణాళిక ప్రక్రియ చేపట్టి ....

( ఇంటరప్షన్స్ )

క్రిమినల్ మంత్రులిద్దరినీ క్యాబినెట్ నుండి తొలగించాలి .
కాపాడండి, కాపాడండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండి .
టిడిపి నిరంకుశ విధానాలు, నశించాలి .

శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు : ఈ పథకాలు 30 మండలాల్లో అమలులో ఉన్నాయని తమద్వారా మనవిచేస్తున్నాను .

సా.5.20

(కాంగ్రెస్ సభ్యులచే పోడియం వద్ద తీవ్ర అంతరాయం)

చైర్మన్ : ......... యు ఆర్ ఆస్కింగ్ ఫర్ సమ్‌థింగ్ ....................

(కాంగ్రెస్ సభ్యులు నుంచి 'ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి', 'క్రిమినల్ మంత్రులను వెంటనే భర్తరఫ్ చేయాలి', 'వుయ్ వాంట్ జస్టిస్' అని నినాదాలు)

**శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : 2001-02 సంవత్సరంలో అమలుపరచబడిన ఆప్‌కాస్ట్ కార్యక్రమంలో 700 మంది గ్రామీణ యువతకు నైపుణ్యమైన పనిముట్లను ఇవ్వడం జరిగింది. అదే విధంగా 30 మండలాలలోని 1000 మందికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చడం జరిగింది. అదే విధంగా ఉచితంగా సాంకేతిక సహాయాన్ని అందించడం కోసం 9 సలహా కేంద్రాలను నెలకొల్పడం జరిగింది. సాంకేతిక మండలి అభ్యుదయ ప్రణాళిక రాష్ట్రంలో మండల వ్యవస్థను ప్రభుత్వం అమలు పరుస్తున్నపుడు ఆప్‌కాస్ట్ సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమానికి బదులుగా సాంకేతిక మండలి అభ్యుదయ ప్రణాళికను రూపొందించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ పథకం ద్వారా అట్టడుగు స్థాయిలో గ్రామీణ గిరిజనాభివృద్ధి కార్యక్రమాలతో సంబంధం గల వివిధ సంస్థలతో కలిపి ఆ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని సభకు తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : లెట్ ది గవర్నమెంట్ రియాక్ట్. అసలు మంత్రిగారు ఏమి చెబుతున్నారో తెలియదు, క్రిమినల్ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాలి. హౌజ్‌ను ఆర్డర్‌లో వుంచండి స్పీకర్ గారు.

చైర్మన్ : ముందు మీరు ఆర్డర్‌లో వుండండి. ............. యు ఆర్ క్రియేటింగ్ డిజార్డర్............... మీరు ఆర్డర్‌లో వుంటే హౌజ్ ఆర్డర్‌లో వుంటుంది.

---

** As asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : గిరిజనుల, గ్రామీణ చేతివృత్తుల వారి అభివృద్ధి కొరకు ఐ.టి.డి.ఎ.ల మరియు ఇతర సంబంధిత ఎన్.జి.ఒ.ల సమన్వయంతో గ్రామీణ గిరిజన ప్రాంతాలలో సాంప్రదాయ శాస్త్రీయ విజ్ఞాన కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుంది. ఇందులో కొన్ని అంశాలు ఆర్గానిక్ ఎరువులు, వెదురు ఉత్పత్తులు, హాండ్‌లూమ్స్, ఔషధ మొక్కల పెంపకం వంటి వాటిలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది.

అదే విధంగా 2001-02 లో అమలుపరచిన కార్యక్రమాలు, వెదురు ఉత్పత్తిలో శిక్షణ, వాన పాములతో ఎరువుల ఉత్పత్తి, పేపర్ తయారీలో శిక్షణ, విశాఖ ఉత్సవాలు, చేతి ఉత్పత్తుల ప్రదర్శన మొదలగునవి వున్నాయి. 2002-03లో కూడా గిరిజన చేతి వృత్తుల వారి కోసం మరి కొన్ని కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుంది. అధ్యక్షా, రాష్ట్ర సాంకేతికాభివృద్ధి కార్యక్రమాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించి, ఆధునిక శాస్త్ర విజ్ఞానంపై జరుగుతున్న వివిధ పరిశోధనలు తెలుసుకోవడం, ప్రోత్సహించడం జరుగుతుంది.

పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పెద్దలకు శాస్త్రీయ అవగాహన, ఆలోచన కల్పించడం కూడా ఈ పథకంలో ముఖ్య ఉద్దేశ్యం. అదే విధంగా అంతర్జాతీయ శాస్త్రీయ సెమినార్స్‌కు హాజరవుతున్న అర్హులైన శాస్త్రవేత్తలకు ఆర్థిక సహాయం కూడా ఈ పథకం ద్వారా చేయడం జరుగుతుంది. అంతే కాకుండా వరంగల్లు మరియు విజయవాడలలో ప్రాంతీయ సైన్స్ సెంటర్లను ఏర్పాటు చేయడం కోసం నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. 14వ జన్మభూమిలో మూఢ నమ్మకాలపై శిబిరాలను నిర్వహించడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి క్రింద వున్న చట్టాలు - 1974 నీటి కాలుష్య నియంత్రణ చట్టం, 1981 వాయు కాలుష్య నియంత్రణ చట్టం, 1986 పర్యావరణ చట్టం, అదే విధంగా పి.సి.బి. విషయంలో కాలుష్య నియంత్రణ అమలు కోసం ఒక సమగ్ర కార్యక్రమం తయారు చేయడం జరిగింది. కాలుష్య నియంత్రణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడం కూడా జరుగుతుంది. మురుగునీరు, స్థానిక పరిశ్రమల వ్యర్థాలను ఆధారంగా చేసుకుని, నీటి నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించడం జరిగింది. నదులు, చెరువులలో నీటి కాలుష్యాన్ని, పరిసరాలలో వాయు కాలుష్యాన్ని పరీక్షించడం జరుగుతుంది.

(కాంగ్రెస్ సభ్యులచే తీవ్ర అంతరాయం)

ఈ సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికాభివృద్ధి ప్రణాళికలో పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం స్థానిక ప్రమాణాలను ఏర్పరచి వాటిని అమలు చేయడం, నిర్ణయాలు తీసుకోవడం, పర్యవేక్షణా కార్యక్రమాలు వికేంద్రీకరించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విజన్-2020 లో పొందుపరచిన పర్యావరణ కార్యాచరణ లక్ష్యాలు.

(కాంగ్రెస్ సభ్యులచే పోడియం వద్ద తీవ్ర అంతరాయం)

చైర్మన్ : మీరు గవర్నమెంట్‌ను ఏమి చేయమంటారు? 5 గంటల డిస్కషన్‌లో మీరు చెప్పలేకపోయారు.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, రాష్ట్ర ప్రజలలో పర్యావరణ పరిరక్షణకు అవగాహన తీసుకురావడం కోసం పి.సి.బి. వివిధ ప్రాంతాలలో 200 ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. మొబైల్ వ్యాన్స్ ద్వారా ప్రదర్శనలమ ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇ.పి.టి.ఆర్.ఐ. అనే సంస్థ అటానమస్‌గా రిజిస్టర్ చేయబడింది.

(తిరిగి అంతరాయం)

ఈ సంస్థ ద్వారా పర్యావరణ పరిరక్షణ మరియు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

సా.5-30 PM

( Repeated interruptions from the Congress Members who were at the Podium)

SRI Y. RAMAKRISHNUDU : Sir, I know what the Opposition Members are expecting from me. They want to get suspended. But I am not prepared to move a motion under Rule-300 for suspension. Now, it is for them to decided their course of action. I once again appeal to them to go back to their seats and allow the House to transact the business. I appeal to them to kindly co-operate with the Chair. Then only we will complete Demands posted for the day. This is my request to them.

( But Congress Members stayed at the Well of the House and stared raising slogans " We want Justice" )

Sir, I will not oblige their request for suspension. Let the people see as to who are stalling the proceedings of the House.

SRI K.R. SURESH REDDY : Sir, we are determined the bring the facts before the House. Sir it is not a question of suspension, it is a question of discipline. The Government have to reconsider their opinion and should react positively to our request.

SRI Y. RAMAKRISHNUDU : Sir, The Government had categorically replied to every point that has been raised during the course of the discussion. It had replied to all questions and clarifications put before the House. But when there is tedious repetitions and nothing else, the Government have a right not to reply.

సా. 5.40

ఒక పద్ధతిలో ఉండాలి. ఎంతసేపూ ఇస్యూ రైజ్ చేయడానికి you have got right to raise the issue and you have raised it. We have got right to answer the issue. The issue took nearly five hours. Now, let us go to the next subject. It is not good on the part of the Congress Legislature Party to stall the proceedings. Every body is look at us. ఈ రోజు ప్రజలు నవ్వుకొనే విధంగా , అసెంబ్లీప్రొసిడింగ్స్‌ని అపహాస్యం చేయవద్దు. I appeal to the Hon'ble Members to resume their seats and participate in the debate on the demands for grants.

**(At this juncture, the Hon'ble Members who were standing in the well of the House started shouting slogans "We want justice")**

CHAIRMAN: Right now the Minister for Legislative Affairs stated that they are not going to answer it further. Why do you want to stall the proceedings of the House? You have asked for some reply on what the Leader of the Opposition has said and that is the reply given by them. అదే రిప్లయి అండి. గవర్నమెంట్‌ని అడిగారు. వారు రిప్లయి ఇచ్చారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- ఈ ప్రభుత్వముతో వచ్చిన ఇబ్బందేమిటంటే, ఎప్పుడైతే ప్రభుత్వం ఇబ్బంది పడుతుందో అప్పుడే పలాయనం చిత్తగిస్తున్నారు. ఇది కొత్త కాదు. ఈ రోజు బిజినెస్ ప్రకారంగా లంచ్ కూడా ఇక్కడ ఏర్పాటు చేసి, సభని సాయంత్రం వరకు నడుపుకొందామని చెప్పారు. అర్ధాంతరంగా సభని వాయిదా వేయాల్సిన అవసరం ఏమి వచ్చింది? ప్రభుత్వం వద్ద సమాధానం లేకనా, లేక క్రిమినల్స్‌ని రక్షించే ప్రయత్నమా అని అడుగుతున్నాను. జనం చూస్తున్నారు. సభని ఎందుకు వాయిదా వేయాల్సివచ్చింది.

CHAIRMAN: The Minister for Legislative Affairs has given reply and that is the end of it. They are not going to add any thing beyond it.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, ఇటువంటి సిట్యుయేషన్ అరైజ్ కావడం ఇబ్బందికరం. ఎజండా జరగాల్సి ఉంది. protest ఏమైనా చేస్తే సరిపోతుందేమో. The Government is reluctant and they said they do not want to add any thing further అని ఫైనల్‌గా చెపుతున్నారు. They said it very clearly. దానిపైన now you have to take a decision and we have to proceed further.

శ్రీ వై. రామకృష్ణుడు :- నేను మరో మారు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధానమైన ఇరిగేషన్, పవర్ డిమాండ్లపై నేడు రిప్లయి జరగాలని, వారు మిగతా అంశాలను డిస్కస్ చేయాలని నేడు వర్కింగ్ లంచ్ పెట్టుకొన్నాము. అంతేకానీ బాగా భోజనము చేసి ఇక్కడ ప్రొసీడింగ్స్‌ని స్టాల్ చేయడానికి కాదని, ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. బాగా తినేసివచ్చి హౌజ్‌ని జరగకుండా ఉంచడానికి కాదు. Once again I appeal and request the Hon'ble Members to cooperate with the Chair and see that the proceedings take place.

CHAIRMAN: Please resume your seats. (Addressing the Minister for Legislative Affairs) The House is not in order, do you want to put it in order or shall I adjourn the House?

SRI Y. RAMAKRISHNUDU: I have categorically told that we have answered it. We could guess their intention but I am not prepared to answer to that Rule 74 further because we have clarified every thing. They want to obstruct the proceedings and they are obstructing it, for which I am not inclined to move for any disciplinary action. Further, it is left to the Chair.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- ఎంత నిస్సిగ్గుగా ఈ ప్రభుత్వం ఉందో అర్థమౌతోంది. గునపాలతో పొడిచినా మీ చర్మంకి ఏమీకాదు. దోషులను ఎంతబాగా రక్షించుకొంటున్నారో చూడండి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :-అందర్నివద్దులేండి. క్రిమినల్స్‌ని తీసివేయండి.

CHAIRMAN: The Hlouse is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjouned at 5.46 p.m. to meet again at 8.30 a.m. on Tuesday the 19th March.2002)

CHAIRMAN: The Hlouse is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjouned at 5.46 p.m. to meet again at 8.30 a.m. on Tuesday the 19th March.2002)